అనుదినం... జనస్వరం
www.navatelangana.com
# నవతెలంగాణ
శుక్రవారం 27-12-2024
సమగ్ర తెలుగు దినపత్రిక
సంపుటి : 10 | సంచిక : 358 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 14 పేజీలు | వెల : 6.50



# మన్మోహన్ సింగ్ ఇకలేరు..

## ఎయిమ్స్‌లో చికిత్స పొందుతూ మాజీ ప్రధాని కన్నుమూత

● సోనియా ప్రభృతుల నివాళి ● రాష్ట్రపతి ముర్ము, ప్రధాని మోడీ సంతాపం

భారత మాజీ ప్రధానమంత్రి, ప్రఖ్యాత ఆర్థికవేత్త డాక్టర్ మన్మోహన్ సింగ్ (92)ఇకలేరు. కొంతకాలంగా వృద్ధాప్య సమస్యలతో బాధపడుతున్న సింగ్.. ఢిల్లీలోని ఎయిమ్స్‌లో చికిత్స పొందుతూ గురువారం రాత్రి 9.51 గంటలకు తుదిశ్వాస విడిచారు. ఈ మేరకు ఎయిమ్స్ మీడియా సెల్ ప్రొఫెసర్ ఇన్‌చార్జి డాక్టర్ రిమా దాదా ఒక ప్రకటన విడుదల చేశారు. 'మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్‌సింగ్ ఇకలేరని చెప్పడానికి తీవ్ర విచారం వ్యక్తం చేస్తున్నాం. వృద్ధాప్య సంబంధిత సమస్యలతో బాధపడుతున్న ఆయన కొంతకాలంలో ఇంట్లోనే చికిత్స పొందుతున్నారు. గురువారం నాడు ఉన్నపళంగా స్పృహ కోల్పోయారు. దీంతో ఆయనను రాత్రి 8.06 గంటలకు ఎయిమ్స్‌లోని అత్యవసర వైద్య చికిత్స విభాగానికి తీసుకొచ్చారు. శాయశక్తులా ప్రయత్నించినప్పటికీ ఆయనను కాపాడలేకపోయాం. 9.51 గంటలకు ఆయన తుదిశ్వాస విడిచినట్టుగా నిర్ధారిస్తున్నాం' అని డాక్టర్ రిమా ప్రకటించారు. మన్మోహన్‌ను ఆస్పత్రికి తరలించారన్న వార్త అందగానే కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ, ప్రియాంక గాంధీ తదితరులు హుటాహుటిన ఎయిమ్స్‌కు పరుగులు తీశారు. అప్పటికే ఆయన మరణించారని తెలియడంతో దిగ్భ్రాంతికి గురయ్యారు. సహచర నేతకు సోనియా నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కాంగ్రెస్, బీజేపీ, సీపీఐ(ఎం)తో పాటు దేశంలోని రాజకీయ పక్షాలు తీవ్ర సంతాపం ప్రకటించాయి.

వివరాలు 3లో

### నిబద్ధత కలిగిన లౌకికవాది : సీపీఐ(ఎం)

మన్మోహన్‌సింగ్ మరణం పట్ల సీపీఐ(ఎం) తీవ్ర విచారం వ్యక్తం చేసింది. ఈ మేరకు సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేసింది. మన్మోహన్ సింగ్ నిబద్ధత కలిగిన లౌకిక, ప్రజాస్వామ్యవాది అని, భారతదేశ భిన్నత్వంలో ఏకత్వమనే భావన పట్ల బలమైన విశ్వాసం కలిగిన నేత అని సీపీఐ(ఎం) పేర్కొంది. మన్మోహన్ భార్య శ్రీమతి గురుశరణ్ కౌర్, కుమార్తెలు, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసింది.

# టాలీవుడ్ ఓ బ్రాండ్ కావాలి

సినీకష్టాలపై మంత్రివర్గ ఉపసంఘం

కాంగ్రెస్ ప్రభుత్వాలే ఈ రంగాన్ని ప్రోత్సహించాయి

## ఐటీ, ఫార్మాతో సమానంగా అభివృద్ధి చేస్తాం



తెలుగు సినీ పరిశ్రమకు సీఎం

### దిశానిర్దేశం

నెగెటివ్ వార్తల్లో నిజం లేదు

బెనిఫిట్ షోలు, టికెట్ రేట్లు చాలా చిన్న సమస్య : దిల్‌రాజు

వివరాలు 14లో

● నాకు వ్యక్తిగత అభిప్రాయాల్లేవు
● శాంతి భద్రతలపై రాజీలేదు
● ప్రభుత్వ కార్యక్రమాల్లో భాగస్వాములు కండి : సినీ ప్రముఖుల భేటీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



సీఎం రేవంత్‌రెడ్డికి శాలువా కప్పుతున్న అక్కినేని నాగార్జున

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

"సినీ పరిశ్రమ సమస్యల పరిష్కారం కోసం మంత్రి వర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేస్తాం. పరిశ్రమ కూడా ఓ కమిటీని ఏర్పాటు చేసుకొని సమన్వయంతో ముందుకెళ్లాలి. ఈ రంగానికి ఒక బ్రాండ్ క్రియేట్ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఐటీ, ఫార్మాతో పాటు సినిమా పరిశ్రమ కూడా మాకు ముఖ్యమే. ప్రభుత్వం నుంచి తగిన ప్రోత్సాహం అందిస్తాం. అదే సందర్భంలో శాంతిభద్రతల విషయంలో రాజీలేదు. అభిమానుల్ని కంట్రోల్ చేసుకోవాల్సిన బాధ్యత సెలబ్రిటీలదే. ఇకపై బౌన్సర్ల విషయంలో సీరియస్‌గా ఉంటాం" అని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. హైదరాబాద్‌లోని పోలీస్ కమాండ్ కంట్రోల్‌లో తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మెన్ దిల్‌రాజు నేతృత్వంలో పలువురు సినీ ప్రముఖులతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, డీజీపీ జితేందర్‌తో కలిసి సీఎం సమావేశమయ్యారు. సంధ్య థియేటర్ తొక్కిసలాట, అల్లుఅర్జున్ అరెస్ట్ అనంతర పరిణామాల నేపథ్యంలో ఈ భేటీకి ప్రాధాన్యం ఏర్పడిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ముఖ్యమంత్రితో పలువురు సినీ ప్రముఖులు ...13లో

# ఒరిజినల్ ఫైల్స్ సమర్పించండి

## పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో రూ.35 వేల కోట్ల కుంభకోణంపై సుప్రీం ఆదేశాలు

తెలంగాణ ప్రభుత్వం, బీహెచ్‌ఈఎల్‌కు నోటీసులు

మాజీ ఎమ్మెల్యే నాగంజనార్ధన రెడ్డి పిటిషన్‌పై నిర్ణయం



న్యూఢిల్లీ : పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో జరిగిన రూ.35,000 కోట్ల కుంభకోణానికి సంబంధించిన ఒరిజినల్ ఫైల్స్‌ను సమర్పించాలని తెలంగాణ ప్రభుత్వాన్ని, బీహెచ్‌ఈఎల్ సంస్థను సుప్రీంకోర్టు ఆదేశించింది. ప్రాజెక్టుపై వచ్చిన ఆరోపణలపై స్పందించాల్సిందిగా ఐదు సంవత్సరాల క్రితమే తెలంగాణ ప్రభుత్వం, బీహెచ్‌ఈఎల్, మేఘా ఇంజినీరింగ్ ఇన్‌ఫ్రా లిమిటెడ్ (ఎంఈఐఎల్)లకు సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్ కుమార్‌తో కూడిన సుప్రీంకోర్టు బెంచ్ ఈ నెల 18న రాష్ట్ర ప్రభుత్వానికి, బీహెచ్‌ఈఎల్‌కు ఈ మేరకు తాజాగా ఆదేశాలు జారీ చేసింది.

'అంచనాల తయారీకి సంబంధించిన ఒరిజినల్ ఫైల్స్‌ను తెలంగాణ ప్రభుత్వం సమర్పించాలి. ఎంఈఐఎల్‌తో కుదుర్చుకున్న ఉమ్మడి భాగస్వామ్య ఒప్పందానికి సంబంధించిన ఒరిజినల్ ఫైల్స్‌ను బీహెచ్‌ఈఎల్ అందజేయాలి' అని సుప్రీంకోర్టు ఆదేశించింది. బీహెచ్‌ఈఎల్ తయారు చేసి సరఫరా చేసిన పరికరాలు, ప్రాజెక్టుకు సంబంధించి అందుకున్న సొమ్ము వివరాలు కూడా అందజేయాలని ఆ సంస్థకు ఆదేశాలు జారీ చేసింది. ఎత్తిపోతల పథకంలో జరిగిన కుంభకోణంపై వచ్చిన ఆరోపణలను సీబీఐతో విచారణ జరిపించాలంటూ మాజీ ఎమ్మెల్యే నాగం జనార్ధన రెడ్డి దాఖలు చేసిన ప్రజా ప్రయోజనాల పిటిషన్‌ను తెలంగాణ హైకోర్టు గతంలో తోసిపుచ్చింది. దీనిని సవాలు చేస్తూ ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించారు.

పిటిషనర్ నాగం జనార్ధన రెడ్డి 2017లో బీజేపీలో ఉన్నారు. ఆ సమయంలో ఆయన హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని దాఖలు చేశారు. బీహెచ్‌ఈఎల్, ఎంఈఐఎల్ సంస్థల ఉమ్మడి భాగస్వామ్యానికి కాంట్రాక్ట్ ఇవ్వడాన్ని ఆయన తన పిటిషన్‌లో సవాలు చేశారు. ఈ కాంట్రాక్ట్ కారణంగా రాష్ట్ర ఖజానాకు రెండు వేల కోట్ల రూపాయలకు పైగా నష్టం వచ్చిందని ఆరోపించారు. ప్రాజెక్టులో ఉపయోగించిన యంత్ర పరికరాల విలువను రూ.5,960 కోట్ల నుండి రూ.8,386 కోట్లకు సవరించారని ఆయన తెలిపారు. నాగం ఆ తర్వాత బీజేపీకి రాజీనామా చేసి అప్పటి అధికార బీఆర్‌ఎస్‌లో చేరారు. ఇటీవలి కాలంలో ఎంఈఐఎల్ పత్రికల పతాక శీర్షికలకు ఎక్కింది. ఎన్నికల బాండ్ల రూపంలో అత్యధిక మొత్తంలో విరాళాలు అందించిన సంస్థల జాబితాలో మేఘా ద్వితీయ స్థానంలో నిలిచింది. ఎన్నికల బాండ్ల పేరిట వివిధ రాజకీయ పార్టీలకు వ్యక్తులు, సంస్థలు అందించిన విరాళాల వివరాలను ప్రజలకు బహిర్గతం చేయాలంటూ సుప్రీంకోర్టు ఇచ్చిన ...13లో

# మోడీ ప్రభుత్వం చేసిన తప్పును ఒప్పుకోదే

## రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ గౌరవం కోసం కాంగ్రెస్ పోరాటం

అమిత్‌షా క్షమాపణ చెప్పాలి : సీడబ్ల్యూసీ సమావేశాలను ప్రారంభించిన ఖర్గే




బెలగావి : డాక్టర్ బీ ఆర్. అంబేద్కర్‌ను అవమానపరిచేలా వ్యాఖ్యలు చేయడం ద్వారా కేంద్ర హోం మంత్రి అమిత్ షా చేసిన తప్పును అంగీకరించడానికి ప్రధాని మోడీ, ఆయన ప్రభుత్వం సిద్ధంగా లేరని కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే గురువారం విమర్శించారు. రాజ్యాంగ నిర్మాత అంబేదర్కర్ గౌరవం కోసం తమ పార్టీ పోరాడుతుందని ఆయన స్పష్టం చేశారు. బెలగావిలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవిని మహాత్మా గాంధీ స్వీకరించి వందేండ్లు పూర్తయిన సందర్భంగా కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) సమావేశం 'నవ సత్యాగ్రహ బైఠక్'ను ప్రారంభిస్తూ ఖర్గే ...6లో

# దొందూ..దొందే..!

## కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తోన్న ప్రభుత్వాలు

● ఆశా వర్కర్లకు అండ ఎర్రజెండే
● సమస్యలపై ముఖ్యమంత్రికి లేఖ రాస్తా : సభలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం




నవతెలంగాణ-ఖమ్మం

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెండూ కార్మిక వ్యతిరేక ప్రభుత్వాలేనని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం విమర్శించారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఆశాలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ...13లో

# కమ్యూనిస్టుల పురోగమనమే దేశానికి రక్ష

## ఎర్రజెండాల ఐక్యతే దేశానికి ప్రత్యామ్నాయం : సీపీఐ శతజయంతి సభలో కూనంనేని



నవతెలంగాణ-ఖమ్మం

కమ్యూనిస్టుల పురోగమనమే దేశానికి రక్ష అని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు తెలిపారు. సీపీఐ శతజయంతి సందర్భంగా గురువారం ఖమ్మం నగరంలో ఆ పార్టీ శ్రేణులు భారీ ప్రదర్శన నిర్వహించారు. పాత ధర్నా చౌక్ నుండి భక్తరామదాసు కళాక్షేత్రం వరకు ప్రదర్శన సాగింది. అనంతరం భక్తరామదాసు కళాక్షేత్రంలో పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ అధ్యక్షతన జరిగిన సభలో కూనంనేని మాట్లాడుతూ పార్టీ పుట్టుక నుంచి అనేక నిర్బంధాలను ఎదుర్కొన్నదని, దాదాపు ఒకే సమయంలో ఆవిర్భవించిన ఆర్‌ఎస్‌ఎస్ దేశ విచ్ఛిన్నాన్ని కోరుకుంటే భారత కమ్యూనిస్టుపార్టీ కార్మికులు, కర్షకులు, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పనిచేసిందన్నారు. అదే సమయంలో కాంగ్రెస్ పార్టీ సంపన్నవర్గాల కోసం పనిచేసిందని టాటా, బిర్లా, గోయంకా, మఫత్లాల్ లాంటి పారిశ్రామిక వేత్తల కోసం కాంగ్రెస్ పని చేసిందన్నారు. సంపూర్ణ స్వాతంత్ర్య నినాదం కమ్యూనిస్టులదేనని కూనంనేని ...13లో

# రూపాయే

## డాలర్ @ 85.27



ముంబయి : అంతర్జాతీయ ద్రవ్య మార్కెట్‌లో రూపాయి విలువ వరుస పతనం కొనసాగుతోంది. గురువారం అమెరికా డాలర్‌తో రూపాయి మారకం విలువ 12 పైసలు క్షీణించి 85.27 కనిష్ట స్థాయికి దిగజారి.. భారత కరెన్సీ చరిత్రలోనే అత్యంత కనిష్టానికి పడిపోవడం గమనార్హం. ఇంటర్ బ్యాంక్ ఫారిన్ ఎక్స్ఛేంజ్ మార్కెట్‌లో రూపాయి విలువ 85.23 వద్ద ప్రారంభమైంది. ఇంట్రాడేలో 85.28 కనిష్ట స్థాయిని తాకి.. తుదకు 85.27 స్థాయిలో ముగిసింది. డిసెంబర్ నెల చివరి రోజులు కావడంతో ఫారెక్స్ ట్రేడర్లు తమ చెల్లింపుల డిమాండ్‌ను చేరుకోవడానికి డాలర్ల కొనుగోళ్లకు ఎగబడుతున్నారు. ఇప్పటికే డాలర్‌కు పెరిగిన డిమాండ్‌ను మరింత పెంచుతోంది. మరోవైపు దేశ ఆర్థిక వ్యవస్థలో చోటు చేసుకుంటున్న అత్యంత బలహీనమైన గణంకాలు, స్టాక్ మార్కెట్ల వరుస పతనం, విదేశీ సంస్థాగత పెట్టుబడులు తరలిపోవడం, పేలవ ...13లో

# హలో టీచర్..చలో నల్లగొండ

## రేపటినుంచి టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర 6వ విద్యా వైజ్ఞానిక మహాసభలు


● మొదటి రోజు ఉపాధ్యాయుల మహాప్రదర్శన
● ప్రారంభసభకు ముఖ్యఅతిథులుగా మండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి
● విద్యారంగం, ఉపాధ్యాయులు, ఉద్యోగుల సంక్షేమంపై చర్చ




సమస్యలపై చర్చించి భవిష్యత్ కార్యాచరణకు రూపకల్పన

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్‌యూటీఎఫ్) రాష్ట్ర ఆరో విద్యా వైజ్ఞానిక మహాసభలు శనివారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఈనెల 29,30 తేదీల్లో నల్లగొండ పట్టణంలో జరుగుతాయి. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయి. శనివారం ఉదయం 9.30 గంటలకు వేలాది మంది ఉపాధ్యాయులతో మహాప్రదర్శన ఉంటుంది. రాష్ట్రం నలుమూలల నుంచి టీచర్లు పాల్గొంటారు. అనంతరం జాతీయ పతాకాన్ని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా మాజీ అధ్యక్షులు ఎస్ ఆంజనేయులు, టీఎస్‌యూటీఎఫ్ పతాకాన్ని ఆ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి వి బంగారయ్య ఆవిష్కరిస్తారు. ఆ తర్వాత వైజ్ఞానిక ప్రదర్శనలుంటాయి. ఉదయం 11 గంటలకు ప్రారంభసభ జరుగుతుంది. టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎం రాజశేఖర్‌రెడ్డి వేదికపైకి అతిథులను ఆహ్వానిస్తారు. టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కె జంగయ్య అధ్యక్షత వహిస్తారు. ప్రారంసభకు ముఖ్యఅతిథులుగా శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, రహదారులు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి హాజరవుతారు. టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర మహాసభ ఆహ్వానసంఘం చైర్మెన్, ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి స్వాగతోపన్యాసం చేస్తారు. గౌరవ అతిథులుగా ఆ జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, మున్సిపల్ చైర్మెన్, వైస్ చైర్మెన్, విశిష్ట అతిథులుగా విద్యా కమిషన్ చైర్మెన్ ఆకునూరి మురళి, పాఠశాల విద్యాశాఖ సంచాలకులు ఈవి నరసింహారెడ్డి, జిల్లా కలెక్టర్ ఇలాత్రిపాఠి, అతిథులుగా ఉద్యోగ, ఉపాధ్యాయ, విద్యార్థి సంఘాల ప్రతినిధులు హాజరవుతారు. అదేరోజు ...13లో



## బ్రహ్మపుత్రపై ప్రపంచంలోనే

# అతిపెద్ద డ్యామ్

## ఆమోద ముద్ర వేసిన చైనా

బీజింగ్ : ప్రపంచంలోనే అతిపెద్ద డ్యామ్ నిర్మాణానికి చైనా ఆమోద ముద్ర వేసింది. టిబెట్‌లోని బ్రహ్మపుత్ర నదిపై 137 బిలియన్ల డాలర్ల వ్యయంతో నిర్మించ తలపెట్టిన ఈ ప్రాజెక్టు భారత సరిహద్దుకు అత్యంత సమీపంలో వుంది. దీంతో పరీవాహక దేశాలైన భారత్, బంగ్లాదేశ్‌ల్లో ఆందోళనలు నెలకొన్నాయి. బ్రహ్మపుత్ర నదిని టిబెట్‌లో యార్లంగ్ జంగ్పోగా పిలుస్తారు. ఆ నదీ దిగువ ప్రాంతంలో పెద్ద జల విద్యుత్ ప్రాజెక్టు నిర్మాణానికి చైనా ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఇప్పటివరకు ప్రపంచంలో అతిపెద్ద డ్యామ్‌గా భావించే త్రీ గోర్జెస్ డ్యామ్‌కు ఇది దాదాపు మూడు రెట్లు పెద్దదిగా వుంటుంది. ఏడాదికి 300 బిలియన్ల కిలోవాట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తుందని సంబంధిత నివేదికలు పేర్కొంటున్నాయి. ఈ ప్రాజెక్టుతో టిబెట్‌కు ఏటా 20బిలియన్ల యువాన్ల ఆదాయం లభిస్తుంది. అత్యంత నాణ్యతతో కూడిన అభివృద్ధి పంథాను అనుసరించేందుకు దేశం చేస్తున్న కృషిని మరింత వేగవంతం చేయడంలో ఈ ప్రాజెక్టు సానుకూల పాత్ర పోషిస్తుందని చైనా ప్రభుత్వం ఒక ప్రకటనలో పేర్కొంది.

# శ్రీ శూద్రగంగ స్వేద వేదం..శ్రమకావ్యగానం

● ఆ కావ్యం బహుజన గీతిక

**అంబేద్కర్, పూలే స్ఫూర్తితో రంగరించి రాసినట్టుంది : శ్రీ శూద్ర గంగ వచనరూప కావ్యం ఆవిష్కరణలో పలువురు వక్తలు**

నవతెలంగాణ బ్యూరో- హైదరాబాద్




శ్రీ శూద్ర గంగ స్వేద వేదమనీ, ఉత్పత్తి వర్గాలైన శ్రమజీవుల కావ్యగానం అని పలువురు వక్తలు కొనియాడారు. ఆ వచన కావ్యం బహుజన గీతిక అని నొక్కిచెప్పారు. గురువారం హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ స్టేడియంలోని దాశరథి ప్రాంగణం(హైదరాబాద్ బుక్ ఫెయిర్)లో గల బోయి విజయభారతి వేదికలో డాక్టర్ సుద్దాల అశోక్ తేజ రచించిన శ్రీ శూద్ర గంగ వచనరూప కావ్యాన్ని సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి ఆవిష్కరించారు. ప్రొఫెసర్ వినోదిని మాదాసు అధ్యక్షతన జరిగిన ఈ పుస్తకావిష్కరణలో లోక కవి అందెశ్రీ, రచయిత సుద్దాల అశోక్‌తేజ, సినీ నటులు ఉత్తేజ్, ఉస్మానియా ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపాల్, ప్రొఫెసర్ చింతకింది కాశీం, ప్రముఖ కవులు, విమర్శకులు బెల్లి యాదయ్య, కోయి కోటేశ్వరరావు, టీపీఎస్‌కే నాయకులు భూపతి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు. పుస్తకావిష్కరణ అనంతరం పాశం యాదగిరి మాట్లాడుతూ...రియల్ ఎస్టేట్ రంగంలో భూములు ఆక్రమణలకు పాల్పడినట్టుగా దేశంలోని రకరకాల సిద్ధాంతాలు మనుషుల మధ్య చీలికలు తెస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. సుద్దాల అశోక్ తేజ రచనలో ఊహాత్మక అంశాలు కూడా వ్యూహాత్మకంగా ఉన్నాయని ప్రశంసించారు. ఉత్పత్తికారులపై ఆధారపడి జీవించే వాళ్ల నిజస్వరూపాన్ని తన రచనలో ఆవిష్కరించారన్నారు. డ్యాములు నిర్మించి నీళ్లను బంధించడం ద్వారా యూఎస్ఏలో సాల్మన్ చేప జాతి కనిపించకుండా పోయిందనీ, కారణమేంటని అధ్యయనం చేస్తే నిల్వ నీటిలో పోగైన బాక్టీరియానే కారణమని పరిశోధకులు తేల్చారన్నారు. ఈ నేపథ్యంలోనే యూఎస్ఏలో 2100 డ్యామ్‌లను అక్కడి ప్రభుత్వం కూల్చివేసిందని చెప్పారు. రాజకీయ నాయకులు, ఇంజినీర్లు తమ కమీషన్ల కోసం ప్రాజెక్టులు కడుతూ పోతున్నారని విమర్శించారు. అవసరం లేకుండా కార్పొరేట్ల లాభాల కోసం మైనింగ్ పేరిట ప్రకృతి విధ్వంసాన్ని సృష్టిస్తున్నారనీ, భూ తల్లికి వస్త్రం లాంటి ఇసుకను ఇష్టానుసారంగా తోడేస్తున్నారని వాపోయారు. పాలకులు జనతంత్రాన్ని కోరుకోవడం లేదనీ, చోరతంత్రాన్ని కోరుకుంటున్నారని విమర్శించారు. నిపుణులు చూపుతున్నట్టు నదిలో ప్రతి పది కిలోమీటర్లకు ఒకసారి ఒక టీఎంసీ నీరు నిల్వ ఉండేలా చర్యలు తీసుకుంటే సరిపోతుందన్నారు. లోక కవి అందె శ్రీ మాట్లాడుతూ..సుద్దాల అశోక్‌తేజ రాసిన ఈ కావ్యం భవిష్యత్తు తరాలకు దార్శనీకంగా నిలుస్తుందని ఆకాంక్షించారు. సుద్దాల అశోక్ తేజ లాంటి వాళ్లు సినీగేయాలు రాసుకుంటూ కూర్చోకుండా తాను పుట్టిన వర్గం మూలాల్లోకి వెళ్లి తనది నాలుగో వర్ణం అని ప్రకటించుకోవడం గొప్ప విషయం అన్నారు. 30 ఏండ్లు కష్టపడి ఎన్నో ప్రబంధాలు, పురాణాలు చదివి అవగాహన చేసుకుని తనలోని భావాలను ఏరికూర్చిందే శ్రీ శూద్ర గంగ అని కొనియాడారు. ప్రొఫెసర్ కాశీం మాట్లాడుతూ..చాలా స్పష్టమైన అవగాహనతో కావ్యానికి సుద్దాల అశోక్ తేజ శ్రీ శూద్రగంగ అని పెట్టారని కొనియాడారు. కాళ్ల నుంచి పుట్టిన గంగ శూద్రులదే అని చెప్పారన్నారు. ఈ కావ్యం దేశంలో ప్రత్యామ్నాయ ఆలోచనా విధానానికి మూలంగా మారుతుందని ఆకాంక్షించారు. ఆ కావ్యంలో వైజ్ఞానిక, పర్యావరణ, తాత్విక దృక్పథం స్పష్టంగా కనపడిందన్నారు. ఆ కావ్యం బహుజనుల గీతిక అన్నారు. ప్రతి యూనివర్సిటీలో ఈ కావ్యాన్ని తనదైన గొంతుకతో చదివి వినిపించాలని అశోక్‌తేజను కోరారు. కోయి కోటేశ్వరరావు మాట్లాడుతూ..అంబేద్కర్, పూలే స్ఫూర్తితో తనలో సాహిత్యాన్ని రంగరించి రాసినట్టు ఈ కావ్యం ఉందని కొనియాడారు. కొత్త తాత్విక బాట వేసేందుకు సుద్దాల అశోక్ తేజ ఈ కావ్యం రాసినట్టు ఉందన్నారు. ఆ కావ్యంలో ద్రావిడ, మూలవాసుల సిద్ధాంతం దాగి ఉందన్నారు.

# గ్రూప్-1 భర్తీకి తొలగిన అడ్డంకులు

## పిటిషన్‌లను కొట్టేసిన హైకోర్టు

నవతెలంగాణ-హైదరాబాద్



గ్రూప్-1 పోస్టుల భర్తీకి లైన్ క్లియర్ అయ్యింది. హైకోర్టులో దాఖలైన పిటిషన్లను కొట్టివేస్తూ గురువారం తీర్పు వెలువడింది. దీంతో దీనికి చెందిన అడ్డంకులు తొలగిపోయాయి. గతంలో లీకేజీ కారణంగా రద్దు కావడంతో ప్రభుత్వం గత ఫిబ్రవరిలో మరో నోటిఫికేషన్‌ను వెలువరించింది. ఈ మేరకు జీవో 29ని జారీ చేసింది. దీనిని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై సుదీర్ఘ వాదనల తర్వాత హైకోర్టు ఈ నెల 17 తీర్పును రిజర్వు చేసింది. గురువారం జస్టిస్ సుజయ్‌పాల్, జస్టిస్ రాధారాణిలతో కూడిన డివిజన్ బెంచ్ తీర్పు చెప్పింది. గత ఫిబ్రవరిలో నోటిఫికేషన్ అయ్యాక వెంటనే పిటిషనర్లు కోర్టుకు ఎందుకు రాలేదని ప్రశ్నించింది. పిటిషన్లు వేయడంతో సుదీర్ఘ జాప్యం జరిగిందని చెప్పింది. దీనికి తగిన కారణాలు కూడా చెప్పలేదంది. సమాచార హక్కు చట్టం కింద జీవో 29 గురించి వివరాలను సేకరించే ప్రయత్నం పిటిషనర్లు చేయలేదని తప్పుపట్టింది. అందుకే పిటిషన్లను కొట్టివేస్తున్నట్టు చెప్పింది. రిజర్వేషన్లకు సంబంధించిన నిబంధనలను సవరిస్తూ 2018లో జారీ చేసిన జీవో 10, 2019లో జారీ చేసిన జీవో 96తోపాటు ఈ ఏడాది జారీ చేసిన జీవో 29ను వ్యతిరేకిస్తూ నల్లగొండకు చెందిన అభ్యర్థులు, ఇతరులు వేసిన పిటిషన్లను కొట్టివేస్తూ డివిజన్ బెంచ్ తీర్పు వెలువరించింది. తొలి నోటిఫికేషన్ రూల్స్ ప్రకారం సమాంతర రిజర్వేషన్‌లు అమలు చేయాలని పిటిషనర్లు కోరారు. 1:50 నిష్పత్తిలో ప్రిలిమ్స్ నుంచి మెయిన్స్‌కు పిలవాలన్నారు. 2022 నోటిఫికేషన్‌లో 503 పోస్టులకు నోటిఫికేషన్ జారీ చేయగా, ప్రస్తుతం 563 పోస్టులకు నోటిఫికేషన్ జారీ అయిందన్నారు. రిజర్వేషన్ల కేటగిరీ అభ్యర్థులకు మంచి మార్కులు వస్తే అన్ రిజర్వుడు కేటగిరీగా పరిగణించడం వల్ల దివ్యాంగులకు, మహిళలకు అన్యాయం జరుగుతుందన్నారు. దీనిపై ప్రభుత్వ ప్లీడర్ వాది స్తూ, నిబంధనలు సవరించడం వల్ల పిటిషనర్లకు ఎలాంటి నష్టం వాటిల్లలేదన్నారు. రిజర్వేషన్ కేటగిరీకి చెందిన వారికి మెరిట్ జాబితాలో ఎంపిక కాని పక్షంలో వారిని రిజర్వుడు కేటగిరీలో పరిగణనలోకి తీసుకుంటా మన్నారు.

### భుజంగరావు బెయిల్‌పై తీర్పు వాయిదా

ఫోన్ ట్యాపింగ్ కేసు నిందితుడైన అదనపు మాజీ ఎస్పీ ఎన్. భుజంగరావు తనకు బెయిల్‌ఇవ్వాలంటూ వేసిన పిటిషన్లపై హైకోర్టు తీర్పును వాయిదా వేసింది. జడ్జిమెంట్‌ను తర్వాత చెబుతామని న్యాయమూర్తి జస్టిస్ సుజన గురువారం పేర్కొన్నారు. పోలీస్ అధికారిగా అర్హత లేకపోయినప్పటికీ ఫోన్ ట్యాపింగ్ చేశారనీ, ఇద్దరు నిందితులు పరారీలో ఉన్నారనీ, ఈ నేపథ్యంలో బెయిల్ ఇవ్వొద్దని పీపీ వాదించారు. అనారోగ్యం కారణంగా మధ్యం తర బెయిల్‌పై పిటిషనర్ ఉన్నారనీ, దర్యాప్తు పూర్తి అయినందున బెయిలివ్వాలని పిటిషనర్ లాయర్ కోరారు ఇరుపక్షాల వాదనల తర్వాత హైకోర్టు తీర్పును వాయిదా వేసింది.

# మాజీ ప్రధాని మన్మోహ్మాన్ సింగ్ గొప్ప ఆర్థికవేత్త, రాజనీతిజ్ఞుడు

● ఆయన మరణం దేశానికి తీరని లోటు : మంత్రులు సీతక్క, కొండా సురేఖ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

మాజీ ప్రధాన మంత్రి, డాక్టర్ మన్మోహన్ సింగ్ గొప్ప ఆర్థికవేత్త, రాజనీతిజ్ఞుడు, దూరదృష్టిగల నాయకుడనీ, ఆయన మరణం దేశానికి తీరని లోటు అని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ(సీతక్క), రాష్ట్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. ఆయన మృతి పట్ల సంతాపం తెలిపారు. ఈ మేరకు వారు వేర్వేరు ప్రకటనలు విడుదల చేశారు. దేశ పురోగతిని ప్రపంచ స్థాయికి తీసుకెళ్లిన దార్శనీకుడని గుర్తుచేశారు. దేశానికి మన్మోహన్ సింగ్ చేసిన కృషి, దేశాభివృద్ధిలో ఆయన పాత్ర ఎప్పటికీ నిలిచిపోతుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఒక సుశిక్షితుడైన సైనికుడిని కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీ నిర్ణయమే తన నిర్ణయంగా శిరసావహించిన మన్మోహన్ సింగ్ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కీలక పాత్ర పోషించారని గుర్తుచేశారు. సంక్షేమ పథకాలను ప్రజలకు హక్కుగా కల్పించిన ఘనత మన్మోహన్ సింగ్‌కే దక్కుతుందని పేర్కొన్నారు. విద్యా హక్కు చట్టం, సమాచార హక్కు చట్టం, ఆహార భద్రత చట్టం, ఉపాధి హామీ చట్టం వంటి ఎన్నో చట్టాలు ప్రధాని మన్మోహన్ సింగ్ కాలంలోనే అమల్లోకి వచ్చాయని గుర్తు చేశారు. దేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. మన్మోహన్ సింగ్ చిత్తశుద్ధి, ప్రజాసేవ పట్ల అంకితభావం అందరికీ స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ విషాద తరుణంలో ఆయన కుటుంబ సభ్యులకు, ఆత్మీయులకు తమ సానుభూతి తెలిపారు.

# 'మన సినిమా - ఫస్ట్ రీల్'



● ఇదొక నవల లాంటి సినీ చరిత్ర! : ప్రముఖ దర్శక - రచయిత, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్

● హైదరాబాద్ బుక్‌ఫెయిర్‌లో పుస్తకావిష్కరణ

నవతెలంగాణ-నవచిత్రం ప్రతినిధి

"ఒక రచయిత పీహెడ్‌డీ గ్రంథం రాస్తే ఎలా ఉంటుందో... 'మన సినిమా - ఫస్ట్ రీల్' పుస్తకం అలా ఉంది. నా దష్టిలో జయదేవ కాలమిస్ట్, జర్నలిస్ట్ మాత్రం కాదు. అంతకు మించిన వాడు. కచ్చితంగా రచయితకు ఉండాల్సిన అన్ని లక్షణాలు ఉన్నవాడు. ఒక విషయాన్ని చాలా ఆథెంటిక్‌గా చెప్పగలడు. 'ఫస్ట్ రీల్‌'లో తెలుగు టాకీ తాలూకా కథ చెప్పాడు. ఇదొక నవల లాంటి పుస్తకం. సినిమా మీద ప్రేమ ఉన్న వ్యక్తి పుస్తకం రాస్తే ఎంత ప్రామాణికంగా ఉంటుందో ప్రూవ్ చేశాడు. జయదేవ సినిమా రచయిత అయ్యేలోపు మరిన్ని పుస్తకాలు రాయాలని కోరుకుంటున్నాను" అని ప్రముఖ దర్శకుడు - రచయిత త్రివిక్రమ్ శ్రీనివాస్ అన్నారు.

తొలి పూర్తి తెలుగు టాకీ 'భక్త ప్రహ్లాద' సరైన విడుదల తేదీని తన పరిశోధనలో వెలికి తీసిన ప్రముఖ జర్నలిస్టు - రచయిత, ఉత్తమ 'సినీ విమర్శకుని'గా నంది పురస్కార గ్రహీత డాక్టర్ రెంటాల జయదేవ పాతికేళ్ల సినీ పరిశోధనకు అక్షర రూపం 'మన సినిమా... ఫస్ట్ రీల్'. దక్షిణ భారత సినిమా చరిత్రను సమగ్రంగా పాఠకులకు అందిస్తున్న గ్రంథం ఇది. ఎమెస్కో పబ్లికేషన్స్ ప్రచురించిన ఈ పుస్తకావిష్కరణ కార్యక్రమం హైదరాబాద్ బుక్ ఫెయిర్‌లోని బోయి విజయ భారతి వేదికపై జరిగింది. ప్రముఖ దర్శకులు త్రివిక్రమ్ గారు పుస్తకాన్ని ఆవిష్కరించి తొలి ప్రతిని ఐఆర్ఎస్ అధికారి కష్ణ కౌండిన్యకు, మలి ప్రతిని సభాధ్యక్షత వహించిన 'ఎమెస్కో' విజయ్ కుమార్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ భాష - సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికష్ణ, జయదేవకు జర్నలిజంలో పాఠాలు చెప్పిన గురువు ఆచార్య డి. చంద్రశేఖర్ రెడ్డి, ప్రముఖ కవి - విమర్శకులు అఫ్సర్, రచయిత్రి కల్పనా రెంటాల, దర్శకులు దశరథ్, సీనియర్ జర్నలిస్ట్ ఇందిరా పరిమి తదితరులు పాల్గొన్నారు. త్రివిక్రమ్ చేతుల మీదుగా 'మన సినిమా... ఫస్ట్ రీల్' పుస్తకం అందుకున్నారు.

### నేను పోటీగా ఉండే ఏరియాలోకి ఎంటర్ అవ్వను : త్రివిక్రమ్ శ్రీనివాస్

"నేను సినిమాలకు రాస్తూ, దర్శకుడిని అయ్యే సన్నాహాల్లో ఉన్న రోజుల్లో మద్రాసులో రెంటాల జయదేవ పరిచయం అయ్యారు. ఆ టైంలో ఆయన 'ఇండియా టుడే' మ్యాగజైన్ లో పని చేసేవారు. అందులో ఆయన రాసే ప్రత్యేక సినిమా వ్యాసాలు, సమీక్షలు, ముఖచిత్ర కథనాలు, కాలమ్స్ చూసి 'ఇతను ఎవరో బాగా రాస్తున్నారు' అని ఇష్టం ఉండేది. కలిశాక మా మధ్య స్నేహం మొదలైంది. ఇన్నేళ్లుగా కొనసాగుతూ ఉంది. మా స్నేహానికి అతని సాహిత్యం గానీ, నా సినిమాలు గానీ అడ్డుకాలేదు. జయదేవ రాసిన 'మన సినిమా... ఫస్ట్ రీల్‌'లో ఇప్పటికి 200 పేజీలు చదివా. కష్ణ కౌండిన్య, మామిడాల హరికష్ణ గారు మొత్తం చదివారని తెలిసి భయపడ్డా. ఇప్పుడు నేను పుస్తకంలో వివరాల జోలికి వెళ్లడం లేదు. ఎందుకంటే... నేను పోటీగా ఉండే ఏరియాలోకి ఎంటర్ అవ్వను. పోటీ లేని ఇంకో ఏరియాలోకి ఎంటర్ అవుతా (నవ్వుతూ...) అని పుస్తకావిష్కరణ అనంతరం త్రివిక్రమ్ శ్రీనివాస్ అన్నారు.

'ఎమెస్కో' విజయ్ కుమార్ మాట్లాడుతూ... "ఇటువంటి కార్యక్రమం నేను చేయాల్సి వస్తే సిరివెన్నెల సీతారామశాస్త్రి గారిని పిలిచేవాడిని. ఆయన నాకు అత్యంత ఆత్మీయ మిత్రులు. ఇవాళ త్రివిక్రమ్ గారిని చూస్తుంటే మా శాస్త్రి గారి పక్కన కూర్చున్నట్లు ఉంది. భాష పట్ల, సంస్కృతి పట్ల తాను ఉన్న చట్రంలో తనను తాను ఇముడ్చుకుంటూ తన వ్యక్తీకరణలో ఒక స్థాయిని తీసుకొచ్చిన వ్యక్తి త్రివిక్రమ్. ఒక్కమాటలో సిరివెన్నెల సీతారామశాస్త్రి గారి తాలూకా గద్య రూపం త్రివిక్రమ్ అని చెప్పవచ్చు. జయదేవను ఈ పుస్తకం రాయమని అడిగా. తక్కువ సమయంలో మంచి బుక్ తీసుకొచ్చారు" అని అన్నారు.

ఐఆర్ఎస్ ఆఫీసర్ కష్ణ కౌండిన్య మాట్లాడుతూ... "చరిత్రను తిరగరాసే రీసెర్చ్ జయదేవ గారు చేశారు. ఇప్పటి వరకు తెలుగు టాకీల్లో ఫస్ట్ సినిమా ఏది? అని ప్రశ్నిస్తే 'భక్త ప్రహ్లాద' (1932) అని చెప్పుకొంటున్నాం గానీ దాని కంటే ముందు 1931లో 'కాళిదాస్' అని ఓ సినిమా తీశారు. దాని కంటే ముందు భారతదేశంలో మొదటి టాకీ 'ఆలం ఆరా' వచ్చింది. అదే సంవత్సరం, అదే 'ఆలం ఆరా' సెట్‌లో ఇంకో సినిమా తీశారు హెచ్‌ఎం రెడ్డి గారు. అది 'కాళిదాస్' అని జయదేవ గారి పుస్తకం 'ఫస్ట్ రీల్' చదివిన తర్వాత తెలిసింది. 'భక్త ప్రహ్లాద' (1932 ఫిబ్రవరి 6) కన్నా ముందే ఆ 'కాళిదాస్' (1931 అక్టోబర్ 31) టాకీలో వెండితెరపై తొలిసారిగా మన తెలుగు మాట, పాట వినిపించాయి. కానీ, ఆ సంగతిని తెలుగువాళ్ళం విస్మరిస్తూ వస్తున్నాం. ఫలితంగా, 'కాళిదాస్' ను తమిళం వాళ్ళు వాళ్ళ సినిమాగా చెప్పుకుంటున్నారు. ఇలాంటి ఎన్నో ఆలోచింపజేసే, పరిశోధనాత్మక అంశాలు ఈ 'ఫస్ట్ రీల్' పుస్తకంలో రెంటాల జయదేవ వెలికితీశారు. ఈ పుస్తకంలో ఇంకో గొప్ప విషయం ఏమిటంటే... కేవలం తెలుగు సినిమా మీద కాకుండా దక్షిణాది భాషలైన తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో చిత్ర పరిశ్రమ ఎలా అభివద్ధి అయ్యిందనేది స్పష్టంగా రాశారు. జయదేవ గారి పాతికేళ్ల సుదీర్ఘ సాధన, పరిశోధన ఫలితం ఈ పుస్తకం. సినిమాపై ఆసక్తి ఉన్న వాళ్ళందరూ కొని చదవాల్సింది, పదిలంగా దాచుకోవాల్సింది" అని అన్నారు.

రచయిత, నంది పురస్కార గ్రహీత ప్రముఖ జర్నలిస్టు డాక్టర్ రెంటాల జయదేవ మాట్లాడుతూ... "అమ్మ తర్వాత అమ్మలా నన్ను సాకినటువంటి మా మూడో అక్క కల్పన, మా మూడో అన్నయ్య రెంటాల రామచంద్ర ఈ పుస్తకం రావడంలో నా వెన్ను తట్టి ప్రోత్సహించారు. మూడున్నర దశాబ్దాల పైగా సినిమాల గురించి నేను రాస్తున్నా, ఇదే నా తొలి సినిమా పుస్తకం. సినిమాలపై నేను పుస్తకం రాయకపోతే నాతో మాట్లాడానని మా అక్క నాతో చెప్పింది. మా అక్క చెప్పిన గడువు దాటినా, సంవత్సన్నర ఆలస్యంగా అక్కకు ఇచ్చిన మాట చెల్లించుకున్నాను. నాకు అక్షరం నేర్పిన గురువులు ఎంతో మంది ఉన్నారు. అందులో మా చంద్రశేఖర్ రెడ్డి మాస్టర్ ఇవాళ ఇక్కడ ఉండటం నాకు ఎంతో సంతోషంగా ఉంది. ఆత్మీయులు త్రివిక్రమ్ గారు ఇవాళ ఇక్కడికి రావడం ఎంతో సంతోషంగా ఉంది" అని అన్నారు. ఈ కార్యక్రమంలో...ఎమెస్కో ప్రచురణల సంపాదకులు ఆచార్య డి. చంద్రశేఖర్ రెడ్డి, తెలంగాణ భాష - సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికష్ణ తదితరులు మాట్లాడారు.


పీవీ నరసింహారావుతో మన్మోహన్ సింగ్


సోనియాతో..


ప్రణబ్ ముఖర్జీతో..

# మన్మోహన్ సింగ్ ఇకలేరు..

## ప్రముఖుల సంతాపం...

### దేశం గొప్పనేతను కోల్పోయింది..



"భారత దేశం విశిష్టమైన వ్యక్తుల్లో ఒకరైన మన్మోహన్ సింగ్‌ను కోల్పోయింది. ఎంతో నిరాండబర వ్యక్తిగా ఉండే ఆయన ఆర్థికవేత్తగా ఎదిగారు. ప్రధానిగానే కాకుండా ఆర్థిక మంత్రితో పాటు ఎన్నో ప్రభుత్వ విభాగాల్లో పనిచేశారు. దేశ ఆర్థిక విధానంపై ఎన్నో ఏండ్లుగా బలమైన ముద్రవేశారు. పార్లమెంట్‌లో ఆయన ప్రసంగాలు గొప్పగా ఉండేవి. ప్రధానిగా దేశ ప్రజలు జీవితాలు మెరుగుపడేందుకు ఎంతో కృషి చేశారు. డాక్టర్ మన్మోహన్ సింగ్ ప్రధానిగా, నేను గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు తరుచూ మాట్లాడుకునేవాళ్లం. పాలనకు సంబంధించిన పలు అంశాలపై చర్చించేవాళ్లం. ఆయన జ్ఞానం, వినయం ఎల్లప్పుడూ ప్రస్ఫుటించేవి. ఈ సమయంలో నా ఆలోచనలన్నీ ఆయన కుటుంబం చుట్టూ తిరుగుతున్నాయి".

- ప్రధాని మోడీ

### మార్గదర్శిని కోల్పోయా



"గురువు, మార్గదర్శిని కోల్పోయాను. అపార జ్ఞానం, సమగ్రతతో మన్మోహన్ సింగ్ దేశాన్ని నడిపించారు. ఆర్థికశాస్త్రంలో ఆయన లోతైన అవగాహన దేశానికి స్ఫూర్తి. మన్మోహన్ సింగ్ కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి"

- రాహుల్ గాంధీ

### నవభారత నిర్మాత మన్మోహన్‌సింగ్



"మన్మోహన్ సింగ్ గొప్ప ఆర్థికవేత్త, రాజకీయ నాయకుడు, మానవతావాది. ఆయన తీసుకున్న అసామాన్య నిర్ణయాల్లో మానవతా దృక్పథం కూడా ఒకటి. మన్మోహన్‌సింగ్.. అసలైన నవభారత నిర్మాత. భరతమాత ఓ గొప్ప కుమారుడిని కోల్పోయింది".

- సీఎం రేవంత్‌రెడ్డి

### మూర్తీభవించిన ఆర్థిక వేత్త



మన్మోహన్ సింగ్ మరణించడం పట్ల ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. 'ఒక మేధావి రాజ్యాధికారి, వినయం, వివేకం, మరియు సమగ్రత మూర్తీభవించిన ఆర్థిక వేత్త'గా మన్మోహన్‌ను ఆయనను కొనియాడారు. అలుపెరగనిరీతిలో దేశానికి సేవ చేసి లక్షలాది మందిని ప్రభావితం చేశారని తెలిపారు. మన్మోహన్ మరణం దేశానికి తీరని లోటు అని పేర్కొన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు, ఆత్మీయులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

- ఏపీ సీఎం చంద్రబాబు

న్యూఢిల్లీ : మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం యావత్ దేశాన్ని కలిచివేసింది.దేశ ఆర్థిక వ్యవస్థను సంస్కరించిన ఆర్థిక వేత్తగా మన్మోహన్ చిరస్మరణీయంగా నిలిచిపోతారని, ఆయన మరణం దేశానికి తీరని లోటు అని రాష్ట్రపతి ముర్ము తన సంతాప సందేశంలో పేర్కొన్నారు. దేశం ఒక గొప్ప నేతను కోల్పోయిందని సామాజిక మాధ్యమాల్లో మోడీ పేర్కొన్నారు. అతి సామాన్య వ్యక్తి నుంచి గౌరవప్రదమైన ఆర్థిక వేత్తగా ఆయన ఎదిగారని కొనియాడారు. ఆర్థికమంత్రి సహా వివిధ ప్రభుత్వ పదవుల్లో ఉంటూ దేశానికి ఆర్థిక విధానాన్ని అందజేసి చెరగని ముద్ర వేశారని తెలిపారు. పార్లమెంటులో ఆయన చేసిన ప్రసంగాలు సైతం ఎంతో అర్థవంతమైనవని, దేశ ప్రధానమంత్రిగా ప్రజల జీవనాన్ని మెరుగుపర్చేందుకు ఎంతో కృషి చేశారని మోడీ శ్లాఘించారు.

**గ్రామీణ భారతావని అభివృద్ధికి తపించిన ఆర్థిక వేత్త**

దేశంలో ఆర్థిక సరళీకరణ విధానాలకు రూపకల్పన చేసిన ఆర్థిక వేత్తగా పేరు గడించిన మన్మోహన్ సింగ్ 1991 అక్టోబర్‌లో తొలిసారి రాజ్యసభలో అడుగుపెట్టారు. 1991-96 మధ్యకాలంలో నాటి ప్రధాని పివి నరసింహారావు కేబినెట్‌లో ఆర్థిక మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. దేశంలో సరళీకరణ ఆర్థిక విధానాలకు బీజం పడింది ఈ కాలంలోనే. ఆ తర్వాత 2004-09లో ఐక్య ప్రగతిశీల కూటమి (యూపీఏ) సారథ్యంలో ఏర్పాటైన ప్రభుత్వంలో ప్రధానమంత్రిగా మన్మోమన్‌సింగ్ బాధ్యతలు చేపట్టారు. ఈ కాలంలోనే వామపక్షాలు ప్రధానంగా సీపీఐ(ఎం) చొరవతో మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టం, భూ సేకరణ చట్టం, సమాచార హక్కు చట్టం వంటి ప్రగతిశీల చట్టాలను తీసుకొచ్చి భారతావనిని ప్రత్యేకించి గ్రామీణ భారత్‌లో ప్రజల జీవనోపాధులను పెంపొందించేందుకు ఎనలేని కృషి చేశారు. అమెరికాతో అణు ఒప్పందం కారణంగా యూపీఏ నుంచి వామపక్షాలు బయటకు రాగా..తదనంతరం యుపిఎ-2లోనూ 2009-14 వరకు ప్రధానిగా మన్మోహన్ సింగ్ కొనసాగారు. 1991లో ప్రారంభమైన ఆర్థిక సరళీకరణలో ముఖ్యమైన పాత్ర పోషించారు. ఇందులో ప్రభుత్వ నియంత్రణలను తగ్గించడం, విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను (ఎఫ్‌డీఐ) పెంచడం, భారతదేశ ఆర్థిక వ్యవస్థను ప్రపంచ మార్కెట్లకు తెరిచిన సంస్కరణలను అమలు చేయడం వంటి వాటిలో మన్మోహన్ సింగ్ కీలక పాత్ర పోషించారు. ఆధార్, నగదు బదిలీ పథకం (డీబీటీ) వంటి అత్యంత కీలక ప్రాజెక్టులను కూడా మన్మోహన్ హయంలోనే ప్రారంభించడం విశేషం. దేశాన్ని వ్యవసాయ సంక్షోభం నుంచి గట్టున పడేసేందుకు ఏకకాలంలో రూ.60 వేల కోట్ల మేర రైతుల రుణాలను మాఫీ చేసి సరికొత్త రికార్డు సృష్టించింది కూడా మన్మోహన్ సింగ్ నేతృత్వంలోని యూపీఏ..1 హయంలోనే.


వామపక్ష నేతలు సీతారాం ఏచూరి, రాజాతో..

**ఏడు రోజులు సంతాప దినాలు**

మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ మరణం పట్ల దేశవ్యాప్తంగా ఏడు రోజులపాటు సంతాప దినాలు నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. శుక్రవారం ఉదయం 11 గంటలకు కేంద్ర మంత్రివర్గ మండలి భేటీ కానుంది. ఈ సమావేశంలో మన్మోహన్‌సింగ్ మృతికి సంతాపం తెలపనుంది.


చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో



ప్రజాశక్తి నిర్వహించిన మీడియా - సామాజిక బాధ్యత అనే అంశంపై జరిగిన సెమినార్‌లో మన్మోహన్



### జీవితం ఇలా..

**పుట్టిన తేదీ:** 26 సెప్టెంబరు 1932
**జన్మస్థలం:** మా. పంజాబ్ (ప్రస్తుతం పాకిస్థాన్‌లో ఉంది)
**వివాహం:** 14 సెప్టెంబరు 1958
**కుటుంబం:** భార్య గురుశరణ్ కౌర్. కుమార్తెలు ఉపేందర్. దామన్ అమృత్
**చదువు:** పంజాబ్ విశ్వవిద్యాలయం నుంచి ఆర్థిక శాస్త్రంలో 1952లో బీఏ. 1954లో ఎంఏ పట్టా
కేంబ్రిడ్జ్ నుంచి ఆర్థిక శాస్త్రంలో ట్రైపోస్
ఆక్స్‌ఫర్డ్ నుంచి ఎం.ఎ. డి.ఫిల్ (1962)
హొనరిస్ కాసా నుంచి డి.లిట్
1957-59 ఆర్థిక శాస్త్రంలో సీనియర్ అధ్యాపకులు
1959-63 రీడర్
1963-65 పంజాబ్ వర్సిటీ. చండీగఢ్‌లో ప్రొఫెసర్
1966-69 ఐరాసలో వాణిజ్య వ్యవహారాల అధికారి
1969-71 ఢిల్లీ వర్సిటీ. అంతర్జాతీయ వాణిజ్యంలో ఆచార్యులు
1972-76 ఆర్థికశాఖలో ముఖ్య ఆర్థిక సలహాదారు
1976-80 రిజర్వు బ్యాంకు డైరెక్టర్. ఐడీబీఐ డైరెక్టర్. ఆసియా అభివృద్ధి బ్యాంకు భారత్ విభాగం గవర్నర్. ఐబీఆర్‌డీ భారత విభాగం గవర్నర్
1982-85 మధ్య ఆర్బీఐ గవర్నర్‌గా పనిచేశారు.
1991-96 మధ్య పీవీ నరసింహారావు హయాంలో ఆర్థిక మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు.
ప్రధాని పీఠాన్ని అధిష్టించిన తొలి హిందూయేతర వ్యక్తిగా మన్మోహన్ రికార్డు .
మన్మోహన్ సింగ్ హయాంలో అత్యధిక జీడీపీ (10.8శాతం) వృద్ధిరేటు నమోదు
మన్మోహన్ హయాంలోనే వెనుకబడిన వర్గాలకు 27శాతం సీట్ల కేటాయింపు
1987లో మన్మోహన్‌కు పద్మవిభూషణ్ ప్రదానం.
ప్రణాళిక సంఘం డిప్యూటీ చైర్మెన్‌గా బాధ్యతలు
ప్రధానిగా రోజూ 18 గంటల పాటు అవిశ్రాంతంగా పనిచేశారు.
2005లో సమాచార హక్కు చట్టాన్ని తీసుకొచ్చారు.
2005లో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ప్రారంభించారు.
2017లో ఇందిరాగాంధీ శాంతి బహుమతి
1993, 94లో ఉత్తమ ఆర్థిక మంత్రిగా యూరో మనీ అవార్డు
1998-2004 మధ్య రాజ్యసభలో ప్రతిపక్ష నేతగా..
2010లో వరల్డ్ స్టేట్స్ మెన్ అవార్డు
ఫోర్బ్స్ అత్యంత శక్తిమంతుల జాబితాలోనూ మన్మోహన్‌కు చోటు

## ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డికి మాతృవియోగం

**మాడ్గులపల్లి మండలం చర్లగూడెంలో అంత్యక్రియలు**

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

నల్లగొండ,ఖమ్మం, వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి తల్లి అలుగుబెల్లి భాగ్యమ్మ గురువారం తెల్లవారుజామున నల్లగొండ జిల్లా మాడ్గులపల్లి మండలం చర్లగూడెంలోని ఆమె నివాసంలో మతి చెందారు. భాగ్యమ్మ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. భాగ్యమ్మకు నలుగురు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి పెద్దకుమారుడు. ఆమె భౌతిక కాయానికి సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, ఎస్.వీరయ్య, డీజీ నర్సింహారావు, టీఎస్‌యూటీఎఫ్ అధ్యక్షులు జంగయ్య, ఉపాధ్యక్షులు సి హెచ్. రాములు, కోశాధికారి లక్ష్మారెడ్డి, రాష్ట్ర కార్యదర్శులు రాజశేఖర్‌రెడ్డి, నాగమణి , వీఓటీటీ సంపాదకులు మాణిక్‌రెడ్డి శ్రద్ధాంజలి ఘటించి నివాళులర్పించారు. వీరి వెంట సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డిసుధాకర్‌రెడ్డి, సీనియర్ నాయకులు బొంతలచంద్రారెడ్డి, టీఎస్‌యూటీఎఫ్ మాజీ జిల్లా అధ్యక్షులు ఎడ్ల సైదులు ఉన్నారు.


(ఫైల్)



## ప్రజా సమస్యలపై నిత్యం సీపీఐ(ఎం) పోరాటాలు..

**రాష్ట్ర మహాసభల ఆహ్వాన సంఘం చైర్మెన్ చుక్క రాములు**

**మహాసభలకు రూ.12 లక్షల విరాళం అందించిన టీఐడీసీ కార్మికులు**

నవతెలంగాణ-పటాన్‌చెరు

ప్రజా సమస్యలపై సీపీఐ(ఎం) నిత్యం ఉద్యమిస్తున్నదని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, మహాసభల ఆహ్వాన సంఘం చైర్మెన్ చుక్క రాములు అన్నారు. సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు పట్టణంలోని శ్రామిక్‌భవన్‌లో టీఐడీసీ కార్మికులు మహాసభల కోసం విరాళంగా రూ. 12 లక్షలా ఆరు వేల చెక్‌ను చుక్క రాములుకు గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రజా పోరాటాలను బలోపేతం చేస్తామన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి, కార్మిక హక్కుల కోసం సీపీఐ(ఎం) ఎల్లవేళలా ఉద్యమిస్తోందన్నారు. కార్మికులకు కనీస వేతనాలు, ఈఎస్ఐ, పీఎఫ్ తదితర సమస్యలపై పోరాడుతున్నదన్నారు. సీపీఐ(ఎం) నాయకత్వం వహిస్తున్న చోటనే కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేస్తున్నారన్నారు. సంగారెడ్డిలో తొలిసారిగా రాష్ట్ర మహాసభలు జరుగుతుండడంతో కార్మికులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కె.రాజయ్య, టీఐడీసీ కార్మికులు భాస్కర్ రెడ్డి, చంద్రశేఖర్, వెంకటేశ్వర్లు, సత్తయ్య, సుధాకర్ గౌడ్, జామి శ్రీను, భద్రం, శ్రీరాములు, వాసు, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



## సీపీఐ(ఎం) బీహార్ రాష్ట్ర కార్యదర్శిగా లాలన్ చౌదరి



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

సీపీఐ(ఎం) బీహార్ రాష్ట్ర కార్యదర్శిగా లాలన్ చౌదరి ఎన్నికయ్యారు. పోరాటాలు, ప్రచారం, సంస్థాగతంగా పార్టీ స్వతంత్ర బలాన్ని పెంచుకోవాలనే తీర్మానంతో సీపీఐ(ఎం) బీహార్ రాష్ట్ర మహాసభ ముగిసింది. వామపక్ష, లౌకిక శక్తుల ఐక్యతను బలోపేతం చేయాలని మహాసభ పిలుపు నిచ్చింది. సీతారాం ఏచూరి నగర్‌లో జరిగిన ప్రతినిధుల సమావేశంలో పొలిట్‌బ్యూరో సభ్యులు ఎ. విజయ రాఘవన్, అశోక్ ధావలే, కేంద్ర కమిటీ సభ్యులు, ఎంపీ అమ్రారామ్, ఎఆర్ సింధు, అవదేశ్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి లాలన్ చౌదరి, ఎమ్మెల్యే అజయ్‌కుమార్, జిల్లా కార్యదర్శి అవినాష్ ఠాకూర్ మాట్లాడారు. విజయకాంత్ ఠాకూర్ నగర్‌లో ప్రతినిధుల సభను ఎ. విజయరాఘవన్ ప్రారంభించారు. ఆర్ఎస్ఎస్, బీజేపీ ప్రభుత్వం నుంచి ఎదురవుతున్న ముప్పును పకడ్బందీగా ఎదుర్కోవాల్సిన అవసరాన్ని ఆయన వివరించారు. ఈ సభలో 37 జిల్లాల నుంచి 345 మంది ప్రతినిధులు పాల్గొన్నారు. రాష్ట్ర కార్యదర్శి లాలన్ చౌదరి రాజకీయ, నిర్మాణ నివేదికను ప్రవేశపెట్టారు. లాలన్ చౌదరి కార్యదర్శిగా 50 మందితో కూడిన రాష్ట్ర కమిటీని ఎన్నుకున్నారు.

## వర్గ రహిత సమాజమే కమ్యూనిస్టు సిద్ధాంతం

**దేశంలో ఇంకా సంపూర్ణ స్వాతంత్ర్యం రాలేదు**

- వామపక్ష పార్టీల ఐక్యతతో అధికారం చేపట్టే ఆవశ్యకత ఉంది : సీపీఐ శతాబ్ది ఉత్సవాల బహిరంగ సభలో చాడ, పల్లా



నవతెలంగాణ -అబ్దుల్లాపూర్ మెట్

వర్గరహిత సమాజ నిర్మాణమే కమ్యూనిస్టు సిద్ధాంతమని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ రాష్ట్ర కార్యదర్శి చాడా వెంకటొరెడ్డి, పార్టీ జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకటరెడ్డి అన్నారు. సీపీఐ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్ మండలం పెద్ద అంబర్ పేటలో సీపీఐ మండల కమిటీ ఆధ్వర్యంలో బహిరంగ సభ నిర్వహించారు. సభాధ్యక్షులుగా ముత్యాల యాదిరెడ్డి, పబ్బతి లక్ష్మణ్ వ్యవరించారు. సభలో చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ వర్గరహిత సమాజ నిర్మాణం, ఆత్మగౌరవం పోరాటం, దున్నేవాడికే భూమి అనే సిద్ధాంతాల కోసం సీపీఐ పోరాడుతుందన్నారు. నిజాం పాలనకు వ్యతిరేకంగా తెలంగాణలో భూమి, భుక్తి, వెట్టిచాకిరి విముక్తి కోసం సుమారు 4,500 మంది కమ్యూనిస్టు నాయకులు ఆత్మబలి దానాలు చేసి సుమారు పది లక్షల వేల ఎకరాల భూమిని పంచిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీదన్నారు. అధికారం ఉన్నా, లేకున్నా ప్రజల సంక్షేమ కోసం సీపీఐ పనిచేస్తుందని తెలిపారు.

అమరవీరుల ఆశయ సాధనలో నిరంతరం పయనిస్తూ ఏనాటికో ఓ నాటికి పార్లమెంట్‌పైన సీపీఐ జెండా ఎగరేస్తామన్నారు. రాష్ట్రంలో అన్ని వామపక్ష పార్టీల ఐక్యతతో అధికారం చేపట్టే ఆవశ్యకత ఉందన్నారు. పల్లా వెంకటరెడ్డి మాట్లాడుతూ రేవంత్ సర్కారు ఇచ్చిన ఆరు హామీలను అమలు చేయాలని, తెలంగాణ సాధనలో అమరులైన కుటుంబ సభ్యులను ఆదుకోవాలని, వాళ్లపై పెట్టిన కేసులను ఎతి వేయాలని ప్రజా ప్రభుత్వం ప్రజలకు మరింత చేరువగా పరిపాలించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఈటీ నరసింహ, జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి, ప్రజానాట్య మండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె నర్సింహ, ఇబ్రహీం పట్నం మాజీ శాసనసభ్యులు సీపీఐ సీనియర్ నాయకులు కోండి గారి రాములు, సీపీఐ రాష్ట్రసమితి సభ్యులు పానుగంటి పర్వతాలు, జిల్లా కార్యవర్గ సభ్యులు సామిటి శేఖర్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు అజ్మీర్ హరిసింగ్ నాయక్,వేణుగోపాల్ చారి, కాటి అరుణ, పట్టినవనీత ,కేతరాజు నరసింహ తగిలి మధు, యేశాల నరసింహ, దాసరిప్రసాద్, పొన్నాల యాదగిరి పాల్గొన్నారు.

### ఉద్యోగుల సమ్మె పట్ల సీఎం చొరవ చూపాలి

- ఎస్టీయూటీఎస్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగులు, గిరిజన సంక్షేమ శాఖలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ రెసిడెంట్ టీచర్స్ (సీఆర్టీ) సమ్మె పట్ల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకోవాలనీ, వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎస్టీయూటీఎస్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం పర్వత్‌రెడ్డి, జి సదానందంగౌడ్ గురువారం ఒక ప్రకటనలో కోరారు. 17 రోజులుగా సమ్మె చేస్తున్న కేజీబీవీ ఉపాధ్యాయులు, సీఆర్టీల స్థానంలో డీఈవోలు ప్రభుత్వ ఉపాధ్యాయులను డిప్యూటేషన్లపై నియమించడాన్ని తీవ్రంగా ఖండించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు వారి సమస్యలపై చర్చించి, సానుకూలంగా పరిష్కరించి, సమ్మె విరమింపజేసేలా ప్రభుత్వం ముందుకు రావాలని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో కాంట్రాక్ట్ ఉద్యోగులందరికీ మినిమం బేసిక్ పే ఉత్తర్వులు అమలవుతున్నాయని గుర్తు చేశారు. రెండు దశాబ్దాల కాలంగా ఉద్యోగ భద్రత లేకుండా, అనేక సమస్యలతో వారు ఇబ్బందులు పడుతున్నారనీ, వారిని వెంటనే రెగ్యులరైజ్ చేయాలని కోరారు. ఆ ప్రక్రియ ఆలస్యమైన పక్షంలో, మినిమం బేసిక్ పే విధానం అమలు చేయాలని సూచించారు. వారి న్యాయపరమైన డిమాండ్లు నెరవేరే వరకు సమ్మెకు అండగా నిలుస్తామని పేర్కొన్నారు.

సంపాదకీయం

# నమోక్రసీ



కేంద్రంలో అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రజాస్వామ్య వ్యవస్థలను, రాజ్యాంగ సంస్థలను మోడీ సర్కార్ నిర్వీర్యం చేస్తోంది. చాప కింద నీరులా అన్ని వ్యవస్థల్లోకి చొరబడి వాటిని తన గుప్పిట్లో పెట్టుకునే యత్నాలను ముమ్మరంగా చేస్తూనే ఉంది. అందుకు సామ, దాన, భేద, దండోపాయాలను సైతం ప్రయోగిస్తోంది. జాతీయ మానవ హక్కుల కమిషన్(ఎన్‌హెచ్ఆర్సీ)ను నిర్వీర్యం చేయడానికి కావలసిన ఏర్పాట్లన్నీ మోడీ ప్రభుత్వం చేస్తూనే ఉంది. ఎన్‌హెచ్ఆర్సీ ఈ ఏడాది జూన్ ఒకటి నుంచి ఖాళీగా ఉంది. ఇప్పటికైనా సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి వి.రాజసుబ్రహ్మణ్యంను చైర్మన్‌గా నియమిస్తున్నట్టు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. దీంతో టెక్నికల్‌గా నియామక ప్రకియ పూర్తి అయి ఉండవచ్చు. కానీ నియామక పద్ధతి తీవ్ర వివాదమై కూర్చుంది.

కేంద్ర ప్రభుత్వం ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకోకుండా విస్తృత ఏకాభిప్రాయంతో నియమాకాలు చేపట్టడానికి ప్రధానమంత్రి నేతృత్వంలో రాజ్యసభ చైర్మన్, లోకసభ స్పీకర్, ఉభయసభల్లో ప్రతిపక్ష నేతలతో ఒక కమిటీ ఉంది. ఉభయసభల్లో ప్రతిపక్ష నాయకులు సూచించిన పేర్లు కనీసం పరిశీలనకు కూడా నోచుకోలేదు. ప్రభుత్వ ఎంపిక విధానాన్ని తప్పుపడుతూ ఖర్గే, రాహుల్ గాంధీ కమిటీ నిర్ణయాన్ని ఆక్షేపిస్తూ అసమ్మతి పత్రం అందజేశారు.

మోడీ అధికారంలోకి వచ్చిన దగ్గరనుంచి వ్యవస్థలన్నింటినీ కేంద్ర ప్రభుత్వానికి దాసోహ సంస్థలుగా మార్చేశారు. కనక అవన్నీ జీ హుజూర్ సంస్థలుగా తయారయ్యాయి. అంతర్జాతీయంగా భారత మానవ హక్కుల సంఘానికి గుర్తింపే కరువై పోయింది. ఈ గుర్తింపు ఇవ్వడానికి అంతర్జాతీయ కమిటీ అంగీకరించడంలేదు. గ్లోబల్ అలయన్స్ ఆఫ్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ఇన్స్టిట్యూషన్స్ భారత జాతీయ మానవ హక్కుల సంఘాన్ని గుర్తించాలి. కానీ గత ఏడాదిగా ఈ గుర్తింపు ఇవ్వడాన్ని వాయిదా వేస్తూ వస్తున్నారు. ఈ సంఘంలో స్త్రీ పురుషులు ఉండవలసిన రీతిలో లేకపోవడం, బహుళత్వానికి తావివ్వకపోవడంతో, ప్రభుత్వ జోక్యం లేకుండా మానవ హక్కుల సంఘం స్వతంత్రంగా పనిచేయడానికి వీలు లేకపోవడం సహా అనేక కారణాలను అంతర్జాతీయ వ్యవస్థ ఎత్తి చూపింది. ఈ లోపాన్ని సరిదిద్దుకోవాల్సిన మోడీ ప్రభుత్వం వాటిని తోసిరాజని ప్రతిపక్షాల ప్రతినిధులు సూచించిన పేర్లను బుట్టదాఖలు చేస్తూ ప్రియాంక్ కానుంగో, డా.జస్టిస్ బిద్యుత్ రంజన్ సారంగిలను సభ్యులుగా నియమించింది. దీంతో అంతర్జాతీయ స్థాయిలో మన మానవ హక్కుల కమిషన్ మీద విశ్వాసం నానాటికీ దిగజారుతోంది.

మానవ హక్కుల ఉల్లంఘన జరిగినప్పుడు సవ్యమైన దర్యాప్తు చేసి, దోషులను కనీసం అభిశంసించి మానవ హక్కులకు భంగం కలగకుండా చూసే వ్యవస్థ కాదు వీరికి కావాల్సింది. తమ ప్రభుత్వం ఎంతగా మానవ హక్కుల ఉల్లంఘనకు పాల్పడినా ప్రభుత్వ అనుకూల నివేదికలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్న వ్యవస్థ కావాలి వారికి. అలాంటప్పుడు ఎంపిక విధానం కడిగిన ముత్యంలా ఉంటుందనుకోవడం భ్రమే. జాతీయ మానవ హక్కుల కమిషన్ పని తీరును వేలెత్తి చూపుతూ కనీసం 16 మానవ హక్కుల సంఘాలు అభ్యంతరాలు వ్యక్తంచేశాయి. అయినా ప్రభుత్వం తన తీరు మార్చుకోలేదు. దళితులు, గిరిజనులు, మైనార్టీల విషయంలో మోడీ ప్రభుత్వ వైఖరి ఇసుమంత కూడా మారడం లేదు. మానవ హక్కుల కోసం పాటుపడే వారిని కేంద్ర ప్రభుత్వం వెంటాడుతూనే ఉంటుంది. మానవ హక్కుల కమిషన్ సిఫార్సులను అంగీకరించే తత్వం కూడా ఈ ప్రభుత్వానికి లేదు.

భిన్న అభిప్రాయాలు, భిన్నమైన నమ్మకాలు, విభిన్నమైన సంప్రదాయాల సమ్మేళనం భారతదేశం. ఎవరి అభిప్రాయాన్నయినా వ్యక్తపరచుకునేందుకు హక్కును కలిపిస్తున్న రాజ్యాంగమున్న దేశం మనది. మరిప్పుడు ఏమైందీ ఆలోచనలకు? కారుమబ్బులేవో కమ్మేస్తున్నాయి క్రమంగా... చీకటి తలుపులేవో తెరుచుకుంటున్నాయి! భిన్న అభిప్రాయాలపై దౌర్జన్య కోరలేవో దాడులకు తెగబడుతున్నాయి. ఆలోచనల్లో అంధత్వం తాండవిస్తోంది. సహన పూరిత సహజీవన దృశ్యం అదృశ్యమవుతోంది. డెబ్బయి ఐదేండ్లుగా నిలుపుకున్న విలువలు నిలువునా ధ్వంసమవుతున్న చిత్రం ప్రత్యక్షమవుతోంది. ఈ తరుణంలో మోడీ నియమించిన మానవ హక్కుల కమిషన్ ప్రజల హక్కులను ఏమేరకు కాపాడగలుతుంది?

కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఎవరు మాట్లాడినా...వారంతా దేశద్రోహులుగా, జాతి వ్యతిరేకులుగా ముద్ర వేస్తూ సామాజిక కార్యకర్తలను, రచయితలను, ప్రతిపక్ష నేతలను జైలు పాలుచేస్తున్నారు. ఒక్క సత్యవాక్కు విన్నా ఉలికిపాటుకు గురవుతున్న మోడీ సర్కార్ నిర్ణయాలను జీ హుజూర్ సంస్థగా మారిన ఎన్‌హెచ్ఆర్సీ అసలు ప్రశ్నించగలదా? వ్యవస్థల స్వతంత్రతకు సంకెళ్లు వేసి, డెమొక్రసీని నమోక్రసీగా మార్చజూస్తున్న కుతంత్రాల కాలంలో ప్రశ్నించి తను మనుగడ సాధించగలదా? ప్రజాస్వామ్యానికి అత్యంత కీలకమైన వ్యవస్థలన్నీ అధికారంలో ఉన్నవారి విధేయులే వాటి అధినేతలుగా ఎంపికవుతుంటే అది కేవలం ఓ జేబు సంస్థగా మారిపోయిందనడానికి ఇంతకంటే ఉదాహరణలేమి కావాలి?

ఒక్క సత్యవాక్కు విన్నా ఉలికిపాటుకు గురవుతున్న మోడీ సర్కార్ నిర్ణయాలను జీ హుజూర్ సంస్థగా మారిన ఎన్‌హెచ్ఆర్సీ అసలు ప్రశ్నించగలదా? వ్యవస్థల స్వతంత్రతకు సంకెళ్లు వేసి, డెమొక్రసీని నమోక్రసీగా మార్చజూస్తున్న కుతంత్రాల కాలంలో ప్రశ్నించి తను మనుగడ సాధించగలదా? ప్రజాస్వామ్యానికి అత్యంత కీలకమైన వ్యవస్థలన్నీ అధికారంలో ఉన్నవారి విధేయులే వాటి అధినేతలుగా ఎంపికవుతుంటే అది కేవలం ఓ జేబు సంస్థగా మారిపోయిందనడానికి ఇంతకంటే ఉదాహరణలేమి కావాలి?

## పుస్తక ప్రదర్శనలో

అక్కడ లక్షల పుస్తకాలు
గుసగుసలాడుతున్నాయి
ఒక్కోటి ఒక్కో ప్రపంచానికి
దారులు చెబుతున్నాయి

జీవితానికి వెలుగు దారి
చూపే పుస్తకాలకు
లాంతర్ల వంటి శీర్షికలు
బతుకు బాధ తీర్చే భరోసానిచ్చే
పుస్తకాలవి
పరిసరాలను ప్రకాశవంతం చేసే
వాగ్దానాలు



డిసెంబరు చలిలో కూడా
కొన్ని పుస్తకాల పురా వాసనలు,
కొత్త పుస్తకాల సిరా పరిమళాలు
వాతావరణాన్ని వేడెక్కిస్తున్నాయి

అక్కడ గాలి కూడా
తైతక్కలాడకుండా
కైతలను తడుముతుంది.


పుటల్లో దాగి ఉన్న కలలు
మీ కోసం ఎదురు చూస్తున్నాయి
నిజానికవి కాగితాలు కావు
మన పాలిటి కాంతి పుంజాలు
ప్రతి పేజీ మలుపు
జీవితాన్ని నడిపిస్తుంది
సిద్ధంగా వుండండి.

అక్కడ కొలువైన
అల్మరాల్లో నిలిచి ఉన్న క్లాసిక్‌లు
మెరిసే సూర్యకాంతి కిరణాలతో
సంభాషిస్తాయి.

మీ హృదయాలను విశాలంగా తెరిచి
పుస్తక ప్రదర్శన అంతా
సంచరించండి
కొత్త రచనల్ని
తప్పక ఆలింగనం చేసుకోండి.

- కుడికాల వంశీధర్
(హైదరాబాద్ బుక్ ఫెయిర్ సందర్భంగా...)

# అంబేద్కర్‌ను హేళన చేస్తే ఊరుకోం-దింపేస్తాం!



డాక్టర్ దేవరాజు మహారాజు

అసమానత్వం వ్యవస్థల్లో ఉన్నా, సమాజంలో ఉన్నా, మనుషుల మనస్తత్వంలో ఉన్నా - దాన్ని సవాల్ చేసే పేరు - అంబేద్కర్!

"అంబేద్కర్, అంబేద్కర్, అంబేద్కర్, అంబేద్కర్ - ఈ మధ్య అంబేద్కర్ పేరు జపించడం ఫ్యాషన్ అయిపోయింది. అన్నిసార్లు భగవంతుడి పేరు గనక తలుచుకుంటూ ఉంటే, రాబోయే ఏడేడు జన్మల్లో స్వర్గం ప్రాప్తించేది!" అని పార్లమెంటు సాక్షిగా అన్నాడు ఈ దేశ గృహమంత్రి అమిత్ షా. అంబేద్కర్‌ను అవమానిస్తూ మాట్లాడినందుకు డీఎంకే చీఫ్, తమిళనాడు ముఖ్యమంత్రి యం.కె. స్టాలిన్ ఇలా స్పందించారు - "పాపాలు చేసినవాళ్లే పుణ్యం కోసం అంగలారుస్తారు. దేశం, ప్రజలు, రాజ్యాంగ పరిరక్షణ గురించి తపించే వాళ్ళు అంబేద్కర్ పేరునే తలుస్తూ ఉంటారు? అని.

"గౌరవంగా జీవించడంలో నాకు నమ్మకముంటే- నిన్ను నువ్వు సంస్కరించుకోవడం ఉత్తమం. మానవ జీవిత అంతిమ లక్ష్యం దేవుడో, స్వర్గమో కాదు. అసమానతల నుండి స్వేచ్ఛ- దాని కోసం చేసే పోరాటం గొప్పది" అన్నారు డా.బి.ఆర్.అంబేద్కర్. అంబ్కేదర్ చెప్పిన ఈ విషయం ఎలా ఉంది? దేశ హోం మంత్రిగా ఉన్న అమిత్ షా ఎదగని తనం ఎలా ఉంది? ఆలోచించాల్సిన విషయం. దానివల్ల అంబేద్కర్ విలువ తగ్గలేదు. అమిత్ షా వెకిలితనం బయటపడింది. "స్వర్గం, నరకం ఎక్కడో లేవు. ఈ భూమి మీదే ఉన్నాయి. ప్రపంచాన్ని మెరుగైందిగా తీర్చిదిద్దుకోవడంలో ముఖ్యపాత్ర మానవాళిదే!"- అని అన్నారు షహీద్ భగత్ సింగ్. ఇదే విషయం గూర్చి పరిశోధకుడు, చరిత్రకారుడు అయిన యువల్ నోవా హరారి ఏమన్నారో చూడండి - "చచ్చిన తర్వాత స్వర్గంలో నీకు బోలెడు అరటిపండ్లు ఇస్తాగా - ఇప్పుడైతే నీ చేతిలోని అరటిపండు నాకు ఇచ్చేయవా?- అని మీరు కోతిని అడిగిచూడండి... అది ఏ మాత్రమూ వినిపించుకోదు. తన చేతిలోని అరటి పండును మీకు ఇవ్వదంటే ఇవ్వదు." కోతికన్నా పరిణతి చెందిన మెదడు ఉన్నవాడు మనిషి కదా? మరి కోతికి ఉన్న వివేకం కూడా ఇతనికి ఎందుకు ఉండడం లేదూ? అని మనలాంటి వారికి అనుమానం వస్తుంది. స్వర్గం, నరకం, దైవం లాంటి వాటిని ఎందుకు నమ్ముతున్నాడూ? ఇక్కడ, పార్లమెంటులో స్వర్గం గురించి మాట్లాడిన అమితా షా గురించి మాత్రమే కాదు. అలాంటి భావజాలంతో బతుకుతున్న ప్రజలందరి గురించి మనం ఆలోచిస్తున్నాం. ఆవు మూత్రం, ఆవు పేడ గురించి ప్రచారం చేస్తున్న ఆరెస్సెస్, బీజేపీ వారు ఒక విషయం ఆలోచించుకోవాలి. అప్పుడే పుట్టిన ఆవు దూడ సైతం తల్లి వెనక్కి వెళ్ళి, మూత్రం తాగదు. పొదుగు దగ్గరికి వెళ్ళి పాలే తాగుతుంది. అంటే - ఆవు దూడకు ఉన్న పరిజ్ఞానం కూడా అధికార పార్టీ సభ్యులకు లేదా ?

"స్వర్గం అంటే నియంతృత్వాధికారమే. అక్కడ నువ్వు దాన్ని పొగుడుతూ ఉండాల్సిందే గాని, దానికి వ్యతిరేకంగా నీ ఇష్టం వచ్చినట్టుగా, స్వేచ్ఛగా ఆలోచించడానికి వీలే లేదు. అది నిషిద్ధం - " అని అన్నాడు క్రిస్టోఫర్ హిచెన్స్ - బ్రిటిష్ అమెరికన్ రచయిత, జర్నలిస్ట్. బహుశా అమిత్ షాకు హిచెన్స్ పేరు తెలిసి ఉండదు.

అంత చదువే గనక చదివి ఉంటే, పార్లమెంటులో స్వర్గం ప్రసక్తి తెచ్చేవాడు కాదు. పార్లమెంటు నిండు సభలో అమితా షా రాజ్యాంగ నిర్మాతను అవహేళన చేయడం ఈ దేశ ప్రజలకు నచ్చలేదు. ప్రతిపక్షాలకూ నచ్చలేదు. అందుకే పార్లమెంటు ఆవరణలోనే నిరసన ప్రదర్శనలు వెల్లువెత్తాయి. మన రాజ్యాంగం స్థానంలో మనుస్మృతిని ప్రవేశపెట్టాలనుకున్న ఆరెస్సెస్ - బీజేపీ ప్రభుత్వం పార్లమెంటులో తగినంత మెజారిటీ రాకపోవడం పై అసహనంగా ఉంది. రాజ్యాంగాన్ని మార్చాలని అనుకున్న తమ కల నేరవేరడం లేదన్న అక్కసుతో ఉంది. అమిత్ షా వెకిలి మాటల్లో అదే బహిర్గతమైంది. దేశాన్ని హిందూ దేశంగా మార్చాలన్న కోరిక వీలుకావడం లేదేనన్న కోపాన్ని హోం మంత్రి, అంబేద్కర్‌పై వెళ్ళగక్కుకున్నట్టుగా ఉంది. అసలు ఆయన తన నేపథ్యం గురించి ఆలోచించుకుంటే బావుండును కదా? జస్టిస్ లోయాను హత్య చేయించిన వాడు ఈ దేశానికి హోం మంత్రి కావడమే విడ్డూరం. దేశ పౌరుల్లో గడ్డ కట్టుకుని ఉన్న తెలివి తక్కువతనానికీ, మూర్ఖత్వానికీ ఈ దేశ హోం మంత్రి ప్రాతినిధ్యం వహి స్తున్నాడా? అంటే- అలాగే అనిపిస్తోంది మరి !

దేశ స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొనకుండా, నాటి బ్రిటీష్ పాలకుల అడుగులకు మడుగులొత్తిన నాటి హిందూ మహాసభ, జన సంఘ్, నేటి ఆరెస్సెస్ బీజేపీ ప్రముఖులు ఏమేం చేస్తూ వచ్చారో మనకు తెలియనిదా? ఏనాడూ మన జాతీయ జెండాను గౌరవించలేదు. ఇప్పటికీ గాంధీ బొమ్మ మీద ఎర్ర రంగు జల్లి పిస్టల్ పేలుస్తుంటారు. నెహ్రూకు సంబంధం లేని అవాస్తవాలన్నీ ఏకరువు పెడుతూ, ఆయన కారణంగానే దేశం ప్రతిష్ఠ దిగజారిందని దుష్ప్రచారం చేస్తుంటారు. సుభాష్ చంద్రబోస్ చెప్పని మాటలన్నీ చెప్పినట్టుగా టముకు వేసుకుంటూ తిరుగుతారు. నెహ్రూ - సుభాష్‌ల మధ్య వైరం ఉండేదన్నట్టు అబద్ధాలు చెపుతారు. వాళ్ళిద్దరు ఎంత మంచి స్నేహితులంటే - కలకత్తాలో సుభాష్ చంద్రబోస్ ఇల్లు చెక్కు చెదరకుండా ఉంది. అందులో ఇప్పటికీ ఒక గది నెహ్రూజీకి కేటాయించబడి ఉంది - ఆ రోజుల్లో నెహ్రూ గనక బెంగాల్ పర్యాటన్‌లో ఉంటే, సుభాష్ చంద్రబోస్ భవనంలో తనకు కేటాయించిన 'నెహ్రూ జీస్ రూమ్'లో విశ్రమించే వారు. ఎంత గాఢమైన మైత్రి ఉంటేనో... సుభాష్ చంద్రబోస్ తన భావనంలో ఆ ఏర్పాటు చేసి ఉండి ఉంటారు కదా? తమ మెదళ్ళలో ఆవు పేడ నింపుకున్న వారికి ఇలాంటి స్నేహాలు, గౌరవాలు అర్థం కావు.

గుజరాత్ వాడైనందుకు సర్దార్ పటేల్‌ను సొంతం చేసుకోజూస్తారు. సర్దార్ పటేల్ హోమ్ మంత్రిగా ఉన్నప్పుడు ఆరెస్సెస్‌ను నిషేధించిన విషయం పొరపాటున కూడా చెప్పుకోరు. ప్రపంచవ్యాప్తంగా బీఫ్ ఎగుమతి చేసే వ్యాపారులంతా బీజేపీ వారేనన్నది చెప్పుకోరు. ఎవడో ఒక పేద ముస్లిం ఇంట్లో బీఫ్ దొరికిందని అతణ్ణి కొట్టి చంపుతారు. ఆ పార్టీ ప్రముఖులు ముస్లింలను అల్లుళ్ళుగా చేసుకుంటారు. 'లౌ జిహాద్' పేరుతో సామాన్యుల్ని కొట్టి చంపుతారు. తమ వారసుల్ని విదేశాల్లో ఉన్నత విద్య చదివిస్తారు. చదువు అబ్బకపోయినా ఉన్నత పదవుల్లో కూర్చోబెడతారు. ఈ దేశంలోని సామాన్యులు మాత్రం 'జై శ్రీ రామ్' అంటూ రోడ్లెక్కాలనీ, ఆరెస్సెస్ జెండాలు పట్టుకుని తిరగాలని ఉద్బోదిస్తారు. ముస్లింలను ద్వేషించాలని హిందువులను రెచ్చగొడతారు. ఏ అనుభవం ఉందని, క్రికెట్ గురించి అతనికేం తెలుసునని అమిత్ షా తన కొడుకు జై షాకు క్రికెట్ బోర్డును అప్పగించాడూ? అడిగేవాడు లేకనే కదా?

15 ఆగస్టు 1947లో తీసుకున్న నిర్ణయం ప్రకారం దేశంలో ఉన్న మత కట్టడాలలో, ప్రార్థనా స్థలాలలో మార్పులు, చేర్పులు చేయరాదన్న నియమం ఉంది. దాన్ని ప్రభుత్వంలో ఉన్న వారే పాటించరు. ఏళ్ళ కేళ్ళుగా కోర్టులలో, మత కేంద్రాలకు సంబంధించిన కేసులూ, సర్వేలూ అవసరమా? అవేమైనా దేశ ప్రగతికి ఉపయోగపడేవా? ఇదేనా సబ్ క సాత్ - సబ్ క వికాస్? ఏదీ సబ్ క విశ్వాస్? వీళ్ళకు అసలు మెదళ్ళు పని చేస్తున్నాయా? పని చేయాలంటే అవి ఉండాలి కదా? ప్రతిసారి ప్రతి చోటా కోర్టులు మొట్టికాయలు వేస్తున్నా ఈ 'మాన్యవరులు' బుద్ధి తెచ్చుకోరా ? ఇంగ్లీషు కవి పి.బి.షెల్లీ అంటాడు. "మతం అనేది మానవుడి గడ్డకట్టిన ఆలోచన. దాని నుండే ప్రార్థనా మందిరాలు పుట్టుకొచ్చాయి. మనుషులు భయంతో విధేయులుగా లొంగి ఉండడానికి అత్యాశతో రూపొందించిందే స్వర్గం - అంత కన్నా మరేమీ కాదు." - మరి పార్లమెంటులో మాన్య గృహమంత్రి ఏ స్వర్గం గురించి చెప్పారూ? షెల్లీని చదివే నేపథ్యం మాత్రం ఆయనకు ఉన్నట్లు లేదు. ఇదే విషయం మీద జర్మన్ తత్త్వవేత్త ఫెడరిక్ నీషే అంటాడు. "మీకు ఎవరైనా స్వర్గం ఆశ చూపుతున్నారంటే వాళ్ళు నీ కాళ్ళకింది భూమిని కాజేయడానికి సిద్ధంగా ఉన్న ప్రమాదకరమైన మనుషులని అర్థం!" - అని అన్నాడు. అంటే ఫెడరిక్ నీషే ప్రకారం ఈ దేశ గృహమంత్రి అంత ప్రమాదకరమైన వాడా? కాకపోతే పార్ల మెంటులో అంబేద్కర్‌ను ఎద్దేవా చేస్తూ స్వర్గం గురించి ఎందుకు ప్రచారం చేశాడు? మనలాంటి సామాన్యులకు అనుమానం వస్తుంది కదా?



గుజరాత్ మారణ హోమానికి ప్రధాని జవాబు చెప్పడు. మణిపూర్ మారణ హోమానికి కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించదు. అసలు మణిపూర్ ఈ దేశంలోని భాగం కాదన్నట్టుగా వ్యవహరిస్తారు. అక్కడ మహిళల్ని నగ్నంగా ఊరేగించనిస్తారు. వందల మంది ప్రాణ త్యాగం చేసినా, పంజాబ్ రైతుల్ని ఢిల్లీ సరిహద్దుల్లో ఆపేసి, వారి మీద గుండ్ల వర్షం కురిపిస్తూనే ఉంటారు. ఏదో రకంగా ప్రజల్ని భయకంపితులను చేసి, అక్రమంగా అధికారంలో కొనసాగాలన్న తాపత్రయం తప్ప ఈవీయంల విషయంలో పారదర్శకత ఏదీ? ప్రజల అవసరాల గూర్చి ఆలోచించిందెక్కడ? మీడియాను కొనేసుకున్నా తమ కుట్రలు, కుతంత్రాలు దేశ ప్రజలకు ఎలా తెలుస్తున్నాయని అధికారంలో ఉన్న వారు కుతకుతమని ఉడికిపోతున్నారు. అంబేద్కర్ పై అమితా షా చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ, తమిళగ వెట్రి కళగం అధ్యక్షుడు విజయ్ దళపతి ఇలా అన్నారు. "దేశంలో స్వాతంత్ర్య స్వేచ్ఛా వాయువులు పీలుస్తున్న ప్రతి భారతీయుడు ఆరాధించే వ్యక్తి బాబా సాహెబ్ బి.ఆర్. అంబేద్కర్! ఆయన పేరు పలకడానికి గుండె, పెదాలూ ఉవ్విళ్ళూరుతుంటాయి. అలాంటి అంబేద్కర్‌ను అగౌరవ పరచడాన్ని తమ పార్టీ తీవ్రంగా ఖండిస్తుంది. అమితాషాకు, ఆయన పార్టీ వారికీ ఇష్టం ఉన్నా లేకున్నా ఈ దేశ ప్రజల్లో అత్యధికులు అంబేద్కర్ పేరును స్మరిస్తూనే ఉంటారు" అని !


అంబేద్కర్‌ను కాంగ్రెస్ వారే గౌరవించలేదని అమిత్ షా అండ్ పార్టీ ఎంత గొంతు చించుకున్నా అదంతా వృధా! వీళ్ళు స్వాతంత్రోద్యమంలో పాలుపంచుకోకుండా, తప్పించుకు తిరిగిన కుహనా దేశ భక్తులని ఈ దేశ ప్రజలకు తెలుసు. పండిట్ నెహ్రూ తొలి ప్రధానిగా ఉన్నప్పుడు డా. బి.ఆర్. అంబేద్కర్ ఆయన మంత్రి వర్గంలో సహచరుడు. ఈ దేశానికి తొలి న్యాయ శాఖా మంత్రి కొద్దిపాటి విధానపరమైన విభేదాలు వారి మధ్య ఉంటే ఉండొచ్చుగాక - అవి వారిని దూరం చేయలేదు. దేశ ప్రగతికి ఇద్దరూ కలిసి పని చేశారు. ఇప్పటి ఆరెస్సెస్‌కు ఆనాటి రూపం హిందూ మహాసభ. ఇప్పటి బీజేపీకి ఆనాటి రూపం జనసంఘ్. నాటి హిందూ మహాసభ, జనసంఘ్‌లు కలిసి కాంగ్రెస్‌పై పెద్దఎత్తున ఒత్తిడి తెచ్చిన విషయం ఈ కుహనా దేశభక్తులు ఇప్పటి తరానికి తెలియనివ్వరు. వారి ఒత్తిడి తట్టుకోలేక నాటి కాంగ్రెస్ నాయకులు ఆనాడు కొన్ని నిర్ణయాలు తీసుకుని ఉంటారు తప్ప - వీరిలాగా ఎన్నడూ డా. బి. ఆర్. అంబేద్కర్‌ను పార్లమెంటులో గానీ, బయట గానీ అవహేళన చేయలేదు. ఈ విషయం అందరూ గుర్తుపెట్టుకోవాలి! దేవుళ్ళను తలుచుకుంటే స్వర్గం లభిస్తుందని" అమిత్ షాకు ఎలా తెలుసూ? ఆయనకు ఆ విషయంలో ఏమైనా అనుభవముందా? ఉంటే బయట పెట్టాలి. అనుభవం లేకపోతే మరి అంత గట్టిగా ఎలా చెప్పగలిగాడూ? అసలు విషయం అది కాదు, ఆ వంకతో అంబేద్కర్‌ను హేళన చేయడం ఆయన ఉద్దేశమని స్పష్టంగా తెలుస్తూనే ఉంది! అమిత్‌షా రాజీనామా చేయాలని దేశవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తుతున్నాయి.

- సుప్రసిద్ధ సాహితీవేత్త, జీవశాస్త్రవేత్త, (మెల్బోర్న్‌నుంచి)

ఇక్కడ, పార్లమెంటులో స్వర్గం గురించి మాట్లాడిన అమితా షా గురించి మాత్రమే కాదు. అలాంటి భావజాలంతో బతుకుతున్న ప్రజలందరి గురించి మనం ఆలోచిస్తున్నాం. ఆవు మూత్రం, ఆవు పేడ గురించి ప్రచారం చేస్తున్న ఆరెస్సెస్, బీజేపీ వారు ఒక విషయం ఆలోచించుకోవాలి. అప్పుడే పుట్టిన ఆవు దూడ సైతం తల్లి వెనక్కి వెళ్ళి, మూత్రం తాగదు. పొదుగు దగ్గరికి వెళ్ళి పాలే తాగుతుంది. అంటే - ఆవు దూడకు ఉన్న పరిజ్ఞానం కూడా అధికార పార్టీ సభ్యులకు లేదా ?

గుజరాత్ మారణ హోమానికి ప్రధాని జవాబు చెప్పడు. మణిపూర్ మారణ హోమానికి కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించదు. అసలు మణిపూర్ ఈ దేశంలోని భాగం కాదన్నట్టుగా వ్యవహరిస్తారు. అక్కడ మహిళల్ని నగ్నంగా ఊరేగించనిస్తారు. వందల మంది ప్రాణ త్యాగం చేసినా, పంజాబ్ రైతుల్ని ఢిల్లీ సరిహద్దుల్లో ఆపేసి, వారి మీద గుండ్ల వర్షం కురిపిస్తూనే ఉంటారు. ఏదో రకంగా ప్రజల్ని భయకంపితులను చేసి, అక్రమంగా అధికారంలో కొనసాగాలన్న తాపత్రయం తప్ప ఈవీయంల విషయంలో పారదర్శకత ఏదీ? ప్రజల అవసరాల గూర్చి ఆలోచించిందెక్కడ?

# కులీనుల గుప్పెట్లో అమెరికా!



బెర్ని శాండర్స్

విచిత్రం ఏంటంటే రాజకీయ నాయకులు, మీడియా రష్యా గురించి గానీ, పుతిన్ గురించి గానీ మాట్లాడాల్సి వచ్చినప్పుడు 'కులీన పరిపాలన' అన్న పదం తరచూ వాడుతుంటారు. పుతిన్ హయాంలో కులీనులు మహా శక్తివంతంగా ఎలా తయ్యారో కూడా వివరిస్తుంటారు. కానీ అమెరికాలోను, ఇతర దేశాల్లోను జరుగుతున్న వ్యవహారాలను ఉదహరించేటప్పుడు ఇదే 'కులీన పరిపాలన' అన్న పదం మనకు చాలా అరుదుగా వినబడుతుంటుంది. నిజానికి 'కులీన పరిపాలన' అనేది ప్రపంచవ్యాప్త నైజంగా చలామణి అవుతున్నది. దీని ప్రధాన స్థావరం అమెరికానే. వాస్తవం ఇదే. కానీ ఈ నిజాన్ని ఇక్కడ మాట్లాడడానికి ఎవరూ ఇచ్ఛగించరు. అతి కొద్ది మంది శత కోటీశ్వరులు ప్రపంచ ఆర్థిక వ్యవస్థతో సింహ భాగాన్ని సొంతం చేసుకుని నియంత్రిస్తున్నారు. ఈ మాటకు తిరుగులేదు. అంతే కాదు! వాళ్లే ఇవాళ అవినీతికర ప్రచార ఆర్థిక వ్యవస్థ ద్వారా అమెరికన్ ప్రభుత్వాన్ని సొంతం చేసుకుని, నియంత్రిస్తున్నారు. 2020వ సంవత్సరం నుండి లెక్క తీస్తే ప్రపంచంలో 50 కోట్ల మంది ప్రజానీకం పేదరికంలోకి జారిపోతే, కేవలం ఐదుగురు అతి సంపన్నులు గంటకు 14 మిలియన్ డాలర్ల సంపాదనతో తమ సంపదను, రెట్టింపు చేసుకున్నారు. ప్రపంచంలో అత్యంత సంపన్న శ్రేణిలో ముందు వరుసలో ఉన్న ఎలన్ మస్క్ ఎన్నికల రోజు నుండి ఈ రోజు వరకు 120 బిలియన్ డాలర్ల ఆదాయం గడించాడు. 120 బిలియన్ డాలర్లు. అర్థమవుతుందా! ఆ తరువాత వరుసలో ఉన్న జెఫ్ బెజోస్ (అమెజాన్) గత నెలలో 67 బిలియన్ డాలర్లు పోగేసుకున్నాడు. మార్క్ జుకర్‌బర్గ్ (మెటా-ఫేస్‌బుక్, వాట్సప్ అధిపతి) ఈ ఏడాది 90 బిలియన్ డాలర్ల సంపద పోగేసుకున్నాడు. అంటే ప్రపంచంలోనే అత్యంత సంపన్నులైన శత కోటీశ్వరులు అనూహ్యమైన స్థాయిలో సంపద పోగేసుకుంటున్నారు.

ప్రపంచవ్యాప్తంగా ఉన్న సంపన్నులలో పైశ్రేణి 1 శాతం మంది ఒక్క దశాబ్ద కాలంలో 42 ట్రిలియన్ డాలర్ల సంపదను కైవశం చేసుకున్నారు. ఇదే దశాబ్ద కాలంలో 50 శాతం మంది అట్టడుగు స్థాయి ప్రజానీకం జీవన ప్రమాణాలు ఏ మాత్రం మెరుగు పడలేదు. ఇంకా స్పష్టంగా చెప్పుకోవాలంటే ఈ భూమి మీద ఉన్న 95 శాతం జనాభా సంపద కన్నా 1 శాతం ప్రపంచ కుబేరుల సంపద హెచ్చుగా ఉన్నది.

పన్ను రహిత స్వర్గధామాలుగా పిలవబడే కేమాన్ దీవులలో ఈ ప్రపంచ కుబేరులు 32 ట్రిలియన్ డాలర్లు దాచిపెట్టుకున్నారు. అంటే ప్రభుత్వాలకు చెల్లించాల్సిన పన్నులు ఎగవేశారన్నమాట. ప్రభుత్వమేమో నిధుల కొరతతో సతమతం అవుతుంటుంది. వీళ్ళు మాత్రం ఎగవేసిన పన్నులను బొక్కసాలలో దాచిపెట్టుకుంటూ వుంటారు. వీళ్ల తమ సంపదను కాపాడుకోడానికి 'పలుకుబడిని' కొనుగోలు చేస్తారు. మరీ ముఖ్యంగా ఎన్నికలను కూడా.

అమెరికాలో అపర కుబేరుల సంఖ్య మొత్తం జనాభాలో 0.0005 శాతం. వాస్తవానికి వీళ్ల లెక్కలోకి రారు. కాని వీళ్ల 2024 అధ్యక్ష ఎన్నికల వ్యయంలో 18 శాతం ఖర్చు భరించారు. వాళ్ల ఇంత పెద్ద మొత్తంలో ఖర్చు చేసింది ఈ ఎన్నికలను కొనుగోలు చెయ్యడానికే. ఈ సారి అధ్యక్ష ఎన్నికలలో 150 బిలియనీర్ కుటుంబాలు 2 బిలియన్ డాలర్లు ఖర్చు చేశాయి. ఎలన్ మస్క్ ఒక్కడే డొనాల్డ్ ట్రంప్‌కి దన్నుగా 277 మిలియన్ డాలర్లు ఖర్చు చేశాడు. 'ఒక్కడే 277 మిలియన్ డాలర్లు ఖర్చు చేశాడా?' అని ఆశ్చర్యపడకండి. అది అతని పెట్టుబడి. అందుకు తగిన ప్రతిఫలంగా కాంట్రాక్టులు దక్కించుకున్నాడు (ప్రభుత్వంలో పదవి కూడా). ఆయుధ తయారీ పరిశ్రమాధిపతులు ఈ ఎన్నికలలో 38 మిలియన్ డాలర్లు ఖర్చు చేశారు. ఇందుకుగాను రక్షణ వ్యయానికి కేటాయించే బిలియన్ల




కొద్దీ డాలర్లలో తమ వాటా సంపాదించుకుంటారు. అవినీతి మార్గాల్లో ఎంత ప్రజాధనం దుబారా అవుతోందో గమనించండి. ఎరుపాక్ (ఎ.ఐ.పి.ఎ.సి) సంస్థ ఇజ్రాయిల్, నెతన్యాహు పచ్చి మితవాద విధానాల పట్ల, గాజా హత్యాకాండ పట్ల విమర్శనాత్మకంగా వ్యవహరించిన సెనెటర్‌ను ఓడించడానికి 100 మిలియన్ డాలర్లు ఖర్చు చేసింది. ఇప్పుడు అమెరికాలో నడుస్తున్నది ప్రజాస్వామ్యం కాదని అర్థం చేసుకోవడానికి మీకు రాజకీయ అర్థశాస్త్రంలో పి.హెచ్.డి పట్టా ఉండాల్సిన అవసరం లేదు. ఇది ఒక వ్యక్తి, ఒక ఓటు స్వామ్యం కాదు. ఓ గుప్పెడు మంది మన భవిష్యత్తును నిర్ణయిస్తున్నారు. దీనినే 'కులీన పరిపాలన' అంటాం. ఈ కులీన శక్తులే అమెరికాలోనూ, ప్రపంచంలోని ఇతర దేశాల్లోనూ రాజ్యం చేస్తున్నాయి. ఈ కులీన శక్తులే పర్యావరణం, పేదరిక నిర్మూలన, కార్మిక కుటుంబాల జీవన ప్రమాణాల్లో మెరుగుదల వంటి అన్ని అంశాలలో ప్రభుత్వ విధానాలను శాసిస్తాయి. రాబోయే కొద్ది నెలల్లో ఈ కులీన శక్తులు మన రోజువారీ జీవితంపై ఎలాంటి ప్రభావం చూపించబోతు న్నాయి? ప్రభుత్వానికి చెల్లించాల్సిన పన్నులు ఎగవేసి అక్రమ సంపదను ఎలా దోచుకని దాచుకుంటున్నాయి. ట్రంప్ అధికార యంత్రాంగాన్ని ఏ విధంగా ప్రభావం చూపబోతున్నాయి? అనే అంశాలపై ప్రజానీకాన్ని చైతన్యపరిచే కార్యక్రమాలు చేపట్టాలి. సమాజం పట్ల ఆపేక్ష ఉన్న వారంతా ఈ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని విజ్ఞప్తి చేస్తున్నా.

(వ్యాసకర్త - అమెరికన్ రాజకీయవేత్త, వెర్మోంట్ సెనెటర్)

ఈ సారి అధ్యక్ష ఎన్నికలలో 150 బిలియనీర్ కుటుంబాలు 2 బిలియన్ డాలర్లు ఖర్చు చేశాయి. ఎలన్ మస్క్ ఒక్కడే డొనాల్డ్ ట్రంప్‌కి దన్నుగా 277 మిలియన్ డాలర్లు ఖర్చు చేశాడు. 'ఒక్కడే 277 మిలియన్ డాలర్లు ఖర్చు చేశాడా?' అని ఆశ్చర్యపడకండి. అది అతని పెట్టుబడి. అందుకు తగిన ప్రతిఫలంగా కాంట్రాక్టులు దక్కించుకున్నాడు (ప్రభుత్వంలో పదవి కూడా). ఆయుధ తయారీ పరిశ్రమాధిపతులు ఈ ఎన్నికలలో 38 మిలియన్ డాలర్లు ఖర్చు చేశారు. ఇందుకుగాను రక్షణ వ్యయానికి కేటాయించే బిలియన్ల కొద్దీ డాలర్లలో తమ వాటా సంపాదించుకుంటారు.

# భూమిలేని వ్యవసాయ కార్మికులందరికీ రూ.12వేలివ్వాలి

## లబ్దిదారులను గ్రామ సభల ద్వారా ఎంపిక చేయాలి

**విధివిధానాలు ప్రకటించాలి**

- ఎవరెవరికి ఎలా ఇస్తారనే దానిపై స్పష్టతివ్వాలి : వ్యకాస రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు
- నేడు జిల్లా కేంద్రాల్లో రౌండ్ టేబుల్ సమావేశాలు
- లబ్దిదారులతో జనవరి 6న తహసీల్దార్లకు వినతులు :జి నాగయ్య, సారంపెల్లి, ఆర్ వెంకట్రాములు, సాగర్ తదితరులు



**కొర్రీలు పెడితే కొట్లాటే**

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

'భూమి లేని వ్యవసాయ కార్మికులకు ఏటా రూ.12వేలు ఇస్తామని కాంగ్రెస్ తన మ్యానిఫెస్టో లో హామీ ఇచ్చింది. 28 నుంచి తొలి విడతగా రూ.6వేల చొప్పున ఇవ్వనున్నట్టు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రకటించారు. ఈ ప్రకటనతో ప్రజల్లో అనేక సందేహాలు వ్యక్తమవుతున్నాయి. వ్యవసాయ కార్మికులను ఏ ప్రాతిపదికన గుర్తిస్తారు.? ఇందులో అర్హులను ఎలా ఎంపిక చేస్తారు? అందరికీ ఇస్తారా? లేక కోతలు పెడతారా? ఒక వేళ కోతలు పెడితే వారిని ఏ ప్రాతిపదికన అనర్హులుగా ప్రకటిస్తారు? అసలు ఇప్పటి వరకు రాష్ట్రంలో ఎంతమంది కూలీలు ఉన్నారో తేల్చారా? మంత్రులు చెప్పే లెక్కల్లో నిజముందా? వంటి అనేక ప్రశ్నలు, సందేహాలు వ్యక్తమవుతున్నాయి. పథకాల అమలులో కాంగ్రెస్ మార్క్ కోతలు, కొర్రీలు ఈ పథకంలోనూ కొనసాగుతాయనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. వ్యవసాయ కార్మిక, స్వచ్ఛంద సంస్థలతో ప్రభుత్వమే సమావేశాన్ని ఏర్పాటు చేసి సలహాలు, సూచనలు తీసుకుంటే తప్పేంటి? విధివిధానాలు ప్రకటించకుండా ఏ ప్రాతిపదికన నగదు ఇస్తారు?' తదితర అనేక సందేహాలను పలువురు వక్తలు వ్యక్తం చేశారు. గురువారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో 'భూమి లేని వ్యవసాయ కార్మికులకు రూ.12వేలు ఇవ్వాలి' అనే డిమాండ్‌పై సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి నాగయ్య అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్రాములు, రైతు సంఘం సీనియర్ నాయకులు సారంపల్లి మల్లారెడ్డి, రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి సాగర్, డీబీఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి శంకర్, రైతు స్వరాజ్య వేదిక నాయకులు కొండలు, కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్‌బాబు, తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీరాంనాయక్, డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కోట రమేష్, ఏ వెంకటేశ్, వ్యవసాయ కార్మిక సంఘం ఉపాధ్యక్షులు బి పద్మ, రైతు సంఘం రాష్ట్ర నాయకులు శోభన్‌నాయక్ తదితరులు మాట్లాడారు. భూమిలేని వ్యవసాయ కార్మికులకు ఉపాధి హామీ జాబ్‌కార్డు ద్వారా 100 రోజులు పని పొందిన కుటుంబాలు ఆధార్ కార్డు, పట్టాదారు పాస్ బుక్ ఆధారంగా రూ12వేల పథకానికి ఎంపిక చేయబోతున్నట్టుగా వార్తలొస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం విధివిధానాలు ప్రకటించా లని వారు డిమాండ్ చేశారు. లబ్దిదారులను కుదించేందుకు కుట్ర జరుగుతుందన్న అనుమానాలను నివృత్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. గ్రామ సభల ద్వారానే లబ్దిదారులను ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు. తక్షణమే విధివిధానాల రూపకల్పనకు వ్యవసాయ కార్మిక సంఘాలతో అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించాలని డిమాండ్ చేశారు. జాబ్ కార్డు కలిగిన వారితో పాటు వలస కార్మికులను, కూలి పని చేసుకుని బతికే పేదలందరినీ అర్హులుగా ఎంపిక చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ ఏర్పడిన నాటి నుంచి నేటి వరకు కొత్తగా జాబ్ కార్డులిచ్చి పనిదినాలు కల్పించాలని కోరినా పట్టించు కోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. జాబ్ కార్డులో కుటుంబ సభ్యులను అదనంగా చేర్చాలనీ, అలాగే విడిగా జాబుకార్డులివ్వాలని ఎన్నిసార్లు దరఖాస్తులు పెట్టినా అధికారులు పట్టించుకోలేదని విమర్శిం చారు. ఒంటరి మహిళలు, ముసలివారు అనే పేరుతో పనికి రానివ్వకుండా అనేక చోట్ల అధికారులు అడ్డుకున్నారన్నారు. ఆధార్, జాబ్ కార్డు నెంబరు, బ్యాంకు అకౌంటు లింకు పేరుతో వేలాది మంది పేదల జాబ్‌కార్డ్‌ను రద్దు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో అనేకమంది పేదలు పనికి దూరమ య్యారని చెప్పారు. పని ప్రదేశంలో ఫొటోల అప్‌లోడింగ్, ఆన్‌లైన్ మస్టర్ పేరుతో ఇంటర్నెట్ సపోర్ట్ చేయని దగ్గర పని చేసిన కూలీలకు కూడా మస్టర్ వేయకుండా పనికి రాలేదని రికార్డులు తయారుచేసి వేతనాలు చెల్లించలేదని తెలిపారు. ఉపాధి హామీ చట్టాన్ని బలహీన పరుస్తూ రూ.12వేల పథకం లబ్దిదారుల ఎంపికకు లింకు పెట్టడమంటే కార్మికుల సంఖ్యను కుదించాలని ప్రభుత్వం కుట్ర చేస్తున్నదని చెప్పారు. తక్షణమే ఈ చర్యలకు స్వస్తి చెప్పాలనీ, గ్రామసభల ద్వారా లబ్దిదారులను ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు. భూమిలేని ప్రతి వ్యవసాయ కార్మికుడికి రూ. 12వేలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం జిల్లా కేంద్రాల్లో రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించాలనీ, జనవరి 6న తహసీల్దార్లకు వినతిపత్రాలు అందజేయాలని కోరారు. రకరకాల కారణాలతో 100 రోజుల పని దినాలు పూర్తి చేయని వారు ఉంటారనీ, వారిని ఎందుకు పరిగణనలోకి తీసుకోరని ప్రశ్నించారు. ఏ పథకానికి నోచుకోని ఒంటరి మహిళలకు ఇందులో అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. గుంట, రెండు గుంటల భూమి ఉన్న చిన్న రైతులకు రైతు భరోసాలో ఏమీ రాదు కాబట్టి, అలాంటి వారిని కూడా వ్యవసాయ కూలీలుగా పరిగణించి వారికి కూడా ఆర్థిక భరోసా ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అర్హులైన అందరికీ న్యాయం చేయాలని రౌండు టేబుల్ సమావేశం ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## ప్రజా సమస్యలపై నిత్యం సీపీఐ(ఎం) పోరాటాలు..

**రాష్ట్ర మహాసభల ఆహ్వాన సంఘం చైర్మెన్ చుక్క రాములు**

**మహాసభలకు రూ.12 లక్షల విరాళం అందించిన టీఐడీసీ కార్మికులు**



నవతెలంగాణ-పటాన్‌చెరు

ప్రజా సమస్యలపై సీపీఐ(ఎం) నిత్యం ఉద్యమిస్తున్నదని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, మహాసభల ఆహ్వాన సంఘం చైర్మెన్ చుక్క రాములు అన్నారు. సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు పట్టణంలోని శ్రామిక్‌భవన్‌లో టీఐడీసీ కార్మికులు మహాసభల కోసం విరాళంగా రూ. 12 లక్షలా ఆరు వేల చెక్‌ను చుక్క రాములుకు గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రజా పోరాటాలను బలోపేతం చేస్తామన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి, కార్మిక హక్కుల కోసం సీపీఐ(ఎం) ఎల్లవేళలా ఉద్యమిస్తోందన్నారు. కార్మికులకు కనీస వేతనాలు, ఈఎస్ఐ, పీఎఫ్ తదితర సమస్యలపై పోరాడుతున్నదన్నారు. సీపీఐ(ఎం) నాయకత్వం వహిస్తున్న చోటనే కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేస్తున్నారన్నారు. సంగారెడ్డిలో తొలిసారిగా రాష్ట్ర మహాసభలు జరుగుతుండడంతో కార్మికులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కె.రాజయ్య, టీఐడీసీ కార్మికులు భాస్కర్ రెడ్డి, చంద్రశేఖర్, వెంకటేశ్వర్లు, సత్తయ్య, సుధాకర్ గౌడ్, జామి శ్రీను, భద్రం, శ్రీరాములు, వాసు, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## అమిత్ షా ఇప్పటికైనా క్షమాపణ చెప్పాలి

- మాజీ ఎంపీ వి.హనుమంతరావు

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

రాజ్యాంగం రాసిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌ను పార్లమెంటు సాక్షిగా అవమానించిన కేంద్ర హోంమంత్రి అమిత్‌షా దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని మాజీ ఎంపీ వి.హనుమంతరావు డిమాండ్ చేశారు. గురువారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. భారత రత్న అంబేద్కర్‌కు గౌరవం ఇస్తున్నామంటూనే... ఆయనపై ఇలాంటి అనుచిత వ్యాఖ్యలు ఎందుకు చేశారని ప్రశ్నించారు. అంబేద్కర్ బలహీన వర్గాలకు ఆశాజ్యోతి అన్నారు. అంటరానితనం నుంచి విముక్తి చేసేందుకు రిజర్వేషన్ సౌకర్యం కల్పించారని కొనియాడారు. అంబేద్కర్‌ను అవమానిస్తే కేసులు పెట్టి జైల్లో వేసేవారని తెలిపారు. కానీ అమిత్ షాపై కేంద్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన ఇప్పటికైనా తన తప్పు తెలుసుకుని క్షమాపణలు కోరాలని అన్నారు. అమిత్ షాపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

## శ్రీతేజ్‌కు హరీశ్‌రావు పరామర్శ

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి - హైదరాబాద్

సంధ్యా థియేటర్ ఘటనలో గాయపడి కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న శ్రీతేజ్‌ను మాజీమంత్రులు, ఎమ్మెల్యేలు తన్నీరు హరీశ్‌రావు, వి శ్రీనివాస్‌గౌడ్, ఎర్రబెల్లి దయాకర్‌రావు గురువారం సాయంత్రం పరామర్శించారు. శ్రీతేజ్ తండ్రి భాస్కర్‌ను పలుకరించి ధైర్యంగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ శ్రీతేజ్‌కు మెరుగైన వైద్యం అందిస్తున్నట్టు కిమ్స్ వైద్యులు చెప్పారని అన్నారు. శ్రీతేజ్ త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నామని చెప్పారు. రేవతి ఆత్మకు శాంతి చేకూరాలనీ, సినిమా వాళ్లను భయపెట్టి సీఎం రేవంత్ మంచి చేసుకోకూడదని వ్యాఖ్యానించారు.

ఈ ఘటనను ప్రభుత్వం రాజకీయం చేస్తున్నదని విమర్శించారు. గురుకులాల్లో మతి చెందిన పిల్లల కుటుంబ సభ్యులను సీఎం రేవంత్ ఇంత వరకు పరామర్శించలేదని గుర్తు చేశారు. ఓ సర్పంచ్ ఆత్మహత్యకు కారకుడైన సీఎం సోదరుడిని ఇంకా ఎందుకు అరెస్టు చేయలేదని ప్రశ్నించారు. చట్టం అనేది అందరికీ సమానంగా ఉండాలని అభిప్రాయ పడ్డారు. శ్రీతేజ్‌ను పరామర్శించిన వారిలో బీఆర్ఎస్ నేతలు కేపీ వివేకానంద, బండారు లక్ష్మారెడ్డి, నవీన్‌కుమార్‌తో పాటు పలువురు నాయకులు ఉన్నారు.

## ముగిసిన ఉప రాష్ట్రపతి పర్యటన

- వీడ్కోలు పలికిన గవర్నర్ జిష్ణుదేవ్, మంత్రి జూపల్లి



నవతెలంగాణ-శంషాబాద్

తెలంగాణలో ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్కర్ రెండు రోజుల పర్యటన ముగించుకుని గురువారం ఢిల్లీకి వెళ్లారు. ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్కర్, ఉపరాష్ట్రపతి సతీమణి సుదేష్ ధన్కర్‌లకు శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్, ప్రోటోకాల్ ప్రిన్సిపల్ సెక్రెటరీ వెంకట్రావు, రాష్ట్ర డీజీపీ జితేందర్, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్ వీడ్కోలు పలికారు.

# మతోన్మాదానికి వ్యతిరేకంగా ఐక్యంగా ఉద్యమించాలి

**రాజ్యాంగాన్ని మార్చే కుట్రలను తిప్పికొడుదాం : సీపీఐ జాతీయ కార్యదర్శి అజీజ్‌పాషా**

## పార్టీ శతవార్షికోత్సవ సభను జయప్రదం చేయాలని పిలుపు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మతోన్మాద, అవినీతి, అప్రజాస్వామిక, విధానాల కు వ్యతిరేకంగా ప్రజాస్వామ్య, వామపక్షవాదులు ఐక్యంగా ఉద్యమించాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) జాతీయ కార్యదర్శి సయ్యద్ అజీజ్ పాషా పిలుపునిచ్చారు. సీపీఐ శత వార్షికోత్సవం సందర్భంగా గురువారం హైదరాబాద్‌లోని మఖ్దూంభవన్‌లో పార్టీ పతాకాన్ని ఆయన ఆవిష్కరించారు. అనంతరం అజీజ్ పాషా మాట్లాడుతూ సీపీఐ వందేళ్ల ప్రస్థానంలో భారత స్వాతంత్ర్య ఉద్యమం నుంచి ఇప్పటి వరకు అనేక త్యాగాలు, వీరోచిత పోరాటాలున్నాయని గుర్తు చేశారు. ప్రస్తుత పార్లమెంట్ సమావేశాలు అధ్వాన్నంగా సాగుతున్నాయనీ, ప్రజా సమస్యలు చర్చకే రావడంలేదని ఆందోళన వ్యక్తం చేశారు. స్వాతంత్ర్య వచ్చిన తర్వాత పార్లమెంట్‌లో ప్రధాన ప్రతిపక్షంగా సీపీఐ నిర్మాణాత్మక పాత్రను పోషించిం డం తో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి అనేక ఉద్యమాలను చేపట్టిందని గుర్తు చేశారు. గతంలో రాజ్యసభ చైర్మెన్లు గౌరవంగా వ్యవహరించేవారనీ, ప్రస్తుతం బిజేపీ కార్యకర్తలుగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌ను అవమానించిన కేంద్ర మంత్రి అమిత్‌షా రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ద్వారా వెట్టి నుంచి ఈ ప్రాంత ప్రజలను విముక్తి చేశామని అన్నారు. భూమి చట్టాలు, సంక్షేమ పథకాలు, కార్మిక చట్టాలు తమ పార్టీ ప్రజాసంఘాల పోరాట ఫలితమేనని పేర్కొన్నారు. ఎప్పటికైనా భారతదేశంలో ఎర్ర జెండా ఎగరవేసేందుకు పార్టీ శ్రేణులు కంకణ బద్దులు కావాలని పిలుపునిచ్చారు. పార్టీ జాతీయ సమితి సభ్యులు కె.శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఇప్పటివరకు అధికారంలోకి వచ్చిన ఏ రాజకీయ పార్టీకి కూడా ప్రస్తుతం ఒంటరిగా పోటీ చేసి తిరిగి అధికారంలోకి వచ్చే పరిస్థితులు లేవని గుర్తు చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఇతర పార్టీలతో కలిసి అధికారంలోకి వచ్చేందుకు పోరాటాలు సాగించాల్సిన అవసరముందని అభిప్రాయపడ్డారు. కమ్యునిస్టులకు ప్రపంచ వ్యాప్తంగా అనుకూల పరిస్థితులు ఉన్నాయని పేర్కొన్నారు. నేపాల్, లాటిన్ అమెరికా లాంటి దేశాల్లో అధికారం చేపట్టడమే ఇందుకు నిదర్శనమని అన్నారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఈటి.నరసింహ మాట్లాడుతూ నల్లగొండలో ఈ నెల 30న జరగనున్న పార్టీ శతవార్షికోత్సవాల ప్రారంభసభకు ప్రజలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు పల్లా వెంకటరెడ్డి, కార్యవర్గ సభ్యులు బొమ్మగాని ప్రభాకర్, హైదరాబాద్ జిల్లా కార్యదర్శి ఎస్.ఛాయాదేవి, మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్.జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

### ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సదస్సు

సీపీఐ వందేళ్ల ప్రస్థానాన్ని పురస్కరించుకుని ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని రాష్ట్ర కార్యాలయంలో "కార్మికవర్గ పోరాటాలు-భవిష్యత్ కర్తవ్యాలు" అనే అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ అధ్యక్ష, కార్యదర్శులు ఎండి. యూసుఫ్, ఎస్. బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎంబీఎంపై నిషేధం సరికాదు

## ఛత్తీస్‌గఢ్ నోటిఫికేషన్ రాజ్యాంగ విరుద్ధం

- ఇది ప్రజాస్వామ్య వ్యతిరేక చర్య : సామాజికవేత్తలు, మేధావులు

**రాయ్‌పూర్ :** ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం దాని ప్రత్యేక ప్రజా భద్రతా చట్టం (సీఎస్‌పీఎస్‌ఏ) ఆదివాసీ రైతుల మూలవాసి బచావో మంచ్ (ఎంబీఎం)ను 'చట్ట విరుద్ధమైన సంస్థ'గా ప్రకటిస్తూ గెజిట్ గతనెల 8న నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత అభివృద్ధి పనులను సంస్థ వ్యతిరేకించటం, భద్రతా శిబిరాల ఏర్పాటుకు వ్యతిరేకంగా ప్రజలను సమీకరించటం అనే రెండింటిని ఈ చర్యకు కారణాలుగా నోటిఫికేషన్ పేర్కొన్నది. ఒక సంవత్సరం పాటు ఈ ఏకపక్ష నిషేధం తక్షణమే అమల్లోకి వస్తుందని వివరించింది. ఈ విషయంలో ఎంబీఎంకు ఎలాంటి అవకాశమూ లేకుండా వ్యవహరించింది. అయితే, ఈ సీఎస్‌పీఎస్‌ఏ కింద ఎంబీఎంపై నిషేధాన్ని పలువురు తప్పుబడుతున్నారు. నోటిఫికేషన్ రాజ్యాంగ విరుద్ధమైనదిగా అభివర్ణిస్తున్నారు.

వ్యక్తులు, సంస్థల కొన్ని చట్టవిరుద్ధమై కార్యకలాపాలను సమర్థవంతంగా నిరోధించటం కోసం 2005లో సీఎస్‌పీఎస్‌ఏను రాష్ట్రంలో అమలులోకి తీసుకొచ్చారు. అయితే, ఎంబీఎం ఎలాంటి చర్యలకు పాల్పడింది? ఎలాంటి హింసను ప్రేరేపించింది? అన్నది ఆరోపించకుండానే ఎంబీఎంపై నిషేధం విధించటం గమనార్హం. కేంద్ర, రాష్ట్ర అభివృద్ధి పనుల పట్ల వ్యతిరేకత అనేది చట్టవిరుద్ధమైన చర్య ఎలా అవుతుందని పలువురు ప్రశ్నిస్తున్నారు. దీనిని ప్రజాస్వామ్య వ్యతిరేక చర్యగా అభివర్ణిస్తున్నారు. అడవులు, విద్య, ఆరోగ్యం, వారి ఆచార భూములపై ప్రజల హక్కులను భద్రపరిచే అభివృద్ధి ప్రాజెక్టులను అమలు చేయాలని తాము ప్రభుత్వాన్ని కోరుతున్నామని ఎంబీఎం మాజీ అధికారులు గతనెలలో రాష్ట్ర ప్రభుత్వంలోని హెూంశాఖకు తెలిపారు. అభివృద్ధి పేరుతో ప్రజా నిధుల దుర్వినియోగం, వనరుల వెలికితీత అనేవి.. పర్యావరణ విధ్వంసం, ఎస్టీలను ఐదో షెడ్యూల్ భూముల నుంచి పెద్ద ఎత్తున తరలించే ప్రమాదానికి దారి తీస్తుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఎంబీఎంపై నిషేధాన్ని అమలులోకి తీసుకురావటానికి ముందు ప్రభుత్వం ఏ స్వతంత్ర అధికారానికి, బాధిత వ్యక్తులకు సమర్థనలను అందించలేదు. ఏ న్యాయమూర్తులూ నిషేధ ప్రతిపాదనను సమీక్షించలేదు. నిషేధ ప్రక్రియలు నేర ప్రక్రియ న్యాయమైన విచారణ హామీలను మాత్రమే కాకుండా.. ఆర్టికల్ 21 ప్రకారం అన్యాయమైన, అసమంజసమైన విధానాలను సూచిస్తాయని సామాజికవేత్తలు, మేధావులు అంటున్నారు.

# లగచర్ల ఘటనలో తప్పు చేసిన వారిని ఉపేక్షించం

- కోర్టులో ఉన్న విషయాలపై నరేందర్‌రెడ్డి మాట్లాడడం సరికాదు
- దాడి ఘటనలో అన్ని ఆధారాలూ ఉన్నాయి
- విచారణకు సహకరించకుంటే బెయిల్ రద్దు కోరతాం : పరిగిలో ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్‌లో ఐజీ సత్యనారాయణ



నవతెలంగాణ-పరిగి

వికారాబాద్ జిల్లా లగచర్ల ఘటనలో ప్రత్యక్షంగా, పరోక్షంగా బాధ్యులైన వారినెవ్వరిని వదలబోమని ఐజీ సత్యనారాయణ స్పష్టం చేశారు. గురువారం పరిగి పట్టణ కేంద్రంలో ఎస్పీ నారాయణ రెడ్డితో కలిసి ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.. కొడంగల్ మాజీ ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి బుధవారం ప్రెస్‌మీట్‌లో చేసిన వ్యాఖ్యలు విచారణను ప్రభావితం చేసే విధంగా ఉన్నాయని అన్నారు. విచారణకు ప్రత్యక్షంగా గాని, పరోక్షంగా గాని ప్రభావితం చేయొద్దనే నిబంధనలు ఉన్నాయని, దానికి విరుద్ధంగా నరేందర్‌రెడ్డి వ్యాఖ్యలు చేశారన్నారు. సురేష్ కావాలనే కలెక్టర్ దృష్టి మళ్లించి గ్రామంలోకి తీసుకెళ్ళాడని, పథకం ప్రకారమే సురేష్ అనుచరులు రాళ్ళు, కర్రలతో కలెక్టర్, అధికారులపై దాడి చేశారని తెలిపారు. దాడికి ముందు రోజే పట్నం నరేందర్ రెడ్డి, సురేష్ కలిసి దాడి చేయాలని పథకం పన్నారన్నారు. దాడికి వారం ముందే పట్నం నరేందర్‌రెడ్డి ఆయా గ్రామాల్లో తిరిగి దాడి చేయాలని ప్రజలను రెచ్చగొట్టారని, అది సోషల్ మీడియాలో వైరల్ కూడా అయిందన్నారు.

దాడి చేసిన 17 మందికి కనీసం భూమి కూడా లేదన్నారు. సురేష్, మహేష్‌ల భూమి ఫార్మా కంపెనీలో పోవడం లేదన్నారు. కలెక్టర్ సౌమ్యుడు కాబట్టి లగచర్లకు పోలీసులు వస్తామంటే వద్దన్నాడని తెలిపారు. 'అక్రమంగా కేసులు పెట్టారు అనేది తప్పు. నిఘా వైఫల్యం కానే కాదు. అన్ని జాగ్రత్తలు తీసుకున్నాం. పోలీసు బందోబస్తుతోనే అక్కడికి వెళ్ళాం. దాడిలో పాల్గొన్న నిందితులను ఎవ్వరినీ పోలీసులు కొట్టలేదు. జడ్జి ముందు కూడా చెప్పలేదు. నరేందర్‌రెడ్డి ఫోన్ పాస్వర్డ్ చెప్పకుండా విచారణకు సహకరించడం లేదు. సురేష్ తన సిమ్ కార్డు విరిచి ఏదో వాహనంలో పడేశానని చెబుతున్నాడు.' అని ఐజీ తెలిపారు. వీరు విచారణకు సహకరించకపోతే బెయిల్ రద్దుకు కోర్టులో పిటిషన్ వేస్తామని తెలిపారు. నిందితుడికి బేడీలు వేసి ఆస్పత్రికి తీసుకెళ్ళిన ఘటనలో జైలు అధికారులపై చర్య తీసుకున్నట్టు తెలిపారు. సురేష్‌కు సంబంధించిన కొన్ని ఆడియోలు తమ వద్ద ఉన్నాయని, సమయమొచ్చినప్పుడు బయటపెడుతా మన్నారు. 'దాడికి ముందు లిక్కర్ ఎక్కడి నుంచి వచ్చింది. దాడి ప్లాన్‌లో ఎవరెవరూ ఉన్నారు అనేది దర్యాప్తు చేస్తున్నాం. అన్ని కోణాల్లో దర్యాప్తు చేశాకే.. ఎఫ్ఆర్ఐలో పేర్లు చేర్చాం.' అని తెలిపారు. కోర్టులో విచారణలో ఉన్న కేసుపై నరేందర్‌రెడ్డి ప్రెస్‌మీట్‌లో మాట్లాడటం తగదన్నారు. పోలీసులు శాంతిభద్రతల కోసమే పని చేస్తున్నారని తెలిపారు. ఈ కేసులో అమాయకులు ఎవ్వరూ భయపడాల్సిన అవసరం లేదన్నారు. ఈ ఘటనలో ప్రత్యక్షంగా, పరోక్షంగా సంబంధం ఉన్న ఎవరినీ వదిలిపెట్టబోమన్నారు. ఈ సమావేశంలో పరిగి డీఎస్పీ శ్రీనివాస్, కొడంగల్ సీఐ శ్రీధర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుశాఖలో కలకలం

- ఎస్ఐ, మహిళా కానిస్టేబుల్ ఆత్మహత్యలపై వీడని మిస్టరీ
- ఘటనా స్థలాన్ని పరిశీలించిన ఎస్పీ సింధు శర్మ




నవతెలంగాణ-భిక్కనూర్/సదాశివనగర్/కామారెడ్డి

కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలంలోని అడ్లూర్ ఎల్లారెడ్డి చెరువులో బుధవారం రాత్రి చోటు చేసుకున్న ఎస్ఐ, మహిళా కానిస్టేబుల్‌తో పాటు, ఓ కంప్యూటర్ ఆపరేటర్ ఆత్మహత్య పోలీసుశాఖలో కలకలం రేపింది. బుధవారం అర్ధరాత్రి నుంచి గురువారం ఉదయం వరకు రెస్క్యూ ఆపరేషన్ ద్వారా గజ ఈతగాళ్ల సాయంతో గాలించి ముగ్గురి మతదేహాలను పోలీసులు బయటకు తీశారు. ఎస్పీ సింధు శర్మ ఆధ్వర్యంలో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. కేసు నమోదు చేసుకొని, పోస్టుమార్టం రిపోర్ట్ ఆధారంగా పూర్తి వివరాలు వెల్లడిస్తాం' అని ఎస్పీ సింధు శర్మ మీడియాకు తెలిపారు. ఆత్మహత్య చేసుకున్న ఎస్సై సాయికుమార్‌ది మెదక్ జిల్లా కొల్చారం మండల కేంద్రం. ఆయనకు భార్య, ఓ కుమారుడు ఉన్నారు. భార్య ప్రస్తుతం గర్భవతి. కానిస్టేబుల్ శృతి భర్తతో విడాకులు తీసుకొని కుటుంబ సభ్యులతో గాంధారిలో నివసిస్తోంది. బీబీపేట్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తోంది. నిఖిల్‌ది బీబీపేట్ మండల కేంద్రం. ఆయన అక్కడే ఓ సొసైటీలో ఆపరేటర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. అయితే ఎస్సై, కానిస్టేబుల్‌కు ఉన్న సంబంధమేంటి?, కంప్యూటర్ ఆపరేటర్ నిఖిల్ ఎందుకు ఆత్మహత్య చేసుకున్నాడు?, ఒకేసారి ముగ్గురు ఆత్మహత్య చేసుకోవడానికి బలమైన కారణాలేంటి? అనే కోణంలో పోలీసు ఉన్నతాధికారులు దర్యాప్తు చేస్తున్నారు. విషయం తెలుసుకున్న ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ ప్రభుత్వ ఆసుపత్రిలో ముగ్గురు మృతదేహాలను పరిశీలించారు. మరణానికి గల కారణాలను పోలీసుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. మరణించిన కుటుంబాలను ప్రభుత్వం ఆదుకునే విధంగా చర్యలు తీసుకుంటామని హామీనిచ్చారు.

## నేడు చర్లపల్లి నూతన రైల్వే టెర్మినల్ ప్రారంభం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

నేడు చర్లపల్లి నూతన టెర్మినల్‌ను కేంద్ర రైల్వే సమాచార మంత్రి అశ్విని వైష్ణవ్ ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, రైల్వే ఉన్నతాధికారులు పాల్గొన నున్నారు. ఇటీవలే చర్లపల్లి రెండో ప్రవేశ ద్వారం, నూతన రైల్వే టెర్మినల్ అభివద్ధి పనులు రూ.413 కోట్ల వ్యయంతో పూర్తయ్యాయి.

## 'ఎర్రోళ్ల'కు కండిషన్ బెయిల్

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

బీఆర్ఎస్ నేత, ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ చైర్మెన్ ఎర్రోళ్ల శ్రీనివాస్‌కు నాంపల్లి మూడవ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు బెయిల్ మంజూరు చేసింది. పోలీసుల విధులను అడ్డుకున్నారనే కారణంతో శ్రీనివాస్‌పై కేసు నమోదైన విషయం తెలిసిందే. ఇప్పటికే నాంపల్లి పోలీసులు అయన్ను మూడుసార్లు విచారణకు హాజరు కావాలంటూ నోటీసులు జారీచేశారు. శ్రీనివాస్ విచారణకు రాకపోవడంతో గురువారం ఉదయం అరెస్ట్ చేసి నాంపల్లి కోర్టులో హాజరుపరిచారు. ఇరుపక్షాల వాదనలు విన్న కోర్టు, శ్రీనివాస్‌కు షరతులతో కూడిన బెయిల్‌ను మంజూరు చేసింది. రూ. 5000 పూచీకత్తుతోపాటు రెండు జమానత్‌లు సమర్పించాలనీ, పోలీసుల విచారణ కు సహకరించాలని నాంపల్లి కోర్టు ఆదేశించింది. అంతకు ముందు బీఆర్ ఎస్ నేతలు హరీశ్‌రావు, వివేకానంద, ఎర్రబెల్లి దయాకర్‌రావు మాసాబ్ ట్యాంక్ పోలీస్‌స్టేషన్‌లో ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను కలిసి పరామర్శించారు. శ్రీనివాస్‌ను కోర్టుకు తరలించే క్రమంలో పోలీసు వాహనాన్ని బీఆర్ఎస్ నాయకులు అడ్డుకునేందుకు ప్రయత్నించారు. శ్రీనివాస్ మీడియాతో మాట్లాడుతూ నాపై అక్రమ కేసులు పెట్టిన ప్రభుత్వంపై ధర్మం గెలిచిందనీ, అధర్మం ఓడిందని వ్యాఖ్యానించారు. కోర్టు నిబంధనలు తప్ప కుండా పాటిస్తాననీ, అండగా నిలిచిన కేటీఆర్, హరీశ్‌రావుతోపాటు పార్టీ శ్రేణులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కేసు వ్యవహారాలు పరిశీలిస్తూ, బెయిల్‌కు కృషిచేసిన బీఆర్ఎస్ లీగల్ టీమ్‌కు ధన్యవాదాలు చెప్పారు.

## నారి అయిలయ్య ఉపన్యాసం పార్టీ వైఖరి కాదు

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

భువనగిరిలో మూసీ పునరుజ్జీవన సంకల్ప యాత్ర బహిరంగ సభలో నల్లగొండ జిల్లా సీపీఐ(ఎం) కార్యదర్శివర్గ సభ్యుడు నారి అయిలయ్య పాల్గొన్నారనీ, మూసీ సుందరీకరణ సమస్యపై సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ తరపున ప్రభుత్వ వైఖరిని సమర్థిస్తున్నట్టు ఆయన మాట్లాడారని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం తెలిపారు. ఆయన ఉపన్యాసంలో చెప్పింది పార్టీ వైఖరి కాదని గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన్ను రాష్ట్ర కమిటీ ప్రతినిధిగా పార్టీ పంపలేదని వివరించారు. పైగా రాష్ట్ర పార్టీ తరపున అని ఆయన మాట్లాడటం పార్టీ క్రమశిక్షణకు విరుద్ధమని తెలిపారు. కావున పార్టీ శ్రేణులు, ప్రజలు ఈ విషయాన్ని అర్థం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.


## బిజినెస్

### మార్కెట్లలో ఒడిదుడుకులు..

**ముంబయి :** దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం ఒడిదుడుకులను ఎదుర్కొని తుదకు యథాతథంగా ముగిశాయి. ఉదయం పుంజుకున్న సూచీలు మధ్యాహ్నాం ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 0.39 పాయింట్ల నష్టంతో 78,472 వద్ద ముగిసింది. ఇంట్రాడే ట్రేడింగ్‌లో 78,898 - 78,173 పాయింట్ల మధ్య కదలాడింది. మరోవైపు, ఎన్ఎస్ఈ-50 సూచీ నిఫ్టీ 22.55 పాయింట్ల నష్టంతో 23,570.20 వద్ద ముగిసింది. ఎన్ఎస్ఈ50 స్టాక్స్‌ల్లో 31 స్టాక్స్ సానుకూలంగా ట్రేడింగ్ అయ్యాయి.

### 'ఎమ్‌బాస్డ్ ఇమ్‌ప్రింట్స్' పుస్తకానికి ప్రశంసలు

- విప్రో కో సీఈఓ సుందరరామన్ స్వీయ రచన



**హైదరాబాద్ :** దిగ్గజ ఐటి కంపెనీ విప్రో కో సీఈఓ అయినా సుందరరామన్ గణపతిరామన్ రాసిన 'ఎమ్‌బాస్డ్ ఇమ్‌ప్రింట్స్' పుస్తకానికి విశేష స్పందన లభిస్తుంది. అమెజాన్ "హాట్ న్యూ రిలీసెస్"లో బిజినెస్ అండ్ ఎకనామిక్ వర్గంలో ఈ పుస్తకం నంబర్ 14గా నిలిచింది. ప్రపంచవ్యాప్తంగా నాయకత్వం, నిర్ణయాల తీసుకోవడం, సంస్థల అభివృద్ధిపై అనేక ప్రతిష్ఠాత్మకమైన ఆలోచనలు ఇచ్చే ఈ పుస్తకం ఎంతో మంది వ్యాపార నిర్వాహకులను ప్రేరేపిస్తోంది. గత వారం విడుదలైనప్పటి నుంచి ఈ పుస్తకానికి పరిశ్రమ వర్గాలు, ఎగ్జిక్యూటివ్స్, పాఠకుల నుంచి విస్తృతమైన ప్రశంసలు లభిస్తున్నాయని ఆ వర్గాలు పేర్కొన్నాయి.

### స్టాండర్డ్ క్యాపిటల్ రూ.15 కోట్ల సమీకరణ

**హైదరాబాద్ :** బ్యాంకింగేతర విత్త సంస్థ స్టాండర్డ్ క్యాపిటల్ మార్కెట్స్ లిమిటెడ్ ప్రయివేటు ప్లేస్‌మెంట్ ప్రాతిపదికన రూ.15 కోట్ల నిధులను సమీకరించినట్టు తెలిపింది. ఇందుకోసం నాన్‌కన్వర్టేబుల్ డిబెంచర్ల (ఎన్‌సీడీ)ల జారీకి ఇటీవల బోర్డు ఆమోదం తెలిపినట్లు పేర్కొంది. డిసెంబర్ 20న జరిగిన బోర్డు సమావేశంలోనూ 1500 అన్‌సెక్యూర్డ్ ఎన్‌సీడీలను జారీ చేయడం ద్వారా రూ.15 కోట్ల నిధులు అందుకోవాలని నిర్ణయించింది. తాము విజయవంతంగా నిధులు సమీకరించడం సంస్థపై పెట్టుబడిదారుల బలమైన విశ్వాసానికి నిదర్శనమని ఆ కంపెనీ పేర్కొంది.

### అంతర్జాతీయ సరఫరాలపై 50 శాతం డిస్కౌంట్

- డీహెచ్ఎల్ ఎక్స్‌ప్రెస్ వెల్లడి

**ముంబయి :** లాజిస్టిక్, కొరియర్ రంగంలోని డీహెచ్ఎల్ ఎక్స్‌ప్రెస్ ప్రత్యేకమైన పండుగ సీజన్ డిస్కౌంట్లను అందిస్తోన్నట్లు పేర్కొంది. అన్ని అంతర్జాతీయ సరఫరాలపై 50 శాతం వరకు, దేశీయంగా ఉత్పత్తుల రవాణపై 40 శాతం వరకు తగ్గింపును ఇవ్వనున్నట్టు తెలిపింది. వ్యక్తిగతంగా డీహెచ్ఎల్ రిటైల్ అవుట్ లెట్‌ల వద్దకు నేరుగా లేదా ఆన్ లైన్‌లో తమ షిప్ మెంట్‌లను బుక్ చేసే కస్టమర్‌లకు ఈ ఆఫర్లు 2015 జనవరి 15 వరకు అందుబాటులో ఉంటాయని డీహెచ్ఎల్ ఎక్స్‌ప్రెస్ ఇండియా ప్రతినిధి సందీప్ జునేజా తెలిపారు.

### బీమాకు తగ్గుతోన్న డిమాండ్

**న్యూఢిల్లీ :** దేశంలో హెచ్చు ధరలు, ద్రవ్యోల్బణం బీమా రంగం డిమాండ్‌ను దెబ్బతీస్తున్నాయి. కొత్త పాలసీల అమ్మకాల్లో తగ్గుదల చోటు చేసుకుంటుందని ఐఆర్‌డీఏఐ 2023-24 వార్షిక రిపోర్ట్ స్పష్టం చేస్తోంది. గత ఆర్థిక సంవత్సరం 2023-24 జీడిపిలో బీమా ప్రీమియంల నిష్పత్తి 3.7 శాతానికి పరిమితమయ్యింది. అంతకుముందు 2022-23లో ఇది 4 శాతంగా ఉంది. కాగా .. 2021-22లో ఏకంగా 4.2 శాతంగా చోటు చేసుకుంది. దీంతో పోల్చితే తర్వాత రెండేళ్లలో బీమా పాలసీల అమ్మకాలు పడిపోతున్నాయని స్పష్టం అవుతోంది.

### బీసీ కులగణనపై బీజేపీ వైఖరి చెప్పాలి

- ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

బీసీ కులగణనపై బీజేపీ తన వైఖరేంటో చెప్పాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. కాంగ్రెస్ బీసీలకు ఇచ్చిన హామీలు, కామారెడ్డి డిక్లరేషన్ అమలుపై ఆ ప్రభుత్వాన్ని బీజేపీ ఎందుకు నిలదీయడం లేదని ప్రశ్నించారు. బీసీలంటే ఆ పార్టీకి పార్టీకి లెక్కలేదా అని ప్రశ్నించారు. గురువారం కుమ్మరి సంఘం నేతలు హైదరాబాద్‌లోని కవిత నివాసంలో ఆమెను కలిశారు. బీసీలు, ముఖ్యంగా కులవృత్తుల వారు ఎదుర్కొంటున్న సమస్యలను వారు ఆమె దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... బీసీలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని స్పష్టం చేశారు. కులవృత్తులను కుదేలు చేస్తోందని విమర్శించారు. ముఖ్యంగా బీసీల సంక్షేమాన్ని, అభివృద్ధిని ప్రభుత్వం గాలికొదిలేసిందని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ఇచ్చిన హామీను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరిస్తున్నదని పేర్కొన్నారు. ఈ విషయంలో బీజేపీ స్పందించకపోవడం శోచనీయమని తెలిపారు. బీసీలు ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, సర్పంచ్ లు అవ్వడం బీజేపీకి ఇష్టం లేదని పేర్కొన్నారు. సమావేశంలో యునైటెడ్ ఫులే ఫ్రంట్ నాయకులు బొల్ల శివ శంకర్, తెలంగాణ రాష్ట్ర శాలివాన సంఘ నాయకులు దుగుంట్ల నరేష్, నిమ్మలూరి శ్రీనివాస్ , రేపాక రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

### పీఆర్టీయూటీఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థులకు బంజారా ఎంప్లాయీస్ సేవాసంఘ్ మద్దతు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పీఆర్టీయూటీఎస్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థులు పింగిలి శ్రీపాల్‌రెడ్డి, వంగ మహేందర్‌రెడ్డికి తెలంగాణ బంజారా ఎంప్లాయీస్ సేవాసంఘ్ (టీబీఈఎస్ఎస్) మద్దతు ప్రకటించింది. గురువారం హైదరాబాద్‌లో పీఆర్టీయూటీఎస్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పింగిలి శ్రీపాల్‌రెడ్డి, పుల్గం దామోదర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బి మోహన్‌రెడ్డిని టీబీఈఎస్ఎస్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సిపి రాథోడ్, తులసిరాం రాథోడ్ కలిసి మద్దతు లేఖను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అభ్యర్థి వంగ మహేందర్‌రెడ్డి, పీఆర్టీయూటీఎస్ మాజీ ప్రధాన కార్యదర్శులు బీరెల్లి కమలాకర్‌రావు, గుండు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

### 28న గ్రిడ్ ఇండియా మాక్ ఎక్సర్‌సైజ్


నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

గ్రిడ్ ఇండియా ఆధ్వర్యంలో ఈ నెల 28న ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నాం ఒంటి గంట వరకు మాక్ ఎక్సర్‌సైజ్ నిర్వహిస్తున్నట్టు తెలంగాణ జెన్‌కో ఎండీ ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ సరఫరాలో హెచ్చుతగ్గులు, నిర్వహణపై ప్రతి ఏటా సాధారణ పరీక్షలో బాగంగా నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు. ఫలితంగా రాష్ట్రంలోని కోరుట్ల, మెట్‌పల్లి, మేడిపల్లి కథలాపూర్, రాయికల్, జగిత్యాల్ రూరల్, కొడిమ్యాల, మల్యాల, వేములవాడ రూరల్, గంగాధర, రామడుగు, చొప్పదండి, నందగిరి ఫీడర్లలో విద్యుత్తు అంతరాయం ఏర్పడే అవకాశం ఉందని తెలిపారు. వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

# గల్లా పెట్టె పై నజర్

## ఆర్థిక వనరుల సమీకరణపై సర్కారు దృష్టి

- టీజీఐఐసీ భూముల తనఖా
- ఆ మేరకు బ్యాంకర్లతో సంప్రదింపులు
- రైతు భరోసా, మహిళలకు ఆర్థిక సాయం, వ్యవసాయ కార్మికులకు చేయూతపై సమాలోచనలు







నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఒకవైపు తీవ్రమైన ఆర్థిక కష్టాలు, అప్పులు, వడ్డీలు, కిస్తీలతో సతమతమవుతున్న రాష్ట్ర ప్రభుత్వం...మరోవైపు ఎలాగైనా ఆర్థిక వనరులను సమకరీంచుకోవాలని నిర్ణయించింది. ఇందుకోసం ఉన్న అన్ని వనరులనూ సద్వినియోగం చేసుకోవాలని భావిస్తోంది. రాష్ట్రంలో కాంగ్రెస్ నేతృత్వంలో ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తవటం, ఆ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలపై ప్రజలు ఆశగా ఎదురు చూస్తుండటం తదితర పరిణామాల నేపథ్యంలో ఖజానాను నింపుకోవటంపై సర్కారు సీరియస్‌గా దృష్టి సారించింది. ఇందులో భాగంగా తెలంగాణ ఇండస్ట్రీయల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (టీజీఐఐసీ) పరిధిలో ఉన్న భూములను తనఖా పెట్టటం ద్వారా రూ.20 వేల నుంచి రూ.30 వేల కోట్ల వరకూ సమీకరించుకునేందుకు ప్రభుత్వం నిర్ణయించినట్టు విశ్వసనీయ సమాచారం. ఇందుకోసం ఆ సంస్థకు చెందిన ఉన్నతాధికారులు కొద్ది రోజుల క్రితం ముంబయి వెళ్లి, పలువురు బ్యాంకర్లతో సమావేశమైనట్టు తెలిసింది. సంక్రాంతి నుంచి రైతు భరోసాను అమల్జేస్తామంటూ ప్రకటించిన సంగతి విదితమే. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఒకసారి మాత్రమే రైతు భరోసాను విడుదల చేశారు. అందుకు గత బీఆర్ఎస్ సర్కారు పాటించిన విధి విధానాలనే ప్రామాణికంగా తీసుకున్నారు. ఆ ప్రకారంగా ఎకరాకు రూ.5 వేల చొప్పున్నే రైతుల ఖాతాల్లో జమ చేశారు. కానీ కాంగ్రెస్ తన ఎన్నికల హామీల్లో భాగంగా ఎకరాకు రూ.7,500 ఇస్తామంటూ ప్రకటించింది. ఇప్పుడు ఆ వాగ్దానాన్ని విధిగా అమలు చేయాల్సి ఉంది. అందుకోసం సాలీనా రూ.15 వేల కోట్లు అవసరమవుతాయని ఆర్థికశాఖ లెక్కలేసింది. దీంతోపాటు ఒక్కో మహిళకు ఆర్థిక సాయం కింద నెలకు రూ.2,500లు ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. దీనిపై సర్కారు సీరియస్‌గా దృష్టి సారించినట్టు అధికార వర్గాలు చెబుతున్నాయి. మరోవైపు వ్యవసాయ కార్మికులకు ఏడాదికి రూ.12 వేల ఆర్థిక సాయంలో భాగంగా తొలి విడతగా సంక్రాంతి నుంచి రూ.6 వేలను ఇస్తామంటూ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క... ఇటీవల తన ఖమ్మం పర్యటనలో ప్రకటించారు. ఈ రెండింటిలో మహిళలకు ఆర్థిక సాయం కోసం రూ.3 వేల కోట్లు, వ్యవసాయ కార్మికులకు చేయూత కోసం మరో రూ.5 వేల కోట్లు అవసరమవుతాయని అంచనా. మొత్తంగా రైతు భరోసాతోపాటు ఈ రెండింటికీ కలిపి రూ.20 వేల కోట్ల నుంచి రూ.25 వేల కోట్లు కావాలి. భూములను తనఖా పెట్టటం ద్వారా ఈ మొత్తాన్ని సమకూర్చుకోవాలని ప్రభుత్వం భావిస్తోంది.

### పంచాయతీల్లో పాగా కోసం

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం' సీఎం రేవంత్‌కు మంచి మార్కులు తెచ్చిపెట్టింది. అయితే రైతు భరోసా, మహిళలు, వ్యవసాయ కార్మికులకు సంబంధించిన హామీల అమల్లో జాప్యం చోటు చేసుకోవటంతో గ్రామీణ ప్రాంతాల్లో కొంత ప్రతికూలత చోటు చేసుకుందనే విషయం ప్రభుత్వ దృష్టికి వెళ్లింది. ఈ నేపథ్యంలో రైతు భరోసా, మహిళలు, వ్యవసాయ కార్మికులకు వీలైనంత త్వరగా ఆర్థిక చేయూతనివ్వటం ద్వారా ఇప్పటిదాకా ఉన్న ప్రతికూలతను సానుకూలతగా మార్చుకోవాలని సీఎం నిర్ణయించారు. ఆ వెంటనే పంచాయతీ ఎన్నికలను నిర్వహిస్తే మెరుగైన ఫలితాలను సాధించవచ్చన్నది ఆయన అంచనాగా ఉన్నట్టు సన్నిహిత వర్గాలు తెలిపాయి.

## మోడీ ప్రభుత్వం చేసిన తప్పను ఒప్పుకోదే



(మొదటిపేజీ తరువాయి)

ప్రసంగించారు. రాజ్యాంగ సంస్థలను నియంత్రిస్తున్నారని, ఎన్నికల కమిషన్ అందుకు ఉదాహరణ అని పేర్కొన్నారు. ఎన్నికల కమిషన్ నిష్పాక్షికతపై అనేక ప్రశ్నలు తలెత్తుతున్నందున ఎన్నికల ప్రక్రియపై ప్రజలకు విశ్వాసం సన్నగిల్లుతోందని, ఇది ఆందోళన కలిగించే అంశమని ఖర్గే పేర్కొన్నారు. కొద్ది రోజుల క్రితమే వారు ఎన్నికల నిర్వహణ నిబంధనలను సవరించారని, ప్రజలకు తెలియచేయాలని కోర్టు ఆదేశించే సమాచారాన్ని ఇకపై షేర్ చేయడాన్ని నిలువరించేలా ఈ సవరణ తీసుకువచ్చారని అన్నారు. అయినా వారు దాచడానికి ప్రయత్నిస్తున్న విషయం ఏమిటని ఖర్గే ప్రశ్నించారు. ఓటర్ల జాబితాలో తొలగింపులు, ఒక్కసారే పెరిగిపోయే ఓటర్లు, చివరి నిముషంలో అసాధారణంగా పెరిగే ఓటింగ్ శాతం ఇలా కొన్ని ప్రశ్నలు తలెత్తుతున్నాయని, వీటి విషయంలో సంతృప్తికరమైన సమాధానం లభించడం లేదన్నారు. తప్పు చేసిన అమిత్ షాను క్షమాపణ చెప్పాలని, రాజీనామా చేయాలని కోరడానికి బదులుగా మోడీ ప్రభుత్వం సమర్ధిస్తోందని ఖర్గే విమర్శించారు. రాబోయే కొత్త ఏడాది 2025 పార్టీ సంస్థాగత సాధికారత సంవత్సరంగా వుండనుందన్నారు. పార్టీలో ఖాళీగా వున్న పదవులను భర్తీ చేస్తామన్నారు. ఉదయ్‌పూర్ డిక్లరేషన్‌ను పూర్తిగా అమలు చేస్తామన్నారు. కేవలం కఠోర శ్రమ ఒక్కటే సరిపోదన్నారు. సకాలంలో నిర్దిష్ట వ్యూహాలు, దిశా నిర్దేశాలు అవసరమన్నారు. కొత్త వారికి అవకాశం ఇవ్వాల్సిన అవసరం వుందన్నారు. స్థానిక, కొత్త నాయకత్వాన్ని పెంచి పోషించాల్సిన అవసరం కూడా వుందన్నారు. కాంగ్రెస్‌కు సైద్ధాంతిక బలం వుందన్నారు. గాంధీ, నెహ్రూ సహా గొప్ప వీరుల ఘనమైన వారసత్వం వుందన్నారు. సరికొత్త సందేశం, తీర్మానంతో ఇక్కడ నుండి వెళతామన్నారు. సమావేశానికి హాజరుకాలేకపోయిన కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ (సీపీపీ) చీఫ్ సోనియా గాంధీ తరపున ఆమె సందేశం సమావేశంలో చదివి వినిపించారు. మహాత్మాగాంధీ వారసత్వాన్ని పరిరక్షించుకుంటూ పునరంకితం కావడానికి నేడు మనం అంకితం కావాలన్నారు. ఆయన ఎన్నటికీ మనందరికీ స్ఫూర్తిదాతగా వుంటారన్నారు.

### జనగణనలో కులగణన చేయాలి

**సీఎం రేవంత్‌రెడ్డి ప్రతిపాదనకు సీడబ్ల్యూసీ ఆమోదం**

కర్నాటకలోని బెలగావిలో జరిగిన సీడబ్ల్యూసీ సమావేశానికి తెలంగాణ నుంచి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ హాజరయ్యారు. జనగణనలో కులగణన చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి చేసిన ప్రతిపాదనకు సీడబ్ల్యూసీ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ "దేశంలో త్వరలో పార్లమెంట్ నియోజకవర్గాల పునర్విభజన జరిగే అవకాశాలు ఉన్నాయి. జనాభా ప్రాతిపదికన జరిగితే దక్షిణాది రాష్ట్రాలలో సీట్ల పెంపు తక్కువగా ఉండి నష్టపోయే పరిస్థితి ఉంటుంది. దీనిపై ఏఐసీసీ వ్యూహాత్మకంగా ఆలోచించాలి. నియోజకవర్గాల సంఖ్య పెంపు విషయంలో దక్షిణాది రాష్ట్రాలకు నష్టం జరగకుండా అత్యంత జాగ్రత్తగా ముందడుగు వేయాలి. చట్ట సభల్లో మహిళా బిల్లును కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలోనే ప్రవేశ పెట్టి ఒక కొలిక్కి తెచ్చాం. ఈ నేపథ్యంలో ఆ బిల్లుపై మనం ఎక్కువగా ప్రచారం చేయాలి.బీజేపీ. మహిళా బిల్లుతో వారికి అనుకూలంగా రిజర్వేషన్లు చేసుకునే అవకాశాలు ఉంటాయి. ఆ విషయంలో కాంగ్రెస్ అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలి. తెలంగాణలో కులగణన దేశంలోనే మార్గదర్శిగా నిలిచింది. కేంద్ర ప్రభుత్వం వచ్చే ఏడాది చేయబోతున్న జనగణనలో దేశ వ్యాప్తంగా కులగణన కూడా చేపట్టాలని కాంగ్రెస్ డిమాండ్ చేసి పోరాటం చేయాలి. ఈ విషయంలో సీడబ్ల్యూసీ ఒక తీర్మానం చేసి కేంద్రానికి పంపాలి" అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు.

## ఏడో గ్యారంటీగా 'ఎమర్జెన్సీ' అమలు

- ఎర్రోళ్ల శ్రీనివాస్ అరెస్టు దుర్మార్గమైన చర్య : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

బీఆర్ఎస్ సీనియర్ నేత, ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మన్‌గా పనిచేసిన ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను అక్రమంగా అరెస్టు చేయడం దుర్మార్గమైన చర్య అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ విమర్శించారు. ఎన్నికల ప్రచారంలో దళిత, బహుజన వర్గాలకు కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలు కోసం బీఆర్ఎస్ తరఫున ప్రశ్నిస్తున్నందుకే ఆయనపై కక్షగట్టి అక్రమ కేసులతో వేధించాలని చూస్తున్నారని గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కనీసం నోటీసు కూడా ఇవ్వకుండా తెల్లవారుజామున ఆయన ఇంటికి వెళ్లి వారి కుటుంబసభ్యులను భయభ్రాంతులకు గురిచేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ఇందిరమ్మ రాజ్యంలో ఆరు గ్యారెంటీలను అటకెక్కించి, ఏడో గ్యారెంటీగా 'ఎమర్జెన్సీ'ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అమలు చేస్తున్నారనని విమర్శించారు. ప్రజల్లో వెల్లువెత్తుతున్న వ్యతిరేకతను తట్టుకోలేక.. నిర్బంధం, అణచివేతతో బీఆర్ఎస్ గొంతునొక్కే విఫల యత్నం చేస్తున్నారు. రోజురోజుకూ పెరిగి పోతున్న నేరాల నియంత్రణలో పూర్తిగా చేతిలె త్తేసి, ప్రధాన ప్రతిపక్షాన్ని ఎలా నియంత్రించాలనే దానిపైనే సర్వశక్తులు ఒడ్డుతున్నారని తెలిపారు. అక్రమంగా అరెస్టుచేసిన ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తప్పుడు కేసులతో రాజకీయ ప్రత్యర్థులను భయపెట్టాలని చూసే విష సంస్కృతికి చరమగీతం పాడాలని కోరారు. బీఆర్ఎస్‌కు కేసులు కొత్తకాదనీ, అరెస్టులు అంత కన్నా కాదనీ పేర్కొన్నారు. ఆత్మగౌరవ పోరాటాలతో సాధించుకున్న తెలంగాణలో ఇలాంటి బెదిరింపు చర్యలకు భయపడే వారెవరూ లేరని తెలిపారు.

**ఇందిరమ్మ రాజ్యమా? పోలీస్ రాజ్యమా? : హరీశ్‌రావు**

బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ ఛైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ అక్రమ అరెస్టును మాజీ మంత్రి టి హరీశ్‌రావు తీవ్రంగా ఖండించారు. ఉదయాన్నే పోలీసులు ఆయన ఇంటి వద్దకు వచ్చి అక్రమంగా అరెస్టు చేయడం దుర్మార్గమని విమర్శించారు. కుటుంబ సభ్యులకు కనీస సమాచారం ఇవ్వకుండా, ఎలాంటి నోటీసు లేకుండా అరెస్ట్ చేయడం పూర్తిగా అప్రజాస్వామికమని గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజాస్వామ్య పాలన అని డబ్బా కొడుతూ, రాక్షస పాలన కొనసాగిస్తున్నారని విమర్శించారు. సెలవు రోజుల్లో కావాలని తమ నేతలను అరెస్ట్ చేస్తూ, సీఎం నియంతలా వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. హోంమంత్రిగా శాంతి భద్రతల నిర్వహణలో విఫలమైన రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ కార్యకర్తలను వేధించడంపైనే దృష్టి పెట్టారని తెలిపారు. ఈ పైశాచిక ఆనందం ఎక్కువ కాలం నిలవదని పేర్కొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి పిట్ట బెదిరింపులు, అక్రమ కేసులకు భయపడే వారు ఎవరూ లేరని గుర్తుంచుకోవాలని కోరారు. తెలంగాణ సమాజమే ఆయనకు తగిన బుద్ధి చెబుతుందని హెచ్చరించారు.

## మలేషియాలో తెలుగు వర్సిటీ కోర్సులు

**మలేషియా తెలుగు సంఘంతో పీఎస్‌టీయూ ఒప్పందం**



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలుగు భాషలో నాలుగేండ్ల డిప్లొమా కోర్సును నిర్వహించడానికి మలేషియా తెలుగు సంఘంతో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం (పీఎస్‌టీయూ) విద్యాత్మక ఒప్పందాన్ని కుదుర్చుకుంది. మలేషియాలోని రవాంగ్ పట్టణంలో గురువారం నిర్వహించిన సమావేశంలో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య వెలుదండ నిత్యానందరావు, రిజిస్ట్రార్ ఆచార్య కోట్ల హనుమంతరావు మలేషియా తెలుగు సంఘం అధ్యక్షులు డాక్టర్ వెంకట ప్రతాప్, ఉపాధ్యక్షులు సత్తయ్య సుధాకర్ నాయుడు, సురేష్ నాయుడు, గౌరవ సలహాదారులు ప్రముఖ వైద్యులు అచ్చయ్య కుమార్ సమక్షంలో గురువారం ఈ మేరకు ఒప్పందం జరిగింది. ఈ సందర్భంగా తెలుగు వర్సిటీ ఉపకులపతి నిత్యానంద రావు మాట్లాడుతూ తమ మూలాలను గుర్తుంచుకుంటూ తెలుగు భాష పోతే తెలుగుజాతి అస్తిత్వం పోయినట్టేనన్న ఆవేదనతో మలేషియాలో స్థిరపడ్డ తెలుగు భాషాభిమానులు భావిస్తున్నారని తెలిపారు. మదిని సోమ నాయుడు, డివి శ్రీరాములు, అప్పలనాయుడు అర్ధ శతాబ్దంగా చేసిన వారి నిరంతర కృషి ఫలితమే మలేషియాలో తెలుగు కోర్సుల ప్రారంభానికి శ్రీకారమని అన్నారు. వారు కన్న కలలు సాకారం అయ్యాయని చెప్పారు. తెలుగు విశ్వవిద్యాలయం ప్రస్తుతం నిర్వహిస్తున్న సర్టిఫికెట్ కోర్సుతోపాటు నాలుగేండ్ల డిప్లొమా కోర్సును ప్రారంభిస్తున్నట్టు వివరించారు. కేవలం తెలుగు భాష కోర్సులనే కాకుండా లలితకళా రంగానికి చెందిన వివిధ సాంస్కృతిక కోర్సులను కూడా భవిష్యత్‌లో తెలుగు మలేషియా సంఘం ద్వారా నిర్వహించడానికి సుముఖంగా ఉందని తెలిపారు.

నాలుగు తరాల కిందట విశాఖపట్నం, అనకాపల్లి, శ్రీకాకుళం లాంటి ప్రాంతాల నుంచి కూలీలుగా, కార్మికులుగా రబ్బరు, తేయాకు తోటల్లో పనిచేయడానికి వచ్చి స్థిరపడిన తెలుగు వారు కాలక్రమంలో ఆర్థికంగా విద్యాత్మకంగా సంఘటితశక్తిగా ఎదిగి మలేషియాలో బలమైన వర్గంగా రూపుదాల్చారని అన్నారు. మలేషియా తెలుగు సంఘం గౌరవ సలహాదారులు, ప్రసిద్ధ వైద్యులు డాక్టర్ అచ్చయ్య కుమార్ మాట్లాడుతూ కౌలాలంపూర్ సమీపంలోని రావాంగ్ పట్టణంలో ఇక్కడి తెలుగు వారి సహకారంతో తెలుగు సంస్కృతి ఆచార వ్యవహారాలు ప్రతిబింబించేలా, తెలుగు అకాడమి పేరుతో విశాల భవన సముదాయాన్ని నిర్మించి అందులో ఏడాది పొడవునా జరిగే తెలుగు వారి సంప్రదాయ పండుగలను, ఆచార వ్యవహారాలు తెలిసేలా సమ్మేళనాలను సమావేశాలను జరుపుతున్నామని అన్నారు. నూతన తరంలో తెలుగు భాష నేర్పడం తెలుగువారితో సత్సంబంధాలు పెంచుకోవడంలో తెలుగు విశ్వవిద్యాలయంతో చేసుకున్న ఒప్పందం ఎంతగానో తోడ్పడుతుందన్నారు. మలేషియా తెలుగు సంఘం అధ్యక్షులు డాక్టర్ వెంకట ప్రతాప్ సంతోషాన్ని వ్యక్తం చేశారు.



### తెలుగు వికీపీడియాపై అందరికీ అవగాహన అవసరం

- తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు డాక్టర్ మామిడి హరికృష్ణ

నవతెలంగాణ-ముషీరాబాద్

తెలుగు వికీపీడియాపై అందరికీ అవగాహన అవసరమని తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు డాక్టర్ మామిడి హరికృష్ణ అన్నారు. హైదరాబాద్ బుక్ ఫెయిర్ లో తెలుగు వికీపీడియా లక్ష వ్యాసాల ప్రస్థానం కార్యక్రమంలో "వికీపీడియా గురించి మీకు తెలుసా?" అనే ఉచిత పుస్తకం ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి పుస్తకాన్ని ఆవిష్కరించి వికీపీడియా సభ్యులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఎన్‌సైక్లోపీడియాకు ఉన్న ప్రాముఖ్యత మనందరికీ తెలిసిందేనన్నారు. 2001లో ఆన్‌లైన్‌లో ప్రారంభించిన ఈ వికీపీడియాకు కూడా ఎంతో ప్రాముఖ్యత ఉందని చెప్పారు. అలాగే తెలుగు వికీపీడియా కూడా చాలా వేగంగా అభివృద్ధి చెందుతూ లక్ష వ్యాసాలను దాటి, భారతీయ భాషల వికీపీడియాల్లో ఎక్కువ వ్యాసాలను కలిగి ఉన్న జాబితాలోకి చేరడం గర్వించదగ్గ విషయం అన్నారు. కలెక్షన్ ఆఫ్ ఆల్ ది ఎక్స్పీరియన్స్ అవన్నీ కలిపితేనే ఒక నాలెడ్జ్‌గా కొలమానంగా అయిందని వివరించారు. వికీపీడియన్స్ అంతా కలిసి స్వచ్ఛందగా వీకీ వ్యాసాలు రాస్తున్నారని చెప్పారు. అనంతరం, వికీపీడియాలో వ్యాసాలు రాసిన వారికి సన్మానం చేశారు. అలాగే బుక్ ఫెయిర్‌లోని తెలుగు వికీపీడియా స్టాల్ నిర్వహణలో పాల్గొన్న వికీమీడియన్లకు సత్కారాన్ని చేసి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో బుక్‌ఫెయిర్ అధ్యక్షులు యాకూబ్, బుక్ పెయిర్ సెక్రటరీ వాసు, పాశం యాదగిరి, వికీపీడియన్లు కృపాల్ కశ్యప్, వి.జె. సుశీల, గుంటు పల్లి రామేశం, ప్రణయ్ రాజ్ వంగరి, నాగరాణి బేతి తదితరులు పాల్గొన్నారు.

### పాఠ్యపుస్తకాల్లో వీర్ బల్ దివస్‌ను పెట్టడాన్ని పరిగణలోకి తీసుకుంటాం

- కేంద్రం మంత్రి జి.కిషన్‌రెడ్డి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

వీర్ బల్ దివస్‌ను పాఠ్యపుస్తకాల్లో పెట్టాలనే డిమాండ్ ఉందనీ, దీనిని పరిగణనలోకి తీసుకుని స్వయంగా ప్రధాని మోడీతో చర్చిస్తానని కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి హామీనిచ్చారు. గురువారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో వీర్ బల్ దివస్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మన దేశ ఆత్మాభిమానాన్ని కాపాడేందుకు 350 ఏండ్ల కింద వీర్ సాహెబ్ డిసెంబర్ 26న బలిదానం చేసుకున్నారని గుర్తుచేశారు. దేశం కోసం బలిదానాలు చేసిన ప్రతీ ఒక్కరికి నమస్కరిస్తున్నానన్నారు. వచ్చే ఏడాది ఈ కార్యక్రమాన్ని ప్రతి గ్రామంలోనూ నిర్వహించే ఏర్పాటు చేస్తామన్నారు. 28న రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ హైదరాబాద్ వస్తున్నారనీ, సికింద్రాబాద్ నుంచి గోల్డెన్ టెంపుల్ వరకు ప్రత్యేక రైలును నడపాలనే అంశాన్ని చర్చిస్తామని చెప్పారు. ఈ విషయంలో తన పూర్తి సహాయ సహకారాలు సిక్కు సోదరులకు ఉంటాయని హామీనిచ్చారు. కార్యక్రమంలో బలదేవ్ సింగ్, బగ్గాసింగ్, గురుదేవ్‌సింగ్, బగేందర్‌సింగ్, హరిసింగ్, చంద్రశేఖర్, రాంచందర్‌రావు, గౌతంరావు, ప్రేమేందర్‌రెడ్డి, డాక్టర్ శిల్పారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

### మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ సేవలు మరువలేనివి : కేంద్ర మంత్రి బండి సంజయ్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్‌సింగ్ దేశానికి చేసిన సేవలు మరువలేనివని కేంద్ర మంత్రి బండి సంజయ్‌కుమార్ అన్నారు. ఆయన మరణం పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు.

### పెట్రోల్ ట్యాంకర్‌కు అగ్ని ప్రమాదం !



నవతెలంగాణ-ఇచ్చోడ

రామగుండం నుండి ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల కేంద్రానికి వస్తున్న పెట్రోల్ ట్యాంకర్‌కు గురువారం నిప్పు అంటుకుంది. గమనించిన స్థానికులు పోలీసులకు, అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించారు, ఎస్సై తిరుపతి హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని స్థానికుల సహకారంతో కొంతమేర మంటలను అదుపులోకి తెచ్చారు. అనంతరం అగ్నిమాపక వాహనం రావడంతో అగ్నిమాపక సిబ్బంది పూర్తి స్థాయిలో మంటలను ఆర్పేశారు. దీంతో భారీ ఆస్తి, ప్రాణ నష్టం జరగలేదు. మంటలు అదుపులోకి రావడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.

### ఐఏఆర్ఐ డైరెక్టర్‌గా డాక్టర్ సీహెచ్ శ్రీనివాసరావు

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

న్యూఢిల్లీలోని ఇండియన్ అగ్రికల్చరల్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ (ఐఏఆర్ఐ) డైరెక్టర్‌గా డాక్టర్ సీహెచ్ శ్రీనివాసరావును కేంద్ర ప్రభుత్వం నియమించింది. గురువారం హైదరాబాద్‌లోని రాజేంద్రనగర్‌లోని నార్మ్ ఒక ప్రకటనలో పేర్కొంది. ఆయన ప్రస్తుతం నార్మ్ డైరెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. నార్మ్ జాయింట్ డైరెక్టర్‌గా విధులు నిర్వస్తున్న రామ సుబ్రహ్మణ్యంను ఆయన స్థానంలో ఇన్‌చార్జి డైరెక్టర్‌గా కొనసాగుతారని తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
7
ఎల్బీనగర్ -మహేశ్వరం
శుక్రవారం | డిసెంబర్ 27, 2024 | www.navatelangana.com

## 'సీపీఐ(ఎం) జిల్లా మహాసభలను విజయవంతం చేయండి'



**నవతెలంగాణ-తుర్కయంజాల్**

ఈ నెల 28, 29 తేదీల్లో జరిగే సీపీఐ(ఎం) రంగారెడ్డి జిల్లా 10వ మహాసభలను విజయవంతం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బోడ సామేల్ పిలుపునిచ్చారు. ఇబ్రహీంపట్నంలో జరిగే ఈ మహాసభల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చిస్తామని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఎలా పోరాడాలో నిర్ణయిస్తామన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కార్ ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలు విధానంపై చర్చిస్తామన్నారు. అదేవిధంగా ఈనెల 28న ఇబ్రహీంపట్నం భారత్ గార్డెన్స్‌లో నిర్వహించనున్న సీపీఐ(ఎం) బహిరంగ సభకు ప్రజలు, పార్టీ సానుభూతిపరులు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు.



మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 31వ డివిజన్ బాలాజీ నగర్‌కు చెందిన లక్ష్మీ ఇల్లు ఇటీవల అగ్నిప్రమాదంలో కాలిపోయి నష్టపోయింది. ఈ మేరకు గురువారం లక్ష్మీ కుటుంబానికి రూ.20వేల ఆర్థిక సహాయాన్ని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మేయర్ చిగిరింత పారిజాత నర్సింహా రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్ రెడ్డి, కాలనీ అధ్యక్షుడు కొండ శ్రవణ్ కుమార్ యాదవ్ పాల్గొన్నారు. **నవతెలంగాణ- బడంగ్‌పేట్**

# ఘనంగా సీపీఐ ఉత్సవాలు




**నవతెలంగాణ-ఎల్బీనగర్**

సీపీఐ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎల్బీనగర్ నియోజకవర్గం కార్యదర్శి సామిడీ శేఖర్ రెడ్డి అధ్యక్షతన భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ 100 సంవత్సరాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి



ముఖ్య అతిథిగా సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి హాజరయ్యారు. తర్వాత తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చిట్యాల ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలోనే మొదటిసారిగా సాయుధ పోరాటానికి పిలుపునిచ్చి దాదాపు 4500 మంది తెలంగాణ గడ్డ కోసం అమరులై హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేసిన త్యాగాల చరిత్ర కమ్యూనిస్టులది అని అన్నారు. దేశ స్వాతంత్రం, కార్మికుల హక్కులు, వెట్టిచాకిరి నుంచి విముక్తి కోసం పోరాడిన చరిత్ర ఉందని గుర్తుచేశారు. విముక్తి కోసం తెలంగాణ సాయుధ పోరాటంతో పాటు కేరళలోని పున్నప్రవయాలార్ బెంగాల్లోని తేబాగా ఉద్యమం లాంటి అనేక ఉద్యమాల్లో వేలాదిమంది అమరులైన ఈ నేల తల్లి రుణం తీర్చుకున్నారన్నారు.

భారతదేశ స్వాతంత్రం పొందిన తర్వాత దేశంలో రైతులు, వ్యవసాయ సంస్కరణలు, కార్మికుల కోసం, కార్మిక చట్టాలు, ప్రైవేటు రంగంలో ఉన్న బొగ్గు గనులు, బ్యాంకులు భీమా రంగం, ఆర్టీసీ లాంటి సంస్థలను జాతీయీకరణ కోసం ఉద్యమాలు చేపట్టి సాధించిన చరిత్ర కమ్యూనిస్టులది అన్నారు. స్టీలు సిమెంటు, దేశరక్షణకు సంబంధించిన అనేక ప్రభుత్వ రంగ పరిశ్రమలు ఏర్పాటు చేయటంలో సీపీఐ నిర్వహించిన పాత్ర మరువరానిదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యుడు భాతరాజు నరసింహ, ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి సామిడి వంశీ వర్ధన్ రెడ్డి, సీపీఐ నాయకులు మన్సూరాబాద్ డివిజన్ కార్యదర్శి కందుల సుధాకర్, వనస్థలిపురం డివిజన్ కార్యదర్శి బోయపల్లి రాములు గౌడ్, హయత్‌నగర్ మండల కార్యదర్శి శ్రీదేవి, సహాయ కార్యదర్శిలు అరుణ్ శోభన్, ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు రామావత్ సకురు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

### సీపీఐ ఆవిర్భవించి 100 ఏండ్లు..

**నవతెలంగాణ-హయత్ నగర్**

భారత కమ్యూనిస్టు పార్టీ 100 ఏండ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా గురువారం మన్సూరాబాద్ డివిజన్లలో సీపీఐ సరూర్ నగర్ మండల సహాయ కార్యదర్శి కందుల సుధాకర్ అధ్యక్షతన డబల్ బెడ్ రూమ్ ఇండ్ల దగ్గర ఏర్పాటు చేసిన జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి సీపీఐ సరూర్‌నగర్ మండల కార్యదర్శి, రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు బాతరాజు నరసింహ




హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ 1925 డిసెంబర్ 26న ఆవిర్భవించిందని గుర్తుచేశారు. ఈ పార్టీ 100 వసంతాల ఉత్సవాల్లో భాగంగా సరూర్నగర్ మండలంలోని బస్తీలలో భగత్ సింగ్ నగర్, శంకర్ నగర్, మనస్థలిపురం డివిజన్ తదితర ప్రాంతాల్లో ఘనంగా నిర్వహించినట్లు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శి పూజారి అనిత, జి శోభ, లింగస్వామి, శ్రీనివాస్, దుండిగల్ లక్ష్మి కట్ట పార్వతమ్మ, యాదిరెడ్డి, విక్రం తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ సంక్షేమ సంఘం
# బాలానగర్ అధ్యక్షునిగా ఆకుల నరేందర్



**నవతెలంగాణ - బాలానగర్**

ముదిరాజ్ సంక్షేమ సంఘం బాలానగర్ డివిజన్ అధ్యక్షుడుగా ఆకుల నరేందర్ ముదిరాజ్ ఎన్నికయ్యారు. డివిజన్ పరిధిలోని అధ్యక్ష పదవి కోసం పోటీ పడుతున్న వారిలో ఆకుల నరేందర్ ముదిరాజ్, పంజా రామచందర్ ముదిరాజ్, మురళీ ముదిరాజ్ ఉన్నారు. ప్రధానంగా మొదట ముగ్గురిలో ఎవరినైనా ఏకగ్రీవంగా ఎన్నుకునేలా విశ్వప్రయత్నాలు చేయగా ఇరువురి మధ్య సఖ్యత కుదరక పోవడంతో చివరకు ఎన్నిక అనివార్యమైంది. చివరకు పంజా రామచందర్ ముదిరాజ్, మురళీ ముదిరాజ్ మీద పోటీ పడి ఆకుల నరేందర్ ముదిరాజ్ విజయం సాధించారు. ఈ సందర్భంగా వర్కింగ్ ప్రెసిడెంట్ గా బాలింగ్ రాము ముదిరాజ్ ను నియమించారు. ప్రధాన కార్యదర్శిగా పి.రాజు, కోశాధికారిగా విజేందర్ కుమార్ ను నియమించారు. మహిళా ముదిరాజ్ విభాగానికి అధ్యక్షురాలిగా కల్వకుంట్ల స్వాతి, వర్కింగ్ ప్రెసిడెంట్ గుట్ట తులసి, ప్రధాన కార్యదర్శిగా మునగాల సోని నియమింప బడ్డారు. ఈ సందర్భంగా నరేందర్ మాట్లాడుతూ ముదిరాజ్ ల ఐక్యత సంక్షేమానికి కృషి చేస్తానని అన్నారు. డివిజన్ పరిధిలోని అందరినీ కలుపుకుని సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.

# ముగ్గురు డిప్యూటీ ఐవోఎస్‌ల నియామకం

**ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం**

**నవతెలంగాణ-సిటీబ్యూరో**

హైదరాబాద్ జిల్లాలోని మూడు మండలాలకు డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ స్కూల్స్‌ను(డిఐవోఎస్‌లు) విద్యాశాఖ నియమించింది. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ సంచాలకులు ఈవి నరసింహా రెడ్డి తాజాగా ఉత్తర్వులు జారీ చేశారు. గ్రేడ్-2 ప్రధానోపాధ్యాయులకు డిప్యూటీ ఐవోఎస్‌లుగా పూర్తి అదనపు బాధ్యతలను అప్పగించారు. గోల్కొండ డిప్యూటీ ఐవోఎస్‌గా ప్రభుత్వ ఉన్నత పాఠశాల గోల్కొండ(టీ) హెచ్‌ఎం మొహమ్మద్ బషీర్ ఉద్దీన్, బహదుర్‌పూర-1 డిప్యూటీ ఐవోఎస్‌గా కేసరాజు హరినారాయణ, షేక్‌పేట్ డిప్యూటీ ఐవోఎస్‌గా ప్రభుత్వ ఉన్నత పాఠశాల చౌరజీన్సి హెచ్‌ఎం మొహమ్మద్ అన్వర్ ఉల్ బాకిలను ఎఫ్‌ఏసీగా నియమించారు. కాగా, గతంలో ఆయా స్థానాల్లో పనిచేసిన డిప్యూటీ ఐవోఎస్‌లలో ఇద్దరు వ్యక్తిగత, ఆరోగ్య కారణాలరీత్యా తమను విధులను రిలీవ్ చేయాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. మరొకరు ఇటీవల సస్పెన్షకు గురయ్యారు.

# నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న ప్రయివేట్ హాస్టళ్లపై చర్యలు తీసుకోవాలి

- మహాలక్ష్మి గర్ల్స్ హాస్టల్ మూసివేసి..వార్డెన్‌పై క్రిమినల్ కేసు నమోదు చేయాలి : ఎస్ఎఫ్ఐ, ఐద్వా, డీవైఎఫ్ఐ
- హాస్టల్ ఎదుట నగర కమిటీల ఆధ్వర్యంలో ధర్నా




**నవతెలంగాణ-సిటీబ్యూరో**

ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న ప్రయివేట్ హాస్టళ్లపై చర్యలు తీసుకోవాలని, ఆర్టీసీ క్రాస్ రోడ్డులోని మహాలక్ష్మి గర్ల్స్ హాస్టల్‌ను మూసి వేయడంతో పాటు విద్యార్థినీలతో అసభ్యకరంగా ప్రవర్తించిన వార్డెన్‌పై క్రిమినల్ కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని ఎస్ఎఫ్ఐ, ఐద్వా, డీవైఎఫ్ఐ డిమాండ్ చేసింది. ఈ మేరకు గురువారం హైదరాబాద్ నగర కమిటీల ఆధ్వర్యంలో హాస్టల్ ఎదుట ప్లకార్డులతో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు నాగలక్ష్మి, ఎస్ఎఫ్ఐ నగర కార్యదర్శి అశోక్ రెడ్డి, డీవైఎఫ్ఐ నగర కార్యదర్శి జావీద్ మాట్లాడుతూ నిబంధనలు విరుద్ధంగా హాస్టళ్లను నడిపిస్తూ ఇరుకైనా గదులలో వసతి కల్పిస్తూ అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని మండిపడ్డారు.

మహాలక్ష్మి హాస్టల్‌లో శ్యామ్‌బాబు అనే వార్డెన్ విద్యార్థునీలతో అనుచితంగా ప్రవర్తిస్తూ ఫీజుల పేరుతో వేధిస్తున్నారనీ, ఇదేంటని ప్రశ్నిస్తే దౌర్జన్యాలకి పాల్పడుతున్నారన్నారు. విద్యార్థినీల తరపున అడగడానికి వెళ్తే కర్రలతో దాడులు చేస్తూ భయభ్రాంతులకు గురిచేస్తూ రౌడియిజం చేస్తున్నారన్నారు. అదేవిధంగా ఈమధ్యకాలంలో ప్రయివేట్ హాస్టల్స్‌లో ఆత్మహత్యలు పెరిగిపోతున్నాయని వారు వాపోయారు. పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న హాస్టల్స్‌పై ప్రభుత్వం నిరంతర నిఘా పెట్టి కనీస నిబంధనలు పాటించని వాటిపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఐ నగర అధ్యక్షులు లెనిన్, నాయకులు ప్రశాంత్, శ్రీమాన్, చరణశ్రీ, విగ్నేష్, రాజేష్, ఐద్వా నాయకులు పద్మ ప్రజా సంఘాల నాయకులు కుమార్, నరేష్ మారన్న, విద్యార్థులు పావని, జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి అదృశ్యం



**నవతెలంగాణ-హయత్‌నగర్**

విద్యార్థి అదృశ్యమైన ఘటన హయత్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వేద విద్యానగర్, మునుగనూరుకు చెందిన గంట అరవింద్ రెడ్డి.. ఈనెల 25 ఎవరికి చెప్పకుండా బయటకు వెళ్ళాడు. ఇప్పటివరకు ఇంటికి తిరిగి రాలేదు. అరవింద రెడ్డి గత కొన్ని రోజులుగా రోజు బాగా ఫోన్ మాట్లాడుతున్నాడని, ఫోన్లో ఎక్కువగా చాటింగ్ చేస్తున్నాడని, బయట ఎక్కువగా తిరుగుతున్నాడని అతని తల్లి మందలించింది. మనస్థాపం చెందిన అరవింద రెడ్డి ఇంట్లో నుండి ఎవరికి చెప్పకుండా వెళ్లాడు. దీంతో బంధువుల దగ్గర, చుట్టుపక్కల ప్రాంతాలలో, స్నేహితుల దగ్గర ఆచూకీ గురించి ఆరా తీయగా ఫలితం లేకుండా పోయింది. దీంతో అతని తల్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

## వంగవీటి ఆశయ సాధనకు
# ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**నవతెలంగాణ - కూకట్‌పల్లి**

వంగవీటి మోహనరంగా వర్ధంతి సందర్భంగా ఆల్విన్ కాలని డివిజన్ ఎల్లమ్మబండలోని వంగవీటి రంగా విగ్రహానికి కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్‌తో కలిసి జనసేన కూకట్‌పల్లి కంటెస్టడ్ ఎమ్మెల్యే ఎం.ప్రేమ్ కుమార్ పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కాలనీలోని పేదలకు, అరటి పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంగా కేవలం ఒక సామాజికవర్గానికి చెందిన నేత మాత్రమే కాదని, బడుగు బలహీన వర్గాల వెన్నంటి ఉండి వారికి అండగా నిలిచారని



తెలిపారు. పేదల సమస్యల పరిష్కారం కోసం పోరాడిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. వంగవీటి మోహనరంగా ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో శివరాజ్ గౌడ్.భాస్కర్, కె.శంకర్, పోశెట్టిగౌడ్, సత్యనారాయణ, మధు, దొరబాబు, రాంబాబు, చక్రవర్తి, ప్రసాద్, టి.కృష్ణ, శ్రీకృష్ణదేవరాయ కాపు సంఘం సభ్యులు, వంగవీటి రంగా అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## యువత ఉపాధి పెంపొందించుకోవాలి



జగదీశ్వర్ గౌడ్

**నవతెలంగాణ - కూకట్‌పల్లి**

యువత ఉపాధి పెంపొందించుకోవాలని కాంగ్రెస్ శేరిలింగంపల్లి నియోజకవర్గం ఇన్‌చార్జి వి జగదీశ్వర్ గౌడ్ అన్నారు. కూకట్ పల్లి డివిజన్ బాలకృష్ణ నగర్‌లో వద్ది బ్యాంకేట్ హాల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కాంగ్రెస్ కూకట్‌పల్లి నియోజకవర్గం సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర్ రావుతో కలిసి ఆయన పూజ కార్యక్రమంలో పాల్గొని నిర్వాహకులు గొట్టిముక్కల గౌతమ్, గుత్తికొండ శంకర్ రావు, గుత్తికొండ మురళిలకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ నేటి యువత ప్రభుత్వంపై, ప్రభుత్వ ఉద్యోగాల పై ఆధార పడకుండా, స్వయం ఉపాధిని పెంపొందించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో, పట్వారీ శశిధర్, బాషి పాక యాదగిరి తదితరులు పాల్గొన్నారు

# అంబేద్కర్ అందరి వాడు.. అమిత్ షా కొందరి వాడు




**నవతెలంగాణ-దిల్‌సుఖ్‌నగర్**

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అందరి వాడని.. అమిత్ షా కొందరి వాడని హైదరాబాద్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు సమీర్ వాలి ఉల్లా అన్నారు. కేంద్ర మంత్రి అమిత్ షా అంబేద్కర్ పై చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ యాకత్‌పురా ప్రాంతంలో గురువారం కాంగ్రెస్ పార్టీ నేతలు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా హైదరాబాద్ డీసీసీ అధ్యక్షుడు సమీర్ వాలి ఉల్లా మాట్లాడుతూ భారత రత్న బాబా సాహెబ్ అంబేద్కర్ పై అమిత్ షా వ్యాఖ్యలు దురదృష్టకరం అన్నారు. ప్రపంచ మేధావిగా పేరు ప్రఖ్యాతులు ఉన్న అంబేద్కర్‌ను అవమానించడం సబబు కాదన్నారు. అంబేద్కర్‌ను అవమానించిన అమిత్ షా బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగానికి వ్యతిరేకంగా కేంద్ర మంత్రి అమిత్ షా వ్యాఖ్యలు ఉన్నాయని అభిప్రాయపడ్డారు.

### మానవతా మూర్తి అంబేద్కర్..

ప్రపంచంలో అతి పెద్ద ప్రజాస్వామ్య దేశానికి రాజ్యాంగాన్ని అందించిన అంబేద్కర్ అంటే దేశ విదేశాల్లో సైతం కోట్లాదిమంది గౌరవిస్తారని హైదరాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్, ఓల్డ్ మలక్‌పేట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహ్మద్ షకీల్ అన్నారు. మతం కంటే మానవత్వం గొప్పదని, కులం కంటే గుణం గొప్పదని ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప మానవతా మూర్తి అంబేద్కర్ అని కొనియాడారు. అంబేద్కర్ పై అమిత్ షా చేసిన వ్యాఖ్యలు పట్ల దేశ వ్యాప్తంగా రాజకీయాలకు అతీతంగా నిరసనలు వ్యక్తం చేసిన విషయాన్ని గుర్తు చేశారు. అంబేద్కర్‌ను అవమానించిన అమిత్ షా కు దేశంలో ఎక్కడా కూడా మద్దతు దొరకలేదని అన్నారు. అంబేద్కర్ పట్ల అన్ని వర్గాల ప్రజలు అమితమైన అభిమానాన్ని, గౌరవాన్ని దేశ వ్యాప్తంగా స్పష్టం చేశారని మరో మార్కెట్ కమిటీ డైరెక్టర్ కిషన్ సింగ్ అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ డివిజన్ల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్, రాహుల్ సింగ్, షాహిద్ ఖాన్, చక్రపాణి, విఘ్నేష్, సంతు పాల్గొన్నారు.

# వేము నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు



**నవతెలంగాణ - అబ్దుల్లాపూర్‌మెట్**

సీఎం రేవంత్ రెడ్డి సలహాదారులు, కాంగ్రెస్ పార్టీ క్రియా శీలక నాయకులు వేము నరేందర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని గచ్చిబౌలిలోని ఆయన నివాసంలో గడ్డిఅన్నారం వ్యవసాయం మార్కెట్ కమిటీ చైర్మెన్ చిలుక మధుసూదన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. తర్వాత వేము నరేందర్ రెడ్డికి పూలబోకే, పండ్లు అందజేసి...జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.



**నవతెలంగాణ-బడంగ్‌పేట్**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రధాన సలహాదారులు వేం నరేందర్ రెడ్డి జన్మదినం సందర్భంగా గురువారం వ ం ద ్య ప ్న ం గచ్చిబౌలిలోని ఆయన నివాసంలో మహేశ్వరం నియోజకవర్గం యువజన కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. తర్వాత పూల మాలలు, శాలువాతో ఘనంగా సన్మానించి.. జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

**నవతెలంగాణ-బడంగ్‌పేట్**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన సలహాదారు వేం నరేందర్‌రెడ్డి జన్మదినం సందర్భంగా గురువారం ఆయన నివాసంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి దంపతులు మర్యాద పూర్వకంగా కలిశారు. తర్వాత పూల మాలలు వేసి శాలువాతో ఘనంగా సన్మానించారు.



## ఆనంద్‌నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ ఎన్నిక



**నవతెలంగాణ-కాప్రా**
మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్ పరిధిలోని ఆనంద్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సంక్షేమ సంఘం 2025గాను నూతన కార్యవర్గాన్ని గురువారం కాలనీ వాసులు ఓటింగ్ విధానంలో ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఏ. శివరామ ప్రసాద్, ఉపాధ్యక్షులుగా కైలాష్ శర్మ, కృష్ణ హరి,ప్రధాన కార్యదర్శిగా బి.గోవిందరెడ్డి, సంయుక్త కార్యదర్శులుగా వి.వెంకటరెడ్డి, బి.సూర్య ప్రకాష్, ఆర్గనైజింగ్ సెక్రెటరీగా ఎస్.దేవేందర్ కుమార్, కాళిదాస్ కోశాధికారిగా ఎన్ఎస్ చారి, కల్చరల్ సెక్రెటరీగా యాదిరెడ్డి, ఎంవీ కృష్ణారావు, కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు.



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా టీపీసీసీ ఉపాధ్యక్షుడు, మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ ఆయన నివాసంలో కలిసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గం ఇన్‌చార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు భూపతిగల్ల నర్సా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.-నవతెలంగాణ, బోడుప్పల్

## ఏలూరి హాస్పిటల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే



**నవతెలంగాణ-కాప్రా**
డాక్టర్ ఏఎస్‌రావునగర్ డివిజన్ పరిధిలోని పద్మశాలి టౌన్‌షిప్ దగ్గర నూతనంగా ఏర్పాటు చేసిన ఏలూరి హాస్పిటల్‌ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్యతిథిగా హాజరై గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించారు. అనంతరం నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పిట్టల సరేష్ ముదిరాజ్, మహేష్ గౌడ్, ఎండీ భాను చందర్, డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు సీఎంఆర్ఎఫ్ వరం : మైనంపల్లి



**నవతెలంగాణ-నేరేడ్‌మెట్**
పేద ప్రజలకు వైద్యం కోసం అందజేస్తున్న సీఎం రిలీఫ్ ఫండ్ వరం లాంటిదని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు అన్నారు. అనారోగ్యంతో బాధపడుతూ వైద్య చికిత్స కోసం సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేసుకున్న వారికి మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. వినాయక్ నగర్ చెందిన మల్లయ్యకు రూ.60వేలు, ఎల్లమ్మకు రూ.48 వేల ఎల్ఓసి పత్రాలను గురువారం బాధితుల కుటుంబ సభ్యులకు పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మల్కాజిగిరి బీ బ్లాక్ అధ్యక్షులు వెంకటేష్ యాదవ్, నాయకులు జీఎస్‌వీ సతీష్ కుమార్, లక్ష్మి కాంత్ రెడ్డి, సానాది శంకర్, వెంకటేష్, బాలరాజ్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేస్తాం



- మల్లాపూర్ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు కర్రీ శంకర్
- నూతన కమిటీ ఎన్నిక

**నవతెలంగాణ-చర్లపల్లి**
అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేస్తామని మల్కాపూర్ అంబేద్కర్ యువజన సంఘం నూతన సంఘం అధ్యక్షుడు కర్రీ శంకర్ అన్నారు. మల్లాపూర్‌లోని డా.బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘానికి ప్రతి రెండేండ్లకోసారి జరిగే ఎన్నికలను గురువారం నిర్వహించారు. ఈ ఎన్నికల్లో అధ్యక్షుడిగా కర్రీ శంకర్, ప్రధాన కార్యదర్శిగా మెండీ రఘువరన్ గెలుపొందారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అందరి సహకారంతో అంబేద్కర్ యువజన సంఘం అభివృద్ధికి, అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేస్తామన్నారు. తనను అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు వ్యవస్థాపక కమిటీకి, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ఎన్నికల అధికారులుగా పీవీ.రమణ, కె.లక్షణ్, పి.జి.సుదర్శన్‌లు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు నరేందర్, విజయకుమార్, విష్ణు, గణేష్, నర్సింహ్మా లక్ష్మణ్, కార్తీక్, వాసుదేవరావు, వెంకటేష్, సందీప్ సంఘం సభ్యులు ఉన్నారు.

## వినాయక్ నగర్‌లో వ్యక్తి అదృశ్యం



**నవతెలంగాణ-నేరేడ్‌మెట్**
వ్యక్తి అదృశ్యమైన ఘటన నేరేడ్‌మెట్ పోలీసు స్టేషన్ పరిధిలోని వినాయక నగర్ కాలనీలో చోటు చేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వినాయక నగర్‌లో కాలనీలో నివాసం ఉండే శైలేందర్(46) టిఫిన్ చేసి వస్తానని చెప్పి ఆదివారం ఉదయం తొమ్మిది గంటలకు ఇంటి నుండి వెళ్లి ఇప్పటి వరకు తిరిగి రాలేదు. దీంతో శైలేందర్ బావ బీసం విక్కీ చుట్టుపక్కల వెతికినా ఎలాంటి ఆచూకి లభించలేదు. అదృశ్యమైన వ్యక్తికి మూగ, చెవిటి వాడని, కుడి కాలు లేదని గురువారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

## తైక్వాండోలో జీటీ ఇనిస్టిట్యూట్ విద్యార్థుల ప్రతిభ




- తొమ్మిది పతకాలతో అదరగొట్టిన విద్యార్థులు

**నవతెలంగాణ-బోడుప్పల్**
దేశ రాజధాని ఢిల్లీ వేదికగా జరిగిన తైక్వాండో జాతీయ స్థాయి పోటీలలో బోడుప్పల్ కార్పొరేషన్‌కు చెందిన జీటీ ఇనిస్టిట్యూట్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి తొమ్మిది పతకాలు సాధించినట్టు సంస్థ నిర్వాహకులు తెలిపారు. ఈ మేరకు నిర్వాహకులు మాట్లాడుతూ.. డిసెంబరు 22, 23వ తేదీలలో ఢిల్లీలోని లజపతి రాయ్ నగర్‌లో నిర్వహించిన జాతీయ స్థాయి ఒపెన్ తైక్వాండో పోటీలలో తమ ఇన్స్టిట్యూట్ నుండి పాల్గొన్న జి.విగ్నేష్, కె.కార్తికేయ రెడ్డి, ఎ.మనోజ్, ఎస్ కే.సైఫ్ అలీ, జీ.సౌమ్యరెడ్డిలు బంగారు పతకాలు సాధించారని తెలిపారు. టీ.శ్రవణ్, ఆర్.దీక్షిత, ఎమ్.హర్షిణి, ఎన్.గీశ్రీకలు రజత పతకాలు సాధించారని తెలిపారు. ఈ సందర్భంగా ఇన్స్టిట్యూట్ కోచ్‌లు బీ.సాయి కిరణ్, సంజనారెడ్డిలు మాట్లాడుతూ గత కొన్నేండ్లుగా తన సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. ఇప్పుడు జరిగిన పోటీలలో విద్యార్థులు ఉత్తమ ప్రతిభ ప్రదర్శించి రాష్ట్రం పేరును నిలబెట్టడం సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్తులో మరిన్ని ఉత్తమ ఫలితాలు వచ్చేందుకు కృషి చేస్తామన్నారు.

## ఘనంగా అయ్యప్పల మహా శోభాయాత్ర



**నవ తెలంగాణ - మేడ్చల్**
మేడ్చల్ మండల పరిధిలోని రావల్ కోల్ గ్రామంలో గురువారం అయ్యప్ప స్వాములు మండల పూజ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం గ్రామంలో అయ్యప్ప స్వామి శోభయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామి నామస్మరణతో గ్రామం హోరెత్తింది. నిర్వాహకులు భక్తులకు, గ్రామస్తులకు పెద్ద ఎత్తున అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు గాడీల రాజు, దేవేందర్, మామిండ్ల శ్రీనివాస్ యాదవ్, చుక్క బాబు, రవి, కృష్ణ గౌడ్, సీహెచ్ వెంకటేష్, మమిండ్ల రాహుల్ యాదవ్, నర్సింహ, నవీన్ రెడ్డి, రాము, చందు, ప్రశాంత్, సాయి పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్వహించేది కమ్యూనిస్టులే

- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వీ.ఎస్.బోస్
- పార్టీ శత జయంతి వార్షికోత్సవాలు




**నవతెలంగాణ - చర్లపల్లి**
పేదలకు, కార్మికులకు, ఉద్యోగస్తులకు అణగారిన వర్గాల కష్టజీవులకు అండగా నిలబడేది కమ్యూనిస్టు పార్టీలేని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వీ.ఎస్. బోస్ అన్నారు. సీపీఐ శత జయంతి వార్షికోత్సవాల సందర్భంగా గురువారం మల్లాపూర్‌లో సీపీఐ సమితి ఆధ్వర్యంలో నూతన కూడలి వద్ద ఎర్రజెండాను బోస్ ఎగురవేశారు. అనంతరం కేక్ కట్ చేసి కార్యకర్తలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీపీఐ స్థాపన జరిగి వంద ఏండ్లు అయ్యిందన్నారు. జరిగిపోయిన కాలమంతా పోరాటాలు, త్యాగాల చరిత్రేనన్నారు. దేశం కోసం, ప్రజల కోసం గొప్ప పోరాటాలు చేసిందన్నారు. దేశ విముక్తి కోసం స్వాతంత్ర్య ఉద్యమంలో సీపీఐ పాల్గొన్నదని గుర్తు చేశారు. భారతదేశ చరిత్రలో 1925 డిసెంబరు 26న సీపీఐ స్థాపన గొప్ప సంఘటనగా నిలిచిపోయిందన్నారు. కార్మికులు, కర్షకులు, మహిళలు, అణగారిన వర్గాల సమస్యల పరిష్కార సాధనకు సీపీఐ అవిశ్రాంత కృషి చేసిందని ఉద్ఘాటించారు. స్వాతంత్ర్యం, సమానత్వం, సామాజిక మార్పు, ప్రజాస్వామ్య సూత్రాల పరిరక్షణ కోసం సుదీర్ఘకాలం జరిగిన పోరాట ఫలితంగా రాజ్యాంగ రూపకల్పన జరిగిన విషయాన్ని కమ్యూనిస్టులు దేశ ప్రజలకు ప్రచారం ద్వారా తెలియజేస్తూనే ఉన్నారన్నారు. వంద ఏండ్ల నాటి వారసత్వాన్ని రక్షించడం, విస్తరించడం, వర్గరహిత, కుల రహిత సోషలిస్టు నూతన ఇండియా కోసం పాత్రను కొనసాగించాలని వారు పిలుపునిచ్చారు. సీపీఐ నిరంతరం పేద, బడుగు, బలహీన వర్గాలు, కార్మిక కర్షకుల కోసం నేటికీ అలుపెరుగని పోరాటం చేస్తున్నదన్నారు. జీవితంలో ఒక్కసారైనా కమ్యూనిస్టుగా ఉండాలని, కమ్యూనిస్టు పార్టీలో సభ్యులమై ఉండడం తమకు గర్వకారణం అన్నారు. ప్రతి ఒక్కరూ అవినీతి, అన్యాయం, దురాక్రమణలపై పోరాటం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి జీ.దామోదర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు శంకర్ రావు, ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర, మేడ్చల్ జిల్లా కార్యదర్శి టి.సత్య ప్రసాద్, సీపీఐ మండల కార్యవర్గ సభ్యులు పి.లక్ష్మీనారాయణ, నారా నర్సింహ, భిక్షపతి, నర్సింగ్ రావు, టి.మల్కయ్య, అక్బర్, ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ నేతలు అజీమ్ పాషా, ఇర్ఫాన్, గిరిబాబు, శేఖర్, రవి తదితరులు పాల్గొన్నారు.

### అసమానతలు లేని సమాజమే లక్ష్యం



**నవతెలంగాణ-బోడుప్పల్**
ఆకలి అసమానతలు లేని సమ సమాజ నిర్మాణమే కమ్యూనిస్టుల లక్ష్యమని సీపీఐ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి డీజీ సాయిలు గౌడ్ అన్నారు. గురువారం నాడు సీపీఐ పార్టీ ఏర్పాటై వంద సంవత్సరాలు అవుతున్న సందర్భంగా మేడిపల్లి మండల సమితి ఆధ్వర్యంలో భగత్ సింగ్ నగర్ లో ఏర్పాటు చేసిన జెండావిష్కారణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని కరుణ పతకం ఎగురవేశారు. అనంతరం సాయిలు గౌడ్ మాట్లాడుతూ దోపిడీ, అసమానతలపై కమ్యూనిస్టు పార్టీ గత వంద సంవత్సరాల నుండి పోరాటం చేస్తుందని అన్నారు.సీపీఐ పార్టీ వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శతాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు పార్టీ పిలుపునిచ్చిందని అన్నారు.ఈ దేశంలో ఆకలి, అసమానతలు ఉన్నంత వరకు కమ్యూనిజం సజీవంగా ఉంటుందని దోపిడి పాలనపై నిరంతరం పోరాటాలు సాగిస్తామన్నారు.స్థానిక భగత్ సింగ్ నగర్ సమితి నాయకురాలు మహేశ్వరీ అధ్యక్షతన ఏర్పాటు చేసిన జెండావిష్కరణ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యురాలు జె. లక్ష్మి , రైతు సంఘం జిల్లా కార్యదర్శి నిమ్మల నర్సింహా, సిపిఐ శామీర్పేట మండల కార్యదర్శి డీజీ నరేంద్రప్రసాద్,బాలరాజు,ప్రమీల, జ్యోతి,, మాధవి,మహాలక్ష్మి,నీలిమ, నర్సమ్మ, బాలు, నీలబాలు, కృష్ణ,అండాలు. తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి సమాజం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి



**నవతెలంగాణ-కాప్రా**
పద్మశాలీలంతా సమిష్టిగా ఉంటేనే సంఘం బలపడుతుందని, పద్మశాలీలంతా రాజకీయంగా ఉన్నత స్థానాలను సాధించుకో వాలని, అప్పుడే పద్మశాలి సమాజం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందని అఖిలభారత పద్మశాలి సంఘం జాతీయ అధ్యక్షులు కందగట్ల స్వామి అన్నారు. బుధవారం కాప్రాలోని మార్కం డేయ నగర్ పద్మశాలీ సంక్షేమ సంఘం భవనంలో కాప్రా పద్మశాలి సంక్షేమ సంఘం 33 వ వార్షికోత్సవం వేడుకలు కాప్రా అధ్యక్షులు దార్న మల్లయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా పద్మశాలి సంఘం జాతీయ అధ్యక్షులు కందగట్ల స్వామి, రాష్ట్ర సంఘం కన్వీనర్ బాబురావు, రాష్ట్ర అధ్యక్షులు వల్లకాటి రాజ్ కుమార్, ప్రముఖ సంఘ సేవకు లు వ్యాపారవేత్త తాటికొండ పట్టాభి, తెలంగాణ మహిళ అధ్యక్షురాలు గుంటకరూప, మేడ్చల్ జిల్లా మహిళా అధ్యక్షురాలు బొమ్మ ప్రవల్లిక పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారి కుల దైవం మార్కండేయున్ని దర్శించుకుని ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీకి పూలమాలతో నివాళులర్పించి ఆయన సంఘాని కి చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా కందగట్ల స్వామి మాట్లాడు తూ. సంఘం అభివృద్ధి చెందాలంటే సంఘ సభ్యులం తా సమిష్టిగా ఉంటేనే సంఘం బలప డుతుంద న్నారు. ఇందుకు కాప్రా పద్మశాలి సంక్షే మ సంఘం భవనం నాలుగు ఫ్లోర్ల నిర్మాణం నిదర్శనమన్నారు. వల్లకాటి రాజ్‌కు మార్, బాబు రావు మాట్లాడుతూ..పద్మశాలీలు రాజకీ యంగా, ఆర్థికంగా నిలదొక్కునేలా సంక్షేమా సంఘాలు కృషి చేయాలన్నారు. శ్రీనివాస్, కృష్ణమూర్తి, వెంకటేశ్వర్లు, రాజ్ కుమార్ మాట్లాడుతూ సంఘ సంక్షేమం కోసం కృషి చేసిన కాప్రా సంక్షేమ సంఘ ప్రతినిధులను అభినందించారు. రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు గుంతక రూప, మేడ్చల్ జిల్లా అధ్యక్షురాలు బొమ్మ ప్రవల్లిక లు మాట్లాడుతూ.. కాప్రా పద్మశాలి సంక్షేమ సంఘం అభివృద్ధిలో మహిళల పాత్ర కీలకమన్నారు. ఈ సందర్భంగా చిన్నారు ల నృత్య ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నా యి. అనంతరం 2025 కాప్రా పద్మశాలి సంక్షేమ సంఘం నూతన క్యాలెండర్‌ను ఆవిష్క రించారు. పద్మశాలి కుల సంఘంలోని విద్యార్థు లు పరీక్షలలో ఉత్తమ ర్యాంకులు సాధించిన వారికి ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాప్రా పద్మశాలి సంక్షేమ సంఘం కార్యదర్శి రావిరాల ముత్యాలు, కోశాధికారి మధ్య ఆనందం, దిడ్డి కృష్ణమూర్తి, భీమేష్, వెంకటేష్, బాలరాజ్, సత్యనారాయణ, హేమలత, సురేష్ బాబు, నారాయణ, శాంత, తదితరులున్నారు.

## మధుర బాంక్వ్యూట్స్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే మైనంపల్లి



**నవతెలంగాణ-నేరేడ్‌మెట్**
మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని సఫీల్ గూడ జైన్స్ బాలాజీ బిగ్ టౌన్‌లోని ఐదో ఫ్లోర్‌లో గురువారం మధుర బాంక్వ్యూట్స్‌ను మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు నిర్వాహకులు జి. వెంకట్రావుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మైనంపల్లి మాట్లాడుతూ హైదరాబాద్ సిటీలో ఇప్పటికే మూడు బ్రాంచ్‌లు ఉన్నాయని, నాలుగో బ్రాంచ్ గా మన మల్కాజిగిరిలో ఏర్పాటు చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. రానున్న కాలంలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి జిల్లాలో విస్తృతంగా ఏర్పాటు చేసుకునేలా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జీఎస్‌వీ సతీష్ కుమార్, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## పీఆర్టీయూటీఎస్ సంఘాన్ని బలోపేతం చేయాలి

- రాష్ట్ర అధ్యక్షులు పింగిళి శ్రీ పాల్ రెడ్డి
- కీసరగుట్టలో రాష్ట్ర పీఆర్టీయూ టీఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ



**నవతెలంగాణ-కీసర**
పీఆర్టీయూ టీఎస్ సంఘాన్ని మరింత బలోపేతం చేయాలని రాష్ట్ర అధ్యక్షులు పింగిళి శ్రీ పాల్ రెడ్డి అన్నారు. గురువారం కీసరగుట్ట శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో పీఆర్టీయూ టీఎస్ నూతన క్యాలెండర్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. 50 ఏండ్లుగా ఉపాధ్యాయుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తూ ఎన్నో జీవోలు సాధించిన సంఘం పీఆర్టీయూ టీఎస్అని తెలిపారు. కౌన్సిలింగ్ విధానం, మహిళలకు చైల్డ్ కేర్ లీవ్, గత పీఆర్సీలో 30శాతం ఫిట్మెంట్, 61 ఏండ్ల వయో పరిమితి పెంపు, సీపీఎస్ వారికి ఫ్యామిలీ పెన్షన్, గ్రాట్యూటి, నూతన ప్రభుత్వంలో ప్రమోషన్లు, ట్రాన్స్‌ఫర్లు ఇప్పించిన ఘనత తమ సంఘానిద న్నారు. వచ్చే టీచర్ ఎమ్మెల్సీ ఎలక్షన్లో అభ్యర్థులను గెలిపించి సంఘాన్ని మరింత బలోపేతం చేయాలన్నారు. మిగిలిపోయిన సమస్యల్ని సాధించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులగం దామోదర్ రెడ్డి, పీఆర్టీయూ టీఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి వంగా మహేందర్ రెడ్డి , మాజీ ఎమ్మెల్సీ మోహన్ రెడ్డి , మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు బీరెల్లి కమలాకర్ రావు , గుండు లక్ష్మణ్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు రామేశ్వర్ గౌడ్ ప్రధాన కార్యదర్శి ఆనంద్ రెడ్డి సిద్దిపేట, సంగారెడ్డి, యాదాద్రి జిల్లాల అధ్యక్షులు శశిధర్ శర్మ , మానయ్య , అమరేందర్ రెడ్డి జిల్లా లోని మండలాల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు రాష్ట్ర, జిల్లా, మండల బాధ్యులు పాల్గొన్నారు.

## నీటి కొరతను తీర్చేందుకు ఎంఎస్ఎస్ఓ ముందుకు

**నవతెలంగాణ-అల్వాల్**
మచ్చబొల్లారం డివిజన్ కౌకూర్, భరత్ నగర్‌లో తక్కువ నీటి కొరతతో అనేక కుటుంబాలు ఇబ్బందులు పడుతునాయి. ఈ నేపథ్యంలో మైనంపల్లి సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ (ఎంఎస్ఎస్ఓ) ముందుకు వచ్చింది. భరత్ నగర్ కోవ్‌కూర్‌లో ప్రస్తుతం జరుగుతున్న 30 అడుగుల రహదారి నిర్మాణ పనులతో పాటు, ప్రభావితమైన గృహాలకు నీటి కనెక్షన్లను పునరుద్ధరించే పనిని చేపటి నీటి కొరతను తక్షణం తీర్చి, భవిష్యత్తులో రహదారి తవ్వకాల అవసరం లేకుండా స్థిరమైన నీటి సరఫరా చేస్తామని నాయకులు మల్లికార్జున్ తదితరులు తెలిపారు.





## ఘనంగా అయ్యప్ప మండల పడిపూజ

**నవతెలంగాణ - జవహర్ నగర్**
స్వామి అయ్యప్ప.. శరణం అయ్యప్ప..అంటూ అయ్యప్ప స్వామిని కొలుస్తూ బుధవారం బాలాజీ నగర్‌లోని అయ్యప్ప దేవాలయంలో మండల మహాపడి పూజామహోత్సవం వైభవంగా నిర్వహించారు. అయ్యప్ప భక్తుల ఆధ్వర్యంలో కేరళ సంప్రదాయ పద్ధతిలో మహా పడిపూజ ఆలయ ప్రధాన అర్చకుడు చంద్ర శేఖర్ శర్మ, ఆధ్వర్యంలో కొనసాగింది. ఈ పూజా కార్యక్రమానికి ముఖ్య అతిధి గా జవహర్ నగర్ మేయర్ దొంతగాని శాంతి కోటేష్ గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్, ఆలయ కమిటీ చైర్మన్ రెడ్డి శెట్టి శ్రీనివాస్, ఆలయ ప్రధాన కార్యదర్శి జమాల్పూర్ నవీన్ కుమార్, మాజీ సర్పంచ్ కారింగుల శంకర్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్, కార్పొరేటర్లు శ్రీనివాస్ రెడ్డి, లలిత యాదవ్, ఆలయ కమిటీ సభ్యులు కోట్ల చెన్నా రెడ్డి, రంగా శ్రీమన్నారాయణ, సిద్ధేశ్వర గురుస్వామి, పాల్గొన్నారు.



## అభివృద్ధి పనులు పరిశీలన

- కౌన్సిలర్ మణికంఠ గౌడ్



**నవతెలంగాణ - మేడ్చల్**
మేడ్చల్ మున్సిపల్ పరిధిలోని 6వ వార్డులోని పెద్ద చెరువు మత్తడి వద్ద రూ. 2లక్షలతో చేపడుతున్న ట్యాంకు, గదుల నిర్మాణ పనులను వార్డు కౌన్సిలర్ రామన్నగారి మణికంఠ గౌడ్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్ద చెరువు మత్తడి వద్ద ప్రజల సౌకర్యార్థం రెండు లక్షలతో మంచినీటి ట్యాంకుతో పాటు బట్టలు మార్చుకునేందుకు వీలుగా గదుల నిర్మాణాన్ని చేపడుతున్నామన్నారు. ప్రజలకు సౌకర్యాలు కల్పించడమే తన కర్తవ్యమన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ సత్యనారాయణ, కాంగ్రెస్ మున్సిపల్ మాజీ అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు.

## ఘనంగా సంబు ప్రభాకర్ జన్మదిన వేడుకలు



**నవతెలంగాణ - మేడ్చల్**
బీఆర్టీయూ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు సంబు ప్రభాకర్ జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు ఆయనతో కేక్ కట్ చేయించి శాలువా కప్పి సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సంబు ప్రభాకర్ మాట్లాడుతూ తనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన నాయకులు, కార్మికులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరి అపార్ట్‌మెంట్ అధ్యక్షులు రవీందర్, మాజీ ప్రెసిడెంట్ రవీందర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి,ముత్యాల గాంధీ, బయానన నరేంద్ర రెడ్డి, జగదీష్, రాణి ఇంజన్ వాల్స్ కంపనీ ప్రధాన కార్యదర్శి నరసింహచారి, యాదగిరి, గోపాల్, షీలా ఫోమ్ ఎంప్లాయిస్ యూనియన్ జనరల్ సెక్రెటరీ ఎస్ డి.సిరాజుద్దీన్, శ్రీనాథ్, నవీన్, నరేష్, భీమ్ నాయుడు, స్మరణ, జయజ్యోతి లంక, మైరా కంపెనీ ప్రధాన కార్యదర్శి సంతోష్, శ్రీను, కార్మికులు ఉన్నారు.

## పారిశుధ్య కార్మికులకు దుప్పట్లు పంపిణీ



**నవతెలంగాణ-నేరేడ్‌మెట్**
మల్కాజిగిరి సర్కిల్ గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని హనుమాన్ పేటలో సత్యసాయి ట్రస్ట్, సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ఏవీ స్వామి ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేసిన దుప్పట్ల పంపిణీ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు హాజరై 20 మంది పారిశుధ్య కార్మికులకు దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చలికాలంలో పారిశుధ్య కార్మికులు చేస్తున్న శ్రమను గుర్తించి దుప్పట్లను అందజేసిన సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు జీఎస్‌వీ సతీష్ కుమార్, వెంకటేష్ యాదవ్, మల్కాజిగిరి కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు గ్యార ప్రవీణ్ కుమార్, శిరిగిరి రాజు, రామచందర్, కన్నమల నాగరాజు, ప్రవీణ్, సానాది శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## ఎక్సైజ్ కేసుల్లో పట్టుకున్న వాహనాలకు వేలం



**నవతెలంగాణ-నేరేడ్‌మెట్**
వివిధ ఎక్సైజ్ కేసులలో పట్టుబడిన వాహనాలకు శనివారం ఉదయం 11 గంటలకు వేలం నిర్వహించనున్నట్టు సీఐ చంద్ర శేఖర్ తెలిపారు. పట్టుబడిన ద్విచక్ర వాహనాలు (5) వాగనర్ కారు (1) ఆటో(1)కు మల్కాజిగిరి ఎక్సైజ్ స్టేషన్ ఆవరణలో మల్కాజిగిరి ఎక్సైజ్ సూపరిండెంట్ ఆధ్వర్యంలో వేలం పాట ఉంటుందని తెలిపారు. ఆసక్తి కలిగిన వారు వేలంలో పాల్గొనేందుకు రూ. 2వేలు డిపాజిట్‌తో పాటు ఏదైన గుర్తింపు కార్డు తీసుకొని శివపురి కాలనీ, ఆనందబాగ్‌లోని మల్కాజిగిరి అబ్కారి స్టేషన్‌లో సంప్రదించాలన్నారు. మరిన్ని వివరాలకు అబ్కారి సీఐ చంద్రశేఖర్ ఫోన్: 8712658737 లేదా ఎస్ఐలు ఫోన్: 9533551949, 8074025752 సంప్రదించాలని తెలిపారు.

## ఎస్ఐ అశోక్‌ను వెంటనే సస్పెండ్ చేయాలి



**నవతెలంగాణ-నేరేడ్‌మెట్**
అయ్యప్ప స్వాములపై బుధవారం జరిగిన సంఘటనలో అతిగా ప్రవర్తించిన ఎస్ఐ అశోక్‌ను సస్పెండ్ చేసి క్రిమినల్ కేసు నమోదు చేయాలని గురువారం మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ శ్రవణ్ ఆధ్వర్యంలో మేడ్చల్ ఏసీపీ శ్రీనివాస్‌రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు.

## కూకట్‌పల్లి డిపోను ప్రథమ స్థానంలో ఉంచాలి



- ఆర్ఎం రాజశేఖర్

నవతెలంగాణ - కూకట్ పల్లి

సికింద్రాబాద్ టీజీఎస్ఆర్టీసీ రీజినల్ మేనేజర్ రాజశేఖర్ గురువారం ఆర్టీసీ కూకట్పల్లి డిపోకు విచ్చేసిన సందర్భంగా డిపో మేనేజర్ డి హరి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆర్ఎం డిపోలో కార్మికుల పనితీరు, వసతులు, మెయింటెనెన్స్ పరిశీలించి నిర్వహణ చాలా బాగుందని సంతోషం వ్యక్తం చేశారు. అలాగే కార్మికులందరూ సమిష్టి కృషితో పనిచేసి డిపోను అభివద్ధిలో తీసుకురావాలని, కూకట్‌పల్లి డిపో సికింద్రాబాద్ రీజనల్‌లో మొదటి స్థానంలో ఉండాలని తెలిపారు, ఈ కార్యక్రమంలో సనత్ నగర్ డిప్యూటీ ఆర్ఎం కవిత , అసిస్టెంట్ మేనేజర్ శ్రీలత ,ఎమ్ ఎఫ్ రాజేశ్వరి ఉద్యోగులు పాల్గొన్నారు.

## నేడు పలు ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయం



నవతెలంగాణ-దుండిగల్

రాజీవ్ గృహకల్ప ఫీడర్ లో కొత్త సర్వీస్ కనెక్షన్లు మెయింటెనెన్స్ పనుల కారణంగా శుక్రవారం ఉదయం 11.00 గంటల నుంచి మధ్యాహ్నం 2:00 గంటల వరకు రాజీవ్ గృహకల్ప బ్లాక్స్, సూరారం ప్రాంతంలో విద్యుత్ అంతరాయం ఉంటుందని డిపిపల్లి విద్యుత్ శాఖ ఏఈ ఎస్.సురేందర్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అంతరాయానికి ప్రజలు సహకరించాలని కోరారు.

అలాగే బౌరంపేట్ ఫీడర్ లో కొత్త సర్వీస్ కనెక్షన్లు మెయింటెనెన్స్ పనుల కారణం గా ఉదయం 11.00 గంటల నుంచి మధ్యాహ్నం 1:30 వరకు అలాగే మధ్యాహ్నం 2:30 నుంచి సాయంత్రం 4:30 వరకు సారెగూడెం రోడ్, ల్యాండ్‌మార్క్ -3 విల్లాలు, రాజరాజేశ్వరి కాలనీ, శ్రీ వేద పాఠశాల, వజ్ర విల్లాస్, క్రీక్ స్కూల్, కింగ్స్ బార్ రోడ్డు, మొదలైన ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయం ఉంటుందని, ఈ అంతరాయానికి ప్రజలు సహకరించాలని బౌరంపేట్ విద్యుత్ శాఖ ఏఈ బి. సాయి కిరణ్ తెలిపారు.

## ప్రాంతీయ భేదాలు వచ్చేలా మాట్లాడితే సహించేది లేదు



- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

నవతెలంగాణ - కూకట్ పల్లి

ఆంధ్ర ప్రాంత ప్రజల మనోభావాలను దెబ్బతీసే విధంగా కొందరు ఎమ్మెల్యేలు మాట్లాడుతున్నారని.. అలా మాట్లాడితే ఊరుకునేది లేదనిఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హెచ్చరించారు. గురువారం ఆయన క్యాంపు కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. శిక్షణ తరగతుల్లో నేర్చుకుంది ఇదేనా అని ప్రశ్నించారు. కనీసం ఏం మాట్లాడుతున్నాం అనే విజ్ఞత ప్రజా ప్రతినిధులు కోల్పోవడం చాలా దురదష్టకరమన్నారు. ఆనాడు సినీ పరిశ్రమను మాజీ ముఖ్యమంత్రి చెన్నారెడ్డి తమిళ నాడు నుంచి హైదారాబాద్ నగరానికి తీసుకొచ్చారని గుర్తు చేశారు. నగరంలో సినీ పరిశ్రమ ద్వారా లక్షలాది మంది ఉపాధి పొందుతున్నారని, అందరూ మన బిడ్డలే అని దయచేసి, ఆంధ్ర, తెలంగాణ అనే ప్రాంతీయ భావన తేవద్దని హితవు పలికారు. నగర ప్రజలు ప్రశాంతత కోరుకొంటున్నారని,నగర ప్రజల మనోభావాలను దెబ్బతీసే విధంగా, ఏ పార్టీ ఎమ్మెల్యే మాట్లాడినా సరే ఊరుకునేది లేదని ఎమ్మెల్యే హెచ్చరించారు.

# దుండిగల్‌లో విచ్చలవిడిగా భూకబ్జాలు

- మండల రెవెన్యూ పరిధిలోని గండి మైసమ్మ 120 సర్వే నెంబర్ లోని పలు బస్తీలలో అక్రమ నిర్మాణాలు
- చోద్యం చూస్తున్న అధికారులు



నవతెలంగాణ-దుండిగల్

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా దుండిగల్ మండల రెవెన్యూ గండి మైసమ్మ పరిధిలోని సర్వే నెంబర్120లోని సైదప్ప బస్తి లో ఇతర బస్తీలలో స్థానిక ప్రజాప్రతినిధి అక్రమ నిర్మాణం చేపడితే కూల్చివేసి ఆయనపై తాసిల్దార్ క్రిమినల్ కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే అప్పటి నుంచి కొంత స్తబ్దతగా ఉన్న ఆ ప్రజా ప్రతినిధి తాను ముందుకు రాకుండా తన అనుచరులతో యధావిధిగా కబ్జాలకు తెర లేపినట్టు తెలుస్తోంది. ఇటీవల 120 ఫారెస్ట్ దగ్గరి మర్రిచెట్టు సమీపంలో అక్రమ భూకబ్జా చేసి రూమ్ నిర్మించారు. అధికారులకు తాసిల్దార్ కు తెలిసినా చర్యలు మాత్రం చేపట్టలేదని ఆరోపణలు వస్తున్నాయి. ఇటీవల రెండు రోజులు వరుస సెలవుల్లో గతంలో కూల్చివేసిన సైదప్ప బస్తీలోని రూమ్‌ను మరలా పట్టువదలని విక్రమార్కుడి నిర్మాణం చేపట్టాడు.

**మరొక కబ్జాదారుడు తెలంగాణ భవన్ వెనుక....**

ప్రభుత్వ భూమిలో కబ్జా చేయడంతో అక్రమ నిర్మాణాలని తాసిల్దార్ తొలగించినా మళ్లీ అదే చోట నిర్మాణాలకు తెగబడడం చూస్తే అధికారులతో కబ్జాదారులు కుమ్మక్కైనట్లు తెలుస్తోందని విమర్శలు వస్తున్నాయి. గండి మైసమ్మలోని తెలంగాణ భవన్ వెనకాల 120 బై1 గల ప్రభుత్వ భూమిని 120 బై 6 పేరుతో గల తప్పుడు ధ్రువీకరణ పత్రాలతో తీసుకువచ్చి కంటైనర్ వేసి కబ్జా చేయగా తూతూ మంత్రంగా అక్కడి నుంచి కంటైనర్ మొదట పక్కకు పెట్టి తీసివేసి నట్టు చూపించిన తహసిల్దార్.. మరలా నెల రోజుల్లోనే కంటైనర్ యధావిధిగా ఆక్రమించిన స్థలంలోనే మళ్లీ ఏర్పాటు చేసుకొని దర్జాగా సీసీ కెమెరాలతో కోర్టు పరిధి అంటూ కేసు నెంబర్ రాస్తూ రెవెన్యూ అధికారుల కారులతోనే చాలెంజ్ విసరడం కోసం మెరుపు. రెవెన్యూ మండల పరిధిలో ఇలాంటి అక్రమ భూకబ్జాలు పదుల సంఖ్యలో జరుగుతున్నా మౌనం దాల్చడం వెనక కబ్జాదా రులతో అధికారుల కుమ్మక్కవ్వడమేనని విమర్శలు వస్తున్నాయి. మరో ప్రక్కన 120/ 11 సర్వేలో పెట్రోల్ బంక్ ఎదురుగా వరుస కాంటైనర్లతో ప్రధాన రోడ్డులో గత కొద్ది నెలలుగా కబ్జాలు జరుగుతున్నా తాసిల్దార్ చర్యలు మాత్రం శూన్యం అని పలువురు ఆరోపిస్తున్నారు. అలాగే స్టేడియం ఎదురుగా గల 200 గజాల స్థలం గతంలో కబ్జా చేసి అక్రమ కాంపౌండుతో అక్రమ రూమ్ నిర్మాణం చేస్తే కూల్చివేయగా మూడు నెలల అనంతరం ఇటీవల అదే స్థలంలో మళ్లీ అక్రమ నిర్మాణం చేపట్టారు. దీనిపై తాసిల్దార్ ను వివరణ అడిగితే అది కబ్జా స్థలమేనని, వారు బీదవారు ఇంట్లోకి విషసర్పాలు వస్తున్నాయని కాంపౌండ్ వాల్‌తో నిర్మించుకున్నామనీ తెలిపారని... ఇలా తాసిల్దార్ పొంతన లేని వివరణలు చెబుతూ కబ్జా దారులకు వత్తాసు పలుకుతున్నాడని విమర్శలు వస్తున్నాయి. ఇలా ఒక్కటేమిటి అక్రమమని తొలగించి మరలా సక్రమం పేరుతో వారికే ధారాదత్తం చేస్తున్నారని విమర్శలు ఉన్నాయి. రోజు రోజుకు కొత్త కొత్తకబ్జాలు రెవెన్యూ మండల పరిధిలో చోటు చేసుకొంటున్నాయి. ఇప్పటికైనా పై అధికారులు విచారణ జరిపిస్తే కోట్లాది రూపాయలు విలువచేసే భూ కబ్జాలు వెలుగులోకి రానున్నాయని బహిరంగగానే ప్రజలు చెబుతున్నారు. ఈ కబ్జాలపై తహసిల్దారును వివరణ కోరగా ఎప్పటికప్పుడు దాటవేత ధోరణితో వ్యవహరిస్తున్నారు. చర్యలు మాత్రం తీసుకోవడం లేదు.

## మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తా



- ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

నవతెలంగాణ - కుత్బుల్లాపూర్

'డబుల్' ఇండ్ల సముదాయాలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. పేట్ బషీరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బాచుపల్లి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయాల లబ్ధిదారులు గురువారం ఎమ్మెల్యే కెపి.వివేకానంద్‌ను కలిసి రాజీవ్ గృహకల్ప లోని మౌలిక వసతుల కల్పనను పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాజీవ్ గహకల్ప సముదాయాలలో నెలకొని ఉన్న మౌలిక వసతుల సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నామని, ఇందులో భాగంగానే గత మూడు రోజుల క్రితం డి.పోచంపల్లి రాజీవ్ గహకల్పకు బస్సు సౌకర్యం ఏర్పాటుతోపాటు మౌలిక వసతులను పూర్తి చేస్తామని తెలియజేశారు. త్వరలోనే బాచుపల్లి రాజీవ్ గహకల్ప లోని మౌలిక వసతుల సమస్యలన్నింటినీ పరిష్కరిస్తానన్నారు. రాజీవ్ గహకల్ప వాసులు తదితరులు పాల్గొన్నారు.

**ఎమ్మెల్యేను కలిసిన కాలనీ సంక్షేమ సంఘం కార్యవర్గ సభ్యులు**

పేట్ బషీరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 130 - సుభాష్ నగర్ డివిజన్ సూరారం కాలనీ జై శ్రీరామ్ నగర్ కాలనీ నూతన సంక్షేమ సంఘం కార్యవర్గ సభ్యులు గురువారం ఎమ్మెల్యే కెపి.వివేకానంద్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముందుగా నూతన కార్యవర్గ సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. కాలనీ అభివద్ధి బాధ్యత అటు అధికారులు, ప్రజా ప్రతినిధులతో పాటు.. ఇటు సంక్షేమ సంఘాలకు ఉన్నట్టయితే కాలనీ వేగవంతంగా అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నూతన అధ్యక్షులు ఎస్.చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి వేణు ముదిరాజ్, కోశాధికారి ఏ.రాము ముదిరాజ్, వర్కింగ్ ప్రెసిడెంట్ యు .సాయి, వేణు గోపాల్, లోకేష్ రెడ్డి, గడ్డం రాంబాబు, బిక్షపతి చారి, బ్రహ్మయ్య, కోటేశ్వర్ రావు, రమేష్, గంగారాం, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.



## సామాజిక భవన నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన



నవతెలంగాణ - బాలానగర్

మూసాపేట సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరిధిలోని గౌతమ్ నగర్‌లో అల్ అన్సారీ సొసైటీ ఆధ్వర్యంలో గురువారం 210 గజాలలో వారి సొంత స్థలంలో నిర్మించ తలపెట్టిన కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులను ఎమ్మెల్యే మాధవరం కష్ణారావు, కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్‌లు కలసి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిరుపేద ప్రజల వివాహాల కోసం కమ్యూనిటీ హాల్ నిర్మించడం నిజంగా హర్షించదగ్గ విషయమని, కమిటీ సభ్యులను అభినందించారు. కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి తన వంతు సహకారాన్ని అందిస్తానని తెలిపారు. డివిజన్ పరిధిలోని ప్రజలకు అన్ని వర్గాల వారికి అభివృద్ధి పనులలో సమన్యాయం చేస్తున్నామని, బస్తీలలో ఎవరికి ఎలాంటి సమస్య తలెత్తినా తన దష్టికి తీసుకువస్తే తక్షణమే సమస్యకు పరిష్కరించేందుకు తాము కషి చేస్తామని ప్రజా ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జహీర్, సలావుద్దీన్ అధ్యక్షులు ఎండి గౌస్, ఉపాధ్యక్షులు ఎండీ యూసుఫ్, ఎండీ ఖలీల్, గోరేమియా, ఎండి నిస్సార్ అహ్మద్, ఎండి ముజీబ్, ఎండి అక్రం తదితరులు పాల్గొన్నారు.



## జై శ్రీరామ్ నగర్ కాలనీ అభివృద్ధికి కృషి

- మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా డీఎఫ్‌సీఎస్ చైర్మెన్ మన్నె రాజు

నవతెలంగాణ - కుత్బుల్లాపూర్

130 - సుభాష్ నగర్ డివిజన్ సూరారం కాలనీలోని జై శ్రీరామ్ నగర్ కాలనీ అభివృద్ధికి కృషి చేస్తానని మేడ్చల్ జిల్లా డీఎఫ్ సీఎస్ చైర్మెన్ మన్నె రాజు అన్నారు. గురువారం జై శ్రీరామ్ నగర్ నూతన వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులను ఆయన అభినందించారు. శాలువాతో సత్కరించి నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మన్నె రాజు మాట్లాడుతూ అసోసియేషన్ సభ్యులంతా ఐక్యమతంగా ఉంటూ అసోసియేషన్ అభివద్ధికి కషి చేయాలన్నారు.కాలనీలో ఏ సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని తక్షణ పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో నూతన కమిటీ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం 130 డివిజన్ లోని సంతోష్ నగర్ రవి కూతురు సారీ ఫంక్షన్, ఆత్మలింగం నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రజాసేవకే నా జీవితం అంకితం



- కార్పొరేటర్ కొలుకుల జగన్.
- కుటుంబ సభ్యులు కార్యకర్తలను మధ్య ఘనంగా జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

రాజకీయ జీవితం ప్రసాదించిన జగద్గిరిగుట్ట డివిజన్ ప్రజలకు జీవితాంతం రుణపడి ఉంటానని, తన జీవితం ప్రజాసేవకే అంకితం అని స్థానిక కార్పొరేటర్ కొలుకుల జగన్ అన్నారు. తన జన్మదిన వేడుకలు డివిజన్ పరిధి రింగ్ బస్తీలోని ఆయన నివాసం వద్ద కుటుంబ సభ్యులు, కార్యకర్తలు,బందు మిత్రులు,శ్రేయోభిలాషుల ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ సభ్యుల మధ్య ఘనంగా జరుపుకున్నారు. హాజరైన పలువురు వారు తెచ్చిన కేకులను కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి, శివపార్వతుల,ఆశీర్వాదంతో డివిజన్ ప్రజలు తనపై పెట్టుకున్న నమ్మకంతో మూడుసార్లు హ్యాట్రిక్ కార్పొరేటర్‌గా దీవించారన్నారు. రాబోయే రోజుల్లో కూడా రాజకీయంగా సేవకుడిలా సేవలు చేస్తానన్నారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, ఎమ్మెల్సీ శంబిపూర్ రాజులు పాల్గొని కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జీహెచ్ఎంసీ పారిశుధ్య కార్మికులకు చీరలు పంపిణీ చేశారు.కార్పొరేటర్లు మంత్రి సత్యనారాయణ, రావుల శేషగిరి,మాజీ కార్పొరేటర్ జి.సురేష్ రెడ్డి, బీఆర్ఎస్ యూత్ నాయకులు కొలుకుల జైహింద్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, కుటుంబ సభ్యులు కొలుకుల లక్ష్మి సత్యనారాయణ, శశికళ జగన్,కొలుకుల జ్యోతి,సాయి శివాని, కీర్తి, కార్తీక్, నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



## కార్మిక రాజ్యాన్ని ఏర్పాటు చేస్తాం



- సీపీఐ జాతీయ సమితి సభ్యులు యూసఫ్
- పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ - కుత్బుల్లాపూర్/ జగద్గిరిగుట్ట

బూర్జువా వర్గ రాజకీయాలను కులాదోసి కార్మిక రాజ్యాన్ని ఏర్పాటుచేస్తామని సీపీఐ జాతీయ సమితి సభ్యులు యూసఫ్, నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్, సీనియర్ నాయకులు ఏసురత్నం అన్నారు. సీపీఐ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ జండాను కుత్బుల్లాపూర్ మండలంలోని షాపూర్ నగర్, గాజులరామారం, జగద్గిరిగుట్ట, రంగారెడ్డి నగర్ డివిజన్లలో ఉన్న పార్టీ దిమ్మెల దగ్గర ఎగురవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... దేశ స్వాతంత్ర్యం కోసం మొట్టమొదటి సరిగా సంపూర్ణ స్వరాజ్యం కావాలని నినాదాలిచ్చి 1925 డిసెంబర్ 26న కాన్పూర్ నగరంలో సీపీఐని ఏర్పాటు చేయడం జరిగిందని, అప్పటి నుంచి నేటివరకు కార్మికవర్గ దక్పథంతో సమసమాజ లక్ష్యంతో ఎన్నో పోరాటాలు పార్టీ



చేసిందన్నారు. సాయుధ పోరాటం, పున్నావురాయిలర్ పోరాటం, తెబాగా పోరాటం లాంటివెన్నో పోరాటాలు చేసి వేలాదిమంది కార్యకర్తలను పోగొట్టుకొని, కోట్లాదిమంది ప్రజలకు లక్షలాది ఎకరాలను పంచిందని గుర్తు చేశారు. మతం, కులం, ప్రాంతం పేరిట రాజకీయలు చెయ్యకుండా,డబ్బులతో రాజకీయాలు చెయ్యకుండా ఇచ్చిన సోషలిస్టు సమసమాజ స్థాపన నినాదంతోనే పనిచేస్తున్న ఏకైక సిద్ధాంతంగల పార్టీ సీపీఐ మాత్రమేనన్నారు. బూర్జువా పార్టీలు పెట్టుబడిదారులకు ఊడిగం చేస్తూ వారికి పనుల్లో రాయతీలు ఇస్తూ,లక్షల కోట్ల రూపాయలు రుణాలు మాఫీచేస్తున్నాయని కానీ పేద మధ్యతరగతి ప్రజల పై అనేక రకాల పన్నులను వేసి భారం మోపుతున్నారన్నారు. విద్య వైద్యం, ఉపాధి లాంటి అంశాలు మాట్లాడకుండా మతం, దేవుడు పేరుతో ప్రజలను పక్కదారి



పట్టిస్తున్నాయని తెలిపారు.బీజేపీ చేస్తున్న అబద్ధపు ప్రచారాలను ప్రజలు తిప్పికొట్టాలన్నారు. ఈ దేశంలో 99 శాతం మంది ప్రజలు కార్మికులేనని ఆ కార్మికుల సమస్యలు తీరాలంటే కేవలం కమ్యూనిస్టు పార్టీ చెప్పే కార్మిక రాజ్యం ఏర్పాటుతోనే సాధ్యమన్నారు. అందుకు పార్టీ నాయకులు పనిచెయ్యాలని పిలుపునిచ్చారు.

షాపూర్ నగర్ కార్యాలయంవద్ద, లెనిన్ నగర్, శ్రీనివాస్ నగర్,శ్రీరామ్ నగర్, మక్దుం నగర్,బీరప్ప నగర్, జగద్గిరిగుట్ట, అంజయ్య నగర్, గుబుర్గుట్ట, గిరీనగర్, రంగారెడ్డి నగర్,గాంధీ నగర్ కార్యాలయం వద్ద జండాలను ఎగరవేశారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు స్వామి, హరినాథ్,మండల సహాయ కార్యదర్శులు దుర్గయ్య, నర్సింహరెడ్డి, కోశాధికారి సదానంద్,ఏఐటీయూసీ కార్యదర్శి శ్రీనివాస్, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు హైమవతి, సత్యవతి, ప్రజానాట్యమండలి అధ్యక్షుడు భాస్కర్, ఉపాధ్యక్షులు రాములు,బాబు, సీనియర్ నాయకులు సీ.వెంకటేష్, కార్యవర్గ సభ్యులు సహదేవరెడ్డి, కృష్ణ, నర్సయ్య, వెంకటేష్, మల్లన్న, యాకుబ్,శ్రీనివాస్, చంద్రయ్య సాయిలు, సీపీఐ నాయకులు రాంరెడ్డి,బాలరాజ్, నర్సయ్య, శ్రీశైలం, ముసలయ్య, రాములు, చారి తదితరులున్నారు.





## ఘనంగా సీపీఐ శతబ్ది ఉత్సవాలు

నవతెలంగాణ - బాలానగర్

కూకట్ పల్లి మండల పరిధిలోని రాజీవ్ గాంధీ నగర్ నుంచి శ్రీశ్రీ నగర్ సీపీఐ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కూకట్ పల్లి డివిజన్ పరిధిలోని శ్రీశ్రీ నగర్ శాఖ కార్యదర్శి కె. మనోచారి అధ్యకతన నిర్వహించిన కార్యక్రమనికి సీపీఐ కూకట్ పల్లి మండల కార్యదర్శి జి. కష్ణ ముఖ్య అతిథిగా హాజరై జెండా ఆవిష్కరించి ప్రసంగించారు. పేదల కోసం, వారి హక్కుల కోసం, సమసమాజ నిర్మాణం కోసం సోషలిజం రావాలని, సమాన హక్కులు ప్రతి ఒక్కరికీ వరించాలని పోరాటం చేసిన పార్టీ సీపీఐ అన్నారు. పార్టీ 100 ఏళ్ల చరిత్రను ప్రజల్లోకి తీసుకెళ్తామన్నారు. ఈ మేరకు సిపిఐ శత జయంతి ఉత్సవాలను నియోజకవర్గంలోని వాడవాడల్లో పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, ప్రజా సంఘాలు నాయకులు ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకోవాలనారు. ఈ కార్యక్రమంలో సీపీఐ కూకట్ పల్లి మండల నాయకులు శివ ప్రసాద్, షణ్ముఖ్ రావు, కె. కష్ణ, రాములు, దావీద్, రాజు గౌడ్, నారాయణ్, ఉమారాణి, చంద్రమ్మ, రిజ్వాన, తదితరులు పాల్గొన్నారు.

**దుండిగల్ :** సీపీఐ బాచుపల్లి మండలం నిజాంపేట్ శాఖ కార్యదర్శి ఆశి యాదయ్య అధ్యక్షతన నిజాంపేట్ వార్డు కార్యాలయం వద్ద, నిజాంపేట్ రాజధాని స్కూల్ వద్ద సీపీఐ వ్యవస్థాపక శతబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. సీపీఐ సీనియర్ నాయకులు వెంకటరమయ్య జెండా ఆవిష్కరణ చేయగా. ముఖ్య అతిథిగా సీపీఐ మండల కార్యదర్శి పాలభిందెల శ్రీనివాస్, సీపీఐ నాయకులు జగన్నాధం హాజరైనారు. అనంతరం వారు మాట్లాడుతూ పేదలు, కార్మికులు, కర్శకుల, పక్షాన భారత దేశంలో నిలబడిన ఒకేఒక పార్టీ సీపీఐ అని అన్నారు. అగ్ర నాయకులు కామ్రేడ్ చంద్రరాజేశ్వరావు , కామ్రేడ్ సుందరయ్య, కామ్రేడ్ అజయ్ ,కామ్రేడ్ బసవ పున్నయ్య ఇప్పుడున్న కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి లాంటి మహా నాయకులు అనేక త్యాగాలు చేశారని అన్నారు. కమ్యూనిస్ట్ పార్టీని లేకుండా చేయాలనీ పెట్టుబడిదారులు అనేక మంది ప్రయత్నలు చేశారు కానీ కమ్యూనిస్ట్ పార్టీ భూమి, ఆకాశం ఉన్నని రోజు అజయంగా ఉంటుందన్నారు. ఎందుకంటే పేదలు, కార్మికులు, రైతుల సమస్యలు ఉన్నన్ని రోజు కమ్యూనిస్ట్ పార్టీ ఉంటుందన్నారు. నియోజకవర్గం వ్యాప్తంగా వంద మంది సీనియర్ నాయకులు, పోరాటాయోధులకు సీపీఐ ఆధ్వర్యంలో సన్మానం చేయాలని సంకల్పంతో ఉన్నామన్నారు. సీపీఐ నాయకులు మాజీ వారు మెంబర్ ఢిల్లేశ్వర్ రావు, వాసు, దుర్గయ్య, మోహన్ రెడ్డి, పరమేష్, జితేందర్,నర్సమ్మ, మల్లమ్మ, పద్మమ్మ, శారదా, తదితరులు పాల్గొన్నారు.



## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి వంగవీటి



- కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు
- పలు ప్రాంతాల్లో వంగవీటికి నివాళ్లు

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

వంగవీటి మోహనరంగా బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. దివంగత వంగవీటి మోహనరంగా వర్ధంతి సందర్భంగా కేపీహెచ్‌బీ చివరి బస్టాప్‌లో ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆయన మాట్లాడుతూ కాపు కులం కోసం నిరంతరం పరితపించిన మంచి వ్యక్తి అన్నారు.కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు , శిరీష్ బాబురావు, నియోజక వర్గం కోఆర్డినేటర్ సతీష్ అరోరా , రంగమోహన్, కూకట్ పల్లి కాపు సంఘం అధ్యక్షుడు యం. భరత్ కుమార్ , పులి మురళి, రాంబాబు నాయుడు, వలనాయుడు, బాలాజీ, నాగేశ్వరావు, పాపారావు, పున్నారావు, పార్టీ సీనియర్ నేతలు పాల్గొన్నారు.



వంగవీటి మోహన రంగా 36వ వర్ధంతి సందర్భంగా కేపీహెచ్ బీ కాలనీలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత్ రావు హాజరయ్యారు. అనంతరం ఆయన మోహన్ రంగారావు విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొప్పిశెట్టి దినేష్ కుమార్, కపిల్ రాజ్, బచ్చు మళ్ళీ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

10

సికింద్రాబాద్ - సనత్‌నగర్ - జూబ్లీహిల్స్

శుక్రవారం | డిసెంబర్ 27, 2024 | www.navatelangana.com

## మాజీ ఎంపీని పరామర్శించిన బీఆర్ఎస్ నాయకులు



నవతెలంగాణ-బంజారాహిల్స్

నిమ్స్ ఆస్పత్రిలో అనారోగ్యంతో చికిత్స పొందుతున్న నాగర్ కర్నూలు మాజీ ఎంపీ మందా జగన్నాథంను గురువారం ఎమ్మెల్యే హరీశ్‌రావు పరామర్శించారు. ఆయనతో పాటు మాజీ మంత్రులు దయాకర్‌రావు, శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, ఎమ్మెల్యే వివేకానంద గౌడ్, మాజీ ఎమ్మెల్యే వెంకటేశ్వర్‌రెడ్డిలు ఉన్నారు. ఎమ్మెల్యేలు ఆయన ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు.

## తార్నాకలో సీపీఐ ఆవిర్భావ వేడుకలు



నవతెలంగాణ-ఓయూ

సీపీఐ వందేండ్ల ఆవిర్భావ వేడుకల కారణంగా గురువారం తార్నాక చౌరస్తాలో సిపిఐ పార్టీ జెండా నాయకులు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో తార్నాక డివిజన్ సెక్రెటరీ ఎస్‌కే లతీఫ్ జెండా ఆవిష్కరించారు. సికింద్రాబాద్ నియోజకవర్గం సహాయ కార్యదర్శి ఎండి ఉమరాన్ తదితర ఆటో కార్మికులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర కమిటీ సభ్యులు బెజ్జాల కృష్ణమూర్తి, టి.సంజు, యండి.గౌస్, హాలింబాయ్, సురేష్, నరసింహ నేతలు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రిసోర్స్ పర్సన్స్‌ను రెగ్యులర్ చేయాలి





- సీఎంను కలిసి వినతిపత్రం ఇచ్చిన ఎమ్మెల్యే శ్రీగణేష్

నవతెలంగాణ-కంటోన్మెంట్

రిసోర్స్ పర్సన్స్‌ను రెగ్యులర్ చేయాలని కోరుతూ.. గురువారం కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. జీవో నెం 60 ప్రకారం జీతభత్యాలు చెల్లించాలని, అలాగే వారికి రూ.10 లక్షల ఇన్సూరెన్స్ కల్పించాలని సీఎంకి ఇచ్చిన వినతిపత్రంలో పేర్కొన్నారు. పట్టణ ప్రాంతంలో పేదరిక నిర్మూలనకు రిసోర్స్ పర్సన్స్ ఎంతో కష్టపడి తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వామ్యం అందిస్తున్నారని తెలిపారు. అలా ఎంతో మంది రిసోర్స్ పర్సన్స్ ఏండ్ల తరబడి పనిచేస్తున్నారని వారిని శ్రమను గుర్తించాలని వారిని రెగ్యులరైజ్ చేయాలని ఎమ్మెల్యే శ్రీగణేష్ ముఖ్యమంత్రికి కోరారు. అలాగే వారికి తెలంగాణ ప్రభుత్వ విభాగాల్లో పనిచేస్తున్న అవుట్ సోర్స్ కాంట్రాక్ట్ ఉద్యోగులకు సంబంధించి ఇచ్చిన జీవో నెంబర్ 60 ప్రకారం జీతాలు చెల్లించాలని కోరారు.

## మెదక్ చర్చిని సందర్శించిన కాంగ్రెస్ నాయకులు



నవతెలంగాణ-ఓయూ

సికింద్రాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు గురువారం ఏడుపాయల వన దుర్గభవాని అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. అనంతరం 100 ఏండ్ల మెదక్ చర్చిలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించి రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని ప్రార్థించించారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ కాంగ్రెస్ నాయకులు టీపీసీసీ కేకేసీ చైర్మెన్ గంటా రాజు సాగర్, సికింద్రాబాద్ యోజన కాంగ్రెస్ అధ్యక్షులు అనంత కృష్ణారావు, సికింద్రాబాద్ ఎస్సీ సెల్ జాయింట్ కన్వీనర్ భూపతి హరి, లీగల్ సెల్ నవీన్, యువజన కాంగ్రెస్ అడ్డగుట్ట డివిజన్ అధ్యక్షుడు సాయి చందర్ పాల్గొన్నారు.

## ఘనంగా నరేందర్‌రెడ్డి జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-బంజారాహిల్స్

ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్‌రెడ్డి జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఖైరతాబాద్ నియోజకవర్గంలోని కాంగ్రెస్ ముఖ్య నేతలు, కార్యకర్తలు భారీగా ఆయన నివాసానికి చేరుకొని శాలువాలు కప్పి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఖైరతాబాద్ నియోజకవర్గం, బంజారాహిల్స్ కాంగ్రెస్ నేత, ఏఐసీసీ కో-ఆర్డినేటర్ బి.నర్సింహారెడ్డి నరేందర్‌రెడ్డిని కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవాదల్ వైస్‌ప్రెసిడెంట్ దాసు మంకాల, ఖైరతాబాద్ జిల్లా జనరల్ సెక్రటరీ శేఖర్ యాదవ్, ఉపాధ్యక్షుడు పరమేష్ యాదవ్, హరీష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 31న ఆశా వర్కర్ల రాష్ట్ర బస్సు జాతా



నవతెలంగాణ-బేగంపేట

ఈ నెల 31న ఇందిరాపార్కు వద్ద జరిగే ఆశా వర్కర్ల రాష్ట్ర బస్సు జాతా ముగింపు సభ జరగనున్న నేపథ్యంలో సనత్‌నగర్ జోన్‌లో ఉన్న ఆశా వర్కర్లు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సనత్‌నగర్ జోన్ సీఐటీయూ కన్వీనర్ పి.మల్లేష్ కోరారు. ఆ కార్యక్రమానికి సంబంధించి పోస్టర్ విడుదల కార్యక్రమంలో గురువారం పాల్గొని మాట్లాడారు. ఫిబ్రవరి జరిగే తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఆశా వర్కర్లకు రూ.18000 ఫిక్స్ వేతనం రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించాలని ఈఎస్ఐ, పీఎఫ్, ఉద్యోగ భద్రత కల్పించాలని, పనిభారం తగ్గించాలని, ఇన్సూరెన్స్, రిటైర్మెంట్, ప్రమోషన్ తదితర సమస్యలు వెంటనే పరిష్కరించాలని, సీఐటీయూ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ ప్రధాన కార్యదర్శి అనిత, వెంకమ్మ, పద్మ, సుశీల, మహేశ్వరి, వరలక్ష్మి నందిని తదితరులు పాల్గొన్నారు.

## ఖైరతాబాద్‌లో నైట్ క్రికెట్ టోర్నమెంట్




నవతెలంగాణ-బంజారాహిల్స్

మాజీ సీఎల్పీ నాయకులు పీ.జనార్దన్‌రెడ్డి 17వ వర్ధంతిని పీజేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ చైర్మెన్ పీ.విజయరెడ్డి పురస్కరించుకున్నారు. నిన్నటి నుంచి 28 వరకు ఈద్గాగ్రౌండ్‌లో ఎమ్మెస్ మక్త ఖైరతాబాద్‌లో ఏర్పాటుచేసిన పీజేఆర్ మెమోరియల్ డే అండ్ నైట్ క్రికెట్ టోర్నమెంట్‌లో ఆయన హాజరైయ్యారు. టోర్నమెంట్‌ను ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ టాస్ వేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులతో పాటు సీనియర్ నాయకులు మోహన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఓయూ చేజారిన కోఠి ఉమెన్స్ కాలేజీ...

- చాకలి ఐలమ్మ మహిళ విశ్వవిద్యాలయంగా గుర్తింపు
- ఇక 107 ఏండ్ల ఓయూకు మహిళా కళాశాల కరువు ?
- గణనీయంగా పెరుగుతున్న గర్ల్స్ సంఖ్య
- ఓయూ మహిళా సాధికారత ఇక కనుమారుగెనా ?







నవతెలంగాణ-ఓయూ

107 ఏండ్ల ఉస్మానియా విశ్వవిద్యాలయం పరిధిలో ఉన్నటువంటి 100 ఏండ్ల కోఠి ఉమెన్స్ కళాశాల ఇటీవల చాకలి ఐలమ్మ మహిళ విశ్వవిద్యాలయంగా మారి అసెంబ్లీలో ఆమోదం పొందిన విషయం తెలిసిందే. కోఠి ఉమెన్స్ కళాశాల కాదు మహిళ సాధికారతకు కేరాఫ్. మహిళా విశ్వవిద్యాలయంగా మారిన అనంతర పరిస్థితుల్లో ఉస్మానియా విశ్వవిద్యాలయం పరిధిలో మహిళా కళాశాలలు లేని లోటు కనిపిస్తోంది. 100 ఏండ్ల కోఠి ఉమెన్స్ కళాశాల ఎంతోమంది మహిళా అభ్యర్థులకు సాధికారతని సంపాదించి ఇచ్చింది. ఇన్నేండ్ల చారిత్రక వారసత్వం ఉస్మానియా విశ్వవిద్యాలయానికి ఒక కీర్తి కిరీటంగా ఉండేది. ఇక్కడినే పాలకుల, విశ్వవిద్యాలయ ఉన్నత పదవుల్లో ఉన్న వ్యక్తుల దార్శనికత కొరవడింది. ఎప్పుడైతే దాన్ని విశ్వవిద్యాలయంగా ఉన్నతీకరించడం జరిగిందో వెంటనే దాని స్థానంలో మహిళా కళాశాలని కొనసాగించవలసిందని విద్యావేత్తలు ఎప్పటినుంచో అభిప్రాయపడుతున్నా ఆ దిశగా ఎలాంటి చర్యలు లేవు.

### నగరం నడిబొడ్డున కీర్తికిరీటం

సిటీ కళాశాలలు విశ్వవిద్యాలయం బ్రాండింగ్‌కు పనిచేస్తూ ఉంటాయి. విశ్వవిద్యాలయం నగరానికి దూరంగా ఉన్నప్పటికీ నగరం నడిబొడ్డున ఉండే కళాశాలలు ఆ నగర పౌరులకు సేవలను అందిస్తూ ఒక బ్రాండ్‌ని క్రియేట్ చేస్తాయి. అలాంటి బ్రాండ్ ఇమేజ్‌ని క్రియేట్ చేసిన కళాశాలనే కోఠి ఉమెన్స్ కాళాశాల. ప్రధాన క్యాంపస్‌లో ఉన్న పరిమితులు అవలక్షణాలు లేకుండా పూర్తి విద్యా వాతావరణంలో విద్యార్థులు ఉపాధ్యాయుల పూర్తి హాజరుతో కళాశాల కళకళలాడుతూ ఉండేది. విశ్వవిద్యాలయంగా మారిన అనంతరం వాతావరణం నిజంగానే కొనసాగుతుందా? లేదా నిధుల కొరత లేమితో దిగజారుతుందా? అనేది ప్రశ్నార్థకం. ఎప్పుడైతే మహిళా విశ్వవిద్యాలయమని ప్రభుత్వం ప్రకటించిందో ఆ వెంటనే ఉస్మానియా విశ్వవిద్యాలయ అధికారులు ప్రత్యేకంగా మహిళల కొరకు అదే స్థాయిలో ఒక మంచి కళాశాలను ప్రారంభిస్తే ఉస్మానియా విశ్వవిద్యాలయానికి ఇంక్లూజివ్ నేచర్, జెండర్ సెన్సిటైజేషన్ వంటి అంశాలపై నిబద్ధత ఉందని సమాజానికి అర్థమయ్యేది. నగరంలో ఉన్న మహిళ కళాశాల వల్ల అనేకమంది పేద గ్రామీణ వర్గాల ఆడపిల్లలు ఈ కళాశాలకు వచ్చి ఎలాంటి భేషజాలు, భయభ్రాంతులు లేకుండా, స్వేచ్ఛాయుత వాతావరణంలో విద్యను అభ్యసించి జీవితంలో స్థిరపడడానికి కోఠి ఉమెన్స్ కళాశాల అవకాశాన్ని ఇచ్చింది. కళాశాల విశ్వవిద్యాలయంగా ఉన్నతీకరించినా, ఆ స్థలము విశ్వవిద్యాలయానికి సరిపోదు. ఇక్కడే ఉస్మానియా విశ్వవిద్యాలయానికి సంబం ధించిన నాటి అధికారులు ప్రభుత్వంతో కాస్త చొరవ తీసుకుని చర్చలు జరిపి మహిళా విశ్వవిద్యాలయాన్ని వేరోచోట ఏర్పాటు చేయించి, అక్కడ ఉన్నటువంటి కళాశాలల్ని యథావిధిగా కొనసాగిస్తే బాగుండేది. మన కళాశాలని ఉన్నతీకరించారు కదా అనుకోవ డానికి వీలు లేదు. అది ఇప్పుడు ఒక ప్రత్యేకమైన యూనివర్సిటీ. దాని ద్వారా ఉస్మానియా విశ్వవిద్యాలయానికి వచ్చేటువంటి విద్యాపర మైన లాభాలు ఏమీ లేవు.

### త్వరలోనే న్యాక్ పర్యటన.. ఇంతలోనే చేజారిన కళాశాల..

న్యాక్ లాంటి గ్రేడింగ్ కావాలి అంటే కోఠి ఉమెన్స్ కళాశాల వంటి మహిళా కళాశాలలు ప్రత్యేకంగా ఉన్నట్లయితే వాటి ద్వారా జరిగిన అకాడమిక్ వర్క్‌ని మనం చూపించుకోవడానికి అవకాశం ఉంటుంది. ఉస్మానియా విశ్వవిద్యాలయ అధికారులు ప్రభుత్వంతో చర్చలు జరిపి లేదా విద్యావేత్తలు చర్చలు జరిపి మరి మహిళా కళాశాలను ఎలా స్థాపించాలి.. ఎక్కడ స్థాపించాలి దానికి అవసరమైన వనరులు ఏంటి? ఎలాంటి చర్యలు తీసుకుంటే మళ్లీ మనం ఒక మహిళా కళాశాలన్నీ స్థాపించుకోగలు గుతామనే అంశాలపైన ఎలాంటి చర్చ జరగలేదు. ఒకవైపు ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని అన్ని కోర్సులలో గర్ల్స్ సంఖ్య గత కొన్ని ఏండ్లుగా పెరుగుతూ.. ఉంటే మరొకవైపు మహిళా కళాశాలని కోల్పోవడం ద్వారా వచ్చే లోటు చూసుకోవడంలో ఉస్మానియా విశ్వవిద్యాలయ అధికారులు పూర్తిగా విఫలమయ్యారు. ఈ విషయంలో సామాజిక సంస్థలు, విద్యార్థి సంఘాలు, ఉపాధ్యాయ సంఘాలు కూడా మౌనంగానే ఉన్నాయి. కొత్తగా ఏర్పడిన మహిళా విశ్వవి ద్యాలయానికి పూర్తిస్థాయి స్థలాన్ని కేటాయించడం, నిధులు కేటాయించడం, అన్ని హంగులు కల్పించడం, రిక్రూట్మెంట్ ద్వారా ఉపాధ్యాయుల్ని, పరిపాలన సిబ్బందిని నియమిం చడం వంటివి జరగాలంటే వెంటనే కోఠి ఉమెన్స్ కళాశాలని ఉస్మానియా విశ్వవిద్యాలయ అధికారులు తమ ఆధీనంలోకి తీసుకోవాలి. కొత్తగా ఏర్పడే విశ్వవిద్యాల యానికి కూడా అన్ని విషయాల్లో తోడ్పాటు అందిస్తూ వారు నూతన క్యాంపస్‌లోకి వెళ్లే విధంగా ప్రభుత్వంతో చర్చించి అవసరమై నటువంటి సహాయ సహకారాలు అందిం చాలి. లేకపోతే ప్రభుత్వం కేవలం కోఠి ఉమెన్స్ కళాశాల లాంటి అతి తక్కువ స్థలం లోనే విశ్వవిద్యాలయం అనే పేరు పేడుతు ంది. కానీ దానికి విశ్వవిద్యాయానికి ఉండాల్సి న హంగు ఆర్భాటం వసతులు కల్పించదు. ఈ విషయాన్ని మనం వివిధ జిల్లా కేంద్రాల్లో ఉన్న విశ్వవిద్యాలయాలకు ఏం జరిగిందో గమనించవచ్చు. వాటికైనా కొంత స్థలాన్ని కేటాయించి భవనాలను నిర్మించా రు. కొంత స్కెలిటన్ స్టాఫ్‌ని ఇచ్చారు. ఇప్పుడు ప్రకటించిన మహిళా విశ్వవిద్యాలయంలో ఇది ఏమాత్రం జరగలేదు. ఇప్పటికే అధ్యాపకుల కొరతతో కొట్టుమిట్టాడుతున్న విశ్వవిద్యాలయానికి ఇందులో ఉన్న అధ్యాపకులు నాన్ టీచింగ్ స్టాఫ్ మహిళ విశ్వవిద్యాలయంలో విలీనం అయినట్లయితే అప్పుడు ఉస్మానియా విశ్వవిద్యాలయం పరిస్థితి ఏమిటి ? స్థూలంగా ఓయూ అధికారులు వెంటనే మహిళా కళాశాలని పునరుద్ధరించుకునేలా ఏర్పాటు చేసుకోవాలి. ఈ విషయంలో విస్తృత చర్చని ప్రభుత్వంతో సంప్రదింపులని జరిపి పూర్తి ప్రతిపాదనలను ప్రభుత్వానికి అందించాలి. ఈ విధంగా విద్యార్థులు, విద్యావేత్తలు, విశ్వవిద్యాలయ అధికారులను కోరుతున్నారు.

## అధికారుల వేధింపులు వెంటనే ఆపాలి

- సీపీఐ(ఎం) నాయకుల హెచ్చరిక



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

రహమత్‌నగర్ డివిజన్ సీపీఐ(ఎం) ఆఫీసులో జాకటి స్వామి అధ్యక్షతన గురువారం డివిజన్‌లోని మినీ వాటర్ ప్లాంట్ యజమానులు సమావేశమై వారి సమస్యలను నాయకులకు తెలియపరిచారు. అధికారుల వేధింపులు, బెదిరింపులు రోజురోజుకు ఎక్కువయ్యాయని సీపీఐ(ఎం) నాయకులకు మొర పెట్టుకున్నారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) నాయకులు సాయి శేషగిరిరావు మాట్లాడుతూ.. లీటర్ మంచినీళ్ల బాటిల్ ప్రముఖ కంపెనీలు 20 నుంచి 30 రూపాయలకు అమ్ముతుండగా, మినీ ప్లాంట్ యజమానులు ప్రజలకు స్వచ్ఛమైన నీటిని కేవలం 15 రూపాయలకు మాత్రమే 20 లీటర్ల బాటిల్ ని అందజేస్తున్నారని తెలిపారు. నిత్యం వీకర్ సెక్షన్స్ బస్తీల్లో అశుభ్రంగా వచ్చే వాటర్ తాగలేక ప్రజలు ఎక్కువమంది ఈ నీటి మీదే ఆధారపడి జీవిస్తున్నారని, వాళ్ళ ఆరోగ్యాన్ని కాపాడుకుం టున్నారని, ఈ మినీ ప్లాంట్లయ జమానులు రహమత్‌నగర్ డివిజన్‌లో 30 నుంచి 40 కుటుంబాలు మంచినీటి వ్యాపారం చేస్తున్నా కూడా, ఆ డబ్బులు కేవలం ఆ కుటుంబాల పోషణకి, వీళ్ళ మీద ఆధారపడే 150 కుటుంబాల పోషణకి మాత్రమే సరిపోతాయని, వీళ్ళేం కార్పొరేట్ కంపెనీల యజమానులు కాదని, ప్రజలకి అతి తక్కువ ధరలో స్వచ్ఛమైన మంచినీరు అందిస్తున్న వీళ్ళపై రెవెన్యూ అధికారులు కావచ్చు, విజిలెన్స్ అధికారులు కావచ్చు ప్రతిసారి వచ్చి ప్లాంటును సీజ్ చేస్తామని బెదిరించటం సబబు కాదన్నారు. వీరి పట్ల మానవతా దృక్పథంతో వ్యవహరించాలని అధికారులను హెచ్చరించారు. ఇప్పటికే అధికారులు దాదాపు రూ.3 లక్షల వీరి దగ్గర చలాన్ల పేరిట వసూలు చేసి రసీదులు కూడా ఇవ్వ లేదని, బాధితుల వద్ద నుంచి అన్ని ఆధారాలు సేకరించామని, అటువంటి అధికారులపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కూడా డిమాండ్ చేశారు. అధికారులు వీళ్ళ సమస్యలను పరిష్కరించే దాకా వీరందరితో కలిసి సీపీఐ(ఎం) పోరాటాలు నిర్వహించడానికి వెనుకాడదని కూడా హెచ్చరించారు. త్వరలోనే ఈ విషయంపై హైదరాబాద్ జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం ఇస్తామని అన్నారు. జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కూడా కలిసి వినతిపత్రం ఇస్తామని నాయకులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు బాలయ్య, లక్ష్మణ్, వాటర్ ప్లాంట్ యజమానులు బీరప్ప, మహేందర్, చారి, లక్ష్మణ్ రెడ్డి, రాజు, ఫిరోజ్ ఖాన్, ఫరూక్, నదీమ్, ప్రభు, సోహైల్, డేవిడ్, కిరణ్, ప్రవీణ్, నిజాం సుధీర్, అశోక్ యాదవ్, అలీమ్ భాష తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకకు హాజరైన మంత్రులు



నవతెలంగాణ-బంజారాహిల్స్

పరుచూరి రామకోటేశ్వరరావు, కొత్తపల్లి గీత దంపతుల కొడుకు అభినయ్ తేజ్, మాధవి, కోటపాటి సీతారామరావు కూతురు అక్షత వివాహం ఘనంగా చేశారు. హైదరాబాద్ జేఆర్‌సీ కన్వెన్షన్‌లో ఏర్పాటు చేసి ఈ వేడుకలో కేంద్ర, రాష్ట్ర మంత్రివర్యులు, పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు హాజరయ్యారు. అభియన్ తేజ్, అక్షత వివాహ వేడుకలో అతిథులుగా కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్, కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు, మాజీ కేంద్ర మంత్రివర్యులు, బీజేపీ ఎంపీ అనురాగ్ ఠాకూర్, ఆంధ్రప్రదేశ్ హోంమంత్రి వంగలపూడి అనిత, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్, రుడా(రాజమండ్రి అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ) చైరెన్ బొడ్డు వెంకటరమణ చౌదరి, ఏపీ బీజేపీ అధ్యక్షురాలు, ఎంపీ పురంధేశ్వరి, విశాఖ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు, జీసీసీ చైర్మెన్ శ్రవణ్ కుమార్, బీజేపీ నాయకులు లక్ష్మణ్, మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్, రచయిత, ఎంపీ విజయేంద్రప్రసాద్, యాక్టర్స్ వడ్డే నవీన్, తరుణ్, శ్రీకాంత్, నవీన్ చంద్ర, శివ బాలాజీ, డైరెక్టర్స్ దశరథ్, హరీశ్ శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## డ్రయినేజీ పనులు ప్రారంభించిన రామకృష్ణ



నవతెలంగాణ-కంటోన్మెంట్

సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఆరో వార్డ్ జవహర్ రైల్వే కాలని, జూపిటర్ కాలనిలో గురువారం కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ సభ్యుడు జన్యవుల రామకృష్ణ అండర్‌గ్రౌండ్ డ్రయినేజీ నిర్మాణానికి భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కంటోన్మెంట్ ప్రాంతంలో ఎక్కడ ఏ సమస్య ఉన్నా త్వరితగతిన సమస్యను పరిష్కారం చేసేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. కంటోన్మెంట్ ప్రాంతానికి రాష్ట్ర ప్రభుత్వం నయా పైసా సహకారం అందివ్వక పోయినా బోర్డు నిధులు, కేంద్ర ప్రభుత్వ నిధులతో అభివృద్ధి పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు. సమస్యను క్షేత్ర స్థాయిలో పరిశీలించి ఒకటికి రెండు సార్లు ఆలోచించి ప్రజల అభీష్టానికి అనుగుణంగా పనులు చేపడుతున్నామని వెల్లడించారు. రానున్న రోజుల్లో నిధులు సమకూరే అవకాశం ఉందని వాటితో అవసరం ఉన్న ప్రతీ చోటా పనులు చేపడతామని మాటిచ్చారు. కార్యక్రమంలో ఆరో వార్డ్ బీజేపీ అధ్యక్షులు అజయ్ గౌడ్, బీజేపీ నాయకులు ప్రతీక్, రవీందర్ రెడ్డి, కాలని వాసులు మహేష్, మహేర్ ప్రసాద్, తిరుపతి, రమేష్, చంద్రశేఖర్, సుధాకర్, కార్తీక్, ధనరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## మద్యం మత్తులో స్నేహితుల మధ్య ఘర్షణ





- ఐదుగురికి రిమాండ్, పరారీలో ఒకరు

నవతెలంగాణ-ఓయూ

స్నేహితుడి బర్త్‌డే పార్టీకి వెళ్లిన యువకులు మద్యం మత్తులో ఘర్షణ పడడంతో పలువురికి తీవ్ర గాయాలైయ్యాయి. ఈ నేపథ్యంలో పోలీసులు ఆరుగురిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ సంఘటన లాలాగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుంది. ఇన్‌స్పెక్టర్ రఘుబాబు తెలిపిన వివరాల ప్రకారం.. తార్నాక విజయపురి కాలనీకి చెందిన సుమన్ అనే యువకుడు స్థానికంగా ఉన్నటువంటి ఓయో రూమ్ (హ్యాపీ హోమ్)లో రిసెప్షనిస్ట్‌గా పని చేస్తున్నాడు. ఈ నెల 25న తన జన్మదినం సందర్భంగా ఓయో రూమ్‌లో పార్టీ ఆరేంజ్ చేసి తన స్నేహితులైన చందు నాయక్, యువ నాయక్, భాగ్యరాజ్, శ్రావణ్, కనిష్కలను పిలిచాడు. ఈ క్రమంలో మద్యం సేవించిన తన స్నేహితులు ఆ మత్తులో ఒకరికి ఒకరు దూషించుకున్నారు. ఈ గొడవలో మాటా మాటా పెరిగి ఘర్షణకు దారి తీసింది. ఒకరిపై ఒకరు దాడి చేసుకుంటూ రూంలో నుంచి గేటు బయటకు వచ్చి రాళ్లు విసురుకున్నారు. ఈ ఘటనలో పలువురికి తీవ్ర గాయాలైయ్యాయి. దీంతో స్థానికుల సమాచారం మేరకు ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు గొడవ పడుతున్న యువకులను అదుపులోకి తీసుకున్నారు. ఆరుగురిపై కేసు నమోదు చేసిన పోలీసులు ఐదుగురిని రిమాండ్‌కు తరలించారు. ఇందులో భాగ్యరాజ్ అనే యువకుడిపై ముషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో రౌడీషీట్ ఉన్నట్టు తెలిపారు. శ్రావణ్ అనే యువకుడు పరారీలో ఉన్నాడని పోలీసులు చెప్పారు.

## సీపీఐ శతజయంతి ఉత్సవాలు



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

భారత విప్లవ సారథి త్యాగాలకు ఉద్యమ పోరాటాలకు పురుడు పోసిన మాతృ సంస్థ భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ శతజయంతి ఉత్సవాల సందర్భంగా మల్కాజిగిరి చౌరస్తాలో మండల సహాయ కార్యదర్శి కాసర్ల నాగరాజు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి టి యాదయ్య గౌడ్ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి సీపీఐ జిల్లా కార్యదర్శి డీజీ సాయిల్ గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఎందరో అమరవీరుల త్యాగాల పునాదుల మీద పూడు పోసుకొని వందేండ్ల జీవన పోరాటం సాగిస్తున్న ఈ ఎర్ర జెండాకు మరణం లేదని, రాజకీయ రంగంలో అనేక పార్టీలు పుట్టాయని, ఇందులో కొన్ని వ్యక్తిగత ప్రతిష్ఠను పెంచుకోవడం కోసం లేదా స్థానికంగా ఏర్పడిన బేదాభిప్రాయాలు పదవికాంక్ష స్థానిక అవసరాల కోసం రీత్యా పుట్టుకొచ్చాయని, కానీ ప్రజల కోసం మాత్రమే పుట్టిన పార్టీ సీపీఐ అని తెలిపారు. ఎంత త్వరగా ఎదిగామో అంతే త్వరగా ఆ పార్టీల మనుగడ ముగిసిపోయిందని కానీ భారత కమ్యూనిస్టు పార్టీ 99 ఏండ్లకు భారతదేశంలో పీడిత తాడిత శ్రమజీవుల రైతు విద్యార్థి యువజన సమస్యలపై నిరంతరం పోరాడుతూనే ఉందని పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి నిమ్మల నరసింహ, సీపీఐ మండల నాయకులు కె అశోక్, జే రాములు, బి యాదగిరి, ఎస్.కె అజీజ్, ఆర్ వెంకటేష్, యూసుఫ్, సీహెచ్ ఆనందరావు, జె వెంకటరమణ, ఆరేపల్లి కమలాకర్, డీజే ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## క్రైస్తవులకు బహుమతులు అందజేసిన హబీబా సుల్తానా



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

బోరబండ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో హైదరాబాద్ మాజీ నగర డిప్యూటీ మేయర్, బోరబండ కార్పొరేటర్ బాబా ఫసియుద్దీన్ సతీమణి హబీబా సుల్తానా డివిజన్లోని 50 చర్చిలకుపైగా క్రైస్తవులకు క్రిస్మస్ పండుగ సందర్భంగా, వారికి కేకులు, బహుమతులు అందజేశారు. క్రైస్తవులు పెద్ద ఎత్తున జరుపుకునే ఏకైక పండుగ క్రిస్మస్ అని, ఏసుప్రభువు జన్మించిన రోజున క్రిస్మస్ పండుగ జరుపుకుంటారని, లోక రక్షకుడైన ప్రభువు కరుణ మనందరిపై ఉండాలని హబీబా సుల్తానా అన్నారు. ఈ కార్యక్రమంలో పలు చర్చి పాస్టర్లు, అశోక్, మహేష్ కాసుల, కవిత, కృష్ణవేణి, రజ్బి, అనిల్, చెన్నయ్య క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు.

## నిరుపేదల జోలికి వస్తే సహించే ప్రసక్తి లేదు



- కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

రోడ్డుపై వ్యాపారం చేసుకొని బ్రతికే నిరుపేదల జోలికి వస్తే సహించే ప్రసక్తి లేదని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. గురువారం బేగంపేట్‌లో ఎమ్మెల్యే పర్యటించారు. ఈ సందర్భంగా బేగంపేట్ శ్యామ్ లాల్ బిల్డింగ్ వరకు ట్రాఫిక్ పోలీసులు, జీహెచ్ఎంసీ అధికారులు సమయం ఇవ్వకుండా తొలగించారని స్థానికులు ఎమ్మెల్యేకు వివరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎన్నో ఏండ్లుగా ఫుట్‌పాతులపై జీవనం సాగిస్తున్న నిరుపేదల పట్ల జీహెచ్ఎంసీ అధికారులు ట్రాఫిక్ పోలీసులు, వారు ఏర్పరచుకున్న డబ్బాలను తొలగించడం దౌర్భాగ్యమైన చర్యలని ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం ఎమ్మెల్యే ట్రాఫిక్ ఏసిపితో ఫోన్‌లో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బేగంపేట్ డివిజన్ కార్పొరేటర్ మహేశ్వరి శ్రీహరి, డివిజన్ అధ్యక్షుడు సురేష్ కుమార్ యాదవ్, రాజయ్య, మాజీ మహిళ అధ్యక్షురాలు లక్ష్మీ, పేపర్ శ్రీను, శ్రీశైలం, ప్రవీణ్, గంగారం, సాయి గౌడ్, బీర సామి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ చలాన్లపై ప్రస్తుతం ఎలాంటి రాయితీ లేదు

నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్‌లో పెండింగ్‌లో ఉన్న ట్రాఫిక్ చలానాలను డిస్కౌంట్‌తో కట్టోచ్చుంటూ మళ్లీ వచ్చిందంటూ వస్తున్న వార్తలు ప్రస్తుతం సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. అయితే వాటిలో ఎంత మాత్రం నిజం లేదని ట్రాఫిక్ అదనపు సీపీ విశ్వప్రసాద్ స్పష్టం చేశారు. ఈ మేరకు గురువారం వారు ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రస్తుతం పెండింగ్ ట్రాఫిక్ చలాన్లపై ఎలాంటి రాయితీ ప్రకటించలేదని స్పష్టం చేశారు. తప్పుడు ప్రచారం నమ్మొద్దని వాహనదారులకు విజ్ఞప్తి చేశారు. తప్పుడు ప్రచారాలు చేసిన వారి పై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. echallan.tspolice.gov.in అనే వెబ్‌సైట్‌లోని సమాచారాన్ని మాత్రమే నమ్మాలని సూచించారు. ఎవరికైనా అనుమానాలుంటే హెల్ప్‌లైన్ నెంబర్లు 040 27852772, 27852721 కు ఫోన్ చేసి సమాచారం తెలుసుకోవచ్చని విశ్వప్రసాద్ తెలిపారు.

# నగరంలో మోస్తారు వర్షం



నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో గురువారం ఓ మోస్తారు వర్షం కురిసింది. ఉదయం నుంచి రాత్రి వరకు వర్షం నగరంలోని ఏదో ఒక ప్రాంతంలో కురుస్తూ ఉండటంతో ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఉదయం నుంచి నగరంలో ఆకాశం ముసిరేసి ఉండడం, చల్లని గాలులు వీయడంతో నగరవాసులు చలికి వణికిపోయారు. ఇక సాయంత్రం సమయానికి పలు ప్రాంతాల్లో వర్షం కురిసింది. హయత్ నగర్, దిల్‌సుఖ్‌నగర్, ఎల్‌బీనగర్, నాగోల్, ఉప్పల్, రామంతపూర్ హబ్సిగూడ, తార్నాక, సికింద్రాబాద్, రాంనగర్, ఆర్టీసీ క్రాస్ రోడ్స్, వీఎస్టీ, ట్యాంక్ బండ్, ఖైరతాబాద్, బంజారాహిల్స్, సోమాజిగూడ, పంజాగుట్ట, లక్డీకాపూల్, మెహిదీపట్నం, కోఠి, అమీర్‌పేట్, బోరబండ, కూకట్‌పల్లి, బాచుపల్లితో పాటు పలు ప్రాంతాల్లో వర్షం పడడంతో వాహనదారులు తడిసిముద్దయ్యారు.

## ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గంలో జేఎన్‌టీయూ విద్యార్థులకు చోటు



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

ఈ నెల 23,24,25 తేదీల్లో సిద్దిపేటలో జరిగిన ఏబీవీపీ తెలంగాణ రాష్ట్ర మహాసభలలో నూతన రాష్ట్ర కార్యవర్గంలో జేఎన్‌టీయూ నుంచి ఆరుగురు విద్యార్థి నాయకులకు చోటు దక్కింది. జేఎన్టీయూ నుంచి స్టేట్ టెక్నికల్ సెల్ కన్వీనర్ గా పి.ప్రశాంత్, యూనివర్సిటీస్ కోకాన్వీనర్ గా ఎస్.నాగరాజు, రాష్ట్ర వర్కింగ్ కమిటీ మెంబెర్ గా ఎస్.పూజిత్, రాష్ట్ర శావిష్కర్ కన్వీనర్ గా పి.సిద్దిక్, స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ గా డి.దివ్య, ఎం.రిషీ లను ఏబీవీపీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్.జానా రెడ్డి ప్రకటించారు. రాష్ట్ర కార్యవర్గంలో చోటు దక్కినందుకు వీరంతా ఏబీవీపీ రాష్ట్ర శాఖకు కృతజ్ఞతలు తెలుపుతూ విద్యార్థుల సమస్యలను పరిష్కరించటానికి తీవ్రంగా కృషి చేస్తామని తెలిపారు.

## వంగవీటి మోహన్ రంగా ఆశయ సాధనకు కృషి చేయాలి



- కాంగ్రెస్ కూకట్‌పల్లి ఇన్‌చార్జి బండి రమేష్

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

మాజీ ఎమ్మెల్యే వంగవీటి మోహన్ రంగా ఆశయ సాధనకు కృషి చేయాలని కాంగ్రెస్ కూకట్ పల్లి ఇన్‌చార్జి బండి రమేష్ సూచించారు. వంగవీటి మోహన్ రంగా వర్ధంతి సందర్భంగా కేపీహెచ్‌బీ కాలనీ బస్టాండ్‌లో ఆయన విగ్రహానికి బుధవారం రాత్రి బండి రమేష్ పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద బలహీన వర్గాల ఆశాజ్యోతి వంగవీటి మోహన్ రంగా అని అన్నారు. నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, శివ చౌదరి, బచ్చు మల్లి, కాపు సంఘ ప్రెసిడెంట్ భరత్, ఎల్ రాజా, రంగమోహన్, గంధం సోదరులు, కాపు సంఘ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ డివిజన్ ప్రెసిడెంట్ తమ్మినేని ప్రవీణ్, ఏఎంసీ డైరెక్టర్ ఫణీంద్ర కుమార్, నలినీకాంత్ రంగా అభిమానులు పాల్గొన్నారు.

## వంగవీటి మోహన రంగా సేవలు చిరస్మరణీయం



- మాజీ ఎమ్మెల్యే కూన

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

వంగవీటి మోహనరంగా సేవలు చిరస్మరణీయమని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. చింతల్ డివిజన్,హెచ్ఎంటి కాలనీలోని నల్ల పోచమ్మ ఆలయ ప్రాంగణంలో వీఎంఆర్. కాపు సేవా సమితి,కాపు సేవా సమితి సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి గాజులరా మారం కార్పొరేటర్ రావుల శేషగిరితో కలిసి ఆయన హాజరై వంగవీటి చిత్రపటానికి పూలమాలలు వేస నివాళులర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కూన మాట్లాడుతూ వంగవీటి మోహనరంగా బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అన్నారు. వి.ఎం.ఆర్, కాపు సేవా సమితి అధ్యక్షులు లింగ రవి,కాపు సేవా సమితి అధ్యక్షులు రామచంద్ర రావు, ఉపాధ్యక్షులు విల్ల మూర్తి, మాజీ అధ్యక్షులు సత్తి ఏసుబాబు, తోట రామ్మోహన్, సత్యనారాయణ, నవీన్, సనక వెంకట్, జగన్మోహన్,ఏవి. రావు, సుబ్రహ్మణ్యం, కిషోర్, కోటేశ్వర రావు, టెంపుల్ సత్యనారాయణ, సూర్యచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

**PUBLIC NOTICE**

My client **Smt.JABEEN BEGUM D/O SHAIK RAWOOF W/O SYED MAHA MOOD,** entered in to an Agreement of Sale With 1.Smt.BRAHMMANAPALLY MALLIKA W/O B.PRABHAKAR GOUD, 2.Sri.BRAHMMANPALLY PRABHAKAR GOUD S/o Late Sri.B.Balsetty, Both resident of H.No.1-2-182, Comsary Bazar, New Bowenpally, Secunderabad to purchase part and parcel of clear marketable title House bearing No.1-33-292, (New No.SCB No.01-11-210), land admeasuring 51.0 Sq.yds., with plinth area of 400 Sq.fts.A.C.C., situated at Netaji Nagar Thokatta Village, New Bowenpally, Trimulgheery Mandal, Secunderabad, Cantonment, Telangana State and paid advance consideration. And if any persons or authorities got any objections, rights, title or whatsoever in respect of said property transaction may contact the undersigned within 7 days from the date of this notice, along with supported documents on their favour in writing, failing which my client proceed for registration of Sale Deed on his name and any claims made there after shall not be entertained and deemed to be waived-off.

**KVG REDDY,**
**Advocate**
Off: Shop No.1 MVR Associates,
Opp:Sub-Registrar Office, Bowenpally.

---

**IN THE COURT OF THEJUDGE: FAMILY COURT AT: NALGONDA. O.S.NO. 58 OF 2016**

**Between:-**
GangidiLaxmi( Since died) her L.R.s.
Gangidi Venkat Reddy and others. Plaintiffs
**And**
N. Shekar Reddy ( Since deceased ) his L.R's
N.Radha and others. Defendants.
**To**
Nannuri Shekhar Reddy Since deceased) his LR's
1.Nannuri Radha W/o Late Shekar Reddy, Aged 64 years, Occ: House wife.
2.Nannuri Mallikarjun Reddy S/o Late Shekar Reddy, Aged: 40 years,
3. S. Madhulika W/o S. Narsimha Reddy (D/o Late N. Shekar Reddy), Aged: 44 years,
4.S.Anuradha W/o S. Prasad Reddy (D/o Late N. Shekar Reddy), Aged: 42 years. All are R/o R/o 16-11741/D/86, Shalivahan Nagar colony,Moosaram bagh, Dilsukhnagr, Hyderabad

Take notice that the plaintiffs had filed the above suit for partition and separate possession against the defendants and same is pending before the Hon'ble court and the above case is posted to 03-01-2025.

Hence, you are hereby given notice to appear in person or through an advocate before the Hon'ble court on 03-01-2025 at 10.30 am, without fail, failing which the matter will be decided against you as per law.

**//BY ORDER OF THE COURT//**

MEREDDY NARSIMHA REDDY
Advocate, Nalgonda.

---

**IN THE COURT OF THE HON'BLE VI JUNIOR CIVIL JUDGE ::: AT CITY CIVIL COURTS ;;; AT HYDERABAD OS NO. 3462/2024**

Between:
State Bank of India
SMECC Centre Cyberabad, 12-6-39/A, KKR Building, Y Junction, Kukatpally, Hyderabad -72
Rep. by its Chief Manager ....Plaintiff
And
M/s Sri Sri Sri Tulasamma Readymade Garments & Tailoring Centre and another ...Defendants
To
1. M/s Sri Sri Sri Tulasamma Readymade Garments & Tailoring Centre Rep. By its Proprietor Ms Bora Sudha 13-6-250/3/5/3/A/1, Jafferguda Karwan Circle 27, Hyderavad - 500067, Contact no. 8790042583
2. Ms Bora Sudha W/o Bora Trinath 13-6-250/3/12/B, Veerat Nagar Jaffar Guda, Karwan, Asifnagar Hyderabad, Telangana-500067, Contact no. 8280866949

Please take notice that the above named plaintiff instituted the above suit against both of you for recovery of Rs 3,41,276-00 Ps. You are hereby summoned to appear in this court in person or by pleader duly instructed and able to answer all material questions on 20-02-2025 at 10.30 AM. In default of your appearance the suit will be heard and decided in your absence.

**//BY ORDER OF THE COURT//**
**D.K. Lakshmi Kumari,**
Advocate
Flat no.304,
Manikanta Paradise Apart.
Dwarakanagar, Phase-II
Uppal, Hyderabad,
Pin Code- 500 039
Counsel for the Plaintiff

---

**IN THE COURT OF THE HON'BLE III ADDITIONAL DISTRICT JUDGE AT SANGAREDDY O.S No 202 OF 2023**

BETWEEN:
Sri Lingareddy Venkata Subba Reddy .... Plaintiff
And
M/s G.P.R Housing Private Limited and others ... Defendants
NOTICE
To,
D3. Sri G. Kalyan Babu S/o G. Punna Rao, aged about 38 years, Occ: Director, M/s G.P.R Housing Private Limited Flat No.901, VAYU Block, My Home Nava Deepa, Madhapur, Seriligampally (Mandal), Hyderabad, Telangana - 500081
D4.Shaibaz Shareef S/o Rahmath Shareef Aged about 32 years, Occ: Humayaun Nagar Beside APTECH, Asif Nagar, Hyderabad T.S
.... Defendant No. 3 and 4

Take notice that the petitioner/ plaintiff filed the above case OS No. 202 of 2023 for declaration over the suit schedule properties against defendants including you and the above case stands posted on 20-01-2025 at 10.30 AM for your appearance either in person or through counsel before the Honourable the In The Court Of The Hon'ble III Additional District Judge At Sangareddy, failing which on that day the matter will be heard Ex-Party and decided accordingly as per law.

**// BY COURT ORDER //**
Sd/-
**M/s Litigatus Prime Coprporate Legal & secretarial (OPC) Pvt Ltd.,**
**Racharla Manjira Venkatesh,**
**M. Iqbal Miya,**
Advocates, Plot No: 319 & 320, 2nd Floor, East Aevenue, Ayyappa Society, Near YSR Statue, Madhapur, Hyderabad.
Mobile No. 9966085554, 9440568267.

---

**IN THE COURT OF THE HON'BL VII JR. CIVIL JUDGE, CITY CIVIL COURT AT : HYDERABAD OS No. 2442 of 2024**

**Between :**
State Bank of India
SMEC Centre, Hyderabad ...Plaintiff
And
M/s Nagasheshaiah Centring Work ...Defendant
To
M/s Nagasheshaiah Centring Work, Rep by its Prop P.Nagasheshaiah,12-2-790/SN II 256, Shivaji Nagar, Bojagutta, Gudimalkapur, Mehadipatnam , Hyderabad – 500028 .

**NOTICE**

The abovenamed plaintiff filed suit for Money Recovery against both of you for Rs. 1,35,718/- (Rupees One Lakh Thirty Five Thousand Seven Hundred and Fifty One Only) before the Hon'ble VII Jr. Civil Judge, City Civil Courts, at Hyderabad The Hon'ble Court has directed notice against you through paper publication and the matter is posted to 07-01-2025 for your appearance. You have to appear before Hon'ble VII Jr. Civil Judge, City Civil Courts, at Hyderabad., at 10-30 AM or If you fail to appear before Hon'ble Court, the matter will be heard and you are set ex-parte.

**//By order of the Hon'ble VII Jr. Civil Judge, City Civil Courts, at Hyderabad//**
**M.P. SANJAY**
**Advocate for the Plaintiff**
H.No. 31, Tarbund Bazar,
Tarbund, Secunderabad– 500 009
Ph : 040-29558473,
Cell : 888562542

---

**IN THE COURT OF THE HON'BLE III ADDITIONAL DISTRICT JUDGE AT SANGAREDDY IA. No. 1079 of 2023 IN O.S No 202 OF 2023**

BETWEEN:
Sri Lingareddy Venkata Subba Reddy .... Petitioner/ Plaintiff
And
M/s G.P.R Housing Private Limited and others ... Respondents/ Defendants
NOTICE
To,
R3. Sri G. Kalyan Babu S/o G. Punna Rao, aged about 38 years, Occ: Director, M/s G.P.R Housing Private Limited Flat No.901, VAYU Block, My Home Nava Deepa, Madhapur, Seriligampally (Mandal), Hyderabad, Telangana - 500081
R4. Shaibaz Shareef S/o Rahmath Shareef Aged about 32 years, Occ: Humayaun Nagar Beside APTECH, Asif Nagar, Hyderabad T.S
.... Respondents/ Defendant No. 3 and 4

Take notice that the petitioner/ plaintiff filed the above case IA. No.1079 of 2023 IN OS No. 202 of 2023 for declaration over the suit schedule properties against defendants including you and the above case stands posted on 20-01-2025 at 10.30 AM for your appearance either in person or through counsel before the Honourable the In The Court Of The Hon'ble III Additional District Judge At Sangareddy, failing which on that day the matter will be heard Ex-Party and decided accordingly as per law.

**// BY COURT ORDER //**
Sd/-
**M/s Litigatus Prime Coprporate Legal & secretarial (OPC) Pvt Ltd.,**
**Racharla Manjira Venkatesh,**
**M. Iqbal Miya,**
Advocates, Plot No: 319 & 320, 2nd Floor, East Aevenue, Ayyappa Society, Near YSR Statue, Madhapur, Hyderabad.
Mobile No. 9966085554, 9440568267.

---

**IN THE COURT OF THE HON'BLE VI ADDL. DISTRICT-JUDGE RANGA REDDY DISTRICT AT: KUKATPALLY I.A.NO.208 OF 2022 IN O.S.NO.40 OF 2022**

**BETWEEN:**
Smt.Archana Pandey ...Petitioner/Plaintiff
AND
Sri.Ramachandra Raju ...Respondent/Defendant
To,
Sri.V.Ramachandra Raju, S/o.V.Surapu Raju, R/o .Flat No.201, Uma Residency, Plot No.49, Shilpi Valley, Image Hospital Lane, Madhapur, Hyderabad-500081.
(RESPONDENT).

Please take notice that the Petitioners/Plaintiffs filled the above Petitions i.e. I.A.NO. 208 OF 2022 filed under Order 39 Rule 1 and 2 of CPC on the file of Hon"ble VI Addl. District Judge, Ranga Reddy District, at Kukatpally against the Defendant in the above said suit. The said I.A stands posted on 09-01-2025 for your appearance. Therefore you should be present in person or through advocate on the aforesaid date at 10:30A.M. otherwise you will be set exparte on the said day and the suit will be decided on merits.

**//By Order of the Court//**
**P.SRINIVAS**
**ADVOCATE**
Resi:Plot No.180
V.N. Colony, Moulali,
Hyderabad-40
Cell No. 9948086465

---

**LOST ORIGINAL DOCUMENT**

My client G.Lakshmi Narayana, S/o. Late G.Yellaiah, R/o. 8-4-544/74/1/B, Sanjay Nagar, Erragadda, Hyderabad - 18, lost his original document bearing No. 4960/2005 in respect of House Property bearing No. 8-4-544/74/1/B, admeasuring 156.20 Sq. yds. or 130.60 Sq. mtrs. situated at Sanjay Nagar, Erragadda, Hyderabad - 18.

If any person/s are find out my client's document please return to him or contact to me through my Phone No.9959501779.

Sd/- **T.M.VANI,** B.A. LL.B,
Advocate & Notary,
7-2-1087/76/2,
Sanath Nagar, Hyderabad.

---

**IN THE COURT OF THE HON'BLE VII JUNIOR CIVIL JUDGE :::: CITY CIVIL COURTS;; AT :HYDERABAD OS NO.4206/2023**

Between:-
State Bank of India, Mehadi patnam Branch, D.No.9-4-84/6, Nanal Nagar, Mehadipatnam, Hyderabad- Telangana- 500008 Rep. by its Chief Manager ...Plaintiff
And
Mr.Gangadhar Enagunti .....Defendant
To
Mr. Gangadhar Enagunti S/o Posha Mallaiah Age 35 years, Occ: Emp;loyee R/o H.No. 95/19, Rajeev Gruha Kalpa, Ranga Reddy, Telangana-45 O/o Employee, Indinan National Centre For Ocean Information Services Pagathi Nagar, Nizampet, Hyderabad- 500090

Take notice that the above named plaintiff instituted the suit against you for recovery of Rs. 4,41,169-00 Ps. You are hereby summoned to appear in this court in person or by pleader duly instructed and able to answer all material questions on 23-01-2025 at 10.30 AM. Take notice that in default of your appearance the suit will be heard and decided in your absence.

**//BY ORDER OF THE COURT//**
**D.K. Lakshmi Kumari,**
Advocate
Flat no.304,
Manikanta Paradise Apart.
Dwarakanagar, Phase-II
Uppal, Hyderabad,
Pin Code- 500 039
Counsel for the Plaintiff

---

**IN THE COURT OF THE HON'BLE I ADDL JUNIOR CIVIL JUDGE : RANGA REDDY DISTRICT COURTS:: AT LB NAGAR OS NO.1046/ 2022**

Between:
State Bank of India
SME Centre Secunderabad, Ist Floor, Administrative Office, Patny Centre, Secunderabad -03 Rep. by its Chief Manager ...Plaintiff
And
M/s Sandhya rani Enterprises and another ......Defendants
To
1.M/s Sandhya rani Enterprises Rep. By its Prop.G Sandhya rani H.NO.7-25, Abdullapurmat,kavedpalli, Hayathnagar mandal, hayathnagar-510505
2. Mrs.G SANDHYA RANI W/o Mr. G. Ravinder, H.NO.7-25, Abdulla purmat, Kavedpalli, Hayathnagar mandal, Hayathnagar-510505

Please take notice that the above named plaintiff instituted the above suit against both of you for recovery of Rs 10,68,860,-00 Ps. You are hereby summoned to appear in this court in person or by pleader duly instructed and able to answer all material questions on 30-12-2024 at 10.30 AM. In default of your appearance the suit will be heard and decided in your absence.

**//BY ORDER OF THE COURT//**
**D.K. Lakshmi Kumari,**
Advocate
Flat no.304,
Manikanta Paradise Apart.
Dwarakanagar, Phase-II
Uppal, Hyderabad,
Pin Code- 500 039
Counsel for the Plaintiff

---

**IN THE COURT OF HON'BLE I ADDITIONAL JUNIOR CIVIL JUDGE RANGA REDDY DISTRICT, AT: HAYATH NAGAR O.S. No.888 of 2024**

**BETWEEN:**
Smt.B.Savithri Devi ...Petitioner/Plaintiff
AND
1.The Tahsildar, Abdullapurmet Mandal, Ranga Reddy District.
2.To whomsoever it may be concerned ...Respondent/Defendants
To.
To whomsoever it may be concerned

Take notice that the Plaintiff filed the above suit for declaration against you and another Defendant in respect of the suit Schedule of property i.e., all that the Agriculture land to an extent of Ac.2-18 gts in Sy.No.59 and Ac.5-05 gts in Sy.No.60, total admeasuring Ac.7-24 gts, situated at Kavadipalli Village, earlier under NORTH: Land in Sy.No.35 & 41; SOUTH: Land in Sy. No. 56; EAST :Neighbors Land (Prathishta Estates) WEST : Land in Sy.No. 59; The above suit is posted on 10-01-2025 at 10:30 am before the above said Hon'ble Court for your appearance. If you fail to appear on the above said date, the Hon'ble court will proceed on merits as per records available

**//BY THE ORDERS OF THE HON'BLE COURT//**
**S.VIJAY PRASHANTH**
**ADVOCATE**
Off: 1-7-204, Road No.13,
Chaitanyapuri, Dilsukhnagar,
Hyderabad Mobile: 9848040508.

---

**IN THE COURT OF THE HON'BLE VI ADDL. DISTRICT-JUDGERANGA REDDY DISTRICT AT : KUKATPALLY O.S.NO. 40 OF 2022**

**BETWEEN:**
Smt.Archana Pandey ...Plaintiff
AND
Sri.Ramachandra Raju ...Defendant
To
Sri.V.Ramachandra Raju, S/o.V.Surapu Raju, R/o .Flat No.201, Uma Residency, Plot No.49, Shilpi Valley, Image Hospital Lane, Madhapur, Hyderabad-500081.
...DEFENDENT

Please take notice that the Plaintiffs in the above suit for Specific Performance against Defendant in the above said court. The said suit stands posted on 09.01.2025 for your appearance. Therefore you should be present in person or through advocate on the aforesaid date at 10:30A.M. otherwise you will be set exparte on the said day and the suit will be decided on merits.

**//By Order of the Court//**
**P.SRINIVAS**
**ADVOCATE**
Resi:Plot No.180
V.N. Colony, Moulali,
Hyderabad-40
Cell No. 9948086465

---

**IN THE COURT OF THE VI JUNIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT AT: L.B.NAGAR O.S.No.139 /2024**

**BETWEEN:**
BANK OF BARODA
represented by its GPA holder Sri Aveek dhar, s/o Arun Kumar Dhar aged 46 years, Occ: Chief Manager, Bank of Baroda, Gaddiannaram branch Resident of Hyderabad. ......Plaintiff
AND
1.KETHAVATH DEEPA TRADERS REPRESENTED BY ITS PROPRIETOR and another ...Defendants
To,
1.KETHAVATH DEEPA TRADERS REPRESENTED BY ITS PROPRIETOR KETHAVATH DEEPA W/O CHANDRU NAIK, aged: 30 years, Munaganoor village, Hayathnagar Mandal, Ranga Reddy Dist..
2.KETHAVATH DEEPA W/O CHANDRU NAIK, AGED: 30YRS, Occ: Business, Resident of Flat No.192m, Block No.24, Singareni colony, Saidabad, Hyderabad. ...Defendants

The above suit is filed for RECOVERY OF Rs.6,11,640 and the court summons sent to you returned unserved. The suit is finally posted on 31-12-2024 for your appearance in person or through pleader. You are directed by the Court to appear in person or through authorized pleader on 31-12-2024 at 10-30 a.m and to reply the plaint pleadings and in default the Hon'ble Court will decide the case exparte on the merits of the case.

**//BY THE ORDER OF THE COURT//**
**B.VINAY KALYAN,**
**ADVOCATE**
10-6-95(6-81) Road No.2,
Brindavan Colony. Near Old
Sub-Registar Office, Saroornagar,
Hyderabad-35.
Cell: 9908679966, 9381814008

---

**IN THE COURT OF THE HON'BLE III ADDITIONAL DISTRICT JUDGE AT SANGAREDDY IA. No. 1080 of 2023 IN O.S No 202 OF 2023**

BETWEEN:
Sri Lingareddy Venkata Subba Reddy .... Petitioner/ Plaintiff
And
M/s G.P.R Housing Private Limited and others ... Respondents/ Defendants
NOTICE
To,
R3. Sri G. Kalyan Babu S/o G. Punna Rao, aged about 38 years, Occ: Director, M/s G.P.R Housing Private Limited Flat No.901, VAYU Block, My Home Nava Deepa, Madhapur, Seriligampally (Mandal), Hyderabad, Telangana - 500081
R4.Shaibaz Shareef S/o Rahmath Shareef Aged about 32 years, Occ: Humayaun Nagar Beside APTECH, Asif Nagar, Hyderabad T.S
.... Respondents/ Defendant No. 3 and 4

Take notice that the petitioner/ plaintiff filed the above case IA. No.1080 of 2023 IN OS No. 202 of 2023 for declaration over the suit schedule properties against defendants including you and the above case stands posted on 20-01-2025 at 10.30 AM for your appearance either in person or through counsel before the Honourable the In The Court Of The Hon'ble III Additional District Judge At Sangareddy, failing which on that day the matter will be heard Ex-Party and decided accordingly as per law.

**// BY COURT ORDER //**
Sd/-
**M/s Litigatus Prime Coprporate Legal & secretarial (OPC) Pvt Ltd.,**
**Racharla Manjira Venkatesh,**
**M. Iqbal Miya,**
Advocates, Plot No: 319 & 320, 2nd Floor, East Aevenue, Ayyappa Society, Near YSR Statue, Madhapur, Hyderabad.
Mobile No. 9966085554, 9440568267.

---

**IN THE COURT OF THE HON'BLE DISTRICT & SESSIONS JUDGE AT: YADADRI BHUVANGIRI TRANSFER OP NO.10 OF 2024**

**BETWEEN:**
C.Raju Boles Adams (since died as per LR"s) Smt. SHANTHI RAJU BOIES CHETUPALLI Represented by her attorney holder: P. Ramakrishna Goud ...PETITIONER
And
W.S.Mahesh Kumar (since died as per LR"S) & ANOTHER ...Respondent no. 1 to 4
To
Mr.Akella Vinil Rohit S/o.AGK Murthy Aged about 27 years, Occ: Advocate R/o. 1-1-210, Chikadpally Main Road Hyderabad. ...Respondent no. 5

Sir,
Take notice that the above TRANSFER OP is posted for your appearance on 20/1/2025, you may appear in person or through your counsel on that day at 10.30 am without fail before the Hon'ble Court failing which matter will be decided on merits. Hence the public notice.

**//BY ORDER OF THE COURT//**
**K.PRASAD**
**M. NATARAJAN**
**ADVOCATES,**
**Bhongir**

---

**IN THE COURT OF THE HON'BLE LADDITIONAL JUNIOR CIVIL JUDGE-CUM- VII ADDITIONAL JUDICIAL MAGISTRATE OF FIRST CLASS RANGA REDDY DISTRICT AT: HAYATHNAGAR O.S.No.906 of 2024**

**Between:**
1.Likki Gunna Reddy S/o, Narsi Reddy age 53yrs, Occ: Business, R/o.H.No.2-73, Chinthapatla village Yacharam Mandal, R.R.Dist.
2.Likki Sarayu D/o.Gunna Reddy age 20yrs, Occ: Student, R/o. H.No.2-73, Chinthapatla village Yacharam Mandal, R.R.Dist.
3.Likki Meghana D/o.Gunna Reddy age 18yrs, Occ: Student, R/o.Flat No.302/A Laxmi Nivas Residency, A-Block, RKR Enclave Hasthinapuram, R.R.Dist. ...Plaintiffs
And
1.The Thahisildar Abdullahpurmet Mandal, Ranga Reddy dist.
2.All concerned ...Defendants
To
2.All concerned

**NOTICE**

Please take notice that the Plaintiffs have filed the said suit for declaration of legal heirs as the plaintiffs are the Only Legal Heirs of Late Smt.Likki Chaitanya @ Gangapuram Chaitanya W/o. Likki Gunna Reddy against you (all concerned) and the notice displayed at the notice board of the above court. Therefore you may appear before the said Hon'ble court on 07-01-2025 at 10.30 A.M in person or through your counsel failing which the Hon'ble Court may proceed in the case in accordance with law

**(BY ORDER OF THE COURT)**
**Sd/-**
**M/s.B.MADHUSUDHANREDDY**
**ADVOCATE Counsel for the**
plaintiffs #-3-9-94, S.V.
Residency, Sharadanagar,
Ramanthapur, Hyderabad-13.
mobile: 9000319345

---

**IN THE COURT OF THE HON'BLE ADDL. JUNIOR CIVIL JUDGE. R.R.DISTRICT. AT: HAYATHNAGAR. O.S.NO.682 OF 2024.**

**Between:**
M.Nagavardhanamma & another ...Plaintiffs
And
Srilakshmi Housing Enterprises, Hyderabad Rep. by its Proprietor: Ghanta Punna Rao ...Defendant
To,
Srilakshmi Housing Enterprises, Hyderabad Rep. by its Proprietor: Ghanta Punna Rao, S/o. G.Laxminarayana, Office at Flats No.601 & 602, Babukhan Estates, Basheerbagh, Hyderabad ...Defendant

Please take notice that the Plaintiffs have filed the above suit against you for Specific Performance. The above suit is posted to 10.01.2025. You are hereby summoned to appear before the Hon'ble Court on 10.01.2025, at about 10.30 A.M. either in person or through an Advocate, failing which the matter will be decided as per law. Hence this notice.

**SCHEDULE OF THE PROPERTY**

All that piece and parcel of Plots No.681 to 704, in Sy.No.240, total admeasuring 6,479 sq.yards, situated at Pedda Amberpet Village, Abdullapurmet (Previously Hayath nagar) Mandal, Ranga Reddy District and bounded by: NORTH : Plots No.433, 434, 441 and 442 in Kanakadurga Nagar laid by Sri Lakshmi Housing Enterprises, Hyderabad. SOUTH : 40' Wide Road EAST : 50' Wide Road WEST : 33' Wide Road

**(BY ORDER OF THE COURT)**
**M/s.HEMANTH**
**PRAVEEN KUMAR**
**Advocate & Associates**
Plot No.71, Raghavendra
Nagar, Hayathnagar, Hyderabad
Counsel for the Petitioners.

---

**IN THE COURT OF THE HON'BLE DISTRICT & SESSIONS JUDGE AT: YADADRI BHUVANGIRI I.A.NO.291 OF 2024 IN AS SR NO.1022 OF 2024**

**Between:**
A.Nagraj @ N.Nagraj ...Petitioner/Appellant
AND
P.Nagalah ...respondent/Respondent
To
Mr.P.Nagaiah S/o.P.Narsimlu Aged: Major Occ: Retd R/o. 10-5-490/A, North Lallaguda Secunderabad

Sir,
Take notice that the above Appeal along with Delay condonation petition is posted for your appearance on 09/1/2025, you may appear in person or through your counsel on that day at 10.30 am without fail before the Hon'ble Court failing which matter will be decided on merits. Hence the public notice.

**//BY ORDER OF THE COURT//**
**K.PRASAD**
**M.NATARAJAN, ADVOCATES,**
**Bhongir, 9848843100**

---

**IN THE COURT OF THE 19th JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT: HYDERABAD. O.S.No.582 of 2013**

**Between:**
Sree Raghavendra Housing Enterprises, Represented by its Managing Partner, Sri T.Satyanarayana ...Plaintiff
AND
K.Laxmi Kantha Rao (died per LRs) & others ..Defendants
To
Sri K. CHIDAMBARA SHARMA S/o late Seetarama Sastry, Aged About 75 years, Occupation: Agriculture, R/o H.No.3-29, Saroornagar, Hyderabad City-Telangana (Defendant No.2)

WHEREAS, the above named Plaintiff has instituted a Suit Against you for Specific Performance of the Suit Agreement of Sale executed by you in respect of the Suit Schedule Landed Property and for other Consequential Reliefs. AND WHEREAS, as you are evading to receive the Suit Summons sent to has pleased to order Substituted Service of Summons Court has way of Publication. you, the Hon'ble against you, the Defendant No.2 by

TAKE NOTICE that, the above Suit Pending Stands Posted to 30th December, 2024 for your appearance and as such, be present in the above said Court on 30-12-2024 at 10.30 Am or appear through your Advocate duly instructed to answer all material questions relating to the above said Suit and in default of your appearance on the day afore mentioned, the suit will be heard and determined in your absence.

**(BY ORDER OF THE COURT)**
**K. RAMESH,**
**Advocate:**
R/o Flat No.305, 3rd Floor,
Raghavendra's Pear Palace, King
Koti, Hyderabad-500 029
Counsel for Plaintiff
(Mobile No. 8520825251)

---

**IN THE COURT OF THE HON'BLE ADDL. JUNIOR CIVIL JUDGE. R.R.DISTRICT. AT: HAYATHNAGAR. I.A.NO.457 OF 2024 IN O.S.NO.682 OF 2024.**

**Between:**
M.Nagavardhanamma & another ...Petitioners/Plaintiffs
And
Srilakshmi Housing Enterprises, Hyderabad Rep. by its Proprietor: Ghanta Punna Rao ...Respondent/Defendant
To,
Srilakshmi Housing Enterprises, Hyderabad Rep. by its Proprietor: Ghanta Punna Rao, S/o. G.Laxminarayana, Office at Flats No. 601 & 602, Babukhan Estates, Basheerbagh, Hyd ...Respondent/Defendant

Please take notice that the Petitioners/Plaintiffs have filed the above application for Ad-Interim Injunction restraining the Respondent/Defendant from alienating the Petition Schedule property to third parties. The above I.A. is posted to 10-01-2025. You are hereby summoned to appear before the Hon'ble Court on 10-01-2025, at about 10.30 A.M. either in person or through an Advocate, failing which the matter will be decided as per law. Hence this notice.

**SCHEDULE OF THE PROPERTY**

All that piece and parcel of Plots No.681 to 704, in Sy.No.240, total admeasuring 6,479 sq.yards, situated at Pedda Amberpet Village, Abdullapurmet (Previously Hayath nagar) Mandal, Ranga Reddy District and bounded by: NORTH : Plots No.433, 434, 441 and 442 in Kanakadurga Nagar laid by Sri Lakshmi Housing Enterprises, Hyderabad. SOUTH : 40' Wide Road EAST : 50' Wide Road WEST : 33' Wide Road

**(BY ORDER OF THE COURT)**
**M/s.HEMANTH**
**PRAVEEN KUMAR**
**Advocate & Associates**
Plot No.71, Raghavendra
Nagar, Hayathnagar, Hyderabad
Counsel for the Petitioners.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
12
# హైదరాబాద్
శుక్రవారం | డిసెంబర్ 27, 2024 | www.navatelangana.com


## ఘనంగా వీర్ బాల్ దివాస్..



**నవతెలంగాణ-సుల్తాన్ బజార్**

వీర్ బాల్ దివస్ కార్యక్రమాన్ని పురస్కరించుకొని గురువారం గౌలిగూడ సెంట్రల్ గురుద్వార్‌లో తెలంగాణ బీజేపీ రాష్ట్ర సంఘటన్ మంత్రి చంద్రశేఖర్ గురద్వార్‌ను సందర్శించారు. వీర్ బల్ దివాస్ ప్రతి సంవత్సరం గురు గోవింద్ సింగ్ జీ చిన్న సాహిబ్జాదా జోరావర్ సింగ్, సాహిబ్జాదా ఫతే సింగ్ యొక్క అపారమైన శౌర్యం త్యాగానికి అంకితం చేయబడిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ బీజేపీ ఫ్లోర్ లీడర్ జి.శంకర్ యాదవ్, జాంబాగ్ డివిజన్ బీజేపీ కార్పొరేటర్ రాకేష్ జైస్వాల్, బీజేపీ మహిళా మోర్చా నిత్య పరుఖ్ డివిజన్ అధ్యక్షులు యోగేష్ ముదిరాజ్, బీజేపీ నాయకులు కట్ట రమేష్ ముదిరాజ్, జుగల్ కిషోర్, అరుణ్ సింగ్, సతీష్ ఆశిష్, గౌలిగూడ గురుద్వారా అధ్యక్షులు ఇందర్ సింగ్, రాజేందర్ సింగ్ ట్రాకల్ జోగేంద్ర సింగ్, దువా మన్మోహన్ సింగ్, రాజేందర్ సింగ్, అవినాష్ దేవుడా, పూజారి బసంతి కోర్ పాల్గొన్నారు.

## సిటీ సివిల్ కోర్టు బార్ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ



**నవతెలంగాణ-ధూల్‌పేట్**

సిటీ సివిల్ కోర్టు బార్ అసోసియేషన్ క్యాలెండర్‌ను గురువారం సిటీ సివిల్ కోర్టుచీఫ్ జడ్జ్ రేణుక యారా ఆవిష్కరించారు, ఈ కార్యక్రమంలో సిటీ సివిల్ కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాస్ చారి, ప్రధాన కార్యదర్శి హర్ష వర్ధన్, ఉపాధ్యక్షురాలు ప్రవీణ రెడ్డి, రాజేష్ కుమార్, జశ్వంత్ కౌర్, తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ మీ సేవా వెబ్‌సైట్ నోటిఫికేషన్లను నమ్మొద్దు

- హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



**నవతెలంగాణ-సిటీబ్యూరో**

హైదరాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి కొత్త మీ సేవ కేంద్రాల గురించి ఎటువంటి అధికారిక ప్రకటన విడుదల చేయలేదని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కొంతమంది అనధికార వ్యక్తులు 'కొత్త మీ సేవ కేంద్రాల ఏర్పాటుకు దరఖాస్తుల ఆహ్వానం' అనే పేరుతో నకిలీ ప్రకటనను సృష్టించారనీ, https://meesevatelangana.in అనే నకిలీ వెబ్‌సైట్ ప్రారంభించినట్టు తెలిపారు. ఇది తమ అధి కారిక మీ సేవ వెబ్‌సైట్‌కు ప్రతిరూపంగా ఉందనీ, వారు కొత్త మీ సేవ కేంద్రాల కేటాయింపుల కోసం డిపాజిట్లు సేకరిస్తున్నారని.. ప్రజలు ఇలాంటి నకిలీ ప్రకటనలు, వెబ్‌సైట్లను నమ్మవద్దని ఆయన సూచించారు. జిల్లా పరి పాలన ద్వారా మాత్రమే జారీ చేయబడిన అధికారిక సమా చారాన్ని అనుసరించగలరని జిల్లా కలెక్టర్ కోరారు.

### కార్మికుల సమస్యలు పరిష్కారించడంలో
## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం



సీఐటీయూ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వంగూరి రాములు

**నవతెలంగాణ-ధూల్‌పేట్**

కార్మికుల సమస్యలు పరిష్కారించండంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్స్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్, సీఐటీయూ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వంగూరి రాములు అన్నారు. బేగం బజార్ డివిజన్ గౌలిగూడ చమాన్ లేబర్ అడ్డా వద్ద భవన నిర్మాణ కార్మికుల సభ్యత్వ నమోదు కార్యక్రమం గోషా మహల్ సీఐటీయూ జోన్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కారించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. లేబర్ అడ్డాల వద్ద కార్మికుల సమస్యలు, కనీస సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వాలు విఫలమైన్నాయని విమర్శించారు. కార్మికుల కోసం ఖర్చు పెట్టాల్సిన నిధులు దారి మళ్లిస్తూ దొంగ చాటుగా ప్రయివేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇచ్చే ప్రతిపాదన ప్రభుత్వం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ వివాదానికి వ్యతిరేకంగా కార్మికులను సమీకరించి లేబర్ ఆఫీస్ ముందు వేలాది మంది కార్మికులతో ధర్నా నిర్వహించడం, చేసిన పోరాటం ఫలితంగా ప్రభుత్వం వెనక్కి తగ్గిందన్నారు. కార్మికులకు అడ్డాల ప్రాంతంలో అనేక సమస్యలతో కార్మికులు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. కార్మికులకు పనులు కల్పించాలని, అడ్డా ప్రాంతంలో మంచి నీటి సౌకర్యం, మూత్రశాలలు నిర్మించాలన్నారు. అడ్డా ప్రాంతంలో రూ.5ల భోజన క్యాంటీన్లు ఏర్పాటు చేయాలని, 55 ఏండ్లు నిండిన కార్మికులకు నెలకు రూ.5వేల పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సీఐటీయూ కార్మికుల పక్షాన నిలబడి పోరాటం చేస్తుందన్నారు. చేసే ఈ పోరాటంలో కార్మికులు పాల్గొనాలని ఆయన కోరారు. ప్రతి ఏడాది నిర్వహించే సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికులు చేరాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ సౌత్ జిల్లా సీఐటీయూ అధ్యక్ష, కార్యదర్శులు మీనా, మీసాల శ్రావణ్ కుమార్, జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కె. జంగయ్య హైదరాబాద్ సౌత్ జిల్లా నాయకులు కోటయ్య, కిషన్, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నాయకులు నెమ్మది గోపాల్, గౌలిగూడ చమాన్ లేబర్ అడ్డా కార్యదర్శి వెంకటేష్, సభ్యులు హన్మంతు, వేముల అంజయ్య, బాగ్యమ్మ శ్రీశైల, నర్సమ్మ, ఆటో యూనియన్ నాయకులు వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం..

- కాంగ్రెస్ సీనియర్ నాయకులు బద్దం సతీష్ గౌడ్



**నవతెలంగాణ-ధూల్‌పేట్**

పార్లమెంట్‌లో కేంద్ర మంత్రి అమిత్ షా అంబేద్కర్‌ను అవమానపరచే విధంగా మాట్లాడటం ప్రజలను అవమా నించినట్లే అని గోషామహల్ కాంగ్రెస్ సీనియర్ నాయ కులు బద్దం సతీష్ గౌడ్ అన్నారు. గోషామహల్ నియో జకవర్గం కాంగ్రెస్ నాయకులు అమిత్ షా మాటలను ఖండిస్తూ ట్యాంక్ బండ్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఓ ఉన్నతమైన స్థానంలో ఉండి రాజ్యాంగ నిర్మాణ కర్తను అవమానకరమైన వాఖ్యాలు చేసి ప్రజల మనోభావాలను గాయపరచారన్నారు. క్షమాపణ చెప్పకుండా ఉన్నందుకు బాధ్యత గల కాంగ్రెస్ కార్యకర్తగా అంబేద్కర్ విగ్రహాన్ని పాలతో శుద్ధి చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నిర్మల్ కుమార్ యాదవ్, బద్రీనాథ్, నర్సింగ్, పూరషోత్తం, జీత్తు శ్రీనివాస్, రాధా క్రిష్ణ, మనోజ్, వెంకటేష్, మల్లేష్ తదితరులున్నారు.

## 'పేద ముస్లింలకు 100 చదరపు గజాల వక్ఫ్ భూమిని కేటాయించాలి'



- ఆల్ ఇండియా ముస్లిం మైనార్టీ ఆర్గనైజేషన్

**నవతెలంగాణ-హిమాయత్ నగర్**

పేద ముస్లింలకు 100 చదరపు గజాల వక్ఫ్ భూమిని కేటాయించాలని ఆల్ ఇండియా ముస్లిం మైనార్టీ ఆర్గనైజేషన్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు గురువారం హైదర్ గూడలోని ఎన్ఎస్ఎస్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆర్గనైజేషన్ ప్రతినిధులు ఎంఏ.సిద్ధిఖీ, మాజీ ఎంపీ అజీజ్ పాషా మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో ముస్లిం మైనార్టీలకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. 20 కిలో మీటర్ల దూరంలో ఉన్న హైవేల వెంబడి 100 ఎకరాల వక్ఫ్ భూమిని శ్మశానవాటికలకు కేటాయించాలని కోరారు. మొత్తం వక్ఫ్ భూమిని భూ కబ్జాదారులు ఆక్రమణదారులు మాత్రమే వినియోగిస్తున్నారన్నారు. మైనార్టీ శాఖలు అన్ని నిపుణులైన సిబ్బంది కొరతను ఎదుర్కొంటున్నాయన్నారు. కాంగ్రెస్ మైనార్టీ డిక్లరేషన్‌ను అమలు చేసి వక్ఫ్ బోర్డుకు న్యాయపరమైన అధికారాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రానికి చెందిన రూ.5 లక్షల కోట్ల విలువైన వక్ఫ్ బోర్డు ఆస్తులను పరిరక్షించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో ఆర్గనైజేషన్ ప్రతినిధులు సనావుల్లాఖాన్, మహమ్మద్ జహంగీర్, మునీర్, ఇనాయక్ ఆలీ బాక్రి తదితరులు పాల్గొన్నారు.

## వైద్య సేవలు సకాలంలో అవసరం..

- ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం ఎన్.భాస్కర్‌రావు



**నవతెలంగాణ-ధూల్‌పేట్**

వైద్య సేవలు సకాలంలో ప్రజలకు అవసరమని, మెడికల్ క్యాంపులు అవసరమని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి ఎన్.భాస్కర్‌రావు అన్నారు. పాతబస్తీ దారుల్షిఫాలోని మైదాన్-ఈ-గదీర్‌లో మాజీ ప్రధాన మంత్రి భారతరత్న దివంగత అటల్ బిహారీ వాజ్‌పేయి 100వ జయంతి సందర్భంగా ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. కామినేని ఆస్పత్రి, బీజేపీ తెలంగాణ సీనియర్ నాయకుడు మీర్ ఫిరాసత్ అలీ బక్రీ సహకారంతో బీజేపీ మెడికల్ సెల్ తెలంగాణా ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరాన్ని ఆయన పాల్గొని మాజీ మంత్రి కృష్ణ యాదవ్, రాష్ట్ర మెడికల్ సెల్ సహ కన్వీనర్ డాక్టర్ కె.భాస్కరరావు, డి.గంగాధర్ ఎజీఎం కామినేని ఆస్పత్రి శ్రీ యాదగిరితో కలిసి ప్రారంభించారు. పీఆర్ఓ కామినేని క్యాంప్ ఇన్‌చార్జి, శ్రీ రాజశేఖర్ బీజేపీ మెడికల్ సెల్ ఫార్మసీ గౌరవనీయులైన శ్రీ మీర్ ఫిరాసత్ అలీ బాక్రీ, వీ.పాండు యాదవ్, గోల్కొండ జిల్లా జిల్లా అధ్యక్షుడు, చార్మినార్ అసెంబ్లీ కన్వీనర్ ఎస్.ప్రవీణ్ కుమార్, మహ్మద్ హాషీం హుస్సేన్, శ్రీధర్ యాదవ్, సత్నారాయణ వెంకటేష్, భగవతి, టి.వీరమణి రోగులతో చురుగ్గా నిమగ్నమై, వారి సమస్యలను అర్థం చేసుకోవడానికి విలువైన సలహాలను అందించారు. వారి వైద్య అవసరాలను తీర్చడానికి ఈ కార్యక్రమం సమాజానికి అవసరమైన వైద్య సహాయం అందించడం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. హైదరాబాద్‌లోని చార్మినార్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని దారుల్షిఫా మైదాన్-ఈ-గదీర్‌లో మెగా వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్న కామినేని ఆసుపత్రికి భాజపా తెలంగాణ రాష్ట్ర మాజీ అధికార ప్రతినిధి మీర్ ఫిరాసత్ అలీ బక్రీ ధన్యవాదాలు తెలిపారు.

### బుక్ ఫెయిర్‌లో విశేషంగా
## ఆకట్టుకుంటున్న చిన్నారుల ఆటాపాట

- తమ ప్రతిభను ప్రదర్శిస్తున్న విద్యార్థులు
- ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారంటున్న నిపుణులు





**నవతెలంగాణ-ముషీరాబాద్**

హైదరాబాద్ బుక్‌ఫెయిర్ 37వ పుస్తక మహా ప్రపం చం అత్యంత వైభవంగా ఎన్టీఆర్ స్టేడియంలో జరుగుతుంది. అనునిత్యం వేలాదిమంది సందర్శకులు పుస్తక ప్రేమికులు యువత బుక్ ఫెయిర్‌ను సందర్శిస్తూ ఆహ్లాదకరమైన వాతావరణాన్ని ఆస్వాదిస్తున్నారు. ముఖ్యంగా పుస్తక ప్రపంచానికి యువత పెద్ద ఎత్తున హాజరు కావడం హర్షించదగ్గ విషయం తమకు నచ్చిన పుస్తకాలను కొనుగోలు చేస్తూ మిగిలిన పుస్తకాలను నెమరువేస్తున్నారు. ఈ పుస్తక ప్రాం గణంలో సాయంకాలం సమయంలో ఇంటిల్లిపాది సం దర్శిస్తూ కొత్త ప్రపంచానికి విచ్చేసినట్లు ఆనందిస్తున్నారు. కవులు రచయితలు నిపుణులు విమర్శకులు రచించిన పుస్తకాలు సందర్శకులను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. నవతెలంగాణ స్టాల్ శ్రోతలను విపరీతంగా ఆకట్టుకుం టుంది. ఇదే బుక్ ఫెయిర్ ప్రాంగణంలో ప్రతిరోజు వివిధ పాఠశాలలకు సంబంధించిన చిన్నారులు తమలో దాగి ఉన్న అద్భుతమైనటు వంటి కలలను వెలికితీస్తున్నారు. ఆట పాటలతో పాటు పౌరాణిక శాస్త్రీయ నాటకాలు ప్రదర్శిస్తూ పుస్తక ప్రియులను ఆకట్టుకుంటున్నారు. వారి అద్భుత ప్రతిభకు ప్రతి ఒక్కరు అభినందిస్తున్నారు. చిన్నారుల్లో దాగి ఉన్నటు వంటి అద్భుతమైన ప్రతిభను వెలికి తీస్తున్నటువంటి హైదరాబాద్ బుక్ ఫెయిర్‌ను అభినందిస్తూ ఇటువంటి కార్యక్రమాలు ఎన్నో నిర్వహించాలని కోరుకుంటున్నారు.





## 8వ రోజు బుక్ ఫెయిర్‌లో..






## ఘనంగా 18వ అయ్యప్ప పడిపూజ



**నవతెలంగాణ-అంబర్‌పేట**

బాగ్ అంబర్‌పేట డివిజన్ పరిధిలోని అంబేద్కర్ కమ్యూనిటీ హాల్‌లో గురు స్వామి జెలి శ్రీమంత్ గిరి ఆధ్వర్యంలో 18వ అయ్యప్ప పడిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఖైరతాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి తోలుపునూరి కృష్ణ గౌడ్, గడ్డం లక్ష్మణ్ గౌడ్, గడ్డం శ్రీధర్ గౌడ్, పంజాల వెంకట్ గౌడ్, కోటం అనిల్ కుమార్, రంగంపల్లి రాజు, చందు పటేల్, శశి గౌడ్, సునీల్, జలంధర్, జీత్తు, బుచ్చిరెడ్డి, తదితరులున్నారు.

## ఈఎన్‌టీ ఆస్పత్రిలో రోగుల సహాయకులకు దుప్పట్ల పంపిణీ..



**నవతెలంగాణ-సుల్తాన్‌బజార్**

గోషామహల్ నియోజకవర్గంలోని కోఠి ప్రభుత్వ ఈఎన్‌టీ ఆస్పత్రి ఆవరణలో గల జీహెచ్ఎంసీ సర్కిల్-14 పట్టణ నిరాశ్రయుల వసతి గృహంలో వసతి గృహం రోగుల సహాయకులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న గన్‌ఫౌండ్రి డివిజన్ కార్పొరేటర్ డాక్టర్ సురేఖ ఓం ప్రకాష్, ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఆనంద్ ఆచారి, సిబ్బంది తదితరులు.

## 'నాట్యంతో పిల్లలకు ఆధ్యాత్మికత ఆలోచనలను తెలియజేయాలి'

- మంజీరం అకాడమీ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ సంస్థ వ్యవస్థాపకురాలు సురాగా ప్రసాద్



**నవతెలంగాణ-హిమాయత్‌నగర్**

నాట్యంతో పిల్లలకు మన ఆధ్యాత్మికత ఆలోచనలను తెలియజేయవలసిన అవసరం ఎంతగానో ఉందని మంజీరం అకాడమీ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ సంస్థ వ్యవస్థాపకురాలు సురాగా ప్రసాద్ అన్నారు. గురువారం నగరంలో మంజీరం అకాడమీ 3వ వార్షికోత్సవ వేడుక లను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శాస్త్రీయ నృత్య ప్రదర్శనలను నేర్పించడంతో పాటు వాటిలో ఉండే భావాన్ని సైతం విద్యార్థులకు నేర్పించాలన్నదే తమ ముఖ్య లక్ష్యమన్నారు. పద్మావతి పరిణయం, అన్నమాచార్య సంకీర్తనలతో చేసిన భరత నాట్య నృత్య ప్రదర్శనలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సాహిత్య కల్ప వ్యవస్థాపకురాలు సాహిత్య రామ్ కుమార్, నాట్య గురువులు పాల్గొన్నారు.

## దాశరథి రాసిన కవిత్వాలు ఎంతో శక్తివంతమైనవి

- డాక్టర్ నందిని సిద్ధారెడ్డి



**నవతెలంగాణ-ముషీరాబాద్**

మహాకవి దాశరథి తన రచనల్లో నిజాం కాలం నాటి పోరాట ఘట్టాలను ఎంతో చక్కగా వివరించారని డాక్టర్ నందిని సిద్ధారెడ్డి అన్నారు. తెలుగు భాషా చైతన్య సమితి ఆధ్వర్యంలో కుసుమ ధర్మన్న కళాపీఠం ముద్రించిన మహాకవి దాశరథి శతజయంతి సందర్భంగా దాశరథి పై రాసిన పుస్తక పరిచయ సభ హైదరాబాద్ బుక్ ఫెయిర్‌లో జరిగింది. ముఖ్య అతిథి డా. నందిని సిధారెడ్డి హాజరయ్యారు. సభాధ్య క్షులు రామకృష్ణ చంద్రమౌళి, విశిష్ట అతిథులు హైదరాబాద్ బుక్‌ఫెర్ అధ్యక్షులు డా.యాకూబ్, తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి డా. యన్. బాలాచారి హాజరయ్యారు. ఈ సందర్భంగా నందినీ సిద్ధారెడ్డి మాట్లాడారు. నిజాం కాలంలో దాశరథి పోరాట ఘట్టాలను వివరించారు. జైలు గోడలపై ఆయన రాసిన కవిత్వాలు ఎంతో శక్తిమవంతమైనవన్నారు. ఆ కవిత్వాలతో వట్టికోట అల్వారు స్వామి, దాశరథి మధ్య ఉండే ఉద్యమ మైత్రిని వివరించారు. అనోన్యం, స్నేహానికి వారి పోరాటం ప్రతీక అని తెలిపారు. ఈ కార్యక్రమంలో దర్పణం సాహిత్యవేదిక అధ్యక్షులు డా. రాయ రావు సూర్య ప్రకాష్ రావు, ఆత్మీయ అతిథులు ప్రముఖ కవి విమర్శకులు గంటా మనోహర్ రెడ్డి, నాగయ్య కళాపీఠం చైర్‌పర్సన్ సరోజినీ దేవి, గోల్కొండ సాహితీ కళాసమితి అధ్యక్షులు అర్ధ చంద్రప్రకాష్‌రెడ్డి, రాధా కుసుమ, పి. బడేసాబ్ హాజరయ్యారు.

## ప్రతి ఒక్కరూ బుక్ ఫెయిర్‌ను సందర్శించాలి

- మీడియా అకాడమీ చైర్మెన్ కే.శ్రీనివాస్ రెడ్డి



**నవతెలంగాణ-ముషీరాబాద్**

ప్రతి ఒక్కరూ బుక్ ఫెయిర్‌ను సందర్శించాలని మీడియా అకాడమీ చైర్మెన్ కే.శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం సాయంత్రం ఇందిరాపార్క్ ఎన్టీఆర్ స్టేడియం హైదరాబాద్ బుక్ ఫెయిర్‌ను మీడియా అకాడమీ చైర్మెన్ కే.శ్రీనివాసరెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా నవతెలంగాణ, మలుపు, నవచేతన పుస్తక స్టాళ్లను సందర్శించి ముఖ్యంగా నవ తెలంగాణ పత్రిక స్టాల్‌ను అభినందించారు. బుక్ ఫెయిర్ ఏర్పాట్లు బాగున్నాయని కితాబిచ్చారు. సందర్శకులకు కోసం అన్ని ఏర్పాట్లూ చేయడం బాగుందని హర్షం వ్యక్తం చేశారు. అనంతరం మాట్లాడుతూ ప్రతి ఏటా జరిగే బుక్ ఫెయిర్ అన్ని రకాల పుస్తకాలకు కూడలి లాంటిదన్నారు. విద్యార్థులు, యువకులు, పెద్దలు, ప్రతి ఒక్కరు బుక్ ఫెయిర్‌ను సందర్శించాలని పిలుపునిచ్చారు. ఆయన వెంట అధ్యక్ష కార్యదర్శులు యాకూబ్, ఆర్.వాసు, వైస్ ప్రెసిడెంట్ బాల్‌రెడ్డి, కోశాధికారి నారాయణరెడ్డి, బొమ్మగాని కిరణ్, ప్రముఖ న్యాయవాది బొమ్మగాని ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## 28న పీవీ నరసింహారావు స్మారక అవార్డుల ప్రదానోత్సవం



- పీవీ నరసింహారావు మెమోరియల్ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్

**నవతెలంగాణ-హిమాయత్‌నగర్**

28న రవీంద్రభారతిలో సాయంత్రం 5 గంటలకు నిర్వహించే పీవీ నరసింహారావు స్మారక అవార్డు-2024 ప్రదానోత్సవ కార్యక్రమంలో స్వర్గీయ భారత ప్రధాని, భారతరత్న అవార్డు గ్రహీత పీవీ నరసింహారావు భారతరత్న అందుకున్న తర్వాత మొదటి అవార్డు ప్రజాకవి, స్వాతంత్ర్య సమరయోధుడు పద్మవిభూషణ్ కాళోజీ నారాయణరావుకు ప్రతిష్టాత్మక మరణానంతర పీవీ నరసింహారావు స్మారక పురస్కారం అందజేయనున్నట్లు పీవీ నరసింహారావు మెమోరియల్ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి మాదంశెట్టి అనిల్ కుమార్ తెలిపారు. గురువారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో టెక్నాలజిస్ట్, కవి, రచయిత టి.హనుమాన్ చౌదరి, సీఎస్బీ ఐఏఎస్ అకాడమీ డైరెక్టర్ మాల్యాద్రి బాలలత, ఆర్టీఐ ఫార్మర్ కమిషనర్ పోల విజయబాబు, హైకోర్టు న్యాయవాది శ్రీకర్ శర్మ, సూర్య నాయక్ లతో కలిసి మాదంశెట్టి అనిల్ కుమార్ మాట్లాడుతూ గతంలో పీవీ నరసింహారావు స్మారక పురస్కారాలను సబర్మతి ఆశ్రమం మేనేజింగ్ ట్రస్టీ పద్మ విభూషణ్ రతన్ నావల్ టాటా, 14వ దలైలామా శాంతికి పీవీ పవిత్ర పురస్కారం అందజేయడం జరిగిందని గుర్తు చేశారు. పీవీ నరసింహారావు ప్రతిష్టాత్మక స్మారక అవార్డులను ఈ నెల 28న రవీంద్రభారతిలో పలువురు ప్రముఖులకు అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర సమాచార సాంకే తిక శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్, ఎమ్మెల్సీ టి.జీవన్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య, ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి, ఎమ్మెల్సీ అమీర్ అలీ ఖాన్, సురభి వాయ్ దేవి, మాజీ ఎంపీ కేవీపీ రామ చంద్రరావు, పీవీ ప్రభాకర్, తెలంగాణ సాంస్కృతిక సారథి చై ర్మెన్ డా.వెన్నెల గద్దర్ తదితర ప్రముఖులు పాల్గొంటారని ఆయన తెలిపారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**నవతెలంగాణ-ధూల్‌పేట్**

పూల్ బాగ్ పేట్ల బుర్జ్ పత్మాస్ ప్రార్ధన మందిరంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చార్మినార్ ఎమ్మెల్యే మీర్ జుల్ఫికర్ అలీ పాల్గొని మందిరం పెద్దలకు, సంఘస్తులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

**బహదూర్‌పూరలో**

చందూలాల్ బరాదరిలో పత్మాస్ ప్రేయర్ హౌస్ ఆధ్వర్యంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. క్రిస్మస్ ప్రత్యేకతను సంఘ పెద్దలు బ్రదర్ తిమ్మోతి, బ్రదర్ డానియల్ ప్రకటించారు.



**క్రిస్మస్ సువార్త ర్యాలీ..**

క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని పూల్ బాగ్‌పెట్ల బుర్జ్ పత్మాస్ చర్చ్ ఆధ్వర్యంలో ఆరాధన అనంతరం పురాణ పూల్, బేల, పెట్ల బుర్జ్ పోలీస్ లైన్ మార్గం గుండా క్రిస్మస్ సువార్త ర్యాలీ నిర్వహించారు. క్రిస్మస్ పాటలు, శుభాకాంక్షలు తెలుపుతూ ఆయన పుట్టుక మాటలు ప్రకటించారు.

## ఎస్ఎస్ఏ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం

- ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం



**నవతెలంగాణ-ముషీరాబాద్**

రెండు మూడు రోజుల్లో ఎస్ఎస్ఏ ఉద్యోగుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని ప్రొఫెసర్ కోదండరాం తెలిపారు. కేజీబీవీ, యూఆర్ఎస్, సమగ్ర శిక్ష ఉద్యోగులు, గిరిజన సంక్షేమ శాఖలోని ఆశ్రమ పాఠశాలల కాంట్రాక్టు రెసిడెన్షియల్ టీచర్లను (సీఆర్టీ) రెగ్యులరైజ్ చేస్తూ మినిమమ్ పే స్కేల్ అమలు చేయాలని కేజీబీవీ, యుఆర్ఎస్, సమగ్ర శిక్ష ఉద్యోగుల, గిరిజన సంక్షేమ శాఖలోని ఆశ్రమ పాఠశాలల కాంట్రాక్టు రెసిడెన్షియల్ టీచర్ల (సీఆర్టీ) న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ నిర్వహిస్తున్న సమ్మెకు మద్దతుగా తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టీపీటీఎఫ్) ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం, ఆర్ట్స్ కాలేజ్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సి.కాశీం, తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ కన్వీనర్ కె.లక్ష్మీనారాయణ, సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ.. మూడు రోజులలో ఎస్ఎస్ఏ ఉద్యోగుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవడం జరుగుతుందని, ఈ సమస్య పరిష్కారంలో కేంద్ర ప్రభుత్వ బాధ్యత ఉండి రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి ఎస్ఎస్ఏ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాల్సిన అవసరం ఉందని తాను తెలియజేయడం జరిగింది. ప్రొఫెసర్ సి కాశీం మాట్లాడుతూ..విద్యారంగంలో ముఖ్యంగా ఉపాధ్యాయుల విషయంలో శ్రమ దోపిడీ కొనసాగడం దుర్మార్గమైన విధానమని ప్రభుత్వాలను దుయ్యబట్టారు. తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ కన్వీనర్ కె లక్ష్మీనారాయణ మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యారంగాన్ని విధ్వంసం చేసిందని ఆ కారణంగా అనేక సమస్యలు ఉన్నాయన్నారు. టీపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ అనిల్ కుమార్ మాట్లాడుతూ సమ్మె చేస్తున్న ఎస్ఎస్ఏ ఉద్యోగులను చర్చలకు పిలిచి వారి న్యాయమైన సమస్యలు పరిష్కరించి సమ్మె విరమింప చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నన్నెబోయిన తిరుపతి మాట్లాడుతూ ఎస్ఎస్ఏ ఉద్యోగులు, ఉపాధ్యాయనీలను, ఆశ్రమ పాఠశాలల సీఆర్‌లను రెగ్యులరైజ్ చేయాల్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో టీపీటీఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు పి.మహేందర్‌రెడ్డి, పి నారాయణమ్మ, లక్ష్మయ్య యాదవ్, ఆత్రం భుజంగరావు, ఆర్.రమేష్, యస్. విజయ్, బోగ రమేశ్, డి.రాజయ్య, ఫెడరేషన్ సీనియర్ నాయకులు టి. హనుమాండ్లు, యస్. రాజేందర్, సిహెచ్. రాములు, ఎ. రాంచంద్రం, సమగ్ర శిక్ష ఉద్యోగ సంఘ నాయకులు బిందు, స్వప్న ,దుర్గం శ్రీనివాస్, మొగిలిచర్ల శ్రీనివాస్, కనుకుల రమేష్, ఫాతిమా అనిల్ నిర్మల స్వరూపారాణి, సునీత తదితరులు పాల్గొన్నారు.

# ఛాందస భావాలను ధిక్కరించిన సత్యవతి

**వేములపల్లి సత్యవతి... ఈ కాలపు కార్యకర్తలకు ఆమె ముఖ పరిచయం లేకపోయినా ఆమె రచనల ద్వారా సుపరిచితులే. 2004 నుండి చైతన్య మానవి పత్రికకు స్త్రీల వీరోచిత గాథలు, జీవితాలకు సంబంధించి జాతీయ, అంతర్జాతీయ ఉద్యమాలను అందిస్తూ వచ్చారు. అవి చదివిన మాకు ఈ వయసులో ఇంత సమాచారాన్ని ఎలా సేకరించగలరనిపించేది. పత్రిక ఒకరోజు ఆలస్యమైతే ఫోన్ చేసి పత్రిక రాలేదని అడిగేవారు. మృదు స్వభావి. ఐద్వా కార్యకర్తలను అమితంగా గౌరవించేవారు. అక్షరాలతో సమాజాన్ని మార్చగలం అని బలంగా నమ్మే ఆమె ఇటీవలె తన 92వ ఏట అనారోగ్యంతో మరణించారు.**



సత్యవతి సూర్యాపేట తాలూకాకు 3,4 కిలోమీటర్ల దూరంలోని బీబీ గూడెంలో పుట్టారు. ఆనాడు నైజాం నిరంకుశ పరిపాలనలో చదువుకునే అవకాశాలుండేవి కావు. పల్లెల్లో బడులుండేవి కావు. తాలూకా కేంద్రాల్లో 5వ తరగతి వరకు, జిల్లా కేంద్రంలో హైస్కూలు వరకు ఉండేది. అటువంటి పరిస్థితుల్లో ఇసుకలోనే ఆమె అ,ఆ నేర్చుకున్నారు. ఆమెకు చదువు కోవాలనే కోరిక బలంగా ఉండేది. చిన్నతనంలో అమ్మమ్మ ఊరైన కృష్ణాజిల్లా కాటూరులో ప్రాథమిక విద్య నభ్యసించారు. పదేండ్లు రాగానే తల్లిదండ్రులు కాటూరు నుండి బీబీ గూడెం తీసుకెళ్లారు. అంతటితో ఆమె చదువు ఆగిపోయింది. 'ఆడవాళ్లు చదివి ఊళ్లు ఏలాలా? ఉద్యోగాలు చేయాలా? ఉత్తరం ముక్క చదవటం వస్తే చాలు' అనుకునే రోజులవి. ఆడ పిల్లలకు చదువుకునే అవకాశాలు ఉండేవి కావు. డబ్బున్న కుటుంబాల్లో పిల్లలకు ట్యూషన్ మాస్టారును పెట్టి చదివించేవారు.

## మార్పువైపు...

సత్యవతి బాబాయి వేములపల్లి భాస్కరరావు ఉస్మానియా యూనివర్సిటీలో గ్రాడ్యుయేట్ పట్టా పుచ్చుకున్నారు. నైజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ఆంధ్ర మహాసభ ఏర్పడింది. వారితో భాస్కరరావుకు సన్నిహిత సంబంధాలు ఉండేవి. జాతీయోద్యమ పుస్తకాలు, పత్రికలు ఇంటికి తెచ్చేవారు. వాటిని ఆమె కూడా చదివేవారు. గోర్కీ 'అమ్మ' నవల, తాపీ ధర్మారావుగారు మద్రాసు నుండి ప్రచురించే 'గృహలక్ష్మి' పత్రిక చదివి జాతీయోద్యమంలో పాల్గొనాలనే కోరిక బలంగా ఉండేదని, మార్పు వైపు మనసు పరిగెడుతోందని, నైజాం వ్యతిరేక ఉద్యమంలో పాల్గొనాలని కోరిక బలపడుతోందని ఆమె స్వీయ రచనలో రాసుకున్నారు.

## మహిళా సంఘంలో...

ట్యూషన్ మాస్టారు సుబ్బారావు సాయంతో ఇల్లు దాటి విజయవాడలో కమ్యూనిస్టు పార్టీ ఆఫీసుకి చేరుకున్నారు. తన మనోభావాలను నాయకుల ముందు వ్యక్తపరిచారు. 1943 నుండి 1948 వరకు విజయవాడలో డా॥అచ్చమాంబ, మానికొండ సూర్యవతి, చంద్ర సావిత్రీదేవి, తాపీ రాజమ్మతో కలిసి మహిళా సంఘంలో పని చేశారు. కమ్యూనిస్టు పార్టీపై నిషేధం విధించటంతో పార్టీ నాయకత్వం అజ్ఞాతంలోకి వెళ్లింది. దాంతో సత్యవతి అమ్మమ్మ ఊరు కాటూరు చేరుకున్నారు. అప్పట్లో పామర్రు దగ్గర ఉన్న కొండపర్రు గ్రామంలో యలమంచు వెంకటేశ్వరావు విద్యావనం అనే స్కూలు నిర్వహిస్తున్నారు. చదువుకోవాలనే ఆమె కోరికను మేమేమామతో చెప్పడంతో విద్యావనంలో చేర్పించారు. 1948 సెప్టెంబర్ 17న తెలంగాణా విమోచకం జరిగింది. అజ్ఞాత వాసంలో ఉన్న వారు ఇళ్లకు చేరుకున్నారు.



### తిరుగుబాటు

కడప జిల్లా కనపర్తి వరలక్ష్మి ఆనాడు ఆడపిల్లల బడి నడపటం ఆమెను ప్రభావితం చేసింది. గుమ్మడుల దుర్గాబాయమ్మ ఎల్.ఎల్.బి పట్టా పుచ్చుకుని దిగిన ఫొటో పత్రికల్లో ముద్రించారు. అది చూసిన తర్వాత ఆమెలో చదువు కోవాలనే కోరిక మరింత బలపడింది. అయితే ఆమెకు 14 ఏండ్ల రావటంతో ఇంట్లో పెండ్లి ప్రయత్నాలు మొదలు పెట్టారు. 'దాన్ని తప్పించుకోవటం ఎలా?' అని మథనపడ్డారు. చివరికి బూజు పట్టిన చాంధసభావాలపై తిరుగుబాటు చేయాలని నిర్ణయించుకున్నారు. బలవంతపు పెండ్లి వద్దని అంత చిన్న వయసులోనే ఎదిరించి విజయం సాధించారు.

## విశ్లేషణాత్మక వ్యాసాలు

మహబూబ్‌నగర్ జిల్లాలో నైజాం వ్యతిరేక పోరాటంలో పాల్గొన్న పొట్లూరి వెంకటేశ్వరరావు (వెంపో)తో ఆమెకు ఏర్పడిన పరిచయం వివాహానికి దారితీసింది. బీబీనగర్‌లో పెద్దల సమక్షంలో పూలదండలతో వివాహం చేసుకున్నారు. తన భావాలతో ఉన్న వ్యక్తి భర్త అయినందుకు సంతోషపడ్డారు. బతుకు తెరువు కోసం నల్గొండలో హిందీ టీచర్‌గా పని చేశారు. ఉద్యమాల్లో పని చేయలేక పోయానని బాధపడేవారు. 'పోరాటాలు చేస్తాం, ప్రజా సమస్యలపై అధ్యయనం చేస్తాం. కానీ వాటిని విశ్లేషించి రాయటం కష్ట సాధ్యమనుకుంటాం' అనేవారు తెలంగాణా సాయుధ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం. ఆ లోటును సత్యవతి భర్తీ చేశారు. తెలంగాణా సాయుధ పోరాటంలో 'మహిళా వీర గాథలు' చాలా వివరణాత్మకంగా రాశారు. స్వాతంత్ర్యోద్యమంలో 'శ్రీమతి కామా' గురించి స్ఫూర్తినిచ్చే విధంగా రాశారు. అలాగే తాపీ రాజమ్మ గురించి కూడా అద్భుతంగా రాశారు. 'అమ్మలకు ఆదరణలు - నిరాదరణలు' అనే వ్యాసంలో 'నిన్ను కన్నవారు నీ ఎదుట ఉండగా కూడు, గుడ్డ పెట్టి కొలవ లేవు, నీవు చూడలేని దేవుడున్నాడనుచు కూడు గుడ్డ పెట్టి కొలవనేల' అంటారు.

## ఆలోచింపజేసేలా...

ప్రపంచీకరణ తర్వాత అమ్మ పరిస్థితి ఎలా ఉందో ఐదుగురు అమ్మల గురించి సోదాహరణంగా రాశారు. అలాగే సతీసహగమనాన్ని రూపుమామేందుకు ఎంతో కృషి చేసిన రాజా రామ్మోహనరాయ్ గురించి చాలా వివరణాత్మకంగా రాశారు. 'దేశం కోసం' వ్యాసంలో కాన్పూర్‌లో స్వాతంత్ర్య పోరాటంలో జరిగిన ఒక బాలుడి ఉదంతాన్ని రాసిన వ్యాసం పాలకుల కనువిప్పు కలిగించేలా ఉంది. 1996లో చట్ట సభల్లో మహిళా రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టినపుడు చేసిన రభస, మహిళలపై ఆనాడు చేసిన వ్యాఖ్యలు పితృస్వామ్య ధోరణులు ఏ రకంగా ప్రతిబింబిచాయో కండ్లకు కట్టినట్టు రాశారు. 'నా మొగుడేగా కొట్టిండు' రచనలో గృహహింస రక్షణ చట్టం వచ్చినా దాని అమలు తీరు తెన్నులు పట్టించుకోని పాలకులను, పురుషహంకారం గురించి ఇద్దరు వ్యక్తుల మధ్య సంభాషణల రూపంలో రచించారు. పరభాషా వ్యామోహాలు కొట్టుకుపోయి మాతృ భాషను మరవద్దు అంటూ రాశారు.

## బహుముఖంగా...

ఆమె ప్రతి రచనా ఆలోచింపచేసేదిగా, విజ్ఞానాన్ని అందించేదిగా ఉండేది. ఇలా తెలియని అనేక కొత్త విషయాలను సరళమైన భాషలో పాఠకులకు అందించేవారు. ఇలా ప్రత్యక్షంగా ఉద్యమాల్లో ఆమె పాల్గొనకపోయినా తన సాహిత్యంతో మహిళల్లో చైతన్యం నింపేవారు. ఆమె రాసిన వ్యాసాల సంకలనాలను రెండు తెలుగు రాష్ట్రాల ఐద్వా కమిటీల ఆధ్వరంలో 'మహిళా దృక్పథం' పేరుతో 2018లో ప్రచురించారు. ఉద్యమకారిణిగా, సంస్కరణవాదిగా, రచయితగా, ఉపాధ్యాయురాలిగా, హేతువాదిగా బహుముఖంగా సమాజానికి, ముఖ్యంగా మహిళాలోకానికి ఉపయోగపడే జీవనయానం సాగించిన వేములపల్లి సత్యవతికి ఐద్వా జోహార్లు అర్పిస్తుంది.

- కె.స్వరూపరాణి

## ఇంట్లోనే ఇలా..

**త**రచూ మౌత్ వాష్‌లను కొనుగోలు చేయాలంటే కాస్త ఇబ్బందికరమైన విషయంగానే చెప్పొచ్చు. ముఖ్యంగా మార్కెట్లో లభించే మౌత్ వాష్‌లు కాస్త ధర ఎక్కువగానే ఉంటాయి. అయితే మౌత్ వాష్‌లు అంటే మార్కెట్లో ఎక్కువ ధరకు లభించేవి మాత్రమే కాదు, ఇంట్లో లభించే సహజ వస్తువులు కూడా మౌత్ వాష్‌లుగా ఉపయోగపడుతాయి. వాటికి సంబంధించి కొన్ని వివరాలు....



సాధారణంగా చలికాలంలో దంతాలు సెన్సిటివ్‌గా మారుతాయి. ఇలాంటి సమయంలో సాల్ట్, బేకింగ్ సోడాతో చేసిన మౌత్ వాష్‌లు బాగా ఉపయోగపడతాయి. ఇందుకోసం ఒక గ్లాస్ నీటిలో అర చెంచా ఉప్పు, అర చెంచా బేకింగ్ సోడా వేసి కలపాలి. దీంతో నోటిని శుభ్రం చేసుకుంటే నోరు శుభ్రంగా ఉంటుంది. ఇది మంచి యాంటీ బ్యాక్టీరియల్‌గా పనిచేస్తుంది.

పంటి నొప్పితో బాధపడే వారికి ఉప్పు నీరు మంచి ఔషధం. ఉప్పులోని సోడియం ఇన్ఫెక్షన్‌తో పోరాడుతుంది. టేబుల్ స్పూన్ ఉప్పును గ్లాస్ నీటిలో కలిపి పుకిలిస్తే నోరు పంటి నొప్పికి చెక్ పెట్టొచ్చు.

నోటి దుర్వాసన సమస్యతో బాధపడే వారికి కొబ్బరి నూనె బెస్ట్ ఆప్షన్‌గా చెప్పొచ్చు. కొబ్బరి నూనె నోటి సంరక్షణలో ముఖ్యపాత్ర పోషిస్తుంది. ప్యూర్ కొబ్బరి నూనెను నీటిలో కలుపుకొని నోట్లో వేసుకొని పదిహేను నిమిషాలు పుక్కిలించాలి. ఇలా చేస్తే నోటి దుర్వాసనకు చెక్ పెట్టొచ్చు.

ఇక నోటి పూతతో బాధపడే వారు పసుపుతో చేసిని మౌత్ వాష్‌ను ఉపయోగిస్తే మంచి ఫలితం ఉంటుంది. నోటి పూత, మౌత్ అల్సర్ వంటి సమస్యలు దూరమవుతాయి. చిగుళ్ల వాపును తగ్గించడంలో ఉపయోగపడుతుంది. ఈ మౌత్ వాష్‌ను తయారు చేసుకోవడానికి 4 లవంగాలను కప్పు నీటిలో నానబెట్టాలి, దానిలో కొంచెం పసుపు, అర టేబుల్ స్పూన్ బేకింగ్ సోడా వేసి కలపాలి. దీనిని నోట్లో వేసుకొని పుక్కిలించాలి.

# ఏపీలో అల్పపీడనం ప్రభావం..

## గంటకు 65 కి.మీ. వేగంతో గాలులు: విశాఖ వాతావరణ కేంద్రం

**విశాఖ:** బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర అల్పపీడనం.. బలహీనపడి ఏపీలో అల్పపీడనంగా మారిందని విశాఖ వాతావరణ శాఖ అధికారిణి సుధావల్లి తెలిపారు. దీని ప్రభావంతో 1.5 కి.మీ. మేర ఉపరితల ఆవర్తనం ఏర్పడినట్టు పేర్కొన్నారు. అల్పపీడన ప్రభావంతో తీరం వెంబడి గంటకు 65 కి.మీ. వేగంతో బలమైన గాలులు వీచే అవకాశం ఉందని తెలిపారు. ఇప్పటికే రాష్ట్రంలోని అన్ని పోర్టుల వద్ద మూడో ప్రమాద హెచ్చరిక జారీ చేసినట్టు చెప్పారు. మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని సూచించారు. వచ్చే 24 గంటలు నెల్లూరు జిల్లాలో భారీ వర్షాలు కురిసే సూచనలున్నాయని పేర్కొన్నారు. రానున్న రెండ్రోజులు రైతులు అప్రమత్తంగా ఉండాలన్నారు.

# కమ్యూనిస్టుల పురోగమనమే దేశానికి రక్ష

(మొదటిపేజీ తరువాయి)

తెలిపారు. కమ్యూనిస్టుల పోరాట ఫలితంగానే అనేక చట్టాలొచ్చాయని అనేక సంక్షేమ పథకాలు అమలయ్యాయని తెలిపారు. కమ్యూనిస్టుల త్యాగాలతో తెలంగాణ పునీతమైందన్నారు. భారత దేశ కమ్యూనిస్టు ఉద్యమ చరిత్రలో ఖమ్మం జిల్లాకు ఒక ప్రత్యేక స్థానం ఉందన్నారు. భవిష్యత్‌లో కమ్యూనిస్టుల ఐక్యత విలీనానికి సీపీఐ కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బాగం హేమంతరావు, సీపీఐ సీనియర్ నాయకులు పువ్వాడ నాగేశ్వరరావు, సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ ఛైర్మెన్ మహ్మద్ మౌలానా తదితరులు పాల్గొన్నారు.

# హలో టీచర్..చలో నల్లగొండ

(మొదటిపేజీ తరువాయి)

మధ్యాహ్నం 2.30 గంటలకు జరిగే విద్యా సదస్సుకు టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి అధ్యక్షత వహిస్తారు. ఆహ్వానసంఘం ఉపాధ్యక్షులు ఎడ్ల సైదులు వక్తలను వేదికపైకి ఆహ్వానిస్తారు. ఈ సదస్సులో సీనియర్ పాత్రికేయులు కె శ్రీనివాస్, ప్రముఖ రాజకీయ విశ్లేషకులు ప్రొఫెసర్ కె నాగేశ్వర్, జేఎన్‌యూ విద్యార్థి సంఘం పూర్వ అధ్యక్షులు అయిషీ ఘోష్ పాల్గొని వివిధ అంశాలపై ప్రసంగిస్తారు. అనంతరం అదేరోజు సాయంత్రం ఆరు గంటలకు సాంస్కృతిక కార్యక్రమాలను ప్రముఖ సినీ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ ప్రారంభిస్తారు. ఈనెల 29,30 తేదీల్లో ప్రతినిధుల సభ జరుగుతుంది. 600 మంది ప్రతినిధులు, ఆహ్వానితులు, పరిశీలకులు హాజరవుతారు.

### సమస్యల పరిష్కారం కోసం నిరంతర పోరాటాలు

రాష్ట్రంలో విద్యారంగంలో నెలకొన్న పరిణామాలు, ఉపాధ్యాయ, ఉద్యోగుల సమస్యలపై ప్రధానంగా చర్చిస్తారు. వాటిపై చర్చించి అవసరమైన తీర్మానాలు, భవిష్యత్ కార్యాచరణను రూపొందిస్తారు. రాబోయే రెండేండ్లకు టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర నూతన కమిటీని, కుటుంబ సంక్షేమ నిధి పాలకవర్గాన్ని ఎన్నుకుంటారు. రాష్ట్రంలో విద్యారంగ, ఉపాధ్యాయులు, ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం టీఎస్‌యూటీఎఫ్ నిరంతరం పోరాటాలు నిర్వహించింది. స్వతంత్రంగా, ఐక్య ఉద్యమాలు నిర్మించింది. వాటి ఫలితంగా ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీలు జరిగాయి. ఎమ్మెల్సీ నర్సిరెడ్డి చొరవ, టీఎస్‌యూటీఎఫ్ ప్రాతినిధ్యం చేయడంతో కేజీబీవీ ఉపాధ్యాయులు, మోడల్ స్కూల్ టీచర్లకు బదిలీలను ప్రభుత్వం చేపట్టింది. గురుకుల ఉపాధ్యాయులకు పదోన్నతులు, బదిలీలు నిర్వహించింది. అయితే కామన్ సర్వీస్ రూల్స్ సమస్య ఇంకా పెండింగ్‌లోనే ఉన్నది. ఇంకోవైపు ఉద్యోగులు, ఉపాధ్యాయులు అనేక సమస్యలతో ఇబ్బంది పడుతున్నారు. పీఆర్సీ నివేదిక ఇవ్వకపోవడం, డీఏలు, వివిధ రకాల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. వాటి పరిష్కారంపైనా ఈ మహాసభల్లో చర్చిస్తారు. సీపీఎస్ రద్దు చేస్తామనీ, 317 జీవో బాధితులకు న్యాయం చేస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని టీఎస్‌యూటీఎఫ్ కోరుతున్నది. ప్రభుత్వ విద్యారంగం బలోపేతంపై ప్రధానంగా చర్చిస్తారు. విద్యార్థుల నమోదు పెరగడానికి ఎలాంటి చర్యలు తీసుకుంటే బాగుంటుందో చర్చించి ప్రభుత్వానికి నివేదికను సమర్పిస్తారు. ప్రభుత్వ పాఠశాలలపై పర్యవేక్షణ వ్యవస్థను మెరుగుపర్చాలనీ, మౌలిక వసతులను కల్పించే అంశాలపైనా చర్చిస్తారు. వీటన్నింటిపై చర్చించి కార్యాచరణ ప్రణాళికను రూపొందిస్తారు.

# ఒరిజినల్ ఫైల్స్ సమర్పించండి

(మొదటిపేజీ తరువాయి)

ఆదేశాలతో వారి పేర్లు బయటికి వచ్చాయి. కాగా నాగం జనార్ధన రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు చివరిసారిగా 2022 ఆగస్ట్ 25న విచారణ జరిపింది. పిటిషన్‌ను అనుమతించవద్దంటూ ప్రతివాదులు రెండు ప్రాథమిక అభ్యంతరాలు లేవనెత్తారు. నాగం న్యాయవాది నేహా రథి 'ది ప్రింట్' పోర్టల్ ప్రతినిధితో మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఇరు పక్షాల వాదనలను సుదీర్ఘంగా విన్నదని, అనంతరం ఒరిజినల్ ఫైల్స్‌ను సమర్పించాలని ఆదేశించిందని తెలిపారు. నాగం తన పిటిషన్‌లో ఇచ్చిన వివరాల ప్రకారం...ఎత్తిపోతల ప్రాజెక్టుపై తెలంగాణ ప్రభుత్వం 2014న ఆర్డర్ జారీ చేసింది. ప్రాజెక్టుకు సంబంధించి సవివరమైన నివేదికను సమర్పించే బాధ్యతను ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా (ఈఎస్‌సీఐ)కి అప్పగించింది. 2015 డిసెంబరులో ఈ సంస్థ నివేదిక అందజేసింది. ప్రాజెక్టుకు సంబంధించిన నాలుగు దశలకూ యంత్ర పరికరాల నిమిత్తం రూ.5,960.79 కోట్ల వ్యయం అవుతుందని అంచనా వేసింది. అయితే సరైన పద్ధతులు, నిబంధనలు పాటించకుండా ఈ మొత్తాన్ని చట్టవిరుద్ధంగా రూ.8,386.86 కోట్లకు సవరించారని, దీంతో ప్రభుత్వానికి రూ.2,426.07 కోట్ల నష్టం వచ్చిందని నాగం ఆరోపించారు. ఈఎస్‌సీఐ అంచనాలు అందిన రోజల వ్యవధిలోనే అంచనాలను పెంచారని, ఆ తర్వాత సాంకేతిక అనుమతులు మంజూరు చేశారని వివరించారు. 'ఎలాంటి పరిశీలన జరపకుండా అంచనాలను పెంచారని, ఈ విషయంలో తొందరపాటు ప్రదర్శించారని ఆర్‌టీఐ ద్వారా ఫిర్యాదుదారుకు అందిన సమాచారం చెబుతోంది' అని సుప్రీంకోర్టులో దాఖలు చేసిన అప్పీలులో నాగం వివరించారు. నాగం అప్పీలు ప్రతి 'ది ప్రింట్'కు అందుబాటులోకి వచ్చింది. యంత్ర పరికరాల ఏర్పాటుకు సంబంధించిన రేట్లను నిర్ణయించడానికి అశాస్త్రీయ పద్ధతిని అనుసరించారని, దానికి బదులు జాతీయంగా, అంతర్జాతీయంగా కొటేషన్లు ఆహ్వానించి ఉండాల్సిందని నాగం అభిప్రాయపడ్డారు. ఎంఈఐఎల్, బీహెచ్‌ఈఎల్ మధ్య కుదిరిన ఉమ్మడి భాగస్వామ్య ఒప్పందంలో ఉన్న లోపాలను ఆయన తన పిటిషన్‌లో ప్రస్తావించారు. ప్రైవేటు కంపెనీకి లబ్ధి చేకూర్చే ఉద్దేశంతోనే ఒప్పందాన్ని రూపొందించారని ఆరోపించారు. కేటాయించిన పనితో పోలిస్తే మేఘా కంపెనీకి అధిక చెల్లింపులు జరిపారని నాగం ఎత్తిచూపారు.

# దొందూ..దొందే..!

(మొదటిపేజీ తరువాయి)




సాగుతున్న ఆశా వర్కర్ల బస్సు జాతా గురువారం ఖమ్మం చేరుకుంది. ఈ సందర్భంగా జాతాకు సీఐటియూ కార్మికులు, ఆశా వర్కర్లు, ఇతర ప్రజాసంఘాల నేతలు ఘన స్వాగతం పలికారు. తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్ నుంచి మంచికంటి భవనం వరకు ప్రదర్శన నిర్వహించారు. అనంతరం తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు జే.మంగ అధ్యక్షతన సభ జరిగింది. ఈ సభలో తమ్మినేని మాట్లాడుతూ కాంగ్రెస్ తమ పార్టీ అధికారంలోకి వస్తే మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని, ఆశాలకు వేతనాలు పెంచడంతో పాటు ఉద్యోగ భద్రత కల్పిస్తామని ఎన్నికల మ్యానిఫెస్టోలో పొందుపర్చిందన్నారు. ఆశాల ఓట్లతో గెలిచిందన్నారు. కానీ వారి సమస్యలు మాత్రం నేటికీ పరిష్కరించలేదన్నారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం దారికొచ్చి ఆశాల సమస్యలు పరిష్కరించాలని ఆశిస్తున్నామని, ఒకవేళ పరిష్కరించకపోతే ఎలాగైనా పోరాడి సాధిస్తామని అన్నారు. అలాంటి కృషి చేయడానికి ఐక్యతగా ఉండాలని, చీలికలు పెట్టడానికి పాలకులు ప్రయత్నం చేస్తారని, పార్టీలకతీతంగా ఆశాలు ఉండాలని కోరారు. యాత్ర ముగిసేలోగే ఈ సమస్యలు పరిష్కారం కావాలని ముఖ్యమంత్రికి లేఖ రాయనున్నట్టు తెలిపారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వర్గానికి వ్యతిరేకంగా నడుస్తున్నాయని విమర్శించారు. నయా ఉదారవాద ఆర్థిక విధానాలు, ప్రపంచ బ్యాంకు విధానాలు అమల్లోకి వచ్చిన తర్వాత కొత్తగా వచ్చే సమస్యల పరిష్కారం కోసం కాకుండా గతంలో సాధించిన హక్కులను కోల్పోకుండా పోరాడాల్సిన పరిస్థితులు వచ్చాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా కార్మికుల అణిచివేత...ఎలా దోపిడీ చేయాలి... కార్పొరేట్ సంస్థలకు ఎలా సహకరించాలనే ఆలోచనలే తప్ప కార్మికుల బతుకులను బాగుచేసే ఆలోచనలు చేయడం లేదన్నారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఎందుకు సమర్థించామంటే కేంద్రంలో ఇంతకంటే పెద్ద బ్రహ్మ రాక్షసి బీజేపీ ఉందని తెలిపారు. బీజేపీ మత పార్టీ అని, దేశాన్ని విచ్ఛిన్నం చేయాలని, ముక్కలు చేయాలని కోరుకునే ఫాసిస్ట్ పార్టీ అని అన్నారు. మైనార్టీలను అణగదొక్కాలనే పార్టీ బీజేపీ అని, అందుకే ఆ పార్టీ అధికారంలోకి రాకుండా ఉండాలంటే కమ్యూనిస్టులకు శక్తి సరిపోదని, తప్పని పరిస్థితిలో కాంగ్రెస్‌ను సమర్థించాల్సి వచ్చిందే తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికులను ఉద్ధరిస్తుందని కాదని అన్నారు. సమస్యలు పరిష్కారం కావాలంటే పోరాటాలు ఒక్కటే మార్గమన్నారు. సీఐటీయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, యాత్ర రథసారధి, ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పి.జయలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్రంలోని ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని, ఫిక్స్‌డ్ వేతనం రూ.18వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మికుల సమస్యలను, స్కీం వర్కర్ల, ఆశా వర్కర్లు సమస్యలను పరిష్కరించకుండా సమస్యలను పక్కదారి పట్టిస్తోందని విమర్శించారు. సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జే.వెంకటేష్ తదితరులు మాట్లాడారు. కొత్తగూడెంలోనూ ఆశావర్కర్లు భారీ ర్యాలీ నిర్వహించిన తరువాత సభ జరిగింది. ఇందులో సీపీఐ(ఎం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు మాట్లాడారు.

# బీజేపీ ఖాతాలోనే అధిక విరాళాలు

## గతేడాది రెండు వేల కోట్లకు పైగా నిధులు

**న్యూఢిల్లీ :** గత ఆర్థిక సంవత్సరంలో బీజేపీకి రూ.2,244 కోట్ల విరాళాలు లభించాయి. 2022-23లో ఆ పార్టీకి వచ్చిన విరాళాలతో పోలిస్తే ఇది మూడు రెట్లు అదనం. బీజేపీకి ప్రుడెంట్ ఎలక్టొరల్ ట్రస్ట్ అందరి కంటే అధిక మొత్తంలో విరాళం అందించింది. గత ఆర్థిక సంవత్సరంలో కాంగ్రెస్‌కు రూ.288.9 కోట్ల విరాళాలు అందాయి. 2022-23లో కాంగ్రెస్‌కు వచ్చిన విరాళాల మొత్తం రూ.79.9 కోట్లు మాత్రమే. బీజేపీకి రూ.20,000, ఆ పైన విరాళం అందించిన వారిలో వ్యక్తులు, ట్రస్టులు, కార్పొరేట్ సంస్థలు ఉన్నాయి. 2023-24లో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు అందిన విరాళాల వివరాలు ఇప్పుడు ఎన్నికల కమిషన్ వెబ్‌సైటులో అందుబాటులో ఉన్నాయి. ప్రుడెంట్ ఎలక్టొరల్ ట్రస్ట్ నుండి బీజేపీకి రూ.723.6 కోట్లు, కాంగ్రెస్‌కు రూ.156.4 కోట్ల విరాళాలు అందాయి. 2022-23లో ప్రుడెంట్ ట్రస్ట్‌కు అధిక మొత్తంలో విరాళాలు అందించిన వారిలో మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రా లిమిటెడ్, సెరమ్ ఇన్‌స్టిట్యూట్, ఆర్సెలర్ మిట్టల్ గ్రూప్, భారతి ఎయిర్‌టెల్ ఉన్నాయి. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ప్రకటించిన మొత్తం విరాళాల వివరాలలో ఎన్నికల బాండ్ల ద్వారా అందిన విరాళాలను చేర్చలేదు. తమకు ఎన్నికల బాండ్ల ద్వారా లభించిన విరాళాల సమాచారాన్ని కొన్ని ప్రాంతీయ పార్టీలు 2023-24లో స్వచ్ఛందంగా ప్రకటించాయి. వీటిలో బీఆర్‌ఎస్, డీఎంకే, వైసీపీ, జేఎంఎం ఉన్నాయి. గత ఆర్థిక సంవత్సరంలో అన్ని పార్టీల కంటే బీజేపీకే అత్యధికంగా విరాళాలు సమకూరాయి. అంతకు ముందు సంవత్సరంతో పోలిస్తే గత ఏడాది బీజేపీకి 212 శాతం ఎక్కువగా విరాళాలు అందాయి. ఎలక్టొరల్ ట్రస్టుల ద్వారా ఆ పార్టీకి సమకూరిన మొత్తం రూ.850 కోట్లు. గత ఆర్థిక సంవత్సరంలో ప్రుడెంట్ ట్రస్ట్ బీఆర్‌ఎస్, వైసీపీకి కూడా విరాళాలు ఇచ్చింది. ఈ రెండు పార్టీలు ఎన్నికలలో పరాజయం పాలైన విషయం తెలిసిందే. ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పుడు అధికారంలో ఉన్న టీడీపీకి ప్రుడెంట్ ట్రస్ట్ నుండి రూ.33 కోట్ల విరాళం అందింది. గత సంవత్సరం బీజేపీకి విరాళాలు అందించిన సంస్థలలో ఫ్యూచర్ గేమింగ్ అండ్ హోటల్ సర్వీస్ ఒకటి. ఇది లాటరీ కింగ్ ఆఫ్ ఇండియాగా పేరుగాంచిన శాంటినో మార్టిన్‌కు చెందిన సంస్థ. మనీ లాండరింగ్ ఆరోపణలు ఎదుర్కొంటున్న మార్టిన్‌పై ఈడీ, ఐటీ అధికారులు దృష్టి సారించారు.



# టాలీవుడ్ ఓ బ్రాండ్ కావాలి

(మొదటిపేజీ తరువాయి)

తమ అభిప్రాయాలను పంచుకున్నారు. అనంతరం సీఎం మాట్లాడుతూ "సినీ పరిశ్రమ అభివృద్ధిపై అనుమానాలు, అపోహలు వద్దు. మా ప్రభుత్వం ఇండస్ట్రీకి ఎల్లప్పుడూ అండగా ఉంటుంది. సినీ పరిశ్రమను ప్రోత్సహించడమే మా ముఖ్య ఉద్దేశం. రాష్ట్రంలో ఎనిమిది సినిమాలకు మా ప్రభుత్వం ప్రత్యేక జీవోలు ఇచ్చింది. పుష్ప సినిమాకు పోలీసు గ్రౌండ్ కేటాయించాం. తెలుగు ఇండస్ట్రీకి ఒక బ్రాండ్ సృష్టించాలనే ఈ నిర్ణయం తీసుకున్నాం. తెలంగాణలో అవార్డులు ఇవ్వడం లేదని తెలిసి గద్దర్ అవార్డును తీసుకొచ్చాం. రాష్ట్రంలో ఎక్కడైనా షూటింగ్ చేసుకుని హైదరాబాద్‌కు రెండు గంటల్లో వచ్చే సౌకర్యం ఉంది. ముంబయిలో వాతావరణం కారణంగా బాలీవుడ్ అక్కడ స్థిరపడింది. కాస్మోపాలిటన్ సిటీల్లో హైదరాబాద్ బెస్ట్ సిటీ. హాలీవుడ్, బాలీవుడ్ హైదరాబాద్ వచ్చేలా చర్యలు తీసుకుంటున్నాం. పరిశ్రమను నెక్స్ లెవల్‌కు తీసుకెళ్లడమే మా ఉద్దేశం" అని సీఎం వారికి వివరించారు. సినీ పరిశ్రమ కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలోనే అభివృద్ధి చెందిందని అన్నారు. స్టూడియోలకు స్థలాలు, నిర్మాణాలు, నివాస స్థలాలు, ఫిల్మ్ నగర్, చిత్రపురి కాలనీ, కార్మికులకు ఇండ్లు, ఇతర సౌకర్యాలు ఇచ్చామని గుర్తు చేశారు. ఆ వారసత్వాన్ని కొనసాగిస్తామని సీఎం హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రిగా చట్టాన్ని అమలు చేయాల్సిన బాధ్యతే తప్ప, వ్యక్తిగత ఇష్టాయిష్టాలు నాకు లేవని వ్యాఖ్యానించారు. "యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేసి ఉపాధి అవకాశాలను మెరుగుపరుస్తున్నాం. అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు చేసి నైపుణ్యాలను పెంచడం ద్వారా ఉద్యోగాలు కల్పిస్తున్నాం. 140 కోట్ల జనాభా ఉన్న దేశం ఒలింపిక్స్‌లో పతకాలు తెచ్చుకోలేకపోతోంది. స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేయబోతున్నాం. తెలుగు పరిశ్రమ తెలుగుకే పరిమితం కాకుండా అంతా కలిసి అభివృద్ధి చేద్దాం. మా ప్రభుత్వం సినిమా పరిశ్రమకు అండగా ఉంటుంది. సినిమా పరిశ్రమ కూడా తమ సామాజిక బాధ్యతను గుర్తు పెట్టుకోవాలి. ప్రభుత్వ కార్యక్రమాల్లో, రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలి. గంజాయి, డ్రగ్స్‌తో పాటు సామాజిక అంశాలపై సినిమా పరిశ్రమ ప్రచారం చేయాలి. తెలంగాణలోని ఎకో టూరిజం, టెంపుల్ టూరిజాన్ని ప్రమోట్ చేయండి" అని సీఎం వారికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అక్కినేని నాగార్జున, వెంకటేశ్, డి.సురేశ్‌బాబు, నితిన్, సాయిధరమ్‌తేజ్, రాఘవేంద్రరావు, అల్లు అరవింద్, సి.కల్యాణ్, నాగవంశీ, గోపీ ఆచంట, బీవీఎస్ ప్రసాద్, వంశీ పైడిపల్లి, నవీన్, రవిశంకర్, త్రివిక్రమ్, మురళీ మోహన్, హరీశ్ శంకర్, కొరటాల శివ, బోయపాటి శ్రీను, వేణు యెల్దండి, కిరణ్ అబ్బవరం తదితర సినీ ప్రముఖులు పాల్గొన్నారు.

# రూపాయే

(మొదటిపేజీ తరువాయి)

ఎగుమతుల తీరు, దిగుమతులు పెరగడం తదితర అంశాలు రూపాయి విలువను బక్కచిక్కేలా చేస్తోందని నిపుణులు పేర్కొంటున్నారు. డాలర్‌తో రూపాయి మారకం విలువ పడిపోవడంతో ఇప్పటికే వాహన కంపెనీలు ధరలు పెంచడాన్ని ప్రారంభించాయి. ఇదే బాటలో ఎలక్ట్రానిక్స్, చమురు, బంగారం, ఇతర దిగుమతి ఉత్పత్తులు భారం కానున్నాయి.

# జల రాకాసి సునామీకి 20ఏండ్లు !

**బందా ఏక్, ఇండోనేషియా :** ఆసియా దేశాల వ్యాప్తంగా లక్షలాదిమందిని పొట్టనబెట్టుకున్న జల రాకాసి సునామీ సంభవించి గురువారానికి సరిగ్గా 20ఏండ్లు. ఈ జల ప్రళయంలో 2,20,000మందికి పైగా మరణించారు. హిందూ మహా సముద్రం చుట్టుపక్కల తీర ప్రాంతాలన్నింటినీ కబళించేసిన రాకాసి అలలు మానవాళి చరిత్రలో కనివినీ ఎరుగని విషాదాన్ని కలిగించాయి.



నవీన్ పొలిశెట్టి

## అనగనగా ఒక రాజు పెళ్ళి..

నవీన్ పొలిశెట్టి నటిస్తున్న నూతన చిత్రం 'అనగనగా ఒక రాజు'. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ సమర్పిస్తోంది. నవీన్ పొలిశెట్టి పుట్టినరోజు సందర్భంగా ప్రీ వెడ్డింగ్ వీడియో టీజర్‌ను నిర్మాతలు రిలీజ్ చేశారు. ప్రీ వెడ్డింగ్ వీడియోలో నవీన్ పొలిశెట్టి పోషించిన రాజు పాత్ర తన వివాహానికి సిద్ధమవుతున్నట్లు చూపించారు. రాజు పెళ్ళి అంటే ఎలా ఉండాలి? అనే దాన్ని ఓ రేంజ్ చూపిస్తూనే, కాబోయే భార్యతో దిగే ఫొటో సెషన్‌ని వినోదాత్మకంగానే చూపించారు. మీనాక్షి చౌదరితో నవీన్ కెమిస్ట్రీ చక్కగా కుదిరింది. నూతన దర్శకుడు మారి దర్శకత్వంలో రూపొందుతున్న ఈచిత్రం నూతన సంవత్సరంలో ప్రేక్షకుల ముందుకు రానుంది అని చిత్ర యూనిట్ తెలిపారు.

# నవచిత్రం

## ఇలాగైతే బెస్ట్ మూవీస్ తీయలేం



మురళీమోహన్

'ప్రపంచ స్థాయి సినిమా చేయాలంటే ఖర్చు తప్పడం లేదు. సినిమా విడుదలైన వారం రోజుల్లోనే ఆ ఖర్చును రాబట్టుకోవాలి. అదనపు షోలు వేసుకోవడం అనేది ఇతర చిత్ర పరిశ్రమల్లోనూ ఉంది. బెనిఫిట్ షోలు వేయకపోతే నిర్మాత ఖర్చు పెట్టలేడు' అని సీనియర్ నటుడు మురళీమోహన్ ఓ ఛానెల్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో అన్నారు. గురువారం సీఎం రేవంత్‌రెడ్డితో చిత్ర ప్రముఖులు కలిశారు. ఈ నేపథ్యంలో ఇకపై బెనిఫిట్ షోలు, టికెట్ రేట్ల పెంపుదల అనేవి ఉండవని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సరైంది కాదు అనే అభిప్రాయాన్ని మురళీ మోహన్ వ్యక్తం చేశారు. ఈ నిర్ణయాన్ని మరోసారి పున: సమీక్షిస్తే బాగుంటుందన్నారు. ఆయన మాట్లాడుతూ,'టికెట్ ధరల పెంపు, అదనపు షోలు లేకపోతే బెస్ట్ సినిమాలు తీయటం కష్టమే.

చిత్ర పరిశ్రమ సమస్యలను తెలంగాణ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్ళాం. ముఖ్యమంత్రి చాలా సానుకూలంగా మా విన్నపాలను ఆలకించారు. ఫస్ట్ షోకు చిత్ర యూనిట్ వెళ్ళకపోతే సినిమాను అంచనా వేయలేం. సంధ్య థియేటర్ వద్ద చోటుచేసుకున్న ఘటన దురదృష్టకరం. అందుకు అందరం చింతిస్తున్నాం. త్వరలోనే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దగ్గరకు మన సినీ ప్రముఖులు వెళ్ళనున్నారు. నంది అవార్డుల అంశంపై పవన్‌కళ్యాణ్‌తో మాట్లాడాలని ఏపీ సీఎం చంద్రబాబునాయుడు నాకు సూచించారు. కళాకారుడికి ప్రభుత్వ గుర్తింపు చాలా అవసరం. కళాకారుడికి డబ్బు కన్నా గుర్తింపే ముఖ్యం' అని చెప్పారు.

## తెలుగు సినీ పరిశ్రమకు సీఎం దిశానిర్దేశం : దిల్‌రాజు

- నెగెటివ్ వార్తల్లో నిజం లేదు
- అవి అపోహలు మాత్రమే
- బెనిఫిట్ షోలు, టికెట్ రేట్లు చాలా చిన్న సమస్య..



సినీ పరిశ్రమ అభివృద్ధి చెందేందుకు సీఎం రేవంత్ రెడ్డి విలువైన మార్గ దర్శకత్వం, సూచనలు అందించారని టీఎఫ్‌డిసి ఛైర్మన్, నిర్మాత దిల్ రాజు తెలిపారు. ఆయన నేతృత్వంలో పలువురు చిత్ర ప్రముఖులు గురువారం ఉదయం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు మరికొందరు క్యాబినెట్ మంత్రులతో సమావేశమయ్యారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పరిశ్రమ అభివృద్ధిపై చర్చించారు.

ఈ చర్చ అనంతరం దిల్‌రాజు మీడియాతో మాట్లాడుతూ, 'ఈ భేటీపై వస్తున్న నెగెటివ్ వార్తల్లో నిజం లేదు. జరగని ఘటనలను జరిగినట్లుగా దుష్ప్రచారం చేస్తున్నారు. ప్రభుత్వం నుంచి 0.5% వ్యతిరేకత కూడా లేదు. నిజానికి సినిమా పరిశ్రమకి ఈ ప్రభుత్వం చాలా మద్దతునిస్తోంది. చిత్ర పరిశ్రమ భవిష్యత్తు కోసం సీఎం తన సలహాలు, సూచనలను పంచుకున్నారు. హైదరాబాద్‌ను భారతీయ సినిమాకే కాకుండా హాలీవుడ్ నిర్మాణాలకు కూడా హబ్‌గా మార్చాలని ఆయన లక్ష్యంగా పెట్టుకున్నారు. మేం ఆయనిచ్చిన సలహాలు, సూచనలపై దృష్టి పెడతాం. తదుపరి సమావేశంలో వివరణాత్మక ప్రతిపాదనను ఆయన ముందు ఉంచుతాం. అలాగే బెనిఫిట్స్ షోలు, టిక్కెట్ రేట్స్ గురించి అసలు టాపిక్కే రాలేదు. పోలీసులు సంధ్య థియేటర్ దగ్గర జరిగిన వీడియోలు మాకు ప్రదర్శించలేదు. బౌన్సర్స్ విషయాన్ని మాకు డీజీపీ చెప్పారు. ప్రతిదీ అకౌంట్‌బిలిటీగా ఉండాలి అని ఆయన సూచించారు. హాలీవుడ్ సినిమాలు కూడా హైదరాబాద్‌లో షూటింగ్ జరిపేలా అభివృద్ధి చేద్దాం అన్నారు. హైదరాబాద్‌కు ఐటీ, ఫార్మా రంగాలు ఎంత కీలకమో సినీ పరిశ్రమ కూడా అంతే కీలకంగా సీఎం భావిస్తున్నారు. అలాగే సామాజిక సేవా కార్యక్రమాల్లో కూడా సెలబ్రిటీలు పాల్గొనాలని స్పష్టం చేశారు. గద్దర్ అవార్డ్స్‌ను ఎఫ్‌డీసీతో అనుసంధానంగా జరగాలని చెప్పారు. తెలంగాణ అభివృద్ధిలో సినీ పరిశ్రమ సామాజిక బాధ్యతతో ఉండాలని సూచించారు.

ఇక ఈ మధ్య జరిగిన పరిణామాల దృష్ట్యా ప్రభుత్వానికి, చిత్ర పరిశ్రమకు దూరం పెరిగిందనేది కేవలం అపోహ మాత్రమే. బెనిఫిట్ షోలు, టికెట్ రేట్లు అనేది చాలా చిన్న సమస్య. ఇంటర్నేషనల్‌గా టాలీవుడ్ ఇమేజ్‌ని మరింతగా పెంచే పెద్ద ఛాలెంజ్‌ను సీఎం మాకు ఇచ్చారు. ఆయన ఇచ్చిన ఛాలెంజ్‌ని సాధించడమే ఇప్పుడు మా ముందు ఉన్న లక్ష్యం' అని అన్నారు.

**ఇదిలా ఉంటే, బెనిఫిట్ షోలు, టికెట్ రేట్ల పెంపుదల అనేది చాలా చిన్న సమస్య అని దిల్‌రాజు చెప్పిన అంశంలో పలువురు నిర్మాతలు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేయటం గమనార్హం.**

## మీ ప్రేమకథల్ని గుర్తు చేసే సినిమా

సువిక్షిత్ బొజ్జ, గీతిక రతన్ జంటగా నటిస్తున్న చిత్రం 'దూరదర్శిని'. 'కలిపింది ఇద్దరిని' అనేది ఉపశీర్షిక. కార్తికేయ కొమ్మి దర్శకుడు. వారాహ మూవీ మేకర్స్ పతాకంపై బి.సాయి ప్రతాప్ రెడ్డి, జయ శంకర్ రెడ్డి నిర్మిస్తున్న ఈ చిత్రం ప్రస్తుతం నిర్మాణానంతర పనులను జరుపుకుంటోంది.

1990వ నేపథ్యంలో అందరి హృదయాలను హత్తుకునే ప్రేమకథగా రూపొందుతున్న ఈ చిత్రం టైటిల్ టీజర్‌ను గురువారం సంగీత దర్శకుడు ఆర్‌పీ పట్నాయక్ విడుదల చేశారు.

ఈ సందర్భంగా ఆర్‌పీ పట్నాయక్ మాట్లాడుతూ, 'ఈ సినిమాకు చాలా పాజిటివ్ వైబ్స్ ఉన్నాయి. ఈ సినిమా అందరిని 90వ దశకంలోకి తీసుకెళ్లి మీ జ్ఞాపకాల్ని గుర్తుకు తెస్తుంది. అందరికి వాళ్ల, వాళ్ల ప్రేమకథలు కూడా గుర్తుకు వస్తాయి. ఈ సినిమా విజయం సాధించి టీమ్ అందరికి మంచి గుర్తింపు తీసుకురావాలి' అని అన్నారు.

గీతిక మాట్లాడుతూ, 'ఈ సినిమా చాలా మంచి చిత్రం. తప్పకుండా అందరికి తమ మరపురాని రోజులను గుర్తుకు తెస్తుంది. నాకు ఈ చిత్రంలో అవకాశం వచ్చినందుకు ఎంతో సంతోషపడుతున్నాను. ఈ సినిమాలో దూరదర్శిని వాణి, హరిల ప్రేమను ఎలా కలిపింది అనేది ఆసక్తికరంగా ఉంటుంది' అని గీతిక రతన్ చెప్పారు.



సువిక్షిత్, గీతిక రతన్

సువిక్షిత్ మాట్లాడుతూ, 'అందరికీ కనెక్ట్ అయ్యే కథ ఇది. బ్యాక్‌డ్రాప్‌కు తగ్గ నటీనటులతో, లోకేషన్స్‌తో ఎంతో సహజంగా తెరకెక్కించిన సినిమా ఇది. ఎంతో రీసెర్చ్ చేసి, ఎంతో డిటైల్డ్‌గా దర్శకుడు చిత్రాన్ని రూపొందించాడు. ఈ సినిమాలో ఉన్న ఎమోషనే మాకు ప్లస్ పాయింట్. సినిమా చూసిన ప్రతి ఒక్కరూ ఇది నా కథ అనుకుంటారు' అని అన్నారు.





### కోహ్లికి జరిమానా

విరాట్ కోహ్లిపై మ్యాచ్ రిఫరీ క్రమశిక్షణ చర్యలు తీసుకున్నారు. మ్యాచ్ ఫీజులో 20 శాతం కోత, ఓ డీ మెరిట్ పాయింట్ విధించాడు. జరిమానాను కోహ్లి అంగీకరించటంతో, ఈ అంశంలో ఎటువంటి విచారణ ఉండబోదు. 19 ఏండ్ల ఆసీస్ కుర్ర ఓపెనర్ శామ్ కాన్‌స్టాస్‌తో కోహ్లి మైదానంలో గొడవ పడ్డాడు. ఇన్నింగ్స్ 10వ ఓవర్ అనంతరం ఆటగాళ్లు ఎండ్‌లు మారుతుండగా.. కాన్‌స్టాస్, కోహ్లిలు ఢీకొన్నారు. ఆ తర్వాత ఇద్దరి మధ్య వాగ్వివాదం చోటు చేసుకుంది. మరో బ్యాటర్ ఉస్మాన్ ఖవాజా, అంపైర్ మైకల్ గాఫ్ జోక్యంతో అక్కడితో పరిస్థితి సద్దుమణిగింది. టీవీ రీప్లేలు చూసిన తర్వాత.. మాజీ క్రికెటర్లు రికీ పాంటింగ్, రవి శాస్త్రిలు కోహ్లిని తప్పుబట్టారు. ఐసీసీ క్రమశిక్షణ నియామవళి ప్రకారం లెవల్ 1 తప్పిదం కింద విరాట్ కోహ్లికి జరిమానా విధించారు.

ఆట

### హైదరాబాద్ పరాజయం

6 వికెట్ల తేడాతో సౌరాష్ట్ర గెలుపు

**అహ్మదాబాద్ :** విజయ్ హజారే ట్రోఫీలో హైదరాబాద్‌కు మరో ఓటమి తప్పలేదు. గ్రూప్-సిలో సౌరాష్ట్రతో మ్యాచ్‌లో హైదరాబాద్ పరాజయం పాలైంది. 245 పరుగుల లక్ష్యాన్ని సౌరాష్ట్ర మరో 43 బంతులు ఉండగానే ఛేదించింది. హర్విక్ దేశారు (125, 129 బంతుల్లో 19 ఫోర్లు), జై గోహిల్ (60, 68 బంతుల్లో 7 ఫోర్లు, 1 సిక్స్) రాణించటంతో 42.5 ఓవర్లలోనే సౌరాష్ట్ర లాంఛనం ముగించింది. తొలుత బ్యాటింగ్ చేసిన హైదరాబాద్ కెప్టెన్ తిలక్ వర్మ (57), అరవెల్లి అవనీశ్ (52) రాణించటంతో 50 ఓవర్లలో 244/8 పరుగులు చేసింది.

## బాక్సింగ్ డే టెస్టులో

# తగ్గేదేలే!

- మెల్‌బోర్న్‌లో తొలి రోజు ఆట ఉత్కంఠభరితం
- కాన్‌స్టాస్, లబుషేన్, ఖవాజా, స్మిత్ అర్థ సెంచరీలు
- జశ్‌ప్రీత్ బుమ్రా మూడు వికెట్ల ప్రదర్శన

**బాక్సింగ్ డే టెస్టులో ఎవరూ తగ్గలే!. ఆతిథ్య ఆస్ట్రేలియా బ్యాటర్లు అర్థ సెంచరీలతో కదం తొక్కగా.. కాస్త ఆలస్యమైనా భారత బౌలర్లు వికెట్ల వేటలో జోరందుకున్నారు. లబుషేన్ (72), స్మిత్ (68 నాటౌట్), కాన్‌స్టాస్ (60), ఖవాజా (57) రాణించటంతో ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్‌లో భారీ స్కోరు దిశగా సాగుతోంది. జశ్‌ప్రీత్ బుమ్రా (3/75) మూడు వికెట్ల ప్రదర్శనతో బాక్సింగ్ డే టెస్టులో భారత్‌ను రేసులో నిలిపాడు. తొలి రోజు ఆటలో ఆస్ట్రేలియా 311 పరుగులు చేయగా, భారత్ 6 వికెట్లు పడగొట్టింది.**





**నవతెలంగాణ-మెల్‌బోర్న్**

బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో కీలక నాల్గో టెస్టులో తొలి రోజే భారత్, ఆస్ట్రేలియాలు వాతావరణాన్ని వేడెక్కించాయి. ఆటతో, ఆవేశంతో మైదానంలో ఉష్ణోగ్రతలు పెరిగిపోయాయి!. మార్నస్ లబుషేన్ (72, 145 బంతుల్లో 7 ఫోర్లు), స్టీవ్ స్మిత్ (68 నాటౌట్, 111 బంతుల్లో 5 ఫోర్లు, 1 సిక్స్), శామ్ కాన్‌స్టాస్ (60, 65 బంతుల్లో 6 ఫోర్లు, 2 సిక్స్‌లు), ఉస్మాన్ ఖవాజా (57, 121 బంతుల్లో 6 ఫోర్లు) అర్థ సెంచరీలతో మెరిశారు. బ్యాటింగ్‌కు అనుకూలించిన తొలి రోజు పిచ్‌పై కంగారూ బ్యాటర్లు కదం తొక్కారు. ఆఖరు సెషన్లో భారత బౌలర్లు సమిష్టిగా చెలరేగి తొలి రోజు లెక్క సమం చేసే ప్రయత్నం చేశారు. పేస్ దళపతి జశ్‌ప్రీత్ బుమ్రా మూడు వికెట్లు పడగొట్టగా.. ఆకాశ్ దీప్, వాషింగ్టన్ సుందర్, రవీంద్ర జడేజాలు వికెట్ల వేటలో బాధ్యత పంచుకున్నారు. తొలి రోజు ఆట ముగిసే సమయానికి ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్‌లో 86 ఓవర్లలో 311/6తో కొనసాగుతుంది. స్టీవ్ స్మిత్‌తో కలిసి కెప్టెన్ పాట్ కమిన్స్ (8 నాటౌట్) అజేయంగా ఆడుతున్నాడు.

### టాప్ ఆర్డర్ జోరు

మెల్‌బోర్న్‌లో గురువారం గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. పిచ్‌పై పచ్చిక ఉన్నప్పటికీ ఆరంభం నుంచీ సీమర్లకు సహకారం లభించలేదు. సీమ్, పేస్ బ్యాటర్లను ఇబ్బంది పెట్టే స్థాయిలో ఉండలేదు. సహజంగానే ఈ పరిస్థితులను ఆస్ట్రేలియా సద్వినియోగం చేసుకుంది. కీలక టాస్ నెగ్గి తొలుత బ్యాటింగ్ ఎంచుకుంది. టాప్ ఆర్డర్ బ్యాటర్లు నలుగురు అర్థ సెంచరీలతో రాణించారు. తొలి రెండు సెషన్ల పాటు బ్యాటర్ల దూకుడు కొనసాగింది. అరంగ్రేట బ్యాటర్ శామ్ కాన్‌స్టాస్ (60) కెరీర్ తొలి ఇన్నింగ్స్‌లో అద్భుతంగా ఆడాడు. తొలి సెషన్లో జశ్‌ప్రీత్ బుమ్రాను చక్కగా ఎదుర్కొన్నాడు. ర్యాంప్ షాట్లు, రివర్స్ స్వీప్ షాట్లు సహా క్రీజు వదలి ముందుకొచ్చి పేస్ బౌలింగ్‌ను ఎదుర్కొన్నాడు. ఐదు ఫోర్లు, రెండు సిక్సర్లతో 52 బంతుల్లోనే అర్థ సెంచరీ సాధించిన కాన్‌స్టాస్ ఆసీస్‌ను ముందుండి నడిపించాడు. మరో ఎండ్‌లో ఉస్మాన్ ఖవాజా సైతం ఫామ్‌లోకి వచ్చాడు. ఆరంభంలో బుమ్రాకు వికెట్లు దక్కే అవకాశాలు చేజారటంతో.. ఆసీస్ ఇన్నింగ్స్ సాఫీగా సాగింది. స్పిన్నర్ రవీంద్ర జడేజా మాయతో భారత్‌కు తొలి వికెట్ దక్కింది. ధనాధన్ ఇన్నింగ్స్ ఆడిన కాన్‌స్టాస్ లంచ్ విరామం ముంగిట పెవిలియన్ చేరాడు. ఖవాజాతో జతకలిసిన మార్నస్ లబుషేన్ (72) భారత బౌలర్ల సహనాన్ని పరీక్షించాడు. తొలి సెషన్లో 25 ఓవర్లలో ఆసీస్ 112 పరుగులు చేసింది. భారత్‌కు ఒక్క వికెట్ దక్కింది.

లంచ్ తర్వాత సైతం ఆసీస్ దూకుడుగా ఆడింది. ఈ సెషన్లో ఆసీస్ 28 ఓవర్లలో 64 పరుగులే చేసింది. కానీ ఒక్క వికెట్‌నే కోల్పోయింది. ఖవాజా 101 బంతుల్లో ఆరు ఫోర్లతో అర్థ సెంచరీ సాధించగా.. మార్నస్ లబుషేన్ ఆరు ఫోర్లతో 114 బంతుల్లో ఫిఫ్టీ అందుకున్నాడు. ఖవాజా, లబుషేన్ నెమ్మదిగా ఆడారు. అర్థ సెంచరీ తర్వాత ఖవాజాను బుమ్రా అవుట్ చేశాడు. దీంతో 45వ ఓవర్లో భారత్‌కు రెండో వికెట్ లభించింది. గత టెస్టులో ఫామ్‌లోకి వచ్చిన స్టీవ్ స్మిత్ (68 నాటౌట్) సైతం దంచికొట్టాడు. అచ్చొచ్చిన సహచరుడు మార్నస్ లబుషేన్ జతగా మూడో వికెట్‌కు 83 పరుగులు జోడించాడు. స్మిత్ ఐదు ఫోర్లతో 71 బంతుల్లో అర్థ సెంచరీ నమోదు చేశాడు. దీంతో ఆసీస్ భారీ స్కోరు దిశగా అడుగులు వేసింది.

### వర్షం సూచనలు!

బ్రిస్బేన్‌లో ఫలితాన్ని వరుణుడు శాసించగా.. మెల్‌బోర్న్‌లోనూ ఆటకు వర్షం అంతరాయం కలిగించే ప్రమాదం కనిపిస్తోంది. గురువారం రాత్రంతా ఇక్కడ వర్షం సూచనలు ఉన్నాయి. శుక్రవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం వరకు వర్షం కురిసే అవకాశాలు 60 శాతం వరకు ఉన్నాయి. శనివారం మధ్యాహ్నం 1 తర్వాత భారీ వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. వర్షం, మేఘావృత వాతావరణం మెల్‌బోర్న్ పిచ్‌పై పరుగుల వేటను కఠినతరం చేయనున్నాయి. పిచ్ నెమ్మదిగా బ్యాటింగ్ నుంచి బౌలింగ్‌కు సహకారించటం ఆరంభం కానుంది. ఇది ఓ రకంగా టీమ్ ఇండియాకు ప్రతికూలమే అని చెప్పవచ్చు!.

### గిల్‌కు అవుట్

నాలుగేండ్ల క్రితం మెల్‌బోర్న్‌లోనే టెస్టు అరంగ్రేటం చేసిన శుభ్‌మన్ గిల్.. తాజా బాక్సింగ్ డే టెస్టులో బెంచ్‌కు పరిమితం అయ్యాడు. గాయంతో పెర్త్ టెస్టుకు దూరమైన గిల్.. అడిలైడ్, బ్రిస్బేన్‌లో టెస్టుల్లో 60 పరుగులు చేశాడు. సమతుల్యత కోసం ముగ్గురు ఆల్‌రౌండర్లను తుది జట్టులోకి తీసుకుంది. నితీశ్ కుమార్, రవీంద్ర జడేజాలకు తోడు వాషింగ్టన్ సుందర్ సైతం తుది జట్టులో నిలిచాడు.మెల్‌బోర్న్ పిచ్ నుంచి స్పిన్నర్లకు సహకారం ఉండబోదని క్యూరేటర్ మాట్ స్పష్టం చేశాడు. అధిగ ఉష్ణోగ్రతలతో పిచ్‌పై పగుళ్లు ఏర్పడవచ్చనే అంచనాతో టీమ్ ఇండియా ఇద్దరు స్పిన్నర్లతో రంగంలోకి దిగింది.

### ఆఖర్లో అదరగొట్టారు

65 ఓవర్లలో 237 పరుగులతో ఆసీస్ పటిష్టంగా కనిపించింది. ట్రావిశ్ హెడ్, మిచెల్ మార్ష్, అలెక్స్ కేరీ బ్యాటింగ్‌కు రావాల్సి ఉండటంతో.. భారత్‌పై తీవ్ర ఒత్తిడి నెలకొంది. ఇక్కడ లబుషేన్‌ను బుట్టలో వేసిన వాషింగ్టన్ సుందర్.. వికెట్ల వేటలో వేగానికి బాటలు వేశాడు. మూడో సెషన్లో 74 పరుగుల వ్యవధిలోనే నాలుగు వికెట్లు తీసిన భారత్.. లెక్క సమం చేసింది. ట్రావిశ్ హెడ్ (0)ను బుమ్రా అద్భుత బంతితో బౌల్డ్ చేయగా.. మిచెల్ మార్ష్ (4)ను పంత్ సాయంతో సాగనంపాడు. అలెక్స్ కేరీ (31)ను ఆకాశ్ దీప్ అవుట్ చేశాడు. దీంతో 237/2 నుంచి 299/6తో ఆసీస్‌ను కట్టడి చేశారు. లోయర్ ఆర్డర్‌లో అలెక్స్ కేరీ ఒక్కడే ధనాధన్ ఇన్నింగ్స్ ఆడాడు. ఉదయం సెషన్లో కాన్‌స్టాస్.. బుమ్రాపై పైచేయి సాధించాడు. కానీ ఆ తర్వాత గొప్పగా పుంజుకున్న బుమ్రా మూడు వికెట్లతో అదరగొట్టాడు. స్పిన్నర్లు జడేజా, వాషింగ్టన్ సహా పేసర్ ఆకాశ్ దీప్ వికెట్ల వేటలో బుమ్రాకు అండగా నిలిచాడు. మహ్మద్ సిరాజ్ 15 ఓవర్లలో 69 పరుగులు ఇచ్చి ఒక్క వికెట్ పడగొట్టలేదు.

**స్కోరు వివరాలు :**

**ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్ :** శామ్ కాన్‌స్టాస్ (ఎల్బీ) జడేజా 60, ఉస్మాన్ ఖవాజా (సి) రాహుల్ (బి) బుమ్రా 57, మార్నస్ లబుషేన్ (సి) కోహ్లి (బి) వాషింగ్టన్ 72, స్టీవ్ స్మిత్ నాటౌట్ 68, ట్రావిశ్ హెడ్ (బి) బుమ్రా 0, మిచెల్ మార్ష్ (సి) పంత్ (బి) బుమ్రా 4, అలెక్స్ కేరీ (సి) పంత్ (బి) ఆకాశ్ 31, పాట్ కమిన్స్ నాటౌట్ 8, ఎక్స్‌ట్రాలు : 11, **మొత్తం :(86 ఓవర్లలో 6 వికెట్లకు) 311.**

**వికెట్ల పతనం :** 1-89, 2-154, 3-237, 4-240, 5-246, 6-299.

**బౌలింగ్ :** జశ్‌ప్రీత్ బుమ్రా 21-7-75-3, మహ్మద్ సిరాజ్ 15-2-69-0, ఆకాశ్ దీప్ 19-5-59-1, రవీంద్ర జడేజా 14-2-54-1, నితీశ్ కుమార్ రెడ్డి 5-0-10-0, వాషింగ్టన్ సుందర్ 12-2-37-1.

## సీఎం కప్ పోటీలకు సై

నేటి నుంచి 36 క్రీడాంశాల్లో రాష్ట్ర స్థాయి పోటీలు


**నవతెలంగాణ-హైదరాబాద్ :** సీఎం కప్ 2024 పోటీలు ఆఖరు ఘట్టానికి చేరుకున్నాయి. పల్లె ప్రతిభకు పట్టం కట్టాలనే లక్ష్యంగా మొదలైన ఈ పోటీలు ఇప్పటికే గ్రామ, మండల, జిల్లా స్థాయి పోటీలను పూర్తి చేసుకున్నాయి. శుక్రవారం నుంచి 36 క్రీడాంశాల్లో రాష్ట్ర స్థాయి పోటీలు ఆరంభం కానున్నాయి. రాష్ట్రంలోని పలు క్రీడా వేదికల్లో సమాంతరంగా ఈ పోటీలు నిర్వహించేందుకు తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ (శాట్) ఏర్పాట్లు చేసింది. క్రీడా పోటీలను పర్యవేక్షించేందుకు ఎల్బీ స్టేడియంలో కంట్రోల్ సెంటర్‌ను సిద్ధం చేసింది. 36 క్రీడాంశాలకు తోడు పారా క్రీడల్లో నాలుగు క్రీడాంశాల్లో పోటీలు జరుపుతున్నారు. పారా క్రీడలకు గచ్చిబౌలి స్టేడియం వేదికగా నిలువనుండగా..వరంగల్, కరీంనగర్, మెదక్, ఖమ్మం, మహబూబ్‌నగర్ సహా హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలోని క్రీడా వేదికల్లో ఈ పోటీలకు రంగం సిద్ధమైంది.

**రాష్ట్ర స్థాయి క్రీడాంశాలు :** అథ్లెటిక్స్, ఆర్చరీ, బ్యాడ్మింటన్, బాక్సింగ్, స్విమ్మింగ్, రెజ్లింగ్, టేబుల్ టెన్నిస్, టెన్నిస్, వెయిట్ లిఫ్టింగ్, జిమ్నాస్టిక్స్, షూటింగ్, బాస్కెట్‌బాల్, హ్యాండ్‌బాల్, హాకీ, ఫుట్‌బాల్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, యోగా, సెపక్‌తక్రా, చెస్, బేస్‌బాల్, నెట్‌బాల్, కరాటే, కిక్ బాక్సింగ్, సైక్లింగ్, రోయింగ్, స్క్వాష్, కానోయింగ్-కయాకింగ్, వుషూ, అట్య పట్య, పవర్‌లిఫ్టింగ్, సాఫ్ట్‌బాల్, తైక్వాండో, జూడో, బిలియర్డ్స్-స్నూకర్. పారా గేమ్స్ : అథ్లెటిక్స్, సిట్టింగ్ వాలీబాల్, బ్యాడ్మింటన్, వీల్ చైర్ బాస్కెట్‌బాల్.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

# సైన్స్‌తో మాకేం పని?

**నిపుణుల హెచ్చరికలు బేఖాతరు / నదుల అనుసంధానంపై కేంద్రం మొండిపట్టు**



**న్యూఢిల్లీ :** క్రిస్మస్ పర్వదినం రోజున ప్రధాని నరేంద్ర మోడీ మధ్యప్రదేశ్‌లోని ఖజురహోలో కెన్-బెట్వా నదుల అనుసంధాన ప్రాజెక్టుకు భూమిపూజ చేశారు. మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి శత జయంతిని పురస్కరించుకొని మోడీ ప్రారంభించిన అనేక అభివృద్ధి ప్రాజెక్టులలో ఇది ఒకటి. నదుల అనుసంధానాన్ని ఆయన ఈ సందర్భంగా ఘనంగా కీర్తించారు. 21వ శతాబ్దపు అతి పెద్ద సవాళ్లలో నీటి కొరత ఒకటని, ఈ ప్రాజెక్టుతో మధ్యప్రదేశ్‌లో ఆ సమస్య తొలగి పోతుందని చెప్పారు.ప్రభుత్వ లెక్కల ప్రకారం... కెన్-బెట్వా నదుల అనుసంధానం ప్రాజెక్టు ద్వారా 103 మెగావాట్ల జల విద్యుత్తును, 27 మెగావాట్ల సౌర విద్యుత్తును ఉత్పత్తి చేయవచ్చు. 62 లక్షల మందికి తాగునీరు, ప్రతి ఏటా 10.62 లక్షల హెక్టార్ల భూమికి సాగునీరు అందుతుంది. 230 కిలోమీటర్ల కాలువను నిర్మించి దాని ద్వారా మధ్యప్రదేశ్‌లోని కెన్ నది నుండి ఉత్తరప్రదేశ్‌లోని బెట్వాకు నీటిని పంపుతారు.

అయితే నదుల అనుసంధాన్ని సైన్స్ తప్పు పడుతోంది. ఎందుకంటే ఒక ప్రాంతపు జీవావరణం, పర్యావరణం, ప్రజలపై పడే ప్రభావం దీనితో ముడిపడి ఉంటాయి. నదుల అనుసంధానం అంటే ఏదైనా ఒక నదిలో అవసరానికి మించి మిగులు నీరు ఉంటే దానిని నీటి నిల్వలు అడుగంటుతున్న నదులకు తరలించడం. అయితే మిగులు నీరు, నీటి కొరత అనే భావనలే తప్పని జల శాస్త్రవేత్త కృష్ణస్వామి చెప్పారు. నదులు, వాటి ప్రవాహాలపై ఆయన 30 సంవత్సరాలకు పైగా అధ్యయనం చేస్తున్నారు. సహజ వ్యవస్థలలో నీరు ఎన్నటికీ వృథాగా పోదు. ప్రజలు ఉపయోగించని నదీ జలాలు దిగువకు ప్రవహిస్తాయి. అది ఇతర ప్రాంతాల ప్రజలకు, జలచరాలకు ఉపయోగపడుతుంది. కాబట్టి నదులు ప్రవహించాలి. అవి సముద్రంలో కలవాలి. దానికి అడ్డుకట్ట వేయడం, మళ్లించడం అనేది సరికాదు. అలా చేస్తే నది అనేది కేవలం నీటి ప్రవాహానికి మాత్రమే పరిమితం అవుతుంది.

పైగా ప్రభుత్వం తన వాదనకు మద్దతుగా జల సంబంధమైన సమాచారాన్ని విడుదల చేయడం లేదు. కెన్‌లో మిగులు నీరు ఉన్నదని, బెట్వాలో నీరు లేదని చెప్పేందుకు దాని వద్ద ఎలాంటి ఆధారాలు లేవు. నదుల అనుసంధానం అనేది భయంకరమైన ఆలోచన అని ఇటీవల జరిపిన ఓ అధ్యయనం చెప్పింది. ఎందుకంటే అది దేశంలో వేసవి వర్షాలను మార్చేస్తుంది. కొన్ని సీజన్లలో నదులను ఎండబెడుతుంది. ఈ ప్రాజెక్టుల ద్వారా ఇతర ప్రాంతాలలో నీటి పారుదల సౌకర్యాన్ని పెంచితే దేశంలోని అనేక చోట్ల సెప్టెంబరులో వర్షపాతం 12 శాతం తగ్గుతుందని అధ్యయనం తెలిపింది. రాజస్థాన్, గుజరాత్, మధ్యప్రదేశ్, ఒడిషా, పంజాబ్, హర్యానా, ఉత్తరాఖండ్ వంటి రాష్ట్రాలలోని కొన్ని ప్రాంతాలలో నీటి సమస్య తలెత్తుతుంది.

నదుల అనుసంధానం ప్రాజెక్టులు చేపడితే ప్రజలు నిరాశ్రయులయ్యే ప్రమాదం ఉంది. అటవీ ప్రాంతాలలో అడ్డు వచ్చిన లక్షలాది చెట్లను నరికేస్తారు. వన్య ప్రాణుల సంరక్షణ కేంద్రాలు నీట మునుగుతాయి. కొన్ని అరుదైన పక్షి జాతులు అంతరిస్తాయి. నిర్మాణ పనుల కారణంగా పర్యావరణం దెబ్బతింటుంది. సైన్స్‌ను కాదని ప్రభుత్వం మొండిగా నదుల అనుసంధాన ప్రాజెక్టులతో ముందుకు సాగడం తగని పని అని జల నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# ఓ కన్ను రాష్ట్రంపై.. మరో కన్ను దమ్మపేటపై

**మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి**
- జర్నలిస్టులకు అండగా ఉంటామని వ్యాఖ్య
- ఇందిరమ్మ గృహ నమూనా ఇంటికి భూమిపూజ
- దరఖాస్తుదారులతో ఫోన్‌ఇన్



**నవతెలంగాణ-దమ్మపేట**

రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం ఒక కన్ను వేసి ఉంచుతామని, మరోకన్ను దమ్మపేట తహసీల్దార్ కార్యాలయంపై ఉంచుతామని రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గురువారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అశ్వారావుపేట, ములకలపల్లి మండలాల్లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం దమ్మపేట మండలంలోని నాచారం గ్రామంలో గున్నేపల్లి గ్రామంలో రూ.20 లక్షలతో ప్రభుత్వం నిర్మించిన గ్రామ పంచాయతీ కార్యాలయాలను ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురామరెడ్డి, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, నీటి పారుదల శాఖ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయ్‌బాబుతో కలిసి ఆయన ప్రారంభించారు. దమ్మపేట మండల పరిషత్ కార్యాలయంలో ఇందిరమ్మ గృహ నమూనా ఇంటికి భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో పొంగులేటి మాట్లాడుతూ ప్రతీ పేదవానికి ఇందిరమ్మ ఇంటిని అందించడమే ప్రభుత్వ ధ్యేయమని, సంవత్సరానికి 20లక్షల చొప్పున 80 లక్షల ఇండ్లు నిర్మిస్తామని, అందులో జర్నలిస్టులకు స్థలం ఉన్న వారికి తొలి జాబితాలో కేటాయిస్తామని చెప్పారు. జర్నలిస్టుల సమస్యలన్నీ తనకు తెలుసునని, వారికి అండగా ఈ ప్రభుత్వం ఉంటుందని తెలిపారు. ఇందిరమ్మ రాజ్యంలో అందరికీ అన్ని సంక్షేమ పథకాలు అందజేస్తామని తెలిపారు. దమ్మపేట తహసీల్దార్ కార్యాలయంలో అన్ని గదులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఇటీవల జరిగిన భూ బదలాయింపులు, వారసత్వపు బదలాయింపులు, ఇతర బదలాయింపులు జరిగినటు వంటి వాటిని డిప్యూటీ తహసీల్దార్ ద్వారా రికార్డులను తెప్పించుకొని పరిశీలించారు.

### క్రయ, విక్రయదారులకు, దరఖాస్తుదారులకు ఫోన్

క్రయ, విక్రయదారులకు, దరఖాస్తుదారులకు నేరుగా మంత్రి పొంగులేటి ఫోన్‌చేశారు. 'నేను మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని మాట్లాడుతున్నాను మీ అనుమతితోనే భూ బదలాయింపులు జరిగాయా, అధికారులకు ఏమన్నా లంచాలు ఇచ్చారా' అంటూ ప్రశ్నించారు. కొంతమంది రైతులు అట్లాంటివి ఏమీ జరగలేదని, 25 రోజుల లోపులోనే రిజిస్ట్రేషన్‌లు అయ్యాయని సమాధానాలు ఇచ్చారు. మీరు ఎవ్వరికీ భయపడవద్దని దమ్మపేట తహశీల్దార్ కార్యాలయంపై రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద పెద్ద ఆరోపణలు ఉన్నాయని మీకు ఏమన్నా ఇబ్బందులు కలిగితే తనకు తెలియజేయాలని అవినీతి లేనిపక్షంలో మంచిదేనని రైతులకు తెలిపారు. అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అభ్యర్ధన మేరకు అశ్వారావుపేట నియోజకవర్గంలో 3500 ఇండ్లు మాత్రమే కాకుండా అదనంగా మరిన్ని కేటాయిస్తామని ఆయన వివరించారు. మాజీ వైస్ ఎంపీపీ దారా మల్లిఖార్జునరావు మంత్రి పొంగులేటికి శాలువా కప్పారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ వేణుగోపాల్, మార్కెట్ యార్డ్ చైర్మెన్ వాసం రాణి, కాంగ్రెస్ పార్టీ నాయకులు రావు గంగాధర్‌రావు, కోటగిరి సత్యంబాబు, పర్వతనేని వర ప్రసాదరావు, యువజన నాయకుడు చామర్తి గోపిశాస్త్రి, రావు పండుబాబు పాల్గొన్నారు.

### దూరంగా తుమ్మల గ్రూపు

స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఏకపక్ష తీరుతో తాము ఇబ్బందులకు గురౌతున్నామని గురువారం జరిగే మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పర్యటనను బాయ్‌కాట్ చేస్తున్నట్టు సోషల్ మీడియాలో చర్చలు జరిగాయి. పొంగులేటి పర్యటనకు దూరంగా ఉండటంతో తుమ్మల వర్గీయులు మాట నిలబెట్టుకున్నట్లు అయిందని రాజకీయ విశ్లేషకులు చర్చించుకుంటున్నారు.

## రూ.50 పత్తి ధర తగ్గింపుపై రైతుల ధర్నా



**నవతెలంగాణ-బేల**

సీసీఐ నిర్ణయించిన ధర రూ.7,521 గాకుండా రూ.50 తగ్గించి కొనడం పట్ల ఆదిలాబాద్ జిల్లా బేల మండలంలోని రైతులు గురువారం ధర్నాకు దిగారు. అంతర్‌రాష్ట్ర రహదారిపై బైటాయించారు. బేల, జైనథ్ ఎస్సైలు దివ్యభారతి, పురుషోత్తం నచ్చచెప్పినా ధర రూ.50పెంచే వరకు నిరసన విరమించేది లేదని, సీసీఐ అధికారులు వచ్చే వరకు రోడ్డుపై నుంచి లేవబోమని తెలిపారు. సుమారు 3గంటలు చేపట్టిన ధర్నాతో మూడుకిలో మీటర్ల మేర వాహనాలు నిలిచి పోయాయి. సీసీఐ అధికారి వచ్చి ధర ఎందుకు తగ్గించాల్సి వచ్చిందో తెలియజేయాలన్నారు. రైతులను, నాయకుల ను సముదాయించే ప్రయత్నం చేసినా జిల్లా కేంద్రంలో ఉన్న ధరను ఇచ్చే వరకు ధర్నా విరమించే ప్రసక్తి లేదన్నారు. చివరకు అధికారులు రైతుల డిమాండ్‌కు దిగి వచ్చి జిల్లా కేంద్రంలో ఉన్న ధరను ఇస్తానని చెప్పడంతో ధర్నాను విరమించారు. ఈ సందర్భంగా నాయకులు గంబీర్ ఠాక్రే మాట్లాడుతూ దేశం మొత్తంలో సీసీఐ పత్తి కొనుగోలుకి ఒకే ధర ఉండాలని కానీ మద్దతు ధరకు బదులు బేలలోనే రూ.50తక్కువ చెల్లించడం రైతులకు తీవ్ర అన్యాయమని, రైతులు కొత్తదేమీ అడగడం లేదని, తమకు జిల్లా కేంద్రంలో ఉన్న ధరనే ఇవ్వాలని కోరామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షులు కళ్లెం ప్రమోద్‌రెడ్డి, దేవన్న, జక్కుల మధుకర్, సతీష్ పవార్, మంగేష్ ఠాక్రె, పీఏసీఎస్ చైర్మెన్‌లు బాల్ చందర్, జితేందర్, తేజరావ్ మస్కె, విపిన్ ఖోడే, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## ఫ్లెక్సీలకు విద్యుత్ వైర్లు తాకాయని.. తొలగిస్తుండగా ఇద్దరు యువకుల మృతి

**నవతెలంగాణ-కొల్చారం**

మెదక్, హైదరాబాద్ జాతీయ రహదారిపై వేసిన ఫ్లెక్సీలకు విద్యుత్ వైర్లు తాకడంతో ఇద్దరు యువకులు మృతి చెందిన సంఘటన గురువారం తెల్లవారుజామున మెదక్ జిల్లా కొల్చారం మండలం కిష్టాపూర్‌లో జరిగింది. గ్రామస్తుల కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. గ్రామానికి చెందిన అక్కెం యాదగిరి కుమారుడు నవీన్ (21), పసుపుల చిన్న వెంకటేశం కుమారుడు పసుపుల ప్రసాద్ (20) గురువారం తెల్లవారుజామున తమ వ్యవసాయ పొలంలో నారుమడిలో నీరు పెట్టి, అడవి పందులు రాకుండా మంటలు పెట్టడానికి వెళ్లారు. తమ పొలం సమీపంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాక సందర్భంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు విద్యుత్ హై టెన్షన్ వైర్‌కు ఆనుకొని ఉండడంతో ఫ్లెక్సీల కాంట్రాక్టర్ వాటిని తొలగించలేదు. వాటిని తీయడానికి ప్రసాద్, నవీన్ ప్రయత్నించగా విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందారు. బంధువుల ఫిర్యాదు మేరకు కొల్చారం ఎస్ఐ మొహమ్మద్ గౌస్ కేసు నమోదు చేసుకొని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం మెదక్ జిల్లా ఆస్పత్రికి తరలించారు.

# స్టార్టప్‌లకు గడ్డుకాలం

- నిధుల సమీకరణలో సవాళ్లు
- మూడేండ్ల కనిష్టానికి పెట్టుబడులు
- ట్రాక్సన్ రిపోర్ట్



**డిసెంబర్ త్రైమాసికంలో 47 శాతం పతనం**

**బెంగళూరు :** భారత్‌లోని స్టార్టప్ సంస్థలు గడ్డుకాలాన్ని ఎదుర్కొంటు న్నాయి. నిధుల సమీకరణలో తీవ్ర సవాళ్లను చవి చూస్తున్నాయి. దేశ ఆర్థిక వ్యవస్థ దూసుకుపోతోందని మోడీ ప్రభుత్వం చేస్తున్న ప్రచారానికి.. స్టార్టప్‌ల్లో పెట్టుబడులకు భిన్నమైన పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. ఒకప్పుడు భారతీయ టెక్ వెంచర్లలో వందల కోట్ల డాలర్ల పెట్టుబడులకు ఆసక్తిని చూపిన ఇన్వెస్టర్లు ఇటీవల నెమ్మదించారు. దీంతో నిధుల కొరతతో ఔత్సాహిక వ్యాపారవేత్తలు నిరాశ చెందుతున్నారని తాజా రిపోర్టులు వెల్లడిస్తోన్నాయి. ఈ ఏడాది అక్టోబర్ నుంచి డిసెంబర్‌తో ముగిసిన నాలుగో త్రైమాసికం (క్యూ4)లో భారత్ స్టార్టప్‌లలో పెట్టుబడులు భారీగా తగ్గాయని ట్రాక్సన్ గురువారం ఓ రిపోర్ట్‌లో వెల్లడించింది. ప్రస్తుత క్యూ4లో 219 రౌండ్లలో 1.8 బిలియన్ డాలర్లు (దాదాపు రూ.15,350 కోట్లు) నిధులు సమకూరాయి. ఇది మూడేండ్ల కనిష్ట స్థాయి పెట్టుబడులు. ఇంతక్రితం సెప్టెంబర్ త్రైమాసికంలోని 3.5 బిలియన్ డాలర్లు (దాదాపు రూ.29,845 కోట్లు) నిధుల సమీకరణతో పోల్చితే క్యూ4 నిధుల్లో 47.5 శాతం పతనం చోటు చేసుకుంది. 2023 క్యూ4లోని 2.7 బిలియన్ డాలర్లు (రూ.23వేల కోట్లు)తో పోల్చినా 33.3 శాతం క్షీణత నమోదయ్యిందని ట్రాక్సన్ తన వార్షిక రిపోర్ట్‌లో వెల్లడించింది. ప్రపంచ వ్యాప్తంగా స్టార్టప్ పెట్టుబడుల్లో భారత్ మూడో స్థానంలో ఉంది.

### గతేడాదితో పెరిగినప్పటికీ ఆందోళనే.!

గతేడాది 2023తో పోల్చితే 2024 నిధుల సమీకరణలో 6 శాతం పెరుగుదల ఉన్నప్పటికీ.. ఇది 2021 నాటి కనిష్ట స్థాయి కావడం గమనార్హం. ఇది స్టార్టప్‌లకు ఆందోళన కలిగించే అంశము. 2021లో మొత్తంగా 37.2 బిలియన్ డాలర్ల నిధుల సమీకరణ జరగ్గా.. 2022లో 25.4 బిలియన్ డాలర్లు, 2023లో 10.7 బిలియన్లు, 2024లో 11.3 బిలియన్ల నిధుల సమీకరణ నమోదయ్యింది. ఈ ఏడాది గ్లోబల్ ఫండింగ్‌లో ఇది ఐదు శాతం వాటా. స్టార్టప్ ఫండింగ్‌లో అమెరికా 144 బిలియన్ డాలర్లతో 62 శాతం వాటాతో అగ్రస్థానంలో ఉంది. తర్వాత స్థానంలో బ్రిటన్ సంస్థలు 13.4 బిలియన్ డాలర్లను సమీకరించాయి. ఈ నిధులు ఎక్కువగా యూనికార్న్ అంటే ఒక్క బిలియన్ డాలర్ల పైగా విలువ కలిగిన స్టార్టప్‌లు పొందాయి. 2024లో స్టార్టప్‌ల తొలిసారి నిధుల సమీకరణలో 40 శాతం తగ్గుదల నమోదయ్యింది. అంటే కొత్త స్టార్టప్‌లు మరింత గడ్డుకాలాన్ని ఎదుర్కొంటున్నాయని స్పష్టమవుతోంది. గతేడాది 655 ప్రారంభ దశ స్టార్టప్‌లు నిధులు సాధించగా.. ఈ ఏడాది 393 స్టార్టప్‌లు మాత్రమే నిధులు సమీకరించ గలిగాయి. దేశ ఆర్థిక వ్యవస్థలో నెలకొన్న బలహీనతలు, డిమాండ్‌లో తగ్గుదల స్టార్టప్ నిధులకు ప్రధాన సవాళ్లుగా నిలుస్తున్నాయని నిపుణులు భావిస్తున్నారు. బెంగళూరుతో సహా చాలా ప్రధాన మెట్రోలు అత్యధిక మొత్తంలో వెంచర్ క్యాపిటల్ ఫండ్స్‌ను సేకరించాయి. అయితే గత సంవత్సరంతో పోల్చినప్పుడు క్షీణతను నమోదు చేశాయి. కాగా.. హైదరాబాద్, నోయిడా, జైపూర్ మరియు కోల్‌కతా వంటి నగరాల్లో మాత్రం కొంత మెరుగైన వృద్ధి చోటు చేసుకుంది. ఈ ఏడాది హైదరాబాద్‌లోని స్టార్టప్‌లు 555 మిలియన్ డాలర్లు సమీకరించగా.. ఇది 2023లో 189 మిలియన్ డాలర్లుగా ఉంది. బెంగళూరు సంస్థలు గతేడాది 4.8 బిలియన్ డాలర్లు సమీకరించగా.. ఈ ఏడాది 3.4 బిలియన్ డాలర్లతో సరిపెట్టుకున్నాయి.

### వాస్తవం బోధపడుతోంది

ప్రస్తుత స్టార్టప్‌ల పరిస్థితిపై ఎడెల్‌వీస్ మ్యూచువల్ ఫండ్ సీఈఓ, ఎండీ రాధికా గుప్తా కీలక వ్యాఖ్యలు చేశారు. స్టార్టప్‌ల ఉచ్చులో పడకండని.. త్వరలోనే వీటి వాస్తవం బోధపడుతోందని యువతను ఉద్దేశించి పేర్కొన్నారు. అంతంతమాత్రం నిధుల లభ్యత, పరిమిత పని పరిస్థితులు, తిరస్కరణలు, నియామకాల్లో సవాళ్లు, అనిశ్చిత పరిస్థితులు, ఒత్తిడి తదితర సవాళ్లు నెలకొన్నాయన్నారు.

**రాధికా గుప్తా**

# గవర్నమెంట్ టీచర్స్ జేఏసీ చైర్మెన్‌గా వీరాచారి



**నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్**

లోకల్ క్యాడర్ గవర్నమెంట్ టీచర్స్ అసోసియేషన్ (ఎల్సీజీటీఏ), గవర్నమెంట్ టీచర్స్ అసోసియేషన్ తెలంగాణ సంఘాలు కలిసి గవర్నమెంట్ టీచర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ (జీటీజేఏసీ)గా ఏర్పడ్డాయి. గురువారం హైదరా బాద్‌లో జీటీజేఏసీ నూతన కమిటీని ఎన్నుకు న్నారు. చైర్మెన్‌గా మామిడోజు వీరాచారి, కోచైర్మెన్‌గా బైండ్ల నరసింహ, ఎం నళిని, కన్వీనర్‌గా డి గిరివర్ధన్, కోకన్వీనర్‌గా కర్ణకోట శ్రీనివాస్‌గౌడ్, సెక్రెటరీ జనరల్‌గా మేకల లక్ష్మీకాంతరెడ్డి, మహిళా కార్యదర్శిగా కోట సుకన్య, గౌరవ సలహాదారులుగా కె యాదగిరి, కె దశరథ్, సానా సురేందర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం జీటీజేఏసీ చైర్మెన్ ఎం వీరాచారి తీర్మానాలను విడుదల చేశారు. ప్రభుత్వ యాజమాన్యాల్లోని ఉపాధ్యాయులకే విద్యాశాఖలోని అన్ని పదోన్నతులనూ కల్పించాలని డిమాండ్ చేశారు. ఉమ్మడి సర్వీసు నిబంధనలు సుప్రీంకోర్టు, హైకోర్టు కొట్టేసినందున ప్రభుత్వ స్కూల్ అసిస్టెంట్లకు జూనియర్ లెక్చరర్లు, డైట్ లెక్చరర్లు, డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్, మండల విద్యాశాఖాధికారి పదోన్నతులను కల్పించా లని కోరారు. పివి నరసింహారావు సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన 73వ రాజ్యాంగ సవరణ ప్రకారం జిల్లా పరిషత్ ఉపాధ్యాయులందరినీ జిల్లా పరిషత్‌లకు అప్పగించాలని సూచించారు. పంచాయతీరాజ్ చట్టాన్ని తప్పకుండా అమలు చేయాలని తెలిపారు. ప్రతి జిల్లాకూ ఒక డైట్ కాలేజీని ఏర్పాటు చేయాలనీ, ప్రభుత్వ స్కూల్ అసిస్టెంట్లకు డైట్ లెక్చరర్ పదోన్నతులను కల్పించాలని పేర్కొన్నారు. పెండింగ్‌లో ఉన్న డీఏలను ప్రకటించాలనీ, నూతన పీఆర్సీని వెంటనే అమలు చేయాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న అన్ని బిల్లులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.



## నిరంతర శ్రమజీవి వేం నరేందర్...

- ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీనాయక్

**నవతెలంగాణ-మహబూబాబాద్/కేసముద్రంరూరల్/నెల్లికుదురు**

నిరంతర శ్రమజీవి నిత్య కృషివరుడు ప్రభుత్వసలహాదారు వేం నరేందర్‌రెడ్డి అని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీనాయక్ అన్నారు. గురువారం మహబూబాబాద్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ అర్బన్ అధ్యక్షులు ఘణపురపు అంజయ్య ఆధ్వర్యంలో వేం నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటులో వేం నరేందర్ రెడ్డి కీలక పాత్ర పోషించారన్నారు. ప్రభుత్వ సలహాదారుడిగా నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ నరేందర్ రెడ్డి సేవలందిస్తున్నారన్నారు. ఈసందర్భంగా కేక్ కట్ చేసి బాణ సంచా కాల్చి స్వీట్లు పంచారు. జిల్లా కేంద్రంలో 2000 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కేసముద్రం మండల కేంద్రంలో పొట్టి శ్రీరాములు విగ్రహం సెంటర్‌లో జరిగిన వేడుకలకు ఎమ్మెల్యే మురళీనాయక్ హాజరై మాట్లాడారు. నెల్లికుదురు మండలంలోని స్థానిక విశ్రాంతి భవనలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎదేళ్ల యాదవరెడ్డి ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఎమ్మెల్యే మురళీనాయక్ పాల్గొన్నారు. ఆయా కార్యక్రమాల్లో మహబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్, వార్డు కౌన్సిలర్స్, బుజ్జి వెంకన్న, విజయలక్ష్మి హరిసింగ్, రవి కాంగ్రెస్ నాయకులు శాంతన్ రామరాజు, అసెంబ్లీ కో-ఆర్డినేటర్ బండి శ్రీనివాస్, కొరివి మండల ప్రెసిడెంట్ అంబటి వీరభద్రం, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు నేరుటి లక్ష్మీనారాయణ, బత్తుల శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ కో-ఆర్డినేటర్ మరిపెడ కాలం రవీందర్‌రెడ్డి, కేసముద్రం వ్యసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, మండల అధ్యక్షులు అల్ల నాగేశ్వరరావు, మాజీ జడ్పీటీసీ బండారు వెంకన్న, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బండారు దయాకర్, పట్టణ అధ్యక్షులు మురళీ, యూత్ అధ్యక్షులు మహేందర్, మాజీ ఎంపీటీసీ బాలు, మాజీ సర్పంచ్ చిన్న వెంకన్న, యూత్ నాయకులు గణేష్, యాకూబ్, నెల్లికుదురు మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి, మండల అధ్యక్షులు ప్రభాకర్, మాజీ జడ్పీటీసీ హెచ్.వెంకటేశ్వర్లు, మార్కెట్ డైరెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఇరవై యేండ్లుగా చాకిరీ

**అర్బన్ హెల్త్ సెంటర్ల కాంట్రాక్టు ఎంప్లాయీస్ దీన స్థితి**




**ఉద్యోగం పర్మినెంట్ కాదు.. జీతాలు పెరగవు**

**నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి**

అర్బన్ హెల్త్ సెంటర్ల కాంట్రాక్టు ఎంప్లాయీస్‌కు సామర్థ్యానికి మించి టార్గెట్లు, పని ఒత్తిడి పెంచుతూ ప్రభుత్వం వారితో చాకిరీ చేయిస్తోంది. ఉద్యోగం పర్మినెంట్ కాకపోతదా? జీతాలు పెరగకపోతయా అన్న ఆశతో ఉన్న వారి ఎదురుచూపులలో కొందరికి 20 ఏండ్ల సర్వీసు దాటింది. వచ్చే అరకొర వేతనాలకు తోడు ఇమ్యూనేషన్ బకాయిలు రాక, సరిపడా సిబ్బంది రిక్రూట్‌మెంట్ లేక ఉన్నవారికి అదనపు పనులు అప్పగించడంతో వారంతా తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారు. స్పోటం శాంపిల్స్ సేకరణ, వ్యాక్సిన్, మెడిసిన్ ట్రాన్స్‌పోర్టు పనులు అప్పగిస్తూనే కాంట్రాక్టు ఏఎన్ఎమ్‌లకు నెలవారీ డెలివరీ కేసుల టార్గెట్లు ఇస్తున్నారు. అందులోనూ గర్భం దాల్చిన మహిళ వివరాలు రెన్నెళ్లలోపే నమోదు చేయాలనే నిబంధన వారిని ముప్పతిప్పలు పెడుతోంది. ఇచ్చిన టార్గెట్లు పూర్తికాక, పైఅధికారులు ఇచ్చే మెమోల తో సతమతం అవుతున్నారు.

రాష్ట్రవ్యాప్తంగా 249 అర్బన్ హెల్త్ సెంటర్లు ఉండగా కాంట్రాక్టు పద్దతిలో 841 మంది ఏఎన్ఎమ్‌లు పని చేస్తున్నారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఆరు అర్బన్ హెల్త్ సెంటర్లు ఉన్నాయి. ఆయా సెంటర్లలో కలిపి 12 మంది స్టాఫ్ నర్సులు, 30 మంది ఏఎన్ఎమ్‌లు, ఆరుగురు చొప్పున ఫార్మాసిస్టులు, ల్యాబ్ టెక్నిషియన్లు, అకౌంటెంట్లు సహా స్వీపర్, అటెండర్లు ఆరుగురు పని చేస్తున్నారు. వీరితోపాటు కమ్యూనిటీ ఆర్గనైజర్లు ముగ్గురు ఉన్నారు. అయితే ఏఎన్ఎమ్‌ల నియామకం ప్రతి 3వేల మందికి ఒకరు చొప్పున ఉండాలనే నిబంధన ఉంది. అర్బన్ ప్రాంతాల్లో మాత్రం 12వేల మందికి ఒకరు చొప్పున మాత్రమే ఏఎన్ఎమ్ పని చేస్తున్నారు. వీరికి ప్రభుత్వం గర్భిణుల నమోదు మొదలు.. సర్కారు దవాఖానాల్లో డెలివరీలు జరిగేలా చేయాలనే నిబంధన ఉంది. ప్రభుత్వ ఆస్పత్రుల్లో నమోదు చేసుకున్న గర్భిణుల్లో చాలా మంది డెలివరీ కోసం ప్రయివేటు ఆస్పత్రులవైపే మొగ్గు చూపుతున్న పరిస్థితులు ఉన్నాయి. దీంతో ఏఎన్ఎమ్‌లకు ఇచ్చిన టార్గెట్లు పూర్తికావడం లేదు. ఇలా ఒక్కో ఏఎన్ఎమ్‌కు కనీసం 10 చొప్పున అయినా ప్రభుత్వ ఆస్పత్రుల్లో డెలివరీ అయ్యేలా చూడాలని లక్ష్యాలను నిర్దేశించడం, అది చేరుకోని వారికి మెమోలు జారీ చేయడం వారిని తీవ్ర ఒత్తిడికి గురి చేస్తోంది. అయితే ఈనెల 29న వారికి డిపార్ట్‌మెంటల్ పరీక్ష నిర్వహించబోతున్నారు. సుమారు 70 ప్రశ్నలకు సమాధానాలను కంప్యూటర్‌లో ఆన్‌లైన్ పద్ధతిలో రాయాల్సి ఉంది. కేవలం గంట మాత్రమే సమయం ఇచ్చి పరీక్ష నిర్వహిస్తుండటంతో రాసే వాళ్లలో చాలా మంది సుమారు 40ఏండ్ల పైబడి ఉన్నవారే ఎక్కువమంది ఉన్నారు. మిగిలిన ఏఎన్ఎమ్‌లలో 30 నుంచి 40ఏండ్ల మధ్యవయస్కులు ఉన్నారు. వీరిలో చాలా మందికి కంప్యూటర్ పరిజ్ఞానం లేదు. దీంతో పరీక్ష రాసేందుకు, ఇచ్చిన గడువులో ప్రశ్నలు చదివి సమాధానం రాసేందుకు జంకుతున్నారు.

### దశాబ్దాలుగా ఎదురుచూపులు

20ఏండ్లుగా ఉద్యోగం రెగ్యులర్ అవుతుందని ఎదురుచూస్తున్నా. ప్రభుత్వాలు మారినా మా డిమాండ్లను ఎవరూ పట్టించుకోవడం లేదు. రెగ్యులర్ సిబ్బంది చేసే పని కంటే అదనంగానే విధులు నిర్వహిస్తున్న మాకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి. ఎగ్జామ్ రాసిన వారిలో పర్మినెంట్ కాని వాళ్లకూ గ్రాస్ శాలరీ లేదంటే సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి.

**- బీ. సంపూర్ణ, అర్బన్‌హెల్త్‌సెంటర్ కాంట్రాక్టు ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు**

### సమాన పనికి సమాన వేతనాలివ్వాలి

రెగ్యులర్ ఎంప్లాయీస్ మాదిరిగానే తామూ అదే హోదాలో పని చేస్తున్నప్పటికీ జీతాలు అరకొరగానే వస్తున్నాయి. రెగ్యులర్ ఉద్యోగులకిచ్చే జీతాలు మాకూ ఇవ్వాలి. ఖాళీలను భర్తీ చేయాలి. అదనపు సిబ్బందిని నియమించి అర్బన్‌హెల్త్‌సెంటర్లలో పనిఒత్తిడిని తగ్గించాలి.

**సీహెచ్.స్వరూపరాణి, అర్బన్ హెల్త్ సెంటర్ కాంట్రాక్టు ఎంప్లాయీస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి**

## ఉద్యోగార్థులపై విరిగిన లాఠీ

- బీహార్‌లో పోలీసుల దాష్టీకం

**పాట్నా :** బీహార్‌లో ఉద్యోగార్థులపై లాఠీ విరిగింది. పరీక్షా పత్రం లీకేజీని ప్రశ్నించడమే నేరమన్నట్టు పోలీసులు విరుచుకుపడ్డారు. ప్రశ్నా పత్రం లీకైనందున పరీక్షను రద్దు చేయాలని కోరుతూ ఉద్యోగార్థులు ఆందోళనకు దిగారు. పోలీసుల పైశాచిక లాఠీచార్జిలో పలువురు తీవ్రంగా గాయపడ్డారు. ఉద్యోగార్థులపై దాడిని లాలూ ప్రసాద్ యాదవ్, రాహుల్ గాంధీ, తేజస్వి యాదవ్ తదితరులు తీవ్రంగా ఖండించారు. బీహార్ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ 36 జిల్లాల్లోని 912 పరీక్షా కేంద్రాల్లో ఈనెల 13న నిర్వహించిన ఇంటిగ్రేటెడ్ కంబైన్డ్ కాంపిటేటివ్ ఎగ్జామినేషన్ (సిసిఇ)కు దాదాపు 4 లక్షల 80 వేల మంది అభ్యర్థులు హాజరయ్యారు.